RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బుర్ర వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :110 మంగళవారం, ఆగుష్టు 05, 2025, పేజీలు -20 వెల :5/-



# రేషన్ కార్డులు పంపిణీకి ఏర్పాట్లు



అశ్వారావుపేట: ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ ప్రస్తుతానికి పాత కార్డ్ ల్లో కొత్తగా కుటుంబ సభ్యులను మాత్రమే చేర్చి వాటినే కొత్త రేషన్ కార్డ్ లుగా పంపిణి చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రజాపాలన లో అశ్వారావుపేట మండలంలో 30 పంచాయితీల నుండి 1781 మంది కార్డ్ లో సభ్యులు చేర్చడానికి గాను దరఖాస్తు చేసుకున్నారు.సర్వే సిబ్బంది,అధికారుల విచారణ అనంతరం 1729 దరఖాస్తులు అర్హత పొందినట్లు నివేదికలో తెలిపారు. నూతన కార్డ్ లు విషయం అయి తహశీల్దార్ సీహెచ్వీ రామక్రిష్ణ ను ఆరా తీయగా ప్రస్తుతానికి పాత కార్డ్ ల్లో నూతన సభ్యులు చేర్చిన వారికి మాత్రమే అర్హత పత్రాలను అందిస్తున్నామని,నూతన కార్డ్ లు పంపిణీకి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదని తెలిపారు.

# ఎంపీ చైన్‌ను దొంగలించిన దొంగ

- దేశంలో మహిళలకు రక్షణ లేదు

ఎంపీ ఆర్ సుధా



హైదరాబాద్: తమిళనాడు ఎంపీ ఆర్ సుధా బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో మహిళలకు రక్షణ లేదని ఎంపీ ఆర్.సుధా అన్నారు. తన పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన సామాన్య జనాల పరిస్థితేంటని ఢిల్లీ బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఢిల్లీ సీఎంగా మహిళ ఉన్నా.. స్త్రీలకు రక్షణ లేదని మండిపడ్డారు. దేశ రాజధానిలో భద్రత, రక్షణ ఎక్కడ ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

- మిగతా2లో



-సీఎం రేవంత్‌రెడ్డి

## కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో

# అసెంబ్లీలో ప్రవేశపెడతాం

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక ()కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సీఎం () వెల్లడించారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు.అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు.

# సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీకి భారీ ఊరట

-2లో



# బీఆర్ఎస్ కు బిగ్ షాక్




వివరాలు2లో

- ఒకరి వెంట ఒకరు బీఆర్ఎస్ కు ముగ్గురు రాజీనామా!-

# రాష్ట్రపతితో ప్రధాని, షా భేటీలు మతలబు ఏంటి..?

-వివరాలు2లో



## రామ్ చరణ్ భార్య ఉపాసనకు ప్రభుత్వం కీలక బాధ్యతలు

-బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ కో ఛైర్మన్‌గా అవకాశం ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నట్లు ఉపాసన

హైదరాబాద్: మెగా కోడలు, హీరో రామ్ చరణ్ భార్య ఉపాసనకు తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలను అప్పగించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యే కొత్తగా క్రీడా పాలసీని ప్రకటించారు. ఇందులో భాగంగా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విషయంపై క్రీడారంగాల్ని ప్రోత్సాహిస్తున్న కార్పొరేట్ సంస్థలు, ఆ రంగంలో విశేష అనుభవం ఉన్నవాళ్లతో ఓ బోర్ట్ ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కోసం బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్‌ని నియమించింది. ఇందులో ఉపాసనకు చోటు దక్కింది. ఐపీఎల్‌లో లక్నో జట్టుకు యజమానిగా వ్యవహరిస్తున్న సంజీవ్ గోయెంకాని ఛైర్మన్‌గా నియమించారు. కో ఛైర్మన్‌గా ఉపాసనకు బాధ్యతలు అప్పగించారు. బోర్డ్ సభ్యులుగా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు యజమాని కావ్య మారన్, దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, ఒలింపిక్ విజేత అభినవ్ బింద్రా, భూటియా, రవికాంత్ రెడ్డి తదితరులని నియమించారు. ఈ మేరకు తాజాగా ట్వీట్ చేసిన ఉపాసన.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ కో ఛైర్మన్‌గా అవకాశం ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నట్లు ఉపాసన చెప్పారు. తనను నియమించిన సీఎం రేవంత్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి ఇదో శక్తివంతమైన అడుగు అని రాసుకొచ్చారు. రానున్న రోజుల్లో మంచి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో ఈ పాలసీ తీసుకొచ్చినట్లు ఈ మధ్యే రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. రానున్న రోజుల్లో ఈ దేశాన్ని ముందుకు నడిపించడానికి, ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని అభిప్రాయపడ్డారు.

# కవిత ఎవరో నాకు తెలియదు

# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

వివరాలు2లో



# కూలీని కోటీశ్వరుడిని చేసిన ఆరు రూపాయలు

-2లో

-ఆ టికెట్ అతడిని కోటీశ్వరుడిని చేసింది




-2లో

# ములుగు అభివృద్ధికి అటవి శాఖ గ్రీన్ సిగ్నల్

## వారిపై చర్యలకు కాళేశ్వరం కమిషన్ కీలక సిఫార్స్

-వివరాలు2లో



## దేశంలో మహిళలకు రక్షణ లేదు

# ఎంపీ ఆర్ సుధా



-మొదటిపేజీ తరువాయి

మహిళ సీఎంగా ఉన్నా ఢిల్లీలో స్త్రీలకు రక్షణ కరువైందని ఆమె విమర్శించారు. తన మెడలో చైన్ లాక్కెళ్లిన సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సమాచారమిచ్చిన ఎలాంటి స్పందన లేకుండా అలాగే నిలబడి ఉండిపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తన ఫోన్ నెంబర్, తన వివరాలు తీసుకొని అంతటితో సరిపెట్టారని వివరించారు. "అతను నా గొలుసు లాగి నా బట్టలు చింపేశాడు. నేను నా బట్టలు సరిచేసుకోవాలనుకున్నాను, అందుకే నా గొలుసు గురించి నేను బాధపడలేదు. లాక్కున్న తర్వాత, అతను వెంటనే వెళ్లిపోయాడని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ నేత, పార్లమెంట్ సభ్యురాలు సుధా రామకృష్ణన్ దిల్లీలో మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో తన మెడలోని చైన్ కొట్టేశారని ఆమె సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎంకే నాయకురాలు రజతితో కలిసి చాణక్యపురిలోని పోలండ్ ఎంబసీ సమీపంలో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సుప్రీంకోర్టులో

## రాహుల్ గాంధీకి భారీ ఊరట

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్:

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసులో విచారణను సుప్రీంకోర్టు సోమవారం నిలిపివేసింది. భారత్ జోడో యాత్ర సందర్భంగా సరిహద్దుల్లో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణల గురించి మీడియాతో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై లక్నో కోర్టులో క్రిమినల్ పరువునష్టం కేసు దాఖలైన సంగతి తెలిసిందే. భారత భూభాగంలో చైనా 2,000కిలోమీటర్లు ఆక్రమించిందని మీకు ఎలా తెలుసు మీరు అక్కడ ఉన్నారా, అందుకు సాక్ష్యంగా మీదగ్గర ఏదైనా విశ్వసనీయమైన ఆధారం ఉందా మీరు నిజమైన భారతీయులైతే ఇటువంటి వ్యాఖ్యలు చేయరు అని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎ.జి.మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రాహుల్ వ్యాఖ్యలు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమాచారాన్ని బహిర్గతం చేయడానికేనని సీనియర్ న్యాయవాది ఎ.ఎం.సింఘ్వీ, న్యాయవాది ప్రసన్న ఎస్.లు కోర్టుకు తెలిపారు. సోషల్ మీడియలో తన అభిప్రాయాలను ఎందుకు వ్యక్తం చేశారని, పార్లమెంటులో మాట్లాడాలని ధర్మాసనం పేర్కొంది. పార్లమెంటులో సమస్యలను లేవనెత్తాలని తెలిపింది. యుపి ప్రభుత్వానికి, రిటైర్డ్ బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ ఒ) అధికారి ఉదయ్ శంకర్ శ్రీవాస్తవకి నోటీసులు జారీ చేసింది. వివిధ కోర్టుల్లో రాహుల్‌పై 20కి పైగా ప్రసంగ సంబంధిత క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఆయనను కేసులతో అణచివేయాలని అనేక మంది చూస్తున్నారని సింఘ్వీ పేర్కొన్నారు. ఈ చర్యలన్నీ చట్టవిరద్ధమైనవి తప్ప మరోకటి కాదని, ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వ విధానాలు మరియు వైఖరులపై వ్యతిరేకతను వ్యక్తం చేయకుండా ఆయన నోరు నొక్కేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు.

## కూలీని కోటీశ్వరుడిని

## చేసిన ఆరు రూపాయలు

-మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్:

ఎప్పుడు ఎవరికీ ఎలా అదృష్టం కలిసి వస్తుందో చెప్పలేం, ఒక్కోసారి రాత్రికి రాత్రే కొందరు కోటీశ్వరులు అవుతారు. ఓ కూలీ ఆరు రూపాయలు పెట్టి లాటరీ టికెట్ కొన్నాడు. ఆ టికెట్ అతడిని కోటీశ్వరుడిని చేసింది. ఆ టికెట్ అతడిని కోటీ రూపాయలు గెలుచుకునే విధంగా చేసింది. పంజాబ్ రాష్ట్రం మెగా జిల్లాకు చెందిన జస్మాయిల్ సింగ్ అనే వ్యక్తి ఇటుక బట్టీలో కూలీగా పని చేసేవాడు. ఫిరోజ్‌పూర్ జిల్లాలోని జిరాలో ఆరు రూపాయలు పెట్టి 50ఇ42140 అనే నంబర్ లాటరీ టికెట్ కొన్నాడు. ఆయన టికెట్ కొన్ని 24 గంటలకే నిర్వహకులు పోన్ చేసి కోటి రూపాయలు గెలుచుకున్నారని అతడికి సమాచారం ఇచ్చారు. ఈ వార్త తాను నమ్మలేకపోతున్నానని జస్మాయిల్ ఆనందం వ్యక్తం చేశాడు. వచ్చిన సొమ్ములతో రూ.25 లక్షల అప్పు తీర్చుకోవడంతో పాటు మిగిలిన డబ్బులు పిల్లల భవిష్యత్ కోసం ఉపయోగిస్తానని వివరణ ఇచ్చాడు. ముగ్గురు పిల్లలకు మంచి విద్యను అందిస్తానని చెప్పారు. జస్మాయిల్ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఇప్పుడు తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఇస్తామని జస్మాయిల్ భార్య విర్పాల్ కౌర్ వెల్లడించారు. ఇలాంటి రోజు వస్తుందని తాను ఎప్పుడు ఊహించలేదని కౌర్ పేర్కొన్నారు. ఫిరోజ్ పూర్ లో గతంలో నలుగురు లాటరీ టికెట్ గెలిచి కోటీశ్వరులు అయ్యారని నిర్వహకులు వెల్లడించారు.

# బీఆర్ఎస్ కు బిగ్ షాక్

## ఒకరి వెంట ఒకరు బీఆర్ఎస్ కు ముగ్గురు రాజీనామా!

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్:

బీఆర్ఎస్ కు ఒకేరోజు భారీ షాక్ తగిలింది. ఒకరి తరువాత ఒకరు ఒకే ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు ఆ పార్టీకీ రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే అదే బాటలో మరో ఇద్దరు సీనియర్లు నేతలైన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం, నాగర్ కర్నూల్ మాజీ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి కూడా రాజీనామా చేసినట్టు సమాచారం. అయితే రాజీనామాకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఇప్పటికే ఆ పార్టీ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పై విరుచుకుపడుతున్నారు. మరోవైపు కాళేశ్వరం విషయంలో, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తుండటం గులాబీ నేతలను కలవరపెడుతోంది. దీంతో అసలు బీఆర్ఎస్ లో ఏం జరగబోతుంది అన్నది ఇప్పుడు వరుస రాజీనామాలు రాష్ట్ర రాజకీయాల్లో హట్ టాఫిక్ గా మారింది.




బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది.

ఆ పార్టీ కీలక నేత, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే రాజీనామా చేశారు. సోమవారం ఆయన రాజీనామా లేఖను అధినేత కేసీఆర్ కు పంపించారు. కారణాలు ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తోన్న వేళ బీఆర్ఎస్కు వరుస షాక్ లు తగులుతున్నాయి. ఇప్పటికే ఆ



పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యతిరేక రాగం పాడుతుండటం, ఫోన్ ట్యాపింగ్ కేసులో, కాళేశ్వరం విషయంలో ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తుండటం గులాబీ నేతలను కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా గువ్వల బాలరాజు రాజీనామా చేయడం ఆ పార్టీ శ్రేణులను మరింత గందరగోళానికి గురి చేస్తోంది. దీనిపై అధిష్ఠానం ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి.

# రాష్ట్రపతితో ప్రధాని, షా భేటీలు..మతలబు ఏంటి..?

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్:

వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీహార్ ఓటర్ జాబితా సవరణ, ఈసీ ప్రక్రియపై, ఆపరేషన్ సిందూర్, పాక్–ఇండియా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం తదితర అంశాలపై రచ్చ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ అంశాలపై ఉభయసభల్లో చర్చ జరగాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. దీంతో పార్లమెంట్ సమావేశాలు మొదలైన తొలి రోజు నుంచి లోక్, రాజ్యసభలు పలు రోజులనుంచి వాయిదా పడుతు వస్తున్నాయి. దీంతో విపక్షాల డిమాండ్‌కు తలొగ్గిన మోదీ ప్రభుత్వం..ఉభయసభలలో ఆపరేషన్ సిందూర్ పై రెండు రోజుల పాటు చర్చ కొనసాగించింది. ఈ తర్వాత బీహార్ రాష్ట్రంలో ఈసీ చేపట్టిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణపై చర్చ సాగాలని ఇండియా బ్లాక్ కూటమి పార్టీలు ఆందోళన చేస్తుండగా..కేంద్రంలో కీలక పరిణామాలు



చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ , కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆదివారం ఒకరి తర్వాత ఒకరు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయ్యారు. వీరిద్దరూ వేర్వేరుగా భేటీ కావడం వెనుక కారణం ఏమై ఉంటుందోనని సర్వత్రా చర్చ జరిగింది. ఈ క్రమంలో కొన్ని ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. జమ్ముకశ్మీర్ కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించే విషయంపైనే వీరిద్దరూ రాష్ట్రపతితో చర్చించారంటూ.. సోషల్ మీడియాలో ప్రచారం



జరుగుతోంది. 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేయగా.. ఈ తేదీకి రెండ్రోజుల ముందే ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం కూడా ఈ అంశంపై చర్చకు దారితీశాయంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మరోవైపు బిహార ఓటర్ల లిస్ట్ పై చర్చకు పార్లమెంటులో విపక్షాలు పట్టుపడుతున్న తరుణంలోనూ ప్రధాని, హెూంమంత్రి రాష్ట్రపతిని కలవడం చర్చనీయాంశమైంది.

# కవిత ఎవరో నాకు తెలియదు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్:

బిఆర్ఎస్ ఎంఎల్‌సి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎవరో తనకు తెలియదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బిసిల కోసం కవిత ధర్నా చేయడమనేది పెద్ద జోక్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంబించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌కు నామకరణం చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. నల్లగొండ ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని, వారికి మరింత చేరువగా సేవలందించేందుకు ఇందిరా భవన్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో స్కామ్ జరిగిందని, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నామని, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్లారని, తన ఫోన్ మాత్ర ట్యాపింగ్ గురికాలేదని స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం మోడీ ప్రభుత్వంతో కొట్లాడుతానని, ఆర్డినెన్సు తీసుకోస్తానని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల విషయంలో కేంద్రతో కొట్లాడుతామని, బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఎపి మంత్రి నారా లోకేష్‌కు రాజీకీయ అవగాహన లేదని మండిపడ్డారు. కేబినెట్‌లో జరగబోయే చర్చపై తాను ముందుగా మాట్లాడనని వివరణ ఇచ్చారు. నల్లగొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు అని ఈ సంవత్సరంలో పూర్తి చేస్తామన్నారు. గత సంవత్సరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో తాను బాధపడ్డానని, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి, వేముల వీరేశం, బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ములుగు అభివృద్ధికి అటవి శాఖ గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

ములుగు, ఆగస్టు 4:

తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క సుధీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క తన ప్రతిపాదనలను వినిపించారు. సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఆధ్వర్యంలో బీజం పడింది.

30 పడకల ఆస్పత్రి..

జిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల.. దుబ్బగూడెం వరకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి క్లియరెన్స్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో ఎంతోమంది గిరిజన ప్రజలకు వైద్యం దొరుకుతుందని ఆమె సభకు వివరించారు. తాడ్వాయి, ఏటూరు నాగరం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలు కూడా మంజూరు చేసినట్లు చెప్పుకొచ్చారు.

## అవయవదానంలో తెలంగాణ అగ్రస్థానం

హైదరాబాద్:



అవయవదానంలో తెలంగాణ రాష్ట్రం మరోసారి తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. 2024 సంవత్సరానికి గాను దేశంలోనే అత్యధిక అవయవదానాలు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. ఈ విషయాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు జాతీయ అవయవ, కణజాల మార్పిడి సంస్థ (నోటో) విడుదల చేసిన అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా మరణానంతరం చేసే అవయవదానంలో తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'జీవన్‌దాన్' కార్యక్రమం ఈ ఘనత సాధించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ఏటా అవయవదాతల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2021లో 162 మంది దాతలు ఉండగా, 2022 నాటికి ఆ సంఖ్య 194కి పెరిగింది. ఇదే ఒరవడి 2023, 2024 సంవత్సరాల్లోనూ కొనసాగింది. 2023లో కూడా తెలంగాణ.. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోటీపడి అగ్రస్థానంలో నిలవడం గమనార్హం.

## వారిపై చర్యలకు

## కాళేశ్వరం కమిషన్ కీలక సిఫార్స్

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, ఆగస్ట్ 04:



కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌ను అధ్యయనం చేసిన ముగ్గురు అధికారుల కమిషన్ 60 పేజీల సారాంశాన్ని తయారు చేసి.. సోమవారం కేబినెట్ ముందు ఉంచింది. ఈ నివేదికలో మాజీ సీఎం కేసీఆర్ పేరు 32 సార్లు, హరీష్ రావు పేరు 19 సార్లు, ఈటల పేరు 5 స్లారు ప్రస్తావనకు వచ్చినట్లు గుర్తించారు. అయితే బ్యారేజీల నిర్మాణానికి కేబినెట్ సబ్ కమిటీ సిఫారసు చేసిందని.. కేబినెట్ అనుమతి ఉందని అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తప్పుడు సమాచారం ఇచ్చినట్లు కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది. అంతే కాదు.. ఆ శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ ఉదాసీనంగా, తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని తప్పు పట్టింది. కొందరు అధికారులు తప్పుడు సాక్ష్యాలు సమర్పించారని.. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కమిషన్ సూచించింది.కాళేశ్వరం ప్రాజెక్టులో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. 650 పేజీలతో ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ నివేదికలోని సారాన్ని తీసేందుకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిషన్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్.. ఆదివారం అంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన సమావేశమై చర్చించారు.అనంతరం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన 650 పేజీల సారాన్ని 60 పేజీలకు కుదించారు. ఈ నివేదికను సోమవారం తెలంగాణ సచివాలయంలో జరుగుతున్న కేబినెట్ సమావేశంలో ఉంచారు. అందుకు సంబంధించిన అంశాలను భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ద్వారా ప్రజంటేషన్ ఇచ్చారు.

## జిల్లా కోర్ కమిటీ సభ్యులుగా సింగారం ఉప్పలయ్య



గుండాల, తెలంగాణ పత్రిక:

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో భువనగిరిలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన సింగారం ఉప్పలయ్య ను జిల్లా కోర్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, ఎండి జహంగీర్, మండల ఇంచార్జ్ ఎలిమినేటి నాగరాజు, అనంతల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

-కలెక్టర్ సందీప్ కుమార్

-అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక ఆగస్టు 04





జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు . సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ , మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది , మందులు ఇచ్చే గదిని , అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు . దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని , ఇక్కడ అందుతున్న సేవలు , వసతుల పై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు . సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు . ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి , సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.

## ఈ నెల 10న దివ్యాంగుల గర్జన విజయవంతం చేయండి

- మంద కృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయండి
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి రవి మాదిగ

పినపాక, ఆగష్టు 04 (తెలంగాణ పత్రిక)



దివ్యాంగుల సమస్యలపై ఆగస్టు 10న పినపాక మండలంలో నిర్వహించే మహా గర్జన సభను విజయవంతం చేయా లని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి ములకపల్లి రవి మాదిగ పిలుపునిచ్చారు.సోమవారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులను పెన్షన్ పెంచుతామని ఆ హామీ అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికల మే నిఫెస్టోలో పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి, 20 నెలలు గడిచినా పెన్షన్ పెంచలేదన్నారు. దీంతో దివ్యాంగులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేసిన డబ్బులు దివ్యాంగులకు సంబంధించినవేనని అన్నారు. పేద వర్గాల డబ్బులు దోచి భూమి ఉన్నవర్గాలకు రేవంత్ రెడ్డి దోచిపెట్టాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లోనూ దివ్యాంగులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈనెల 10న మందకృష్ణ మాదిగ ఈ సమావేశానికి వస్తున్నారని వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు నేరుగా ఆయనకు సమస్యలు తెలియజేయవచ్చని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈసంపల్లి కృష్ణ మాదిగ, వల్లపోగు వెంకటేశ్వర్లు మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, ఉషి కలల కొండయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, సోంపల్లి తిరుపతి మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు కల్తీ లక్ష్మణ్, ఎక్కండి కొండారెడ్డి, తోలెం వలావతి, పాయం కృష్ణ, వీర్రాజు, రవి మాదిగ, లాలయ్య, బొమ్మల వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు త్వరలో బయోమెట్రిక్

- ఆ ఉద్యోగులకు ఇకనుంచి బయోమెట్రిక్

తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

-టి జి టి ఎస్ సంస్థకు కాంట్రాక్టు అప్పగించినట్లు సమాచారం

కామారెడ్డి జిల్లా, ఆగస్ట్ 04, ( తెలంగాణ పత్రిక)



పంచాయతీ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణల నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీ కార్యదర్శులకు బయోమెట్రిక్ హాజరును ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు త్వరలో అన్ని గ్రామ పంచాయతీల్లో బయోమెట్రిక్ మిషన్లు ఏర్పాటు చేసి హాజరు నమోదును పర్యవేక్షించాలని నిర్ణయం. కొందరు కార్యదర్శులు ఫేక్ అటెండెన్స్ ఇస్తున్నారని పంచాయతీలకు వెళ్లకుండానే ఫోటోలతో హాజరు నమోదు చేసుకుంటున్నారని అధికారుల పరిశీలనలలో వెల్లడైంది. ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో బయోమెట్రిక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇట్టి కాంట్రాక్టును టి జి టి ఎస్ సంస్థకు కాంట్రాక్టు అప్పగించినట్లు తెలిసింది. గతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైలీ సానిటేషన్ రిపోర్ట్ యాప్ లో ఫేస్ రికగ్నైజేషన్ మద్యూల్ ఉన్నప్పటికీ కొంతమంది కార్యదర్శులు దాన్ని మోసం చేయడానికి వివిధ రకాల దారులు అన్వేషిస్తున్నారు. అదనపు బాధ్యతలు అప్పగించిన కార్యదర్శులు అలాగే వ్యక్తిగత కారణాలవల్ల సెలవుల్లో ఉన్న కొంత మంది ఉద్యోగులు కూడా ఈ నకిలీ పద్ధతులను అవలంబిస్తున్నారని అధికారులు గుర్తించారు. తమ ఫోన్లను మల్టీపర్పస్ వర్కర్లకు ఇచ్చి హాజరు నమోదు చేయిస్తున్నట్లు కూడా తేలింది. అలా హాజరు నమోదును పక్కదారి పట్టించే కార్యదర్శులకు చెక్ పెట్టేలా బయోమెట్రిక్ విధానాన్ని తీసుకువచ్చి వ్యవస్థలో మార్పు తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. పంచాయతీ కార్యదర్శుల హాజరు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎంపీ ఓల పైన ఉంది. కానీ వారి నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని. కాళీ కుర్చీల ఫోటోలు ఇతర వ్యక్తుల ఫోటోలు అప్లోడ్ చేస్తున్నప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఇలాంటి బయోమెట్రిక్ తీసుకురావాల్సిన అవసరం వచ్చిందని పరిశీలనలో తేలింది. త్వరలోనే అన్ని గ్రామపంచాయతీల్లో బయోమెట్రిక్ మిషిన్లు ఏర్పాటు చేసి కార్యదర్శులు తప్పనిసరిగా పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి హాజరు వేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానిది అసమర్థ పాలన

-వర్షాభావంతో వ్యవసాయం ఆగమాగం..

ఘనపూర్ నుండి నీరు విడుదల "షో పుటప్" మాత్రమే

-కాలువల ద్వారా వెంటనే చెరువులను నింపి రైతాంగాన్ని ఆదుకోవాలి

-నియోజకవర్గంలో కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిధులను విడుదల చేయాలి

-ఉస్మానియా విద్యార్థి జేఏసీ నేత ఇప్ప పృథ్వి రెడ్డి

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):



జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రిజర్వాయర్ల ద్వారా చెరువులు, కుంటలు నింపకపోవడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉస్మానియా విద్యార్థి జేఏసీ నేత ఇప్ప పృథ్వి రెడ్డి ఆరోపించారు. సోమవారం దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి లో ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు, బోర్లు ఎండిపోయాయని వ్యవసాయ శాఖ కనీసం ప్రత్యామ్నాయ ప్రణాళిక

## కోదాడ నూతన ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అంజిరెడ్డి

కోదాడ : ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)



కోదాడ పట్టణ నూతన ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి. గతంలో ఇక్కడ నిధులు నిర్వహించిన ఎస్సై మల్లేష్ సూర్యాపేట విఆర్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో ఎస్సై అంజిరెడ్డి బాధ్యతలు చేపట్టారు.

## ఘనంగా ఔషధ మొక్కల దినోత్సవం( జడిబుడి) దివస్

-ఆచార్య బాలకృష్ణ జన్మదినం సందర్భంగా-



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 4.



రుద్రూర్ మండల కేంద్రంలో యోగ భవన్ యందు ఆచార్య బాలకృష్ణ జన్మదిన పురస్కరించుకొని ఉదయం యజ్ఞం నిర్వహించారు. యోగ, ధ్యాన కేంద్రంలో సోమవారం నాడు ఔషధ మొక్కల దినోత్సవం (జడిబుడి దివస్)ను ఘనంగా నిర్వహించారు. యోగ సభ్యులు యోగ భవన్ ఆవరణలో ఔషధ మొక్కలను నాటారు. వారు మాట్లాడుతూ ప్రతినిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు యోగ ధాన్యం వలన శరీరాన్ని దృఢంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి తెలంగాణ రాష్ట్ర మీడియా విభాగం ఇంచార్జ్ విశ్వనాథ్ మహాజన్, యోగ ఇన్స్పెక్టర్ డి. సతీష్ గౌడ్ సభ్యులు బెజగం వెంకటేష్, ప్రదీప్, శ్రీనివాస్, రామరాజు, శివప్రసాద్, బాలరాజ్, సాయిలు, జగన్ గౌడ్, పోశెట్టి, నర్సింలు పాల్గొన్నారు.

## వికలాంగుల సింహ గర్జన సభను విజయవంతం చేయండి

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):



ఈ నెల 13న ఎల్బీ స్టేడియంలో నిర్వహించే వికలాంగుల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ధరావత్ తండా లో పెన్షన్ దార్ల చైతన్య సమావేశం భూక్య యాకూబ్ అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత వచ్చేది మా ప్రభుత్వమే డిసెంబర్ లోనే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 20 నెలలు గడుస్తున్నా రేవంత్ రెడ్డి గారి సర్కార్ పెన్షన్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి వికలాంగులు, చాతగానోళ్లు, వయసు మీద బడ్డ ముసలోళ్ళు, కాళ్లు లేనోళ్ళు, చేతులు లేనోళ్ళు, కండ్లు లేనోళ్ళు, ఏమి చేయలేనోళ్లు, పేదోళ్లు కాబట్టే మా బాధలు మీకు పట్టవా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే వికలాంగులకు 6000 చేయూత పింఛన్దారులకు 4000 రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

సి పి హెచ్ పి ఎస్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షురాలుగా ఎండి గోరిబా, ఉపాధ్యక్షులుగా బూడిద శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా భూక్య దస్రు, కోశాధికారిగా బూడిద యాదమ్మ, సహాయ కార్యదర్శి ధరావత్ నిమా యాకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు గా ఆకుల యాదమ్మ భూక్యా స్వరూప, గూగులోల్ చావలి నియమితులయ్యారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీ అందచేత



వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ ఆగస్టు04

చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గ్రామ పంచాయితీ కార్యదర్శి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అగ్గన్నగారి శ్రీలతారెడ్డి మండల నాయకుడు బీచుపల్లి యాదవ్ ల ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ కాపీని అందచేశారు.అనంతరం వారికి దిశా నిర్దేశం చేస్తూ ప్రొసిడింగ్ కాపీస్ అందుకున్న 45 రోజులలో గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి నిర్మాణాలు చేపట్టాలని లేకపోతే ప్రొసిడింగ్ క్యాన్సిల్ అవుతుందని తెలుపుతూ గవర్నమెంట్ సూచించిన నియమాలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు నంది పుల్లారెడ్డి,బాలు యాదవ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి, జ్యోతి,ప్రతాప్ రెడ్డి,వడ్డేమాన్ బిచ్చన్న, ఇంద్రసేనారెడ్డి,భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీ అందజేసిన కాంగ్రెస్ నాయకులు



సదాశివపేట, ఆగస్టు 4, ( తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణం 18వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి, ఆదేశాలమేరకు మరియు రాష్ట్ర TGIIC ఛైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సూచన మేరకు వార్డుకి సంబంధించిన 10 మంది లబ్దిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల ప్రేమ్ కుమార్,సాబేర్,వసీం, శజ్జి,కళావతి,వార్డు ఆఫీసర్ నిఖిల్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చిన్నమడూరు గ్రామ ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):



మండలంలోని చిన్నమడూరు గ్రామంలోని శ్రీ వీరాంజనేయ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా పానుగంటి భాస్కర్, ఉపాధ్యక్షులుగా కోట ధర్గయ్య, కార్యదర్శిగా మైధం వృకోదర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పానుగంటి భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయడం వల్ల ఆటో డ్రైవర్లమంతా కుటుంబాలను పోషించలేక వీధిలో పడ్డామన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 04, తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం కవెలిగూడా గ్రామ చౌరస్తా నుండి వెంకటాపూర్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సోమవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి శంకుస్థాపనలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు ప్రజల మధ్యకు తీసుకువచ్చి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా తన వంతు సహాయ సహకారాలు నియోజకవర్గ ప్రజలకు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రభు సాగర్,మాజీ సర్పంచ్లు యాదగిరి రెడ్డి,రమేష్ యాదవ్,చిలకమర్రి మహేందర్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ సందనవెల్లి శ్రీనివాస్,బోద్ధం శ్రీశైలం యాదవ్,నీరటి శేఖర్ అశోక్,కవేలిగూడ గ్రామ ప్రజలు రఫీక్, చిన్న సత్తయ్య , బాబురావు బురాన్ రమేష్ శ్రీశైలం యాదవ్,జంగయ్య,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు.

-జూరాల ప్రాజెక్టులో ఆరు గేట్లు ఎత్తివేత-

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 5

అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు ఒక లక్ష క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు అందులో భాగంగానే ఆరు గేట్లు పైకెత్తి 90 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని దిగువకు తొమ్మిది టీఎంసీలుగా 7 టిఎంసిల నీరు నిల్వ ఉంది ఎగువ దిగువ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తులు కొనసాగుతున్నట్లు వారు స్పష్టం చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన పాలమాకుల జంగయ్య



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 04,తెలంగాణ పత్రిక.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన పాలమాకుల జంగయ్యను ఆదివారం నాడు శంషాబాద్ లోని వారి స్వగృహంలో కలిశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి పాల్గొని పాలమాకుల జంగయ్యను ఘనంగా శాలువాతో సత్కరించి పూల బొక్కే అందించి శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్ర గిరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పేదలకు న్యాయం జరగాలని నిరుపేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు, పింఛన్లు,కాలనీలలో బస్తీలలో మౌలిక వసతులు మెరుగుపరిచే విధంగా అనేక ఉద్యమాలు చేసినటువంటి నాయకుడు జంగన్న అని కొనియాడారు.ఇకముందు కూడా ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఐ పార్టీ తరఫున జిల్లా సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలలో పాల్గొంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి, కన్య గారి నరసింహారెడ్డి, ఎంఏ రియాజ్,మున్సిపల్ రంగం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రునాయక్, ఏఐటియుసి శంషాబాద్ మండల కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.ధ

# ముర్రు పాలే పుట్టిన బిడ్డకు ఆరోగ్యకరం



డోర్నకల్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)

మరిపెడ మండలంలోని ఎలమంచిలి తండా గ్రామపంచాయతీలో సోమవారం అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడి టీచర్ భద్రమ్మ, సరిత మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి ఏడవ తారీఖు వరకు ప్రతి సంవత్సరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఎలమంచిలి తండా గ్రామపంచాయతీ అంగన్వాడి సెంటర్ 01 అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టాలనీ అలాగే తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలకు సంబంధించిన విశిష్ట పోషక విలువలను తెలియజేశారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి ఎలమంచిలి తండా 1,2 టీచర్స్ బానోతు భద్రమ్మ ,సరిత, అంగన్వాడి హెల్పర్ బానోత్ నాగమణి, తల్లులు అనూష, సుమతి, మలి , నెజ్జి, లాలమ్మ, దశరథ్, కిరు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ జిల్లా 5 వ మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం

-సదాశివపేటకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు రాక

సదాశివపేట,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక )



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ జిల్లా ఐదవ మహాసభలు సదాశివపేట పట్టణంలో సెప్టెంబర్ 20 21 తేదీల్లో జరుగుతున్నాయని ఈ మహాసభల జయప్రదం కోసం రేపు సదాశివపేట పట్టణం బంగారు మైసమ్మ గుడి ఫంక్షన్ హాల్ లో ఆహ్వాన సంఘ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు హాజరవుతున్నారని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ప్రాంతంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అని అన్నారు పరిశ్రమలలో యూనియన్లు పెట్టి కార్మికుల సౌకర్యాల కోసం మెరుగైన వేతన ఒప్పందాలు సాధిస్తూ జిల్లాలోనే కార్మిక పక్షపాతిగా సీఐటీయూ సంఘం పనిచేస్తుంది అన్నారు. ఈ సంఘం జిల్లా మహాసభలు సదాశివపేటలో నిర్వహించాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా కమిటీ నిర్ణయం చేయడం జరిగింది అన్నారు మహాసభల జయప్రదం కోసం రేపు ఆహ్వాన సంఘ సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో అన్ని రంగాల కార్మికులు పరిశ్రమ కార్మికులు శ్రమజీవులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు రేపు జరిగే సమావేశానికి ముఖ్యఅతులుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు హాజరవుతున్నారని అన్నారు.

# చలో ఢిల్లీకి తరలిన కాంగ్రెస్ నాయకులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కొరకు ఈ నెల 5,6,7 తేదీలలో ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిర్వహిస్తున్న చలో ఢిల్లీ నిరసన, ధర్నా కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు మేర్గు నాగభూషణం, యెల్లె బాలకృష్ణ, ఒరగంటి నర్సింలు, దేశెట్టి రాజశేఖర్ ప్రత్యేక రైలులో చెర్లపల్లి నుండి తరలివెళ్లారు.

# శిగాచి పరిశ్రమ లో మరణించిన కార్మికులకు అండగా ఉంటాం సిఐటియు

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా.

సంగారెడ్డి ఆగస్టు 04(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..



శిగాచి పరిశ్రమ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి విధానాలు కార్మికులకు శాపంగా మారాయని ,అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా కార్మికులపై లేనిపోని చట్టాలు తెచ్చి కార్మికులను రెచ్చగొట్టే విధంగా కార్మికులు బ్రతికే విధంగా లేవని ఆయన తెలిపారు. శిగాచి పరిశ్రమలో ఎన్ని రోజులైనా సంఘటన జరిగినా పట్టించుకునే నాధుడు లేదని ఎన్ని ధర్నాలు చేసిన గాని , మరణించే కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడంలో జాపం చేస్తుందని ముందుగాల వచ్చి పరిశ్రమ వద్ద కోటి రూపాయలు అనౌన్స్ చేసి తప్పించుకునే పరిస్థితిలో ఉన్నారని మల్లేశం డిమాండ్ చేశారు. ఏమాత్రం కార్మికులకు నష్టం జరిగినా సిఐటియు అండగా ఉండి నిరంతరం పోరాటం చేస్తుందని లేనియెడల రాష్ట్ర ప్రభుత్వం మెడల్వంచి ఇప్పించే బాధ్యత తీసుకుంటుందని ఆయన తెలిపారు. కార్మికులకు అండగా నిలిచినటువంటి రాష్ట్ర ప్రభుత్వాలు మాయమైతున్నాయని అలాంటప్పుడు ఎర్రజెండా ముందుండి బ్రతుకుతెరువు కోసం పోరాటాలు చేయడం అలవాటు ఉంది కాబట్టి మేము ఎప్పుడైనా పోరాటాల తోటి ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజయ్య, జయరాజ్, సాయిలు మరియు సిఐటియు సిగాజీ పరిశ్రమ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

# చెర్లపాలెంలో అంజనేయ స్వామి ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవం

-ముఖ్యఅతిథి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి







పాలకుర్తి,తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో శ్రీ అబయజనేయ స్వామి ఆలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం నాడు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య ఆలయ ప్రాంగణం మంత్రముగ్ధమైంది. ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలతో సమస్త గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో నిమగ్నమైంది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రాజారామ్మోహన్ రెడ్డి గారి దంపతులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయం చెర్లపాలెం గ్రామానికి ఆధ్యాత్మిక ప్రాతినిధ్యం వహిస్తోంది. గ్రామస్తుల ఏకతాటిపై ప్రయత్నంతో పునఃప్రతిష్ఠ ఘనంగా నిర్వహించడం అభినందనీయం. భగవంతుని ఆశీస్సులతో గ్రామానికి శాంతి, అభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయం మా స్వగ్రామంలో ఉండటం గర్వకారణం. భక్తుల నిబద్ధత, సమిష్టి కృషికి ఇది నిదర్శనం. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ సమైక్యతకు మార్గదర్శకాలు" అని అభిప్రాయపడ్డారు.జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ అంజనేయ స్వామి భక్తులకి ఈ ఆలయం ఆధ్యాత్మిక శక్తిని అందించే క్షేత్రంగా నిలుస్తోంది. సాంప్రదాయ విలువలు, ధార్మిక చైతన్యానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయి అన్నారు.కార్యక్రమం అనంతరం అన్నదానాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాట కరపత్రాన్ని విడుదల చేసిన డి టి ఎఫ్ మండల కమిటీ

-డి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ చందా ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, సోమవారం రోజున జడ్.పి.హెచ్.ఎస్. బాయ్స్ పాఠశాల గూడూరు నందు, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, గూడూరు డి టి ఎఫ్. మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ చందా ఆధ్వర్యంలో, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై, దశల వారి పోరాట కార్యక్రమం ""కరపత్రాన్ని""" విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్. జిల్లా కార్యదర్శి దనసరి రమేష్ మాట్లాడుతూ.. ఏకీకృత సర్వీసును రూపొందించి డిప్యూటీ, డిఇఓ, ఎంఈఓ వంటి పోస్టులను శాశ్వత పద్ధతిలో నియమకాలు చేపట్టాలని అన్నారు. డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఆగస్టు 5న, హైదరాబాదులో ఆగస్టు 23న రాష్ట్రస్థాయి మహా ధర్నాలో, ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన డియేలు, పిఆర్సి, జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లలో స్కూల్ అసిస్టెంట్లకు 40% వాటాను పునరుద్ధరించాలని అన్నారు. టి పి టి ఎఫ్ గూడూరు మండల అధ్యక్షుడు ఆదినారాయణ, ఏటి ఏ గూడూరు మండల అధ్యక్షుడు ఎం. వెంకన్న, ఏటీఎఫ్ గూడూరు మండల అధ్యక్షుడు టి. వెంకటేశ్వర రావు, టి డబ్ల్యూ టి యు గూడూరు మండలం అధ్యక్షుడు పి. శ్రీనివాస్, వివిధ సంఘాల సీనియర్ సభ్యులు పి. హరి శంకర్, రమణ, సదాశివ, సురేందర్, ప్రమీల, సంధ్యారాణి, యాకలక్ష్మి పాల్గొన్నారు.

# కమ్యూనిజాన్ని తుడిచిపెట్టడం ఎవరి తరం కాదు

-కమ్యూనిజం ప్రజల కష్టాలలో నుండి పుట్టింది.

-కమ్యూనిజాన్ని చంపడం బిజెపి, ఆర్ఎస్ఎస్ కు అసాధ్యం

-సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ లొ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య .

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 04,తెలంగాణ పత్రిక.



భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఆగస్టు 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ లో జరగనున్నాయి.ఆ మహాసభల గోడపత్రికలను సోమవారం నాడు శంషాబాద్ పట్టణంలో విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల విజయవంతానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని తెలిపారు. సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభల లో ప్రజా సమస్యలు రాజకీయ సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై సమగ్రంగా విధి విధానాలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులను మొత్తం తుదముట్టించడానికి కుట్ర చేస్తుందని 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేని భారతదేశాన్ని చూస్తారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటనలు చేయడం బాధాకరమని ఆయన విమర్శించారు. కమ్యూనిజాన్ని తుడిచిపెట్టడం ఎవరి తరం కాదని అది ఒక సైద్ధాంతిక సిద్ధాంతమని కమ్యూనిజం ప్రజల కష్టాల్లో నుండి పుట్టిందని దాన్ని చంపడం అమీషా లేదా బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లకు అసాధ్యమని తెలిపారు. రాష్ట్ర మహాసభలకు రంగారెడ్డి జిల్లా నుండి పార్టీ శ్రేణులు కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం విడుదల చేసిన పోస్టర్ విడుదల కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,కే రామస్వామి, ఓరుగంటి యాదయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం, బుద్దుల జంగయ్య, పల్నాటి యాదయ్య,బాధరాజు, నరసింహ, కన్య గారి నరసింహారెడ్డి,ఆర్ యాదగిరి, వడ్ల సత్యనారాయణ,ఎం ఏ రియాజ్,జిల్లా సమితి సభ్యులు నర్ర గిరి,సక్రు నాయక్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అండదండలతో అక్రమ వెంచర్లు

-పలుమార్లు కథనాలు వచ్చిన పట్టించుకోని వైనం

-ప్రభుత్వ ఆదాయానికి బారీ గండి...?

పాలకుర్తి,తొర్రూరు,(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య

అధికారుల అండదండలతో అక్రమ వెంచర్లు వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.దీనిపై పత్రికలో కథనాలు నో డీసులు జారీ చేశామని చెప్పి చేతులు దులుపుకున్నారు.మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం లోని గోపాలగిరి గ్రామ శివారులో బాల మైసమ్మ దేవాలయం వెనుక భాగంలో, సర్వే నెంబర్ 44/B/1/1/1/1/2, లో సుమారు రెండు ఎకరాల పైచిలుకు,నాన్ లేఔట్ వెంచర్ నిబంధనల్ని తుంగలో తొక్కుతూ భారీ స్థాయిలో వెంచర్ పనులు చేపడుతున్నారు. అనుమతులు లేని వెంచర్ లో పనులు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఈ అక్రమ వెంచర్ పై పలుమార్లు కథనాలు రాసిన అధికారులు మాత్రం నోటీసులు జారీ చేశాం,హద్దు రాళ్లు తీసేస్తామని మాటలు చెపుతు దాటవేస్తున్నారు.పట్టణంలో సొంతిల్లు కట్టుకోవాలని కళతో స్థలాలు కొనుక్కోవడానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని రియాల్టర్లు అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన



అధికారులు మామూళ్ల మత్తులో పడి చర్యలు మరిచారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**నోటీసులు జారీ చేశాం...చర్యలు తీసుకుంటాం**

గత కొన్ని రోజులుగా పలు సార్లు పత్రికలో ఈ అక్రమాలపై కథనాలు వచ్చినా, తగిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిర్వీర్యంగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. దీంతో స్థానికుల ఆరోపణలు అధికారులకు ముడుపులు అందుతున్నాయి కాబట్టి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలుచోట్ల స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అన్న తీరుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు గప్ చుప్ గా ఉండడం పట్ల అధికారులపై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.వెంచర్ నిర్వాహకులకు అధికారులు కొమ్ముకాస్తున్నారా...?అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.



**ఎం.పీ.ఓ జాడేక్కడ..?**

వ్యవసాయ భూమినీ అక్రమ వెంచర్ గా మార్చి అమ్మకాలు జరుగపుతున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఇది అధికారుల మౌనసమ్మతంతోనే జరిగిందనీ స్థానికుల ఆరోపిస్తున్నారు.ఇది ప్రభుత్వ ఆదాయానికి గండికాదా..? అయిన కూడా అధికారులు పట్టించుకోకపోవడానికి కారణం ఏంటి...? అధికారులకు ముడుపులు మట్టయా..? లేదా పట్టించుకోవడం లేదా..? రాజకీయ నాయకుల ఒత్తిడి ఏం అయిన ఉందా..? అనే విమర్శలు తలెత్తున్నాయి.తొర్రూరు ఎం పీ ఓ నిర్లక్ష్యంతో ప్రతిరోజూ పెరుగుతున్న అక్రమ వెంచర్ల సంఖ్యకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రజల నమ్మకమే దెబ్బతింటుందని పలువురు హితవుపలుకుతున్నారు.దీనిపై ఇప్పటికైనా ఎంపీవో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఇళ్ళకు అనుకొని ఉన్నా పాత వీధి ఇనుము విద్యుత్ స్తంభాలను, తీగలను తొలగించాలి

**-కాలనీ వాసుల డిమాండ్**

వాంకిడి ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక) :-

మండల కేంద్రము లోని అంబేద్కర్ కాలనీలో బస్టాండ్ నుంచి శివాలయం వరకు నలభై ఏళ్ళ క్రితం విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన మొత్తం ఐదు వీధి ఇనుము విద్యుత్ స్తంభాలున్నాయి. ఒక స్తంభం పూర్తిగా ఇంటికి అనుకొని ఉండడం తో వర్షాకాలం లో ఆ స్తంభానికి,ఇంటి గోడలకు విద్యుత్ సరఫరా అవుతున్నది. దాంతో స్తంభానికి అనుకొని ఉన్నా ఇంటి కుటుంబ సభ్యులు గత వారం రోజులుగా బిక్కు బిక్కు మని తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. దుర్గం ఆకాష్ ఇంటికి అనుకొని ఉన్న స్తంభం తో పాటు ఇంటి గోడకు మరియు రేకులకు కూడా పూర్తిగా విద్యుత్ సరఫరా కావడం తో గోడ తో పాటు రేకులు మొత్తం షాక్ కొడు తున్నదని స్తంభాలను తొలగించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని ఎప్పుడు ఎక్కడ షాక్ కు గురి అవుతామో అని కుటుంబ సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. షాక్ తో మా కుటుంబ సభ్యుల ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని అని అధికారులను ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మే నెల చివరి వారం లో మండల ఏ.ఈ గారు అంబేద్కర్ కాలనీ సందర్శించి, పాత విద్యుత్ స్తంభాలను తీగలను చూసి, వాటి స్థానంలో కొత్త సిమెంట్ విద్యుత్ స్తంభాలతో పాటు తీగలను త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాని రెండు నెలలు గడిచినా అంబేద్కర్ కాలనీలో ఏ ఒక్క విద్యుత్ శాఖ అధికారి కూడా వచ్చి చూసిన పాపాన పోలేదు. స్తంభాల ద్వారా ఇంటి గోడలకు, రేకు లకు షాక్ కొడుతుందని మండల అధికారులకు విన్నవించినా ఎవరు పట్టించుకోవడం లేదు. కుక్క కాటుకు చెప్పుదెబ్బ అని విన్నాం,ఇక్కడ విద్యుత్ షాక్ కు కూడా చెప్పు దెబ్బ అన్నట్టు గానే విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు.పాత ఇనుము స్తంభాన్ని తొలగించ కుండా ఇంటి గోడలకు మరియు రేకు లకు మధ్య విద్యుత్ సరఫరా కాకుండా ఒక చెప్పును మధ్యలో అడ్డంగా





ఇరికించారు అంటే విద్యుత్ అధికారుల పనితనం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఆకాష్ విద్యుత్ శాఖ అధికారుల పై తీవ్ర స్థాయిలో మండి పడ్డాడు. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి , పాత ఇనుము స్తంభాలను మరియ ఇంటి పైనుంచి పోతున్న పాత విద్యుత్తు తీగలను త్వరిత గతిన తొలగించి సిమెంట్ స్తంభాలను మరియు కొత్త విద్యుత్ తీగలను అమర్చలని కాలనీ వాసులకు రక్షణ కల్పించాలని, సంబంధిత జిల్లా అధికారులకు ఇంటి యజమాని తో పాటు కాలనీవాసులు వినయము గా కోరుకుంటున్నారు.

# ప్రతి గ్రామంలో సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్








**-సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్**
**-మీ ఆరోగ్యం - మా బాధ్యత**
**-ప్రతి ఇంటికి ఆరోగ్యం**
**-ఆరోగ్యవంతమైన కల్వకుర్తి లక్ష్యంగా సుంకిరెడ్డి కార్యాచరణ**

ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక) :-

నియోజకవర్గంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో గ్రామ,గ్రామాన ఏర్పాటు చేయనున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి .మొబైల్ హెల్త్ క్యాంప్"లను ఉద్దేశించి వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆరోగ్యవంతమైన కల్వకుర్తికై ప్రతి గ్రామానికి సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు మా ఐక్యత ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం నియోజకవర్గ వ్యాప్తంగా..విద్య - వైద్యం - ఉపాధి రంగాలలో ప్రతి కుటుంబానికి అండగా ఉండాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని, మా సంకల్పం ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ప్రాథమిక వైద్యసేవలు ఉచితంగా అందుబాటులో ఉంచి, ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా చూడాలనే ప్రయత్నం చేస్తున్నానని తెలియజేస్తూ, మేము ఏర్పాటు చేస్తున్న సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ లను ప్రముఖ వన్ మెడి హబ్ అనే సంస్థతో కలిసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని, సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు... ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ఉచిత ప్రాథమిక వైద్యసేవలను అందించడం, పెద్ద పెద్ద వ్యాధులను ముందుగా గుర్తించి,వాటిని అడ్డుకోకునే,సూచనలు సలహాలు, ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఆరోగ్యం పై అవగాహన కల్పించి,వారిని చైతన్య పరచడం, సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా ముఖ్యంగా... ఆధునాతన టెక్నాలజీ తో రూపొందించిన వన్ మెడి హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంటలో 150 పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ అని,ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారుమూల గ్రామ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమంతో ముందుకు వెళుతున్నామని,ముఖ్యంగా లివర్ కి సంబంధించి బిల్రుబిన్,కిడ్నీలకు సంబంధించి క్రియాటిన్,గుండెకు సంబంధించి కొలెస్ట్రాల్ మరియు కాల్షియం, యూరియా,షుగర్ మొదలగు టెస్ట్ లను ఉచితంగా మారుమూల గ్రామాల ప్రజలకు అందించి,వారికి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు.మా మొదటి క్యాంప్ ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ఈనెల 6వ తారీఖు బుధవారం రోజున ప్రారంభించబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ మెడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్ , వెల్దండ సీనియర్ నాయకులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్పు పంపిణీ చేసిన యుఫ్ టీవీ సీఈవో ఉదయ నందన్ రెడ్డి

వీణవంక ప్రతినిధి,ఆగస్టు 4( తెలంగాణ పత్రిక)



చదువు ద్వారానే సమాజంలో మంచి మార్పు వస్తుందని,వీణవంక గ్రామంలో నిరుపేద విద్యార్థులకు చదువు ఆర్థిక భారం కావద్దని, వీణవంక గ్రామంలో 100 శాతం అక్షరాస్యత సాధించాలని, విద్య ద్వారా పొందిన విజ్ఞానం ప్రపంచ స్థాయికి వెళ్తారని నమ్మిన వ్యక్తి మన పాడి ఉదయ నందన్ రెడ్డి అలాంటి వ్యక్తి తాను పుట్టిన వీణవంక గ్రామంలో నిరుపేద కుటుంబంలో తల్లి,తండ్రి చనిపోయి ఆర్థికభారంతో బాధపడుతున్న కుటుంబంలోని నిరుపేద విద్యార్థుల కుటుంబాలకి మంచి నాణ్యమైన విద్యా అందించాలని మంచి ఉద్దేశంతో 220 మంది అనాథ,నిరుపేద విద్యార్థులకు యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి నెలకి 1000 చొప్పున ఆర్థిక సాయం అందించే దానిలో భాగంగా రెండు నెలల స్కాలర్షిప్లను తన సిబ్బంది ద్వారా మొత్తం 2000 చొప్పున 220 మంది విద్యార్థులకు 4,40,000/- రూపాయల స్కాలర్షిప్ లను విద్యార్థులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది.విద్యార్థుల యొక్క ఉన్నత భవిష్యత్తు కోసం మంచి నాణ్యమైన విద్యను వారి ట్యూషన్ ఫీజు, బుక్స్, పెన్స్ ఇతర స్టడీ మెటీరియల్ కోసం వీణవంక గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామాలలోని విద్యార్థులకి అందించాలని గొప్ప లక్ష్యంతో ప్రతినెల విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందిస్తున్నారు.ఈ స్కాలర్షిప్స్ ను విద్యార్థులు వారి యొక్క చదువుల కోసం వినియోగించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్షిప్ పంపిణీలో వీణవంక మండల్ బ్రైట్ లైఫ్ కో-ఆర్డినేటర్ తాళ్లపెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగి పదవీ విరమణ పొందడం సహజం

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి**

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):



ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందడం అనేది సహజమని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. సోమవారం మండలం లోని మాదాపురం శివారు దుబ్బా తండాకు చెందిన లకావత్ యాదగిరి డ్రైవర్ గా ఉద్యోగం చేస్తూ కాకతీయ యూనివర్సిటీ ఎన్జీవో అసోసియేషన్ ప్రతినిధిగా, కేయూ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడి గా పనిచేసి మూడు రోజుల క్రితం పదవి విరమణ పొందారు. ఈ నేపథ్యంలో కేయూ అతిథి గృహంలో పదవి విరమణ పొందిన లకావత్ యాదగిరిని మాజీ మంత్రి దయాకర్ రావు శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదగిరి ఉద్యోగ వృత్తిలో తన బాధ్యతలు చక్కగా నిర్వహించారని, ఆయన సేవలు చిరస్మరణీయంగా మిగిలిపోతాయన్నారు. ఉద్యోగం చేసుకుంటూ తోటి ఉద్యోగస్తుల కోసం సంఘ ప్రతినిధిగా ఎదుగుతూ వారి సమస్యల పట్ల ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పని చేశారన్నారు. ప్రభుత్వం ద్వారా ఎదురవుతున్న సమస్యల పట్ల ఆయన పరిష్కారానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మాజీ సర్పంచ్ రాజన్న, యువజన నాయకుడు వంగ అర్జున్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, యూత్, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ధర్నాకు తరలిరావాలి ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ గీత నర్సింహా



ఆమనగల్లు ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

బీసీ రిజర్వేషన్ అమలుకై ఢిల్లీలో రేపు నిర్వహించే మహా ధర్నాకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆమనగల్లు మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా కోరారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, వెల్దండ మండలాల నుంచి బీసీలు ఢిల్లీలో నిర్వహించే ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని యాట గీత నర్సింహా కోరారు.

# బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగిస్తే ఆరోగ్యం

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి**

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):



తల్లి గర్భంలో నుంచి బిడ్డ బయట పడగానే ముర్రుపాలు పట్టిస్తే ఆ బిడ్డ ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటాడని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని నీర్మాల, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లె, ధర్మగడ్డ తండా, సింగరాజు పల్లి లోని అంగన్వాడి కేంద్రాలలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో వేరువేరుగా జరిగిన సమావేశాల్లో సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ తల్లి పాలల్లో అనేక రకమైన పోషకాలు ఉంటాయని, బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టిస్తే ఆ బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటాడన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం భుజించాలన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం గర్భిణీలు భుజిస్తే తల్లి గర్భంలో బిడ్డ ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

# సమయం పాటించని అధికారులు



ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 04

ఏన్కూర్ మండలం తహసిల్దార్ కార్యాలయం నందు వారి ఇష్టం వచ్చిన సమయంలో వచ్చి గ్రీవెన్స్ డేలో కూర్చుంటున్నారు. మేము వచ్చాము అని అటెండెన్స్ లో సంతకం చేస్తున్నారే తప్ప.. జిల్లా కలెక్టర్ సార్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం గ్రీవెన్స్ డేకు సమయపాలన ప్రకారం వచ్చి ప్రజల దగ్గర నుండి అర్జీలు తీసుకోవడానికి వారికి కష్టతరంగా మారింది. 18 శాఖల్లో నాలుగు ఐదు శాఖల అధికారులు సమయానికి వచ్చి బాధ్యతగా వ్యవహరిస్తున్నారు.కొన్ని శాఖల అధికారులు ఏదో మొక్కు బడికి వచ్చామా పోయామా అన్న చందంగా తమ ఇష్టం వచ్చిన సమయానికి వచ్చి గ్రీవెన్స్ డే లో కూర్చుంటున్నారు. ఇలాంటి వారి పట్ల జిల్లా కలెక్టర్ ఏ విధంగా చర్యలు తీసుకుంటారు వేచి చూడవలసిన అవసరం ఉంది. గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్న తహశీల్దార్ ఉదయాన్నే వచ్చి సీట్లో కూర్చుంటే, కొంతమంది అధికారులు అప్ అండ్ డౌన్ చేస్తూ సమయపాలన పాటించకపోవడం గ్రీవెన్స్ డే పట్ల వారికున్న బాధ్యత అర్థం అవుతుంది.

# హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో విద్యార్థినీలకు ఫుట్ పాయిజన్

కల్లూరు ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)



కల్లూరు ఎస్టీ గిరిజన హాస్టల్ విద్యార్థులకు ఉదయం అల్పాహారం కిచిడి తిన్న తర్వాత పదుల సంఖ్యలో విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ ఆయాసం తీవ్ర అస్తవ్యస్తతతో ప్రాణాపాయ స్థితిలో 8 సంవత్సరాల నుంచి దాదాపుగా 16 సంవత్సరాల విద్యార్థినిలు అల్లడి తలడయ్యారు విద్యార్థుల ఫుడ్ పాయిజన్ పై చరవాణి లో ఆరా తీసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కల్లూరు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ కు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర చికిత్స జరుగుతున్నందున స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థునీలా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు.

# ప్రజావాణిలో కలెక్టర్కు నిరుపేదల ఫిర్యాదులు

**-గృహలక్ష్మి డబ్బులు రాలేదు**
**-ఇందిరమ్మ ఇల్లు రాలేదు**






నర్సంపేట ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

గత ప్రభుత్వములో కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ అధికారులు ఇంటి ఇంటికి తిరిగి గృహలక్ష్మి లబ్దిదారులకు ఇచ్చిన ప్రొసిడింగ్ (గృహ అనుమతి పత్రం )వారి అందరికి డబ్బులు విడుదల చెయ్యాల అని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కి వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్. తిమ్మంపేట గ్రామములో 23మంది గృహలక్ష్మి లబ్దిదారులకు సంబంధించి డబ్బులు కలెక్టర్ నిధులల్లో గత ప్రభుత్వం డబ్బులు జమ చేయడం జరిగింది. అట్టి నిధులను లబ్దిదారులకు అందివ్వాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు దాని ఊసే లేదు లబ్ది దారులు ఉన్న ఇండ్లను కూల్చివేసి అన్ని కూడా నిర్మాణ దశలో ఉండి మధ్యలోనే ఆపి వేయడం జరిగింది వర్షాల వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు అని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామములోని లబ్ది దారులు మ్యాక సూరక్క, దండు మల్లికాంబ, బండి సంధ్య, దండు కలమ్మ, మ్యాక ఇంద్రమ్మ తదితరులు పాలుగోన్నారు.

# హలో బీసీ..చలో ఢిల్లీ.. ధర్నాకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 4( తెలంగాణ పత్రిక).



హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఢిల్లీ కి హుజురాబాద్ నియోజకవర్గం నుండి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఈ నెల 5,6,7 లలో బీసీ రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా ధర్నా లో పాల్గొననున్నారు.తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి, గవర్నర్ కు పంపిన దాని రాష్ట్రపతి ఆమోదించి తక్షణమే రిజర్వేషన్లు ఇవ్వాలని తరలి వెళ్లడం జరిగింది.ఈ కార్యక్రమం లో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, హుజురాబాద్ అధ్యక్షులు కొల్లూరికిరణ్, దేవస్థానం చెర్మన్ ఇంగిలే రామారావు, మాజీ అధ్యక్షులు నేరెళ్ల మహేందర్ గౌడ్, బ్లాక్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, ఎండీ ఆఫ్సర్, పూదరి శివకుమార్, తడిక శ్రీకాంత్, ఆవుల సంపత్ తదితరులు తరలి వెళ్లారు.

### రెడ్డిపల్లి చెరువుకు గండి..వృధాగా పోతున్న సాగునీరు

## ప్రమాదం అంచున మత్తడి.



వీణవంక ప్రతినిధి, ఆగస్ట్ 4( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ చెరువు గండి పడటంతో చెరువులో నీరు వృధాగా వెళుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరుతో చెరువులో కొంత జలకల కనిపించినప్పటికీ, మత్తడి ముందు భాగంలో భారీ బుంగపడి చెరువులో నీరు వృధాగా బయటకి వెళుతుంది. అసలే వర్షాలు లేక, చెరువులో నీరు లేక అన్నదాత ఇప్పుడిప్పుడే పొలం పనులలో నిమగ్నం కాగా, మొదలు మొదలే చెరువు గండి పడడం గందరగోళ పరిస్థితులు దాపరించాయని, అన్నదాతలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా నీటిపారుదల, రెవెన్యూ అధికారులు మేల్కొని, చెరువుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేపట్టి, సాగునీటిని నిలువచేసి, రైతులను ఆదుకోవాలని అన్నారు.

## భూ భారతి లోని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్



దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

భూ భారతి ద్వారా వచ్చిన దరఖాస్తుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా వర్గ సభ్యులు సింగారపు రమేష్ కోరారు. సోమవారం మండల సిపిఎం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ఆడేపు అండాలు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామాల ప్రజల ద్వారా భూభారతిలో పలు రకాల సమస్యలతో 2300 దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిష్కార పురోగతిని పెంచాలన్నారు. భూ సమస్యలతో సతమతం అవుతున్న కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వీలైనంత త్వరలో పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, పార్టీ మండల నాయకులు రెడ్డిరాజుల నారాయణ, సిహెచ్ మైసయ్య ,గొడిశాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అన్నప్రాస వారోత్సవాలు



గొల్లపల్లి ఆగస్టు 04తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలం లోని గొల్లపల్లి సెక్టార్ ఇబ్రహీంనగర్ రంగధామునీపల్లి దట్నూరు రాపల్లి అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా పిల్లలకి అన్నప్రాస నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు మంచి పౌష్టికి ఆహారం తీసుకోవాలని మరియు బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని,ఆరు నెలలు వచ్చే వరకే తల్లిపాలు మాత్రమే తాగించాలని తెలియజేశారు తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని వ్యాధి నిరోధక శక్తిని కలిగిస్తాయి తొందరగా జీర్ణం అవుతాయి అనేక పోషకాలు ఉంటాయి కాబట్టి పిల్లలకు రెండు సంవత్సరాల వచ్చేవరకు అనుబంధ పౌష్టికాహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జానకి, జ్యోతి,ఏఎన్ఎం చిలకమ్మా, బుజ్జమ్మ సుమలత, సెక్రెటరీ స్రవంతి అంగన్వాడి టీచర్లు తాంద్ర రమదేవి, జలజ,రాజేశ్వరి, మంజుల ఆశా వర్కర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

### కోటిలింగాల కోటేశ్వరస్వామి దేవాలయానికి

## నీటి మోటార్ బహుకరణ



వెల్గటూర్ ఆగస్టు 04(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలం కోటిలింగాలలోని శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో నీటి మోటార్ అవసరం ఉన్నందున సమస్య గురించి తెలియగానే వెంటనే స్పందించిన కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు వేల్పుల బాబు 10000 రూపాయల విలువగల కరెంట్ మోటార్ ని ఇవ్వటం జరిగింది.అనంతరం,ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుమ్ముల వెంకటేష్,గుంత సంతోష్, ధర్మాజీ గంగారం,బండారి నరేష్, నోముల వెంకటరెడ్డి,వడకపురం తిరుపతి,అర్చకులు శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-కొమ్మల,విశ్వనాధపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల నియోజకవర్గం ఆగస్టు 4 తెలంగాణ పత్రిక





గీసుగొండ మండలం కొమ్మల,విశ్వనాధపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల తీరును అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా అన్ని విధాలుగా అధికారులు సహకరించాలన్నారు.ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అత్యధిక ధరలకు ఇసుక సరఫరా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు.ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భీమ గాని సౌజన్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్. నియోజకవర్గ అధికారి ప్రతినిధి చాడ కొమరారెడ్డి. జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్, కొమ్మల ఆలయ మాజీ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన

-బిజెపి పార్టీ నాయకులు

-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుల పిలుపుమేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి పథకాలు వివరించడం జరిగింది..

-ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా

-జాతీయ కౌన్సిల్ మెంబర్,మాజీ రాజ్య సభ సభ్యులు గరికపాటి మోహన్ రావు.

-మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్.

-జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు..





నల్లబెల్లి ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

భారత రాజ్యంగా నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి,స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి,ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ కరపత్రాలు ,డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి సంక్షేమ పథకాలను వివరించారు..సోమవారం రోజు గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే ,అందులో భాగంగా కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తున్నది..రైతు వేదికలు ,పల్లె ప్రకృతివనం,వైకుంఠదామలు, టాయిలెట్స్, ఎరువుసబ్సిడీ, పీఎం విశ్వకర్మ,ముద్రలోన్స్, సిసి రోడ్లు ,వీధిలైట్లు ,అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని వివరించారు.. అదేవిధంగా ఈరోజు దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నది మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్ వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత మన ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ కే దక్కుతుందని తెలిపారు ..అదే విధంగా ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా ఈరోజు నాలుగో స్థానానికి ఆర్థికంగా చాలా స్ట్రాంగ్ గా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్నది అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేళ్లు పాలించి ఏదో మాయ మాటలు చెప్పి తన పది సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకున్నది తప్ప రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదు .. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు అని 160 అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా ప్రజలకు నెరవేర్చలేదు ..కాబట్టి ఇప్పుడు కేవలం బీజేపీ పార్టీ మాత్రమే దేశం, రాష్ట్ర స్థానిక గ్రామాలలో ప్రతి ఆర్థిక సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వానిదే కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ కూడా రేపు రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచు ,వార్డ్ మెంబర్లను మన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి మన గ్రామాలను చాలా సుభిక్షంగా దినదినాభివృద్ధి పరంగా మన గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించుకుందామని అన్నారు..ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రభారి నాంపల్లి శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను ,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,మండల ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పై సమగ్ర విచారణ పూర్తి స్థాయిలో జరపాలి

-బాధ్యులైన అధికారుల పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలి

-ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్



కల్లూరు ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

కల్లూరు లోని యన్ ఎస్ పీ కార్యాలయంలో గల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఉదయం తీవ్ర ఫుడ్ పాయిజన్ చోటుచేసుకుంది హాస్టల్లో ఉంటున్న 80 మంది విద్యార్థినులందరూ ఉదయం కిచిడీ తిన్న వెంటనే వారిలో 42 మంది విద్యార్థినులు కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలు, తలనొప్పి, బలహీనతతో అస్వస్థతకు గురయ్యారు వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో వరుసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ డివిజన్ అధికారి జిల్లా అధికారి దీనిపై స్పందిస్తూ చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ కోరారు ఈ తరహా ఘటనలు విద్యార్థుల భద్రతపై సందేహాలను కలిగిస్తున్నాయి ఇది ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనం అని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారుఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఆహార ప్రమాణాలు హాస్టల్ సదుపాయాల పై సర్వే నిర్వహించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు ఫుడ్ పాయిజన్ గురైన గిరిజన బాలికలకు మెరుగైన వైద్యం ప్రభుత్వ యంత్రాంగం అందించాలని శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర సర్కార్ ను కోరారు.

## మండల ప్రత్యేక అధికారిగా ఎ శ్రీనివాసరావు



గుండాల, తెలంగాణ పత్రిక :

గుండాల మండల ప్రత్యేక అధికారిగా యాదాద్రి భువనగిరి జిల్లాచేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు ఎ శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు.

# అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

-189 దరఖాస్తుల రాక

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక ఆగస్టు 04

ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించారు. మొత్తం 189 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు.ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు. రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖకు 50, డీఆర్డీఓ 17, ఉపాధి కల్పన శాఖ, ఎస్డీసీకి ఎనిమిది చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారికి ఆరు చొప్పున, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం, జిల్లా పంచాయతీ కార్యాలయానికి ఐదు చొప్పున, సెస్, జిల్లా వ్యవసాయ అధికారి, ఎస్పీ ఆఫీస్ కు మూడు చొప్పున, జీజీహెచ్, ఈఓ వేములవాడ రాజరాజేశ్వర ఆలయానికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి.

భూ సమస్యను వెంటనే పరిష్కరించాలి

భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లను కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొలకాని శంకరయ్య, లస్మయ్య ఇద్దరు అన్నదమ్ములకు చెందిన 28 గుంటల వారసత్వ భూమిని లస్మయ్య కొడుకు రవి.. శంకరయ్యకు తెలియకుండా 2016లో ధరణిలో పట్టా చేసుకున్నాడు. దీంతో శంకరయ్య గత ఏడాది కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. వారసత్వ భూమిపై విచారణ చేసి ఇద్దరికీ సమానంగా పంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ క్షేత్రస్థాయిలో సర్వే చేసి నివేదికను సిరిసిల్ల ఆర్డీఓకు పంపగా, అక్కడ పెండింగ్ లో ఉంది. ఈ క్రమంలో తన భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో శంకరయ్య ఫిర్యాదు చేయగా, వెంటనే సిరిసిల్ల ఆర్డీఓను పిలిచి తానూ ఆదేశించినా భూ సమస్యను పరిష్కరించరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.





## మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో పున:ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు

**-వెల్దుర్తి మండల బిజెపి పార్టీ ఇంచార్జ్ అశోక్ సాదుల**

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,04 (తెలంగాణ పత్రిక):

శివ్వంపేట మండలంలోని చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం సి ఆర్ ఎఫ్ సెంట్రల్ రోడ్ ఫండ్ ద్వారా నిధులను విడుదల చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితమే ఈ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ రోడ్డు మొదటి దశలో ఉసిరికపల్లి, భీమ్లా తాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ వరకు పూర్తయింది. రెండవ దశలో చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై రాష్ట్ర ప్రభుత్వం మరియు రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మధ్యలోనే



నిలిచిపోవడం జరిగింది. ఈ విషయమై భారతీయ జనతా పార్టీ యువ నాయకులు, వెల్దుర్తి మండల ఇన్చార్జి అశోక్ సాదుల గత పదిహేను రోజుల క్రిందట మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని కలిసి ఆగిపోయిన రోడ్డు పరిస్థితి గురించి వివరించడం జరిగింది. దానికి స్పందించిన ఎంపీ రోడ్డు సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి వీలైనంత త్వరగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని హెచ్చరించారు. ఇప్పుడు ఈ రోడ్డు విస్తరణ పనులు పున:ప్రారంభమయ్యాయి. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిత్యం వహించిన సునితా లక్ష్మారెడ్డి తన స్వగ్రామానికి రోడ్డు తీసుకురాలేని ఘనత ఆమెకు దక్కిందని ఎద్దేవా చేశారు. గతంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ ఎమ్మెల్యేగా చిలుముల మదన్ రెడ్డి ఉన్నప్పటికీ ఆయన ఈ రోడ్ల గురించి పట్టించుకోలేదని తెలియజేశారు. రాష్ట్రంలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి అభివృద్ధి పైన ఊసే లేదని, దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. శివ్వంపేట మండలంలో రోడ్ల గురించి మరియు ఏ ఇతర సమస్యల గురించైనా ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ అనివెల్దుర్తి మండల బిజెపి పార్టీ ఇంచార్జ్ అశోక్ సాదుల చెప్పుకొచ్చారు.

## భద్రాచలం పాదయాత కు బయలుదేరిన బిజెపి రాష్ట్ర నాయకుడు వేణుమాధవ్, అనుచరులు

సదాశివపేట, ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక)

హిందూ ధర్మంపై జరుగుతున్న అసాంఘిక శక్తుల దాడులను నిరసిస్తూ, హైందవ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని, లోక కళ్యాణమును కాంక్షిస్తూ సదాశివపేట పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ భద్రాచలం సీతారామ చంద్రుల పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర సోమవారం సదాశివపేట పట్టణంలోని కృష్ణానగర్ కాలనీ లో గల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుండి వేద బ్రాహ్మణుల ప్రత్యేక పూజలు, ఆశీర్వచనములతో ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కొవ్వూరు సంగమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై ఇటీవల దాడులు జరుగుతున్నాయన్నారు. సమాజంలో అలజడిని సృష్టించే అసాంఘిక శక్తుల మూలాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన



అవసరం ఉందన్నారు. హిందూ దేవాలయాలు వాటి ఆస్తులు, హిందూ మహిళలు, సనాతన ధర్మం సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు హిందువులంతా సంఘటితంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు దేశ్పాండే, కొవ్వూరు సంగమేశ్వర్, ఓదెల మాణిక్ రావు, సర్వోత్తమ శర్మ, వెంకటరమణ ఆచార్య, కొత్త రమేష్, సగ్గం రాములు, పల్లె నాగేష్ యాదవ్, ఆంజనేయులు



యాదవ్, కుమ్మరి రాజు, బెస్త రాము ,కుమ్మరి రాజు, శ్రీధర్, కంబాలపల్లి ఆంజనేయులు, ఆత్మకూరు రాజు, విజయ్, మాజీ కౌన్సిలర్ గుండు రవి, ఆదిత్యాకులకర్ణి, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ గౌడ్, సుధాకర్ రెడ్డి, విష్ణు,ద్వారక రవి,తదితరులు పాల్గొన్నారు.

## ద.మ.రైల్వేలో ఈ నిరీక్షణ చూస్తే ఎన్ని రైళ్లు కావాలో

**-నాలుగైదు వందలకు పైగా వెయిటింగ్ లిస్టు**
**-మూడేళ్లలో కోటి మంది టికెట్ల రద్దు**
**-అందులో 66 శాతంపైగా స్లీపర్ క్లాస్ ప్రయాణికులు**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్04 తెలంగాణ పత్రిక

: కుటుంబంతో సహా గ్యాంగ్‌టక్ వెళ్లాలనుకున్న చిన్న బాబు రైలు టికెట్లకు ప్రయత్నిస్తే వెయిటింగ్ లిస్టు కనిపించింది. ప్రయాణానికి ఇంకా 20 రోజుల సమయం ఉంది కాబట్టి అప్పటివరకు కన్ఫర్మ్ అవుతుందని నమ్మకం పెట్టుకున్నారు. బయల్దేరాల్సిన రోజు రానే వచ్చింది.కానీ టికెట్ కన్ఫర్మ్ కాలేదు.దాంతో ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ద.మ.రైల్వే జోన్‌లో గడిచిన మూడేళ్లలో ఏకంగా కోటి 9 లక్షల మంది టికెట్లు రద్దయ్యాయి.దీనిప్రకారం సగటున ఏడాదికి 36.3 లక్షల మంది రైలు ప్రయాణానికి దూరం అవుతున్నారు.ఈ లెక్కన ప్రయాణికుల ఇక్కట్లు తప్పాలంటే ఎన్నెన్ని రైళ్లు కావాలో రైల్వే శాఖ ఆలోచన చేయాలి.

**కొవిడ్ తర్వాత భారీగా ప్రయాణాలు**

కొవిడ్ తర్వాత ప్రజల్లో చాలా మార్పు వచ్చింది. ప్రకృతి పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రాలకు వెళ్లిరావడం బాగా పెరిగింది.ఇదే సమయంలో మరోపక్క విమాన టికెట్ల ధరలూ భారీగా పెరిగాయి.దీంతో ఎక్కువ మంది రైలు ప్రయాణానికే మొగ్గు చూపుతున్నారు.ఏ రైలును చూసినా సగటున నాలుగైదు వందలకు పైగా వెయిటింగ్ లిస్టు కనిపిస్తోంది. దీంతో చాలామంది బుకింగ్‌కు దూరంగా ఉంటున్నారు . తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి సికింద్రాబాద్ , ఢిల్లీ , విశాఖపట్నం, రాజమండ్రి , కాకినాడ, చెన్నై , తిరుపతి , బెంగళూర్ , నర్సాపూర్ , మచిలీపట్నం, విజయవాడలకు రైళ్లు సరిపోవడం లేదు. పండగలు , వేసవి సెలవుల్లో ఈ సమస్య మరీ ఎక్కువ ఉంది.

**వేగవంత రైళ్లకు డిమాండ్**

టికెట్ ధర ఎక్కువైనా వేగంగా ప్రయాణించే వందేభారత్ , రాజధాని,దురంతో,శతాబ్ది వంటి రైళ్ల టికెట్లకు డిమాండ్ ఎక్కువుంటోంది . అన్నీఏసీబోగీలైనా , సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య రెండు వందేభారత్‌లు ఉన్నా టికెట్లు వేగంగా అయిపోతున్నాయి .

స్లీపర్ , సెకండ్ సిటింగ్ , ఛైర్‌కార్

గడిచిన మూడేళ్లలో టికెట్‌లు కన్ఫర్మ్ కానివారు1.09 కోట్ల మంది ఉండగా అందులో ఏకంగా 72.13 లక్షల మంది (66%) స్లీపర్ క్లాస్‌ల్లో బుక్ చేసుకున్నవారే.ఛైర్‌కార్ బోగీల్లో ఏడాదికి 1.15 లక్షల మందికి రిజర్వేషన్ దొరకట్లేదు. సెకండ్ సిటింగ్ ప్రయాణికులు సగటున ఏడాదికి నాలుగు లక్షల మంది ఉంటున్నారు.



**క్లోన్ రైళ్లు**

ఐదారొందల పైచిలుకు వెయిటింగ్‌లిస్టు ఉండే ప్రధాన రైళ్లకు అదేరోజు, అదే రూట్‌లో క్లోన్ రైలు నడిపించాలి.ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని కోచ్ ఫ్యాక్టరీల్లో బోగీల ఉత్పత్తి పెంచాలి. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడినట్లు.

**రూ. 395 కోట్ల ఆదాయం కోల్పోయిన ద.మ.రైల్వే..**

టికెట్‌లు కన్ఫర్మ్ కానప్పుడు ద.మ.రైల్వే కూడా ఆర్థికంగా నష్టపోతుంది.గడిచిన మూడేళ్లలో ఇలా రూ. 395.03 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసింది.అదనపు బోగీలను ఏర్పాటు చేయడం వంటివి చేస్తే ఈ మేరకు రైల్వేకు ఆదాయం సమకూరేది. మరోవైపు క్యాన్సిలేషన్ ఛార్జీల రూపంలో 1 టికెట్ పై స్లీపర్ క్లాస్ ప్రయాణికుడు నుంచి సగటున రూ .120 భారీ నష్టపోతున్నాడు..

## సమీకృత మార్కెట్ పనులు ప్రారంభించాలని రోడ్డుపై ధర్నా

**-శిలాఫలకం వేశారు పనులు మరిచారు**
**-వ్యాపారుల కష్టాలు వర్ణింప తరమా..**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రోజువారి కూరగాయల మార్కెట్ సంత ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతుంది ప్రతిరోజు రైతులు పండించిన కూరగాయలు అమ్మకం కోసం దూర ప్రాంతల నుండి వచ్చి ఇక్కడ అమ్మకాన్ని కొనసాగించడమే కాకుండా చిరు వ్యాపారులకు కూడా జీవనోపాది నిచ్చే మార్కెట్ సముదాయాన్ని గత పాలకవర్గం సమయంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుగా ఎంపికైనందున అధునాతన మార్కెట్ నిర్మాణం కోసం నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ద్వారా 50 లక్షల రూపాయల మంజూరు చేయగా అప్పటి ఐటి శాఖ మంత్రి సిరిసిల్ల స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు 50 లక్షల రూపాయల విలువచేసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మిస్తామని శిలాఫలకం వేశారు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మంజూరు నిర్మించబోతున్నారని అప్పుడు ఉన్న రేకుల షెడ్డులను మార్కెట్ సముదాయాన్ని, గ్రామపంచాయతీ భవనాన్ని కూలగొట్టి అధునాతన నిర్మిస్తామని చెప్పి నేటికీ మార్కెట్ సముదాయాన్ని నిర్మించలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న నేటికీ మార్కెట్ పనులు



ప్రారంభం కాకపోవడంతో నిత్యం కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు కొత్తది నిర్మిస్తారన్న వారి ఆశలు అడియాశలు అయిపోయి ఆందోళన చెందుతూ గోడును వెళ్ళబోస్తున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని లేనిచో రానున్న రోజులలో గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోడె రమేష్ డిమాండ్ చేశారు ఈ



కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు గడ్డమీద ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ ప్రధాన కార్యదర్శిలు విగ్నేష్ గౌడ్ మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింలు ఎలేందర్ కార్యదర్శి తోక స్వామి సీనియర్ నాయకులు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ పంగ బాలరాజు చంద్రం యాదవ్ పుల్యా నాయక్ సత్యం దేవరాజు దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ ఎల్లం శ్రీనివాస్ చారి ప్రశాంత్ సంతోష్ నరేష్ నవీన్ నారా గౌడ్ నరేష్ రాజేష్ రైతులు చిరు వ్యాపారులు చిలుక ఎల్లం, గంజి దేవవ్వ, గంజి నారాయణ, సుతారి చంద్రకళ, సుందరగిరి పోచవ్వ, సాయిని వెంకటలక్ష్మి, స్వప్న, రాజ్యలక్ష్మి, సిరిసిల్ల రాజవ్వ, తోపాటు ఇతరులు పాల్గొన్నారు

## సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పి శివకుమార్ గౌడ్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆగస్టు 4(తెలంగాణ పత్రిక):-

రంగారెడ్డి జిల్లా ఆగస్టు 2 మొయినాబాద్ లో జరిగిన 17వ మహాసభలలో తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన నాయకులకు జిల్లా కౌన్సిల్లో కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారు.విద్యార్థి యువజన సంఘాలలో క్రియాశీలకంగా పని చేస్తున్న పి.శివకుమార్ గౌడ్ ను సిపిఐ జిల్లా కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది.అదేవిధంగా ప్రస్తుతం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న కాటంరాజు ను,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీకి చెందిన శ్రీకాంత్ ను సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం పనిచేస్తామని,మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకై పోరాడుతామని,విద్యార్థి,యువజన ఉద్యోగుల హక్కుల సంరక్షణ కోసం పాటుపడతామని వారు అన్నారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు ప్రాధాన్యం ఇస్తూ బలమైన చోట్లలో పోటీ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మొయినాబాదులో జరిగిన రంగారెడ్డి జిల్లా 17వ మహాసభల లో ఆమోదించబడిన తీర్మానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,బలమైన ప్రజా పోరాటాలను నిర్వహిస్తామని వారు తెలిపారు.23 మందితో ఏర్పడిన జిల్లా కార్యవర్గం,65 మందితో ఏర్పడిన జిల్లా కౌన్సిల్లో తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులకు చోటు దక్కడం పై రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా నాయకత్వానికి ప్రత్యేకమైన







అభినందనలు తెలియజేశారు.

## ఐఏఎల్ ఆధ్వర్యంలో ఘనంగా పద్మనాభ రెడ్డి 12 వర్ధంతి.



కోదాడ : ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)

ప్రగతిశీల భావాలతో పౌరహక్కుల రక్షణకు హైకోర్టు సీనియర్ న్యాయవాది ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ పద్మనాభ రెడ్డి అవిశ్రాంత పోరాటం చేశారని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. సోమవారం ఆయన 12వ వర్ధంతి సందర్భంగా కోదాడ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అట్టడుగు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం హైకోర్టులో నిరంతరం న్యాయపోరాటం సాగించి బాధితులకు అండగా నిలిచిన మహనీయుడు పద్మనాభ రెడ్డి అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన తన గళాన్ని వినిపించి బాధితులకు అండగా నిలిచేవారని పేర్కొన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గట్ల నరసింహారావు, కోదాడ అధ్యక్షులు అబ్దుల్ రహీం, కార్యదర్శి వెంకటాచలం, సీనియర్ న్యాయవాది సుధాకర్ రెడ్డి, శరత్ బాబు, యశ్వంత్, సిలివేరు వెంకటేశ్వర్లు, ఉయ్యాల నరసయ్య, హేమలత, మురళి, శ్రీధర్,వెంకన్న, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి కేజీబీవీ లో హిందీ అతిథి ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్ల

**-ప్రిన్సిపాల్ ఫాతిమా బేగం తెలిపారు**

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,04 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఫాతిమా బేగం సూచించారు. కేజీబీవీలో హిందీ బోధన చేయుటకు అతిథి ఉపాధ్యాయుల నియామకం చేపడుతున్నట్టు ఆమె పేర్కొన్నారు. బి,ఈడి తో కూడిన హిందీ పట్టబద్రులు చేసుకోవాలని, ఒక సంవత్సరం విద్యా బోధన చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈనెల ఎనిమిదో తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## న్యాయ కళాశాల సాధన కై ప్రాజెక్టు అధికారి వినతి పత్రం

**-ఆదివాసుల విద్య చైతన్యమే లక్ష్యం...జి ఎస్ పి సోంది వీరయ్య**



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఆగస్టు 4

ఆదిమ తెగలను విద్య రంగంలో చైతన్యం చేయటమే లక్ష్యంగా ముందుకు పోతామని గోండ్వానా సంక్షేమ పరిషత్ స్టేట్ కన్వీనర్ సోంది వీరయ్య అన్నారు.భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,సోమవారం ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ ఏ,పి,ఓ వసంతరావు కి మెమొరాండం ఇవ్వడం జరిగింది.అనంతరం గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సొంది వీరయ్య మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ బిడ్డలను విద్యారంగంలో ముందుకు రాణించేందుకు లా కళాశాల ఎంతో కొంత మేలుచేస్తుందని,అందుకే ఆదిమ తెగల కోసం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసుల విద్య చైతన్యమే లక్ష్యం గోండ్వానా సంక్షేమ పరిషత్ పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొన్నారు.

## లింగన్నపేటలో క్షయ వ్యాధిపై అవగాహన

**-టి బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం ద్వారా**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని లింగన్నపేట ఉప ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో టి.బి సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్ మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ,దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 208 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 14 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 22 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్ రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000 రూపాయల పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ఓ రమేష్,టి.బి సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్, టిబి నోడల్ అమరావతి,కృప,రాజమణి, ఎంఎల్ హెచ్ పి వనజ, ప్రియాంక,ఏఎన్ఎం ప్రమీల, మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'సదాశివనగర్ ఎస్సై సన్మానించిన బిజెపి నాయకులు'



ఎల్లారెడ్డి, ఆగస్టు4(తెలంగాణ పత్రిక):
సదాశివనగర్ మండల నూతనంగా నియమితులైన ఎస్సై పుష్పరాజ్ ను మండల బీజేపీ పార్టీ నాయకులు పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు,తిరుమల చక్రధర్ గౌడ్,సీనియర్ నాయకులు మార రమేష్ రెడ్డి,మోహన్ రాజ్,జిల్లాల రమేష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు గంగాధర్,సాగర్ రెడ్డి,కోట్ల రమేష్,క్యామ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఎపిఎం బాలకృష్ణ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సన్మానం

తెలంగాణ పత్రిక ఆగస్టు 04
రాయికోడ్ మండల నూతన ఐకెపి ఎపిఎం బాలకృష్ణ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అల్లాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ రాయికోడ్ మండలం కురుమ సంఘం యూత్ అధ్యక్షులు అంజి మరియు శ్రీనిధి మేనేజర్ అంజయ్య సీసీలు శివయ్య జి నర్సింలు యాదయ్య హనుమంత్ రెడ్డి భార్గవి ఐకెపి సిబ్బంది వసంత్ కుమార్ శ్రీదేవి తదితరు లు పాల్గొని ఏపిఎం గారిని సన్మానించడం జరిగింది.





## విద్యుత్ వైర్లను సరిచేయాలి



జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)
జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామంలో ఉన్న సుందరయ్య కాలనీ ఫైర్ స్టేషన్ వెనకాల గల విద్యుత్ సర్వీస్ నెంబర్లు 3513, 5731, 5044 విద్యుత్ కేబుల్ వైర్లను సరిచేయాలని సిపిఎం నాయకులు కోరారు. సోమవారం వారు సుందరయ్య కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు స్థానిక సబ్స్టేషన్కు వెళ్లి విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. సుందరయ్య కాలనీలో పలుచోట్ల విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని సరి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కనికరపు అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో కూకటి కారు బుచ్చయ్య,సిపిఎం సీనియర్ నాయకులు దాసండ్ల రాజన్న, మండల కమిటీ నాయకులు మగ్గిడి జయ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మిరియాల విజయ, జంగ తిరుపతి, వొడిపల్లి యశోద, బొమ్మిడి సత్తవ్వ, శారద, వెంకవ్వ, మల్లేశ్వరి, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సెఫ్టీ విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల బలవుతున్న కాంట్రాక్టు కార్మికులు

-అధికారులకు కాంట్రాక్టు కార్మికులంటే ఎందుకు చులకన భావము.

మందమర్రి టౌన్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)
మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సివిక్ 3-జోన్ లో విధుల్లో ఉన్న కాంట్రాక్టు కార్మికునికి పాము కాటు వేయడం జరిగింది. సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడం దుర్మార్గం.సివిక్ కాంట్రాక్టు కార్మికులకు కనీస సెఫ్టీ పరికరాలు ఇవ్వకుండా పనులు చేయిస్తున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారు.పాము కాటుకు గురైన కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలి.తను కొలుకునే వరకు వేతనంతో కూడిన సెలవు ఇప్పించాలి. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు డిమాండ్ చేస్తుంది




## యువత చూపు భాజపా వైపు

-బీజేపీ లో చేరిన యువకులు

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:
యువత చూపు భాజపా వైపు ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, భాజపా సీనియర్ నాయకులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు,మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ అన్నారు సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన యువకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భాజపా పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ప్రసాద్ గౌడ్, దీపక్ రావ్,శ్రీకాంత్,మాటూరి జయరాజ్,సొల్లు లక్ష్మి,ఆంజనేయ గాడ్ తదితరులు ఉన్నారు



## విద్యాసంస్థల్లో కౌన్సెలర్లుగా సోషల్ వర్కర్లను నియమించండి

-విద్యార్థుల ఆత్మహత్యలు నివారించండి
-హనుమకొండ కలెక్టర్ కు సోషల్ వర్క్ అభ్యర్థుల వినతిపత్రం

హనుమకొండ ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)
మానసిక ఆందోళన కారణంగా కొన్నేళ్లుగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టేందుకు అన్ని విద్యాసంస్థల్లో తమను కౌన్సెలర్లుగా నియమించాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తెలంగాణ సోషల్ వర్క్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలో చదువుతున్న ఎంతో మంది విద్యార్థులు కొందరు పరీక్షలకు సంబంధించిన ఒత్తిడి, కుటుంబంలో సమస్యలు, తల్లిదండ్రులు తమ ఇష్టానికి



విరుద్ధంగా చదివించడం, చదువంటే ఇష్టం లేకపోవడం, కొంతమంది ఉపాధ్యాయులు, సీనియర్ విద్యార్థుల వేధింపుల్లాంటి అనేక కారణాలతో మానసికంగా కుంగుబాటుకు గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడాలని, ఒత్తిడికిలోనై బలవన్మరణాలకు పాల్పడకుండ నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. అందుకే 100 మంది విద్యార్థులున్న ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా క్వాలిఫైడ్ కౌన్సెలర్ లేదా సోషల్ వర్కర్ ను నియమించాలని జూలై 25న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని, ఆ ఆదేశాలను వెంటనే రాష్ట్రంలోనూ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల్లో మనోధైర్యం నింపేందుకు, మానసిక ఆందోళన నుంచి బయటపడేసేందుకు ప్రాక్టికల్ గా కౌన్సెలింగ్ ఇచ్చేవిధంగా మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎం ఎస్ డబ్ల్యూ) కోర్సులో భాగంగా శిక్షణ పొందిన అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారని, వారిని విద్యాసంస్థల్లో మెంటల్ హెల్త్ కౌన్సెలర్లుగా నియమించి ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ సోషల్ వర్క్ అసోసియేషన్ సభ్యులు మాలవత్ తిరుపతి, చట్ల సతీష్, మంద నరేష్,కిరణ్ కుమార్, చంద్రశేఖర్, చరణ్ ఉన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం







-ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తాం
-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక):-
గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని అనాజ్ పూర్,గుంతపల్లి,మజీద్ పూర్ గ్రామాలలో దాదాపు 80 లక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.మొదటగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనాజ్ పూర్ గ్రామంలో పెద్ద ఎత్తున ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఘన స్వాగతం పలికారు.అనాజ్ పూర్ గ్రామంలో ఏడు తలకాయల మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తో కలిసి పాల్గొని,అనంతరం హరిత హారం కార్యక్రమంలో అధికారులు,మహిళ సంఘం సభ్యులతో పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులు అయినా మంజూరు చేస్తామని,అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు.ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నామని చెప్పారు.ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని 200 యూనిట్లలోపు గృహ జ్యోతి అమలు చేస్తున్నామని,అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు,సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని,రైతు బరోసా,రైతు ఋణ మాఫీ అందించామని తెలిపారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని,వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వంలో అభివృద్ధికి గ్రామాలు నోచుకోలేదని కేవలం గత ప్రభుత్వం కమిషన్లు దండుకోని గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రోజు ప్రజల కోసం పని చేస్తున్నామని చెప్పారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కర చారి,మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్,గుంతపల్లి మాజీ సర్పంచ్ కరిమెల వెంకటేష్,మాజీ ఎంపీటీసీ శ్రీమతి మేడిపల్లి బాలమ్మ వెంకటేష్,నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్,శ్రీ ఏళ్ల బాల్ రెడ్డి,ఏళ్ల నరేందర్ రెడ్డి,ఏర్కలి అశోక్ గౌడ్,పాలెం శ్రీనివాస్ గౌడ్,ఏర్పుల శివయ్య,నార్లకొండ శ్రీశైలం యాదవ్,కంటేకార్ రమేష్,శ్రీధర్,ఎండీ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత స్థానాలు సాధించవచ్చు

కోదాడ: ఆగస్టు 04( తెలంగాణ పత్రిక )
తమ విద్యార్థి జీవితంలో విద్యార్థులు రియల్ హీరోలైన తల్లిదండ్రులు, టీచర్లు, దేశ క్షేమం కోసం కృషి చేసే సైనికులు, రైతులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ సుధీర్ సంద్ర అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎస్ ఆర్ ఎస్ కళాశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ , పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ జీవితంలోనే విద్య తోనే ఉన్నత స్థానాలు, మర్యాద, గౌరవం లభిస్తాయన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ నుండి 6 సంవత్సరాల పాటు కష్టపడితే వారి జీవిత గమనం సాఫీగా సాగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు ఆకర్షణలకు లోను కాకుండా, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు కష్టపడాలని కోరారు. తమ పిల్లల బాగు కోసం తల్లిదండ్రులు కష్టపడతారని, వారి కష్టాన్ని గమనించి భవిష్యత్తులో వారికి కష్టాలు లేకుండా పిల్లలు చదువుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువున్నప్పుడే వారు మంచి ఫలితాలు సాధిస్తారని, విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ కాలేజీ లో విద్యార్థులకు చదువు పై ఇష్టాన్ని పెంచే విధంగా విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాలేజీలో నిర్వహించిన పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ. వీ, అకడమిక్ డైరెక్టర్ మైనం రామయ్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## బీసీల కోసం ఆనాడే కొట్లాడిన నాగుల మల్లయ్య

-నాగుల మల్లయ్య పురస్కార అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్



సిరిసిల్ల టౌన్ ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నాగుల మల్లయ్య స్మారక పురస్కార అవార్డును ఈ ఏడాది చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. వివిధ రంగాలలో ప్రతిభామూర్తులైన కవులు, కళాకారులకు ప్రతి ఏటా నాగుల మల్లయ్య స్మారక పురస్కారాన్ని అందజేస్తున్నారు. దీనిలో భాగంగా ఈరోజు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పురస్కార ప్రధాన కార్యక్రమంలో చేనేత కళాకారుడు వెల్తి హరిప్రసాద్ కు నాగుల మల్లయ్య స్మారక పురస్కార అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు మూడు రోజులపాటు వివిధ రూపాల్లో విజ్ఞాపనలతో పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. నాగుల మల్లయ్య బీసీల కోసం గతంలోనే అనేక పోరాటాలు చేశారని, బీసీలు రాజకీయంగా ఎదగాలని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. గత మూడు దశాబ్దాలకు పైగా వారిని స్మరించుకుంటూ రంగాలలో ప్రతిభ చూపిన వారికి పురస్కారాలు అందజేయడం పట్ల నాగుల కుటుంబ సభ్యులను అభినందించారు. తెలంగాణలో రాజకీయ విద్య, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం ఆమోదింపజేసి 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది అన్నారు. దీనిపై కాలయాపన జరుగుతుండడంతో ఆర్డినెన్స్ తీసుకువచ్చిన కూడా ఆమోదింప చేయలేదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, గడ్డం నర్సయ్య, చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, నాగుల మల్లయ్య స్మారక అవార్డు కమిటీ నాగుల సంతోష్ గౌడ్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బ్రో జోన్, ఫ్యాషన్ హబ్, మెన్స్ వేర్ నూతన షాపు ప్రారంభం

-హోల్ సేల్ రిటైల్ ధరకు లభించును



తెలంగాణపత్రికవలిగొండమండలంయాదాద్రి ఆగస్టు 04.
వలిగొండ మండల కేంద్రంలో బ్రో జోన్ ఫ్యాషన్ హబ్ నూతన షాపును ప్రోపరేటర్ రచ్చ మణిదీప్ సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా అందుబాటైన ధరలో తాము తెచ్చిన దరకు అత్య అధిక విలువను కలిగి ఉందని ఈ పట్టణానికి చెందిన కస్టమర్లకు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక జిన్ ప్యాంట్లు టీ షర్టు ఫ్యాషన్ హబ్ లభించునని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రచ్చ యాదగిరి లక్ష్మి. రచ్చ సౌజన్య గణేష్. రచ్చ సునీత శ్రీనివాస్. చంద్రమ్మ సూర్యనారాయణ. అనూష. కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు

## స్నేహబంధానికి నిదర్శనంగా ఇన్‌స్టామార్ట్ రైడర్స్



కరీంనగర్‌టౌన్,రాపాకశంకర్,
ఆగస్టు4(తెలంగాణ పత్రిక )
కరీంనగర్ లోని ఇన్‌స్టామార్ట్ రైడర్స్ తమ తోటి రైడర్ పతర అరుణ్ కుమార్ కి ఆసరాగానీల్చారు.ప్రమాదవాశాత్తు బైక్ ఆక్సిడెంట్ జరిగింది.రైడర్స్ కట్టారాంపూర్ లోని మైదానంలో క్రికెట్ మ్యాచ్ ఆడి ప్రైజ్ మనీ 3500 రూపాయలు అరుణ్ కుమార్ కి అందించారు.అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు తమ స్నేహితుడి కుటుంబానికి లేదా స్నేహితుడికి ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి.కానీ ఇలాంటి సందర్భాలలో,రైడర్స్ ఒకరికొకరు అండగా ఉండటం, కష్ట సమయంలో సహాయం చేసుకోవడం వంటివి కనిపిస్తాయి. ఇలాంటి సహాయాలు స్నేహబంధానికి నిదర్శనంగా నిలుస్తాయి అని అన్నారు.రైడర్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రైడర్స్ అందరు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో టార్గెట్ 100% మందుల పంపిణీచేయాలి

**-జాతీయ నులి పురుగులు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు 04సంగారెడ్డి జిల్లా



ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో ఆల్బెండజోల్ మోతాదు తప్పనిసరి... జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో టార్గెట్ 100% మందుల పంపిణీచేయాలి జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం ఏర్పాట్లపై సమీక్ష జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అధ్యక్షత , వివిధ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం ఆగస్టు 11న, మాప్-అప్ డే ఆగస్టు 18న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు కలిగిన 406494 మంది పిల్లలకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలు పంపిణీ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. 1-2 ఏళ్ల పిల్లలకు సగం మాత్ర, 2-3 ఏళ్ల వారికి పొడి చేసి ఒక మాత్ర, 3 సంవత్సరాలు పైబడిన వారికి ఒక మాత్ర నేరుగా మింగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పిల్లవాడికీ పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో టీచర్ల సమక్షంలో మాత్రలు మింగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఖాళీ కడుపుతో కాకుండా, భోజనం చేసిన తర్వాత మాత్రలు మింగించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108, 104 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు . అన్ని లైన్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. నాగనిర్మల, ఇమ్యునైజేషన్ ఇంచార్జి అధికారి డా. శశాంక్, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# అభిమాని ఇందిరమ్మ ఇంటికి పోచారం భాస్కర్ రెడ్డి భూమి పూజ







**-పలు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్న పోచారం భాస్కర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల పరిధిలో పలు శుభకార్యాలు ప్రారంభోత్సవాలకు డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి హాజరయ్యారు.. వర్ని మండలం మల్లారం గ్రామంలో పోచారం భాస్కర్ రెడ్డి అభిమాని దిలారి బాబుకు నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసి బాబు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. అలాగే వర్ని మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జై జగదంబా పేపర్ ప్లేట్స్ డిస్పోసెల్ దుకాణాన్ని ప్రారంభించారు.. దుకాణం యజమాని వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.. వర్ని మండలం జాకోరా వాస్తవ్యులు తడ్గూరు దత్తు నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరయ్యారు.. వర్ని మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు..

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**-టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి జోగు శ్రీనివాస్**

**-ఇబ్రహీంపట్నంలో టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ సమావేశం**

ఇబ్రహీంపట్నం ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):-



జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ ) జిల్లా కోశాధికారి జోగు శ్రీనివాస్ అన్నారు.అర్హులైన పాత్రికేయ మిత్రులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.చిన్నా,పెద్ద తేడా లేకుండా అర్హులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు.నూతన కార్డులు ఇవ్వకుండా ముడు నెలలకొకసారి స్టిక్కర్ వేసి పొడిగించడం సరైంది కాదన్నారు.గుర్తింపు పొందిన చిన్న పత్రికలకు సైతం అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎన్ఆర్ గార్డెన్ లో టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ సమావేశం సంఘం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కందుకూరి నాగేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఇట్టి సమావేశంలో సంఘం సభ్యత్వం,అక్రిడిటేషన్ కార్డులు,జిల్లా మహాసభలు,ప్రెస్ అకాడమీ శిక్షణా తరగతులు,తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు.ఈ సమావేశానికి సంఘం జిల్లా కోశాధికారి జోగు శ్రీనివాస్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్లాటి జగన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు సంఘం సభ్యత్వాన్ని ఉద్యమంలా చేపట్టాలని కోరారు.సంఘంలో నూతన సభ్యులను చేర్చడం కోసం ప్రయత్నం చేయాలన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని,అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిని కొనసాగిస్తూన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.జర్నలిస్టులకు భద్రత కల్పించాలన్నారు.అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టాలన్నారు.ఈ క్రమంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రెస్ అకాడమీ ఏకపక్ష నిర్ణయాలు సరైంది కాదన్నారు.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణా తరగతుల పేరుతో కొంతమందికే శిక్షణా ఇవ్వడం,ఓ జర్నలిస్టు సంఘానికి అనుకూలంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి జర్నలిస్టుకు శిక్షణా ఇవ్వాలని డిమాండ్ చేశారు.మండలాల వారీగా నూతన కమిటీలను నియమించాలన్నారు.త్వరలో నియోజకవర్గ పరిధిలో సభ్యులందరి సమక్షంలో పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.త్వరలో జరగనున్న సంఘం జిల్లా మహాసభల విజయవంతం కోసం సభ్యులంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.సంఘం బలోపేతం కోసం సభ్యులందరూ శక్తి,వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.జర్నలిస్టుల హక్కుల కోసం కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ కమిటీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పంది శ్రీను,గుండమోని శివకుమార్,జుబ్బూరు కుమార్,సహాయ కార్యదర్శి ఎర్ర లింగం,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ కో డిస్కమ్స్ హాకీ టోర్నమెంట్ ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**-క్రీడల వలన మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం బాగుంటుంది - సీపీ సాయి చైతన్య**

తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో






నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ ట్రాన్స్ కో డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్ బ్రిడ్జ్ ఛాంపియన్ షిప్ పోటీలను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రారంభించారు.. ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని అన్నారు. ప్రతిరోజు వినియోగదారులతో పని ఒత్తిడికి లోనై ట్రాన్ఫార్మర్ ఫ్యూజులు పోవడం, లైన్స్ సరి చేయడం, ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు విద్యుత్ పునరుద్ధరించడం, వివిధ పనుల్లో ప్రతినిత్యం నిమగ్నమైనా ఇలాంటి క్రీడలతో మానసిక ఉల్లాసానికి ఉత్సాహంగా ఉంటుందని పేర్కొన్నారు.. ఇలాంటి క్రీడలు ప్రోత్సహిస్తున్నటువంటి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఇలాంటి క్రీడల వల్ల ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ ఈ ఆపరేషన్ రాపల్లి రవీందర్ సభాధ్యక్షులుగా వహించారు. ఎస్ ఈ మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఐక్యత మత్యాన్ని చాటాలని కోరారు. ఈ క్రీడలు రెండు రోజుల పాటు పోలీస్ పరిరక్షణలో జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యుత్ సౌదా జట్టు కెప్టెన్ శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్స్ అకౌంట్ ఆఫీసర్ సామాజిక సేవా కార్యక్రమంలో కరోనా సమయంలో కార్యక్రమా పాల్గొన్నందుకు అమెరికన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడంతో కమిషనర్ ఆఫ్ పోలీస్ అతిథులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆపరేషన్ కామారెడ్డి శ్రావణ్ కుమార్ ,ఎస్ ఈ ఓఎంసీ పివి రావు, అడిషనల్ డిసిపి కే రామచంద్రరావు, రాష్ట్ర స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్, డీ ఈ లు ఏ రమేష్, విక్రమ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ఏడి ఈ తోట రాజశేఖర్ ఏ ఏ ఓ గంగారం నాయక్ జే ఏ ఓ సురేష్ కుమార్ ఏ డి ఈ ఆర్ బాలేష్ కుమార్ ,శంకర్ నాయక్ స్పోర్ట్స్ సెక్రెటరీ ఏ గోపి, పిఓ పోశెట్టి ,స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తం, దినేష్, మూర్తి, సునీత, సీనయ్య, వివిధ సంఘాల నాయకులు రాజేందర్, పి గంగాధర్, చెన్నయ్య, ఐదు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు, నిజామాబాద్ విద్యుత్ సౌదా నల్గొండ కరీంనగర్ వరంగల్ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు

**-చర్లపల్లి స్టేషన్ లో వీడ్కోలు పలికిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సెండాఫ్ ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు సోమవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు రావాల్సిన రాజకీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు ఇస్తామంటే బిజెపి పార్టీ మద్దతు ఇవ్వకుండా మోసం చేస్తుందని పార్లమెంట్ సమావేశంలో బిల్లును ప్రవేశ పెట్టాలని లేకపోతే రాబోయే రోజులు బీసీ లు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ ల రిజర్వేషన్ ల బిల్లు ను అమలు అయ్యే వరకు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఇందుకు పార్టీలకు అతీతంగా బీసీ నాయకులకు పిలుపునిచ్చారు.



## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డి ఆర్ ఓ పద్మజ రాణి అధికారులకు ఆదేశించారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు 04 సంగారెడ్డి జిల్లా

ప్రజావాణి కి 57 ఫిర్యాదులుడి ఆర్ ఓ పద్మజ రాణి ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డి ఆర్ ఓ పద్మజ రాణి అధికారులకు ఆదేశించారు సోమవారము జిల్లా కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను డి ఆర్ ఓ పద్మజ రాణి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి లకు విన్నవిస్తూ వివిధ సమస్యలకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ లు

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో సోమవారం ఆసిఫాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పి.బాలాజీ వరప్రసాద్, రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం.సంజయ్ లను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఐ.పి.ఎస్. నీ జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఇన్స్పెక్టర్లను అభినందిస్తూ, వారికి శుభాకాంక్షలు తెలిపారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిరోధం, నిషేధిత పదార్థాల రవాణాపై కఠిన చర్యలు, సమాజంలో పోలీస్ విభాగంపై నమ్మకం పెంచే విధంగా ప్రజలతో సాన్నిహిత్యం కలిగిన రీతిలో పనిచేయాలని సూచనలు చేశారు. అలాగే, కమ్యూనిటీ పోలీసింగ్, రోడ్డు భద్రత, మహిళా భద్రత, యువతలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించే కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ ఆదేశించారు.

## ద.మ.రైల్వే అదనపు జనరల్ మేనేజర్ గా సత్య ప్రకాష్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్04 తెలంగాణ పత్రిక :



దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ గా సికింద్రాబాద్లోని రైల్ నిలయం లో సోమవారం సత్య ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు.గతంలో దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్స్ట్రక్షన్)గా పనిచేశారు.వీరు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి),ఢిల్లీ నుండి సివిల్ ఇంజనీరింగ్లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీని కలిగి ఉన్నారు.సత్య ప్రకాష్ భారతీయ రైల్వేలలో వారి 35 సంవత్సరాల విశిష్ట సేవలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు..

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎద్దుకు తీవ్ర గాయాలు

మందమర్రి టౌన్ ఆగస్టు0 4 (తెలంగాణ పత్రిక)



మందమర్రి మండలం, రామకృష్ణాపురంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రాంగణంలో ఒక ఎద్దుకు ఆర్కె - 6 మైన్ దగ్గర గుర్తు తెలియని వాహనం, ఢీకొని క్రింది దవడ మొత్తం విరిగిపోయినందున అరుదైన చికిత్స మైడిబులర్ బోన్ సర్జరీ జరుగుతున్నది.ఈ సర్జరీలో మందమర్రి మండల వెటర్నరీ వైద్యాధికారి, తిరుపతి, మరియు మంచిర్యాల వైద్యాధికారి శ్రీ శంకర్ లింగం, మరియు గోపాలమిత్ర శ్రీ పానుగంటి శ్రీనివాస్ మరియు మా మూగజీవుల సేవా సంఘం సభ్యులు పాల్గొని ఉదయం 9 గంటల నుంచి శస్త్రచికిత్స చేయడం జరుగుతున్నది.

## శ్రీ శ్రీ శ్రీ పోతురాజు విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

మఠంపల్లి,ఆగస్టు 4(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్యతండా సమీపంలో గల శ్రీ శ్రీ శ్రీ దుప్పల గట్టు బంగారుమైసమ్మ తల్లి విగ్రహంముందు దున్నపోతును బలిస్తున్నట్లు గా పోతురాజు విగ్రహాన్ని నెలకొలిపెందుకు జన మెమోరియల్ ట్రస్ట్ వారు ముందుకు రాగ సోమవారం భూమి పూజ నిర్వహించడం జరిగింది. ట్రస్ట్ వారిఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాలోతు బాబు నాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాడి పంటలు సంవృద్ధి గా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో జననాయక్ కుటుంబ సభ్యులు, తండా నాయక్, కార్బారి, తండా పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన వేడుకలు



మఠంపల్లి, ఆగస్టు 4(తెలంగాణ పత్రిక)

ప్రజల అభిమాన నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల ఆశాకిరణం వృక్షం మాజీ శాసనసభ్యులు, భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంటు ఇన్చార్జి శానంపూడి సైదిరెడ్డి జన్మదిన మహోత్సవ%శీ% సందర్భంగా స్థానిక మఠంపల్లి మండల బీజేపీ కార్యాలయంలో సైదిరెడ్డి అభిమానుల మధ్య బి జె పి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకట శివ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు రమేష్ నాయక్,తుంగం వీరయ్య,తులసినాయక్,వెంకట్ రెడ్డి, సైదిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామీణ వికాసం బీజేపితోనే సాధ్యం

-మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం



చర్ల ఆగస్టు 4(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈరోజు మండల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు ప్రచారం చేస్తూ, నరేంద్ర మోడీ పాలనలో సాధించిన విజయాలను కీర్తిస్తూ, త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహిం, మండల ప్రధాన కార్యదర్శి ఇర్పా సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరి రమణ, మండల కార్యదర్శి ముత్తవరపు శ్రీనివాస చారి, చింతూరి విశ్వనాథం, కుప్పా మాధవరావు, బందా మధు, వెంబడి హరినాథ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు



అబ్దుల్లాపూర్ మెట్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక ):-

అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పసుమాముల రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్ 386లో పురాతన గుడిని కూల్చి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న వాటి మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక నాయకులు బీఎస్పీ నాయకులు ప్రహ్లాద ఆధ్వర్యంలో రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణిలో ల్యాండ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండలం,పసుమాముల రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్-386 లో జిల్లా పరిషత్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు,1000 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి గత కొంతకాలంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవు.ఇట్టి విషయం మీద గత కొంతకాలంగా వార్తాపత్రికలలో కథనాలు కూడా వచ్చాయి.తద్వారా అధికార దృష్టికి వెళ్లిన వాటి మీద ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.ఆక్రమణకు గురైన ఈ భూమి యొక్క విలువ సుమారు ఐదు కోట్ల పైనే ఉంటది.గతంలో ఈ ప్రభుత్వ భూమిలో పురాతన దేవాలయం ఉండగా,ఆ గుడిని కూడా పూర్తిగా కూల్చివేసి కమర్షియల్ కట్టడాలను నిర్మిస్తున్నారు.గతంలో స్థానికుల ఫిర్యాదు మేరకు నామమాత్రంగా కూల్చివేతలు జరిగినా, మరల నిర్మాణాలను కొనసాగిస్తున్నారు.అట్టి నిర్మాణాల మీద చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడి అలసత్వం వహించిన మండల రెవెన్యూ అధికారి,మున్సిపల్ కమిషనర్ మీద చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో రాంబాబు,స్వామి,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

-కవ్వాల్ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)



తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు. జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి కేంద్రం- 1లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని అన్నారు. పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలనే పట్టించాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటగా వచ్చేవి ముర్రుపాలని వాటిలో పోషక పదార్థాలు అధికంగా ఉంటాయన్నారు. 7వ,నెల నుంచి పిల్లలకు రెండు సంవత్సరాల వయసు వచ్చే వరకు పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త చంద్రలీల, తల్లులు, గర్భిణీ స్త్రీలు,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి

-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 04జూలై ( తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం (అర్బన్)బీ కార్పొరేషన్ పట్టణ పరిధిలోని అన్ని డివిజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి పారిశుధ్యన్నే మెరుగుపరచాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ సుజాతకి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సోమవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో పలు సమస్యలపై వినతిపత్రం అందించిన సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ ప్రజలు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని, అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్యం మెరుగుపరిచి అన్ని డివిజన్లో దోమమందును, దోమల పొగను పిచికారి చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. అలాగే వీధి దీపాలు సమస్య ఉన్నదని తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని డివిజన్లో కుక్కలు, కోతుల సమస్య చెప్పలేని స్థితిలో ఉన్నాయని ఈ సమస్యపై వాటి నివారణ కోసం చర్యలు తీసుకోవాలని వివరించారు. అలాగే ఆగిపోయిన చెత్త వాహనాలు అన్నింటిని రిపేర్ చేయించి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. అలాగే భగీరథ పైప్లైన్ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కాలువలు కూలిపోయి కాలువల్లో నీళ్లు ఆగి మునిగిపోయి అధ్వాన్నంగా ఉన్నాయని తక్షణమే కాలువలను పునరుద్ధరించి ఆయా ప్రాంతాల్లో పరిశుద్ధాత్మ మెరుగుపరచాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందించిన వారిలో కొత్తగూడెం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు మునిగడప వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, వన్ టౌన్ సహాయ కార దర్శి కోలాపూర్ ధర్మరాజు ,3 టౌన్ సిపిఐ కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ ,సహాయ కార్యదర్శులు సత్యనారాయణ చారి, బోయిన విజయ్ కుమార్, నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని ప్రజావాణిలో సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన

-సిపిఐ నాయకులు, బానోత్ శ్రీనివాస్ నాయక్.

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం చిట్టి రామవరం తండా వాసులు 19వ డివిజన్లో గిరిజన లంబాడి పోడు రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు బానోత్ చందర్, బానోత్ శ్రీనివాస్ నాయక్ లు మాట్లాడుతూ,గరిపేట గ్రామపంచాయతీ గ్రామ పరిధిలోని అంబేద్కర్ నగర్ బీట్ లోని ఫారెస్ట్ భూమి కంపార్ట్మెంట్ నెం. 1 సర్వే నంబర్ 20 లో గల రోఫర్ ఫారెస్ట్ పోడు భూములను గత 1980 నుండి 45 సంవత్సరాలుగా మా పూర్వీకుల నుండి పోడు నరికి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం వారు ఇటీవల గిరిజనుల పోడు భూములకు పట్టాలు మంజూరు చేయుటకు అనుమతి ఇచ్చినారు ఈ కార్యక్రమంలో పోడు రైతులం అందరం జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకోగా షెడ్యూల్ తెగలు ఇతర పరంపరాగాత అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 మరియు నిబంధనలు 2012, అటవీ హక్కుల కమిటీ విచారణ నోటీసులు ద్వారా చిట్టి రామవరం తండా వాసులు గతంలో మొత్తం 340 మంది పోడు రైతులు పట్టాల కొరకు దరఖాస్తు చేయగా అందులో 97 మంది రైతులకు మాత్రమే జాబితాలు తయారు చేయగా అప్పుడు ఉన్న,అధికార పార్టీ అయినా బి ఆర్ ఎస్ ప్రభుత్వం వారు,అనుకూలమైన వారికి మాత్రమే పట్టాలు మంజూరు చేసినారు. అప్పుడున్న ఫారెస్ట్ అధికారి ఎఫ్ డి ఓ.మా భూమి మొత్తం 54 ఎకరాలు ఉండగా అందులో నుంచి 18 ఎకరాలు మాత్రమే పట్టాలు ఇచ్చారు మిగిలిన భూమినీ గిరిజన రైతులకు ఇవ్వకుండా కొంతమందికి అధికారులు డబ్బులు పెట్టినావని పోడు రైతులకు మాయ మాటలు చెప్పి పట్టాలు ఇచ్చినారు. మిగతా రైతులకు 35 మంది అన్యాయం జరిగిందని చిట్టి రామవరం రైతులు మోసపోయామని సిపిఐ పార్టీ నాయకులకు చెప్పగా ఈరోజు ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అయిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ సార్ కి ఫిర్యాదు చేయడం జరిగింది ఇప్పటికైనా మా 35 మంది పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి రామవరం తండా ప్రజలు పాల్గొన్నారు.

## కృషి,తపన, పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు

-జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

-అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనబరిచిన ఆనందరావు-శకుంతల దంపతులను అభినందించిన జిల్లా ఎస్పీ

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:



కృషి, పట్టుదల, ఆత్మస్థైర్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు .సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో ఈనెల 03 న మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన పరుగు పందెం , నడక పోటీలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన దంపతులను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. ఆసిఫాబాద్ మండలం బూరుగుడ గ్రామానికి చెందిన వి ఆనంద్ రావు 55 వయస్సు గ్రూప్ లో, మూడు కిలోమీటర్ల వాక్, 1500 మీటర్ల పరుగు పందెంలో పురుషుల విభాగం లో రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానం, ఆయన సతీమణి శకుంతల (50) వయసు గ్రూప్ లో 3కి.మి వాక్ , 1500 మీటర్ల పరుగు పందెంలో మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానం పొందారు. పెద్ద వయసు ఉన్న ఆనందరావు శకుంతల దంపతులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కు పేరు ప్రఖ్యాతలు తీసుకోవచ్చారని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ వృద్ధ దంపతులు ఎంతోమందికి ఆదర్శమని కొనియాడారు. కృషి, తపన, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, క్రీడల పట్ల ఆసక్తి అనేది వయసుతో పనిలేదని అన్నారు.

## ప్రముఖ సౌండ్ అండ్ డెకరేటర్స్ అధినేత నంది వీరభద్రం మృతి పట్ల సంతాపం తెలిపిన

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచకు చెందిన ప్రముఖ సౌండ్ అండ్ డెకరేటర్స్ అధినేత,నంది వీరభద్ర రావు,అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి 5 వ వార్డు గాంధీనగర్, లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తో పాటు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. కేటీపీఎస్ ఫోర్ మెన్ రామ్ లీలా ప్రసాద్ దశదినకర్మల్లో పాల్గొన్న కొత్వాల, 2,కేటీపీఎస్ గ్రేడ్ వన్ ఫోర్ మెన్,రామ్ లీలా ప్రసాద్, ఇటీవల మరణించారు. సోమవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుపాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు,కొత్తపల్లి సోమయ్య, కందుకూరి రాము,కాటుకూరి శేఖర్ కత్తి శ్రీను, కొమ్మరపు ఆదమ్, సీతారాములు, ప్రసాద్ కుటుంబసభ్యులు,వీరభద్రం సార్, నందిగామ జయరాజు,కేసుపాక లక్ష్మీ, కోట వెంకటేశ్వర్లు,నంది శివ, నంది జగదీష్,అన్వర్,బాబా యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంగా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి

-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి

-అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్

కొత్తగూడెం ఆర్ పి ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక )




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలవంచ :- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహించిన ఏఐఎస్ఎఫ్. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సరిపడా తరగదులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని కళాశాల ప్రాంగణంలో చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, వర్షాకాల నేపథ్యంలో తరగతి గదులు సరిపోక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యార్థులు కళాశాలకు వస్తున్నారని మంచినీటి సౌకర్యం మూత్రశాలలో మొదలగు మౌలిక వసతులు లేమితో ప్రభుత్వ కళాశాలలు విచ్ఛిన్నమవుతున్నాయని వెంటనే ఎమ్మార్వో, కి ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ ఉపాధ్యక్షులు సంజయ్ మహేష్ నవీన్ వంశీ నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

## చలో భద్రాద్రి చలో భద్రాద్రి

-తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 04 జూలై ( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యులందరికీ తెలియజేయు విషయమేమనగా ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగో స్తంభంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పాలక ప్రభుత్వాలు జర్నలిస్టులను సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు జర్నలిస్టుల వార్తలు రాసే క్రమంలో దాడులు జరుగుతున్నాయి పీడీ యాక్ట్ పెట్టే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, అక్రిడేషన్ నే సాకుగా చూపి జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దని ప్రతి రిపోర్టర్ కి సంక్షేమాన్ని అందజేయాలని, జర్నలిస్టుల కుటుంబాలకు, పిల్లలకు విద్య వైద్యం ఫీజులలో 50% రాయితీ కల్పించాలని ఇందిరమ్మ ఇల్లులు తదితర సౌకర్యాలు లబ్ధి చేకూర్చడానికి పాలక ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సిన క్రమంలో ఈనెల ఆగస్టు 23 శనివారం రోజున భద్రాచలంలో జరిగే తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ మహాసభను విజయవంతం చేద్దాం కదులుదాం కలుద్దాం చలో భద్రాద్రి చలో భద్రాద్రి తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ 9908796369 ఒక ప్రకటనలో కోరారు

# టూ ది సబ్ రిజిస్టర్ ఉంటేనే రిజిస్ట్రేషన్ అంటున్న సబ్ రిజిస్టర్

– మండల రెవెన్యూ సర్వేయర్ తో సర్వే చేసి ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తాం అంటున్న జిల్లా రిజిస్టర్

గంగాధర తెలంగాణ పత్రిక :



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయం లో ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సదాశివరామకృష్ణ గ్రామాల్లోని ఇంటి నెంబర్ గల రిజిస్ట్రేషన్ చేయడం లేదు. గతంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామేల సత్పతి గ్రామంలోని ఆబాది భూముల రిజిస్ట్రేషన్ కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటి స్థలం మరియు ఇల్లు వైశాల్యంతో సర్టిఫై చేసి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లోని కార్యదర్శులు కలెక్టర్ సూచన విధంగా ఇల్లు వైశాల్యం స్థలాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి సర్టిఫై చేసి ఇస్తున్నారు. కానీ గంగాధర ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ మాత్రం కార్యదర్శులు సర్టిఫై చేసే పత్రాలను పరిగణలోకి తీసుకోకుండా టు సబ్ రిజిస్టర్ అని కార్యాలయ చిరునామాతో ఆస్తి యొక్క షెడ్యూల్ ధ్రువీకరణ పత్రాల్లో పూర్తి వివరణతో ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని తెలుపుతున్నారు. రిజిస్ట్రేషన్ కు వచ్చిన వారు ఇన్చార్జి సబ్ రిజిస్టర్ చెప్పిన విధంగా సర్టిఫై చేయాలని గ్రామాల్లోని కార్యదర్శులను కోరగా వారు టు సబ్ రిజిస్టర్ అని కార్యాలయ చిరునామాతో ఇవ్వడానికి ఆదేశాలు లేవని తెలుపుతున్నారు. కలెక్టర్ జారీ చేసిన సర్క్యులర్ లో కేవలం అబది భూమిలోని ఇంటి స్థలం మరియు ఇంటి వైశాల్యంతో స్థలం యొక్క హద్దులు క్షేత్రస్థాయిలో సందర్శించి అట్టి పత్రాన్ని మాత్రమే సర్టిఫై చేసి ఇవ్వాలని సూచించినట్టు తెలుపుతున్నారు. ఇంటి నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకొని బ్యాంకు లోన్ తీసుకుందాం అంటే రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాం అని రిజిస్ట్రేషన్ కి వచ్చిన వారు తెలుపుతున్నారు. సబ్ రిజిస్టర్ తెలిపిన వివరాలపై జిల్లా రిజిస్టర్ ప్రవీణ్ కుమార్ ను వివరణ కోరగా మండల రెవెన్యూ సర్వేయర్ సర్వే చేసిన లెటర్ పై గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం చేసి ఇస్తే సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేస్తారు అని జిల్లా రిజిస్టర్ తెలిపినారు

# మాజీ సీఎం శిబు సోరెన్ మరణం పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



జార?ండ్ ముక్తి మోర్చా అధినేత, మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఒక ఉద్యమ నాయకుడిగా, ప్రజల కోసమే జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా శిబు సోరెన్ నిలిచారని నామ కొనియాడారు. ఆయన జార?ండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం దశాబ్దాల పాటు పోరాడిన ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, శిబు సోరెన్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తన మద్దతు తెలిపారని నామ గుర్తు చేశారు. పేదలకు, వెనుకబడిన వారికి న్యాయం కోసం నిరంతరం కృషి చేశారని, శిబు సోరెన్ ఒక నిజమైన ప్రజానాయకుడని, ప్రజల నాడిని అర్థం చేసుకునే నేతగా కొనియాడుతూ, భారత రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి అని నామ తెలిపారు. శిబు సోరెన్ నాయకత్వ లక్షణాలు ప్రతి రాజకీయ నాయకుడికి ఆదర్శమని, ఆయన మరణం జార?ండ్ రాష్ట్రానికే కాదు, దేశానికే తీరని లోటు అని పేర్కొన్నారు. అవకాశాల కోసం కాకుండా, ఉద్యమాల కోసం రాజకీయాల్లోకి వచ్చిన గొప్ప నేత శిబు సోరెన్ అని ఆయన జీవితం, పోరాటం, త్యాగం కొత్త తరానికి ప్రేరణ అని అభిప్రాయపడ్డారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమైన నేతలలో ఆయన ముందు వరుసలో ఉండేవారన్నారని, పార్లమెంట్‌లో ఆదివాసీల గొంతుగా నిలిచిన గొప్ప నేత అని కొనియాడారు. ఎనిమిది సార్లు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన సోరెన్ తో తనకు 15వ లోక్ సభ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా వున్నపుడు ఉన్న రాజకీయ పరిచయాన్ని నామ గుర్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడే విధానం, ప్రజల మధ్య తిరిగే తీరు చిరకాలం గుర్తుండిపోతుందని, జీవితాంతం ప్రజల కోసమే జీవించిన నాయకుడు అని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన నామ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ప్రార్థించారు.

# కరుణించని వరుణుడు..మొహం చాటేసిన వాన

-ఎండ తాకిడికే నెర్రెలు వారుతున్న భూతల్లి
-20 రోజులుగా చినుకుజాడే లేదు
-ఆందోళనలో అన్నదాతలు
-ఖరీఫ్ సాగు పై గంపెడాశలు పెట్టుకున్న రైతన్నలకు కన్నీళ్లే మిగులుతున్నాయి

నార్సింగి ఆగస్టు 04 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా గత కొద్దిరోజులుగా చినుకులు మొఖం చాటేయడంతో వరినారు పొలాలు ఎండిపోతున్నాయి.దీంతో రైతులు ఆదోళన వ్యక్తం చేస్తున్నారు.కొన్నిరోజుల క్రితం వరకు వర్షాలు జోరుగా కురవడంతో ఖరీఫ్ సాగుకు ఢోకా లేదనుకున్న రైతన్నల ఆశలు మెల్లిమెల్లిగా ఆవిరవుతున్నాయి.దాదాపు 20 రోజులుగా చినుకుజాడే లేక పొలంలో నెర్రెలు వారుతున్నాయిని వాపోయారు.వాన దేవుడు కరుణించి వర్షాలు కురిపించాలని రైతులు ఆశగా చూస్తున్నారు.ఓ వైపు వరుణుడు ముఖం చాటేయగా మరోవైపు సాగునీరు అందకపోవడంతో ఖరీఫ్ రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.తడులు లేక వరినాట్లు ఎండిపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.వాటిని కాపుడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు కురవడంతో పలు గ్రామాలకు చెందిన రైతులు వరి ఎదలు,ఉడుపులు నిర్వహించారు.ప్రస్తుతం వేసవిని తలపించేలా ఎండలు కాస్తుండడంతో వరి ఎదలతో పాటు నాట్లు మాడుతున్నాయి.వర్షాలు కురవకపోవడంతో పలు చెరువుల్లో నీరు చేరని పరిస్థితి ఏర్పడింది.పంటను రక్షించుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.

# కెసిఆర్ డబుల్ బెడ్రూమ్ వద్దు ఇందిరమ్మ ఇల్లే కావాలి

-డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన బాధితులతో కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన జీవన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 4





జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ కు తరలివెళ్లారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, తమని ఆదుకోవాలని నిరుపేద లబ్ధిదారులు జీవన్ రెడ్డి కి తమ గోదు వెళ్లబోసుకున్నారు.బిందెలతో నీళ్ళు మోసుకొని ఇల్లు నిర్మించుకున్నాం.కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వద్దు మాకు ఇందిరమ్మ ఇళ్లే కావాలి మా ఇల్లు మాకు కావాలి అని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మొర పెట్టుకున్నారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.లబ్ధిదారులకు గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కాగితాలు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.2008 లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందని, డబుల్ బెడ్రూమ్ నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు అందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు.అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అర్హతకు అనుగుణంగా ఇల్లు మంజూరు చేయాలి.వివిధ దశల్లో ఉన్న 1611పరిశీలించి 52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు.3500 ఇల్లు కేటాయించి రెండేళ్లు గడుస్తున్న కేవలం 500 మంది మాత్రమే ఇళ్లలోకి చేరారని, మిగిలిన వారు సైతం ఇళ్లలోకి వెళ్ళేందుకు గడువు విధించాలని కోరారు.పాఠశాల, ప్రార్థన మందిరాలు నిర్మించాలని సూచించారు.2008 లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు భూసేకరణ చేపట్టి 4000 మందికి ఇల్లు కేటాయించినాము.4000 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న ఇళ్లకు నిధులు కేటాయించకుండా ఇళ్లను నిలిపి వేశారు.ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తుందో అని వివిధ దశల్లో ఉన్న 2000 ఇళ్లను కూల్చివేసి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెరపైకి తీసుకు వచ్చారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టినం.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇల్లు కూల్చివేయడం తో నిరాశ్రయులు అయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుపేదల్లో ఆశలు చిగురించాయి.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని,ఇళ్ల మంజూరిలో ప్రాధాన్యత ఇచ్చి, ఇల్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకంలో కేటాయించిన ఇళ్లలో 1611ఇల్లు వివిధ దశల్లో ఉన్నాయి.ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం, తాగునీటి సదుపాయం కోసం నిధులు కేటాయించింది. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే ఇళ్ల నిర్మాణాలు పరిశీలించాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయగా, నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు అవసరం అవుతాయని కలెక్టర్ పరిశీలించి నివేదిక సమర్పించారు.3500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తున్నాయి.ఎన్నికలకు ముందుగా ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా ఇల్లు కేటాయించారు. సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేశారు.3000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్లలోకి చేరాల్సిన అవసరం ఉంది.పాఠశాల ,ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాలి. తాత్కాలికంగా పాఠశాల, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలి.ప్రార్థన మందిరాల కోసం దాదాపు 20 ఎకరాలు ఖాళీ స్థలం ఉంది.ఆలయ నిర్మాణం, మసీదు,చర్చ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి.అర్బన హౌసింగ్ కాలనీ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి.అర్బన్ హౌసింగ్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారనీ అన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుంది అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

– గరికపాటి మోహన్ రావు,అజ్మీరా సీతారాం నాయక్,గంటా రవి కుమార్,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నల్లబెల్లి ఆగస్టు 4 తెలంగాణ పత్రిక



నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఎం అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ కౌన్సిల్ మెంబర్ గరికపాటి మోహన్ రావు,మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీరా సీతారాం నాయక్,జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రభారి నాంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను,జిల్లా కార్యదర్శి తడుక అశోక్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,మండల ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



చిన్న శంకరం పేట జూలై 4. (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. సోమవారం ఉదయం స్థానిక జీకే వైర్ కంపెనీ సమీపంలో మగ వ్యక్తి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నారాయణ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడు ఎవరు, అనేది తెలియాల్సి ఉంది. అయితే గత కొన్ని రోజులుగా రోడ్డుపై తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిగా అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు నారాయణ గౌడ్ తెలిపారు

# అక్రమ ఇసుక టాటా వాహనం పట్టివేత



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 4.

పోతంగల్ మండల కేంద్రానికి చెందిన షేక్ ఫిరోజ్ అనే వ్యక్తి ఉదయం పోతంగల్ మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా రెండవ వంతెన వద్ద టాటా వాహనాన్ని అదుపులో తీసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# గంజాయి అమ్ముతున్న ఇద్దరిపై కేసు నమోదు -రిమాండ్



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఆగస్టు 04

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిరిసిల్ల రూరల్ సీఐ కె. మొగిలి తెలిపారు.ఆదివారం తంగళ్లపల్లి ఎస్సై ఎం.ఉపేంద్రచారి కి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు బృందం తంగళ్లపల్లి శివారులోని స్మశాన వాటిక వద్ద తనిఖీలు జరిపి గంజాయి అమ్ముతున్న ఇద్దరిని పట్టుకొని అరెస్టు చేశారు.అరెస్టైనవారు బద్దెనపల్లికి చెందిన ఎండి సాదిక్, తంగళ్లపల్లి రాజేష్‌గా పోలీసులు గుర్తించారు. వీరి వద్ద నుంచి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.వీరిద్దరిని విచారించగా కొన్ని రోజులుగా పరిసర గ్రామాల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు తేలింది.కేసు నమోదు చేసి అరెస్ట్ అయిన వీరిద్దరిని సిరిసిల్ల కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు సీఐ వెల్లడించారు.ఈ కేసులో చురుగ్గా పనిచేసిన తంగళ్లపల్లి ఎస్సై ఉపేంద్రచారి,ఏఎస్ఐ రవీందర్, కానిస్టేబుళ్లు నరేందర్, ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్, సందీప్, అబ్బాస్ అలీ, రామ్మోహన్‌లను సీఐ అభినందించారు.గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ప్రజలు ఈ తరహా సమాచారం పోలీసులకు అందించాలని కోరారు.

# విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కలిసిన జిల్లా కలెక్టర్

-ఎన్ ఐ టి లో పూలమొక్క అందజేత....



వరంగల్ జిల్లా ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను సోమవారం హన్మకొండ లోని ఎన్ ఐ టి అతిథి గృహంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. మాన్ సూన్ అప్రమత్తత చర్య ల నేపథ్యం లో బల్దియా పరిధి లో చేపడుతున్న విధానాలను పరిశీలించడానికి నగరానికి చేరుకున్న విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కలెక్టర్ కలిశారు.అ నంతరం బల్దియా ప్రధాన కార్యాలయం లో మాన్ సూన్ అప్రమత్తత పై వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో స్పెషల్ సి ఎస్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి వివరాలేంటి

**–లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

(తెలంగాణ పత్రిక ఆగస్టు 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి, గత ఐదేళ్లలో వాస్తవ రుణాల వివరాలేంటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఆఫ్– బడ్జెట్ రుణాలను సర్దుబాటు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగ ఏర్పాటు వివరాలను కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా.. అన్ని రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి( ఎన్బిసి).. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డి పి )లో ఒక శాతంగా నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. కోవిడ్ –19 తర్వాత 2020–21 ఆర్థిక సంవత్సరానికి.. రాష్ట్రాల రుణ పరిమితిని రెండు శాతం పెంచినట్లు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఆర్ బీ ఐ) మార్గదర్శకాల మేరకు రుణాల కేటాయింపు ఉంటుందని తెలిపారు. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డిపి )లో రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి ( ఎన్బిసి).. 2020– 21 ఆర్థిక సంవత్సరంలో.. రాష్ట్రాలవారీగా వివరాలు తెలుపుతూ.. తెలంగాణకు 30, 102 కోట్లు, గత ఐదేళ్లలో అన్ని రాష్ట్రాల వాస్తవ బహిరంగ మార్కెట్ వివరాలు పేర్కొంటూ..2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 56,209 కోట్లు, ఆఫ్ – బడ్జెట్ రుణాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 2,697 కోట్ల కేటాయింపులు జరిగినట్లు వివరించారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన జీవన్ రెడ్డి



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 4

జగిత్యాల రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేశారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే ఇంటి సౌకర్యం. గత 10 సంవత్సరాల నుండి ఒక్క ఇల్లు నిర్మించలేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి రాగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేబడుతుంది అని అన్నారు.లబ్దిదారులు అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తొందరగా ఇంటి నిర్మాణం మొదలు పెట్టలాని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నియోజవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33, 31 వ డివిజన్లలో సీసీ రోడ్ పూర్తిగా దెబ్బతినడంతో కాలనీ వాసులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గత నెల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, వారి సమ్యసపై స్పందించిన కొలను హన్మంత్ రెడ్డి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ మంజూరు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, బీసీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, 33 వ డివిజన్ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, 31 వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు, నరసింహారావు, రాంచందర్ నాయక్, దాల్ నాయుడు, ఆటో శ్రీను, గౌస్ బాయ్, భుజంగ రెడ్డి, రాయుడు, వెంకట్ రెడ్డి, సరితా రెడ్డి, రాధా జ్యోతి, ధనలక్ష్మి, నవ్య బేకరీ, సత్యవతి, చిరంజీవి, ఈశ్వర్, రాజు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

చర్ల ఆగస్టు 4 :



చర్ల మండల పరిధిలో ఉన్న సీ కత్తి గూడెంలో ఆదివాసులతో గోండ్వానా సంక్షేమ పరిషత్తు నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి ప్రజానీకం అంత జయప్రదం చేయాలని సోమవారం పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని. ఆదివాసి ఉద్యోగస్తులకు ఆప్షనల్ హాలిడే ప్రకటించాలని ఆది వాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలకు కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దొర, చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ ఇర్పఅరుణ్ కుమార్ ఇర్ప తులసమ్మ, కొమరం నాగేశ్వరరావు, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతపై మాజీ ఎంపీ నామ ఆరా

(తెలంగాణ పత్రిక ఆగస్టు 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలువురు బాలికలు సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరా తీశారు. విద్యార్థినులు ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి వైద్యం అందించాలన్నారు. గత పదిహేడవ లోక్ సభ సమయంలో తన నిధులు నుండి కేటాయించిన అంబులెన్సు స్థానిక కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతూనే, సమస్యల మూలాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆశ్రమ పాఠశాలలు గిరిజన పిల్లలకు విద్య అందించే ముఖ్య కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యార్థుల ఆహార నాణ్యత, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు అధికారులను కోరారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని నామ పేర్కొన్నారు.

# మహిళా ఫుట్ బాల్ అకాడమీ స్థాపించి శివంగులను తయారు చేస్తున్న డాక్టరమ్మ

**– డాక్టర్ "విజిల్" –**

**–తెలంగాణలోనే ఏకైక మహిళా ఫుట్ బాల్ సెక్రటరీ**

**–మరోవైపు డాక్టర్ కవితా రెడ్డి ఫౌండేషన్' ద్వారా స్త్రీలు, బాలికలకు సేవలు**

విఘ్నేష్ – తెలంగాణ పత్రిక – నిజామాబాద్ బ్యూరో





ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న.. ఈ మాట చెప్పింది మదర్ థెరిస్సా.. ఈ మాటను అక్షరాలా తన బాటగా మార్చుకున్నారు నిజామాబాద్ డాక్టర్ కవితా రెడ్డి.. డాక్టర్ గా విధులు నిర్వర్తిస్తూనే ఫుట్ బాల్ అకాడమీని స్థాపించి గ్రామీణ అమ్మాయిలను నేషనల్ ఇంటర్నేషనల్ రేస్ కు రెడీ చేస్తున్నారు.. విజిల్ సినిమాలో ఫుట్ బాల్ మహిళా జట్టుకు కోచ్ గా మారి హీరో విజయ్ స్ఫూర్తి వంతంగా నిలుస్తారు.. అలాగే గ్రామీణ బాలికలకు చేయూతనందిస్తూ తెలంగాణలోనే మొదటి ఫుట్ బాల్ అకాడమీని స్థాపించి సెక్రటరీగా మారారు డాక్టరమ్మ.. స్పెషల్ స్టోరీ డాక్టర్ విజిల్..

**స్టేట్ టూ ఫుట్ బాల్..**

తెలంగాణలోనే నిజామాబాద్ ఇప్పుడు విమెన్ ఫుట్ బాల్ హబ్ గా మారిపోయింది.. డాక్టర్ కవితా రెడ్డి చేస్తున్న కృషి ప్రధాన కారణంగా చెప్పుకోవాలి.. ఒక డాక్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇంకా ఏదో చేయాలనే వెలితితో వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు.. గ్రామీణ బాలికల కోసం నిజామాబాద్ లో ఒక ఫుట్ బాల్ అకాడమీని స్థాపించారు.. తెలంగాణా అన్ని ప్రాంతాల నుంచి ఆసక్తి కలిగిన అమ్మాయిలను జాతీయ స్థాయి వరకూ సెలెక్ట్ అయ్యేలా ఆపై ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకెళ్లే గోల్ పెట్టుకున్నారు.. గ్రామం పట్టణం నగరం అనే తేడా లేకుండా అంతటా ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉంటారు. గ్రామాల్లో సైతం ఫుట్ బాల్ శివంగులూ ఉంటారు.. కానీ చేయూత అనేదే కావాలి.. అంతటా అందరికీ అన్నీ రకాల చేయూత అందక వజ్రాల లాంటి క్రీడాకారులు మరుగున పడిపోతారు.. ఇదే విషయాన్ని గమనించారు డాక్టర్ శీలం కవితా రెడ్డి. నిజామాబాద్ లో గైనకాలజిస్ట్ గా పేరొందిన ఈ డాక్టరమ్మ తన సేవా కార్యక్రమాలతో కూడా అంతే గౌరవాన్ని పొందుతున్నారు.. డాక్టర్ గా స్థిరపడ్డాక 'డాక్టర్ కవితా రెడ్డి ఫౌండేషన్' స్థాపించి స్త్రీలు, బాలికల ఆరోగ్యం కోసం పని చేయాలని నిశ్చయించుకు న్నారు.. పేద మహిళల ఆరోగ్య సమస్యలను పట్టించుకోవడం అవసరం అనే భావనతో అనుకున్నది చేశారు.. ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సేవలు చేస్తున్నారు..

**ఫుట్ బాల్ అకాడమీ స్థాపన**

నిజామాబాద్ నగరంలో ఒకసారి బాలికల ఫుట్ బాల్ టోర్నమెంట్ జరుగుతుంటే కవితా రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అక్కడ పాల్గొన్న అమ్మాయిల క్రీడా నైపుణ్యం చూసి ఆశ్చర్యపోయారు.. ఎంతటి పేదరికంలో ఉన్నా సరైన పోషణ, డ్రస్, షూస్ లేకపోయినా వారు గ్రౌండ్ లో చిరుతల్లా పరిగెడుతూ ఆడారు. అలాంటి పిల్లలకు సరైన శిక్షణ ఇస్తే మరింతగా దూసుకుపోతారని గ్రహించారు డాక్టరమ్మ.. 2019లో డాక్టర్ కవితారెడ్డి ఫుట్ బాల్ అకాడెమీ స్థాపించాను. నిజామాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతం బాలికలకు హాస్టల్ ఏర్పాటు చేసి ఫుట్ బాల్ శిక్షణ ఇప్పిస్తున్నారు.. బాలికలు రోజూ వచ్చి ఉచిత శిక్షణ తీసుకుంటున్నారు.. బయటి ఊళ్ల అమ్మాయిలు హాస్టల్లో ఉంటూ శిక్షణ పొందుతున్నారు.. మిషన్ 2027లో భారత జట్టుకు ఎంపికై అంతర్జాతీయ పోటీలకు వెళ్లేలా బాలికలు నిజామాబాద్ అకాడమీ లో శిక్షణ పొందుతున్నారు..

**ఏకైక మహిళా ఫుట్ బాల్ సెక్రటరీ**

డాక్టర్ కవితారెడ్డి తన అకాడమీని ఆలిండియా ఫుట్ బాల్ ఫెడరేషన్, తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ కు అనుబంధంగా రిజిస్టర్ చేశారు. తెలంగాణలో మొత్తం 8 ఫుట్ బాల్ క్లబ్బులు ఉండగా మహిళా కార్యదర్శి ఉన్న క్లబ్ మాత్రం నిజామాబాద్ టీమ్ ఒక్కటే కావడం విశేషం.. ప్రస్తుతం డాక్టర్ కవితారెడ్డి ఫుట్ బాల్ అకాడమీలోని బాలికలు కోచ్ గొట్టిపాటి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు. గతంలో నాగరాజు శిక్షణలోనే గుగులోత్ సౌమ్య అంతర్జాతీయ క్రీడాకారిణిగా ఎదిగారు.. శిక్షణ పొందుతున్న బాలికల్లో వివిధ జిల్లా లకు చెందిన ఇంటర్, డిగ్రీ చదువుతున్న గ్రామీణ ప్రాంతాల వారున్నారు. వీరందరికీ కవితారెడ్డి తన సొంత ఖర్చుతోనే వసతి, ఆహారం, డ్రెస్సులు, వైద్య సౌకర్యం కల్పిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో టోర్నమెంట్లకు వెళ్లాల్సి వస్తే అవసరమైన సామగ్రి, ప్రయాణ ఖర్చులన్నీ డాక్టరమ్మే భరిస్తున్నారు. ఈ అకాడమీ నుంచి ఇప్పటివరకు పలువురు బాలికలు పశ్చిమబెంగాల్, కర్ణాటక, జార?ండ్ రాష్ట్రాల్లో నేషనల్స్ ఆడారు. మరికొందరు ఇతర రాష్ట్రాల క్లబ్ లకు ఆడారు. ఖేలో ఇండియా కార్యక్రమం కింద అండర్–13, అండర్ 15లో 14మంది ఆడారు..

**నిజామాబాద్ లో లీగ్ లు**

తెలంగాణ లోనే ఫస్ట్ టైం నిజామాబాద్ లోనే ఉమెన్ ఫుట్ బాల్ లీగ్ లు నిర్వహించే పరిస్థితి తీసుకొచ్చారు.. ఆయా జిల్లాల నుంచి ఆరు టీమ్ లు ఇందులో తలపడ్డాయి.. సీనియర్ న్యాయవాది రాజేందర్ రెడ్డి ఈ లీగ్ కు కన్వీనర్ గా వ్యవహరించారు.. మాజీ కార్పొరేటర్ సుధీర్ లీగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించారు.. రాజేందర్ రెడ్డి న్యాయవాదిగా కొనసాగుతూ కూడా ఫుట్ బాల్ కోసం సమయం కేటాయిస్తున్నారు.. స్కూల్స్ స్థాయి నుంచే పిల్లలకు క్రీడలలో మార్కులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని న్యాయవాది రాజేందర్ రెడ్డి సూచిస్తున్నారు.. %జూఎఎ% చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ లీగ్ కు వచ్చి నిర్వాహకులను అభినందించారు.. తాను ఒక క్రీడా కారునిగా క్రీడల ప్రాముఖ్యత తెలుసని నిజామాబాద్ క్రీడాకారుల చిరునామా అని వ్యాఖ్యానించారు.. నిజామాబాద్ లో వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

**ఫౌండేషన్ ద్వారా కవిత రెడ్డి సేవలు**

డాక్టర్ కవితారెడ్డి తన హెల్త్ ఫౌండే షన్ ద్వారా 2017 నుంచి పేద గర్భిణులకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తూ వస్తున్నారు. నాలుగు వేల మందికి హెల్త్ కార్డులు ఇచ్చారు. ఈ కార్డ్ ఉన్నవారికి తన ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థినులకు అనీమియా వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. సేవా కార్యక్రమాల విషయంలో తనను భర్త రవీందర్ రెడ్డి కుమారుడు డాక్టర్ పరీక్షిత్ సాయినాథ్ రెడ్డి లు అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుండటంతో డాక్టర్ కవితా రెడ్డి ఉత్సాహంగా అటు సేవా కార్యక్రమాల్లో ఇటు మహిళా ఫుట్ బాల్ సెక్రటరీగా దూసుకెళ్తున్నారు...

# టి ఆర్ నగర్ లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజయ్ భూమి పూజ

జగిత్యాల పట్టణం, ఆగస్టు 04, (తెలంగాణ పత్రిక):





పట్టణ 47, 48, వార్డులలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం అభివృద్ధికి ముఖ్యమంత్రి 50 కోట్ల నిధులు మంజూరు చేయగా అభివృద్ధి కి అంచనాలు రూపొందిస్తున్నామన్నారు. టి ఆర్ నగర్ లో 60 లక్షల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాం రెండో విడతగా 60 లక్షలతో పనులు ప్రారంభించుకున్నామన్నారు. కొత్తగా వేసిన సిమెంట్ రోడ్లను పర్యవేక్షించారు. గతంలో టి ఆర్ నగర్ లో 116 మందికి జీవో 58 లో భాగంగా ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులు అందరికీ మంజూరు చేస్తామన్నారు. జగిత్యాల పట్టణ పచ్చదనం, పారిశుధ్యం అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం అన్నారు. తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని పురపాలక సంఘాల లో అత్యధిక నిధులు జగిత్యాల కు చేయడం జరిగిందన్నారు. ప్రజల మద్దతుతోనే పట్టణం అభివృద్ధి సాధ్యం అవుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఏఓ శ్రీనివాస్, డి ఈ వరుణ్, ఏ ఈ శరన్, అనిల్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువల లక్ష్మణ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు చాంద్ పాషా, దేవేందర్ నాయక్, కుసరి అనిల్, బద్దం లత జగన్, గుగ్గిళ్ళ హరీష్, రేణుకమొగిలి, మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, వార్డునాయకులు పురుషోత్తం రావు, నాగయ్యా,చేట్పల్లి సుధాకర్ , శరత్ రావు, లవంగ రాజేందర్, రాచర్ల విజయ్,శరత్ రావు, యం ఏ ఆరిఫ్, శ్రీరామ్ భిక్షపతి, విఘ్నేష్,మున్సిపల్ సిబ్బంది, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ సహకారంతో దోమకొండ మండలంలో నూతన రేషన్ కార్డులు 352

**–మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్**

కామారెడ్డి ఆగస్టు 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో 352 నూతన రేషన్ కార్డులు మరియు ఆడిట్ చేసిన కార్డులు 1841 మంజూరయ్యాని మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ తెలిపారు. 11 సంవత్సరాల తర్వాత అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చారు.మరియు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయి. దోమకొండ కు 170, లింగుపల్లి 29, అంచనూర్ కు43, చింతామణి పల్లి 5, ముత్యంపేట్ 6, సంగమేశ్వర్48, అంబర్పేట్ 39, సీతారాం పూర్ 12, ఇట్టి నూతన రేషన్ కార్డులు చేయించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో నూతన రేషన్ కార్డులు ఇచ్చినందుకు, సీఎం రేవంత్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు , సలహాదారులు షబ్బీర్ అలీ కి మంత్రివర్గానికి జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, మాజీ విండో చైర్మన్ నర్సారెడ్డి డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సంగమేశ్వర్ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.

# అజ్మీర తండా ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ సిహెచ్ఓ వెంకట్ రెడ్డి

-డెంగ్యూ కేసుల నేపథ్యంలో అజ్మీర తండాను తనిఖీ.
-గ్రామాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచండి.....
-వర్షాకాల సీజన్ అయిపోయేంతవరకు ప్రతిరోజు డ్రై డే ఫ్రైడే చెయ్యాలి.
-ఇండ్లలో మురుగు నీరు నిలవకుండా చేయండి.

(తెలంగాణ పత్రిక ఆగస్టు 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)




తిరుమలాయపాలెం మండల పరిధిలోని అజ్మీర తండా గ్రామపంచాయతీ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ సిహెచ్ఓ వెంకట్ రెడ్డి గ్రామాలలోని వ్యాపిస్తున్న విష జ్వరాలు డెంగ్యూ మలేరియా వ్యాధుల ప్రబలుతున్న నేపథ్యంలో అజ్మీర తండా గ్రామంలో డెంగ్యూ కేసులను పరిశీలించి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేల తగు చర్యలు తీసుకోవాలని కోరినారు. గ్రామంలో తిరిగి డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఎప్పటికప్పుడు వీధులను శుభ్రపరుస్తూ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ ముఖ్యంగా నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తిస్తూ వాటిని సమూలంగా నిర్మూలిస్తూ చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ వ్యాధి వర్షాకాలం సీజన్లో అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇండ్లలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని ముఖ్యంగా వాడుకునే నీటిని ఇంట్లో నిలవ లేకుండా చేయాలని అప్పుడు ఇలాంటి విష జ్వరాలు రాకుండా ఉంటాయని సూచించారు. ఏజెన్సీ ప్రాంతాలుగా ఉన్నటువంటి తిరుమలాయపాలెం మండలంలోని కొన్ని గ్రామాలు వాటిపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలని ప్రస్తుతము ఉన్న పరిస్థితులలో వ్యాధిని కట్టడి చేయగలిగాము కానీ మరింత ఉధృతమైతే వ్యాధుని నిర్మూలించడానికి చాలా సమయం పడుతుందని దానికి అనుగుణంగానే మనము ముందస్తు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముందస్తు చర్యలతోనే వ్యాధిని కట్టడం చేశామని పంచాయతీ సెక్రటరీ అబ్దుల్ రెహమాన్ తెలియపరిచారు. గ్రామపంచాయతీలో నిధులు లేకున్నా గాని తాను స్వతహాగా ఖర్చు పెట్టుకుని వీధులలో బ్లీచింగ్, ఫాగింగ్, చేస్తున్నారని మొదటగా వచ్చిన నాలుగు డెంగ్యూ కేసులే తప్ప మరలా ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీని గమనిస్తూ విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకున్నామని తెలిపినారు మాతోపాటు ఎం ఎల్ హెచ్ పిలు,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గత పది రోజుల నుండి విరామం లేకుండా గ్రామాలలో సర్వీస్ చేస్తున్నారని వ్యాధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ప్రతి ఒక్క కుటుంబాన్ని హెచ్చరిస్తూ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ సిహెచ్ఓ వెంకటరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ అబ్దుల్ రెహమాన్ ఎం ఎల్ హెచ్ పి నాగవేణి, ఏఎన్ఎం సీత, అనిత, ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా జిల్లా ఎస్పీ ప్రజావాణిలో బాధితులే సమస్యను పరిష్కరించుకోండి

-బాధితులు వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొవాలి
-మూడో వ్యక్తిని పైరవీకారులను నమ్మకండి ప్రజలకు సూచన
-ప్రజావాణి కార్యక్రమంలో 14 మంది ఫిర్యాదులు స్వీకరణ
-వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి వనపర్తి ఆగస్టు 04:



వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్సైలకు, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు. ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదులు. 11 భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు. 1 భార్యభర్తల ఫిర్యాదులు. 3 పరస్పర గొడవకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.

# బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఇండియా (బీఎస్ఎఫ్ఐ) నూతన కమిటీ ఎన్నిక

-చర్ల మండల బీఎస్ఎఫ్ఐ అధ్యక్షులుగా కొట్టే నవీన్
-ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి బీఎస్ఎఫ్ఐ లక్ష్యం
-ఏకలవ్య పాఠశాలని తక్షణమే చర్ల మండలంలో నిర్మించిన భవనంలో నడిపించాలి

చర్ల మండలం ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక న్యూస్)



బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఎస్ఎఫ్ఐ) నియోజకవర్గ స్థాయి సమావేశం ఆగస్టు 2 శనివారం భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దాసరి శేఖర్ బీఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అజయ్ హాజరైనారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి దాసరి శేఖర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలకు అధ్యక్షులను నియమించడం జరిగిందని, అందులో భాగంగానే చర్ల మండల చర్ల మండల బీఎస్ఎఫ్ఐ అధ్యక్షులుగా కొట్టే నవీన్ కి నియామక పత్రం అందించి నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కొట్టే నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు బహుజన పేద విద్యార్థులకు చట్టపరంగా అందించవలసిన మెరుగైన విద్యను విద్యాసంస్థల్లో కల్పించవలసిన మెరుగైన వసతులను అందించడంలో పూర్తిగా విఫలం అవుతున్నాయని, కుట్రపూరితంగానే ఈ విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నారని అన్నారు. చట్టపరంగా విద్యారంగానికి కేటాయించవలసిన నిధులు కేటాయించకపోవడం వల్లనే ప్రభుత్వ విద్యా రంగం ఈ విధంగా నాశనం అవుతుందని విమర్శించారు. బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కచ్చితంగా ప్రభుత్వ విద్య రంగ రక్షణకై పోరాడుతుందని, ప్రభుత్వ విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కై ఉద్యమిస్తుందని అన్నారు. మహనీయుల వల్లనే ఇప్పుడు బహుజన జాతులకు విద్య అందుతుందని, మహనీయులు జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, చత్రపతి సాహు మహారాజ్, నారాయణ గురు, పెరియార్ రామస్వామి, బిర్సా ముండా, డా బీఆర్ అంబేద్కర్, ఉద్ధం సింగ్, మాన్యశ్రీ కాన్సిరాంల ఆశయ సాధన కోసం ప్రతి బహుజన బిడ్డకు భారత రాజ్యాంగ ప్రకారం నాణ్యమైన విద్యని అందించడం కోసం బీఎస్ఎఫ్ఐ గా మేము కృషి చేస్తామని తెలిపారు. మమ్మల్ని నమ్మి, పై నాయకత్వం మాకు ఈ బాధ్యతలను ఇచ్చినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, మా పై పెట్టుకున్న నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయమని బహుజన వాదాన్ని విద్యార్థుల్లోకి మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. చర్ల మండలంలో అనేక సమస్యలతో విద్యార్థులు సతమతం అవుతున్నారని తక్షణమే ఎన్నికల్లో విద్యారంగానికి స్థానిక విద్యార్థులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చర్ల మండల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేయాలని, ఏకలవ్య పాఠశాలను చర్ల మండల కేంద్రంలో నిర్మించి ఉన్న భవనంలో నడిపించాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అంబేద్కరైట్స్ ప్రజాస్వామిక వాదులు పాత్రికేయ మిత్రులు మేధావులు యువకులు బీఎస్ఎఫ్ఐ ని ఆదరించి, బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# గ్రామాల్లో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

-వేములవాడ రూరల్, బోయినపల్లి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని ఐపీఎస్

వేములవాడ, ఆగస్ట్, 04, తెలంగాణ పత్రిక.




సోమవారం రోజున వేములవాడ రూరల్ , బోయినపల్లి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసి స్టేషన్ నిర్వహణ,పోలీసుల పనితీరు,వారికి కేటాయించిన కిట్ ఆర్టికల్స్,జనరల్ డైరీ,స్టేషన్ రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసులపై క్షుణ్ణంగా రివ్యూ చేసి పలు సూచనలు చేసిన ఏఎస్పీ. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ ని అమలు చేస్తూ నిఘా పెంచాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికలకు అధికారులు, సిబ్బంది సంసిద్ధంగా ఉండాలన్నారు.అధికారులు, సిబ్బంది తరచు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సత్సంబంధాలు కొనసాగించాలని, గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలన్నారు.పోలీస్ స్టేషన్ల పరోధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు.స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని ప్రతి రోజు వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.అనంతరం స్టేషన్ల ఆవరణలో అధికారులతో కలసి మొక్కలు నాటారు. ఏఎస్పీ వెంట వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రాజా కుమార్, అంజయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నాటు సారా స్థావరాలపై ఉక్కుపాదం

-8 క్వింటాళ్ల పటిక, ఒకటిన్నర క్వింటాళ్ల నల్ల బెల్లం, ఒక మహేంద్ర బొలెరో గూడ్స్ క్యారియర్, ఒక మోటార్ సైకిలు సీజ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, నిన్న అనగా 03.08.2025, సాయంత్రం ఆదివారం రోజున, వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు, మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి. కిరణ్ ల ఆదేశాల మేరకు, గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్. బిక్షపతి ఆధ్వర్యంలో, కేసముద్రం మండలం లోని అర్పణ పల్లి శివారులో జరిపిన రూట్ వాచ్ లో, 800 కిలోల పటిక, 150 కిలోల నల్ల బెల్లంతో పాటు, 20 లీటర్ల నాటసారాయిని స్వాధీనం చేసుకుని, అలాగే ఒక మహీంద్రా బొలెరో వాహనం, ఒక మోటర్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 1). నునావత్ రాములు, భవానిగడ్డ తండా గ్రామం, కేసముద్రం మండలం. 2). రాథోడ్ రమేష్, మావినెల్లి తండా గ్రామం, నాగలిగిద్ద మండలం, సంగారెడ్డి జిల్లా. అలాగే ఒక మైనర్ పై కేసు నమోదు చేసినట్లు సీఐ, ఎన్. భిక్షపతి తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ లు సుధాకర్, నరేష్, బాలకృష్ణ, నందకిషోర్, గద్దర్, సాయి రామ్, అభిలాష్, యుగంధర్ లు పాల్గొన్నారు. నాటు సారా కేంద్రాలపై, నాటు సారా ముడి సరుకు, రవాణా దారులపై నిఘా పెంచామని, నాటు సారా తయారు చేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాలైన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర, ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన, నిలువ చేసిన చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని, విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని, గూడూరు సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ, గూడూరు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్. బిక్షపతి తెలియజేశారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

మణుగూరు ఆగస్ట్ 4, తెలంగాణ పత్రిక.



కరకగూడెం మండలం భట్టుపల్లి గ్రామ పంచాయతీ లక్ష్మింపురం గ్రామానికి చెందిన బీలపాటి నరేందర్(20) అనే యువకుడు ఉదయం తన వ్యవసాయ పొలంలో భావి మోటర్ ఆన్ చేస్తుండగా షాక్ కొట్టడం తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అనంతరం బాడీని పోస్ట్ మార్టం నిమిత్తం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



పినపాక,, ఆగష్టు 04(తెలంగాణ పత్రిక)

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి చెందిన ఘటన కరక గూడెం మండలం బట్టుపల్లి పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బిలపాటి నరేందర్ అనే 20 సంవత్సరాలు యువకుడు పొలం పనులకు వెళ్లగా విద్యుత్ షాక్ గురైనట్లుగా స్థానికులు తెలిపారు. యువకుడు మృతి తో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నాయి. సంబంధిత అధికారులకు గ్రామస్తులు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందిద.

# అభయ అంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్ఠ

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



అభయ ఆంజనేయ స్వామి దయతో నియోజక వర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలను హన్మంత్ రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి శ్రీ వరసిద్ధి వినాయక మరియు అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ హెూమ్స్ కాలనీ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అభయ అంజనేయ సహిత నవగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కొలను హన్మంత్ రెడ్డి. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళ అధ్యక్షురాలు ఇందిరా, మహిళ జనరల్ సెక్రటరీ యశోద కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ కు బిగ్ షాక్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



మాజీ ఎమ్మెల్యే మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ సీనియర్ నాయకులు కొండ బాల కోటేశ్వరరావు కాంగ్రెస్ లో చేరిక.. డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క సమక్షంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి కొండబాలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు వారి వెంట బోనకల్ మండల టిఆర్ఎస్ నాయకులు మధిర మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు ఇతర నాయకులు ఉన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

గుండాల తెలంగాణ పత్రిక :



మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ బీఆర్ఎస్ నాయకులు 28,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మేడే రామచంద్రు, నాయకులు బండారు శ్రీనివాస్, అనోజు శ్రీను, యాదగిరి, పబ్బ రమేష్, శ్రీహరి చంద్రయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొరికిశాల కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొరికిశాల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సోమవారం ఫుడ్ పాయిజన్ అయింది. మధ్యాహ్నం భోజనంలో 15 మందికి విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాగా హుటాహుటిన వారిని చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫుడ్ పాయిజన్ కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వారాహి కార్గో పార్సిల్ సర్వీసును ప్రారంభించిన
# డిఎం శంకర్రావు



తెలంగాణ పత్రికబీ ఆగస్టు 4 ఖమ్మం స్టాపర్/ వైరా

వైరాలో నియోజకవర్గ కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఎదురుగా గ్రంధి ప్రవీణ్ నూతనంగా ఏర్పాటు చేసిన వారాహి కార్గో సెంటర్ ను సోమవారం డిపో మేనేజర్ శంకర్రావు ,వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ ,కార్గో అధికారులు వర్మతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పలువురు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం మధిర డిపో మేనేజర్ శంకర్రావు మాట్లాడుతూ కార్గో సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఈ సేవలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ రైతుబంధు కన్వీనర్ మెట్టపల్లి నాగి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, బోల్ల గంగారావు, టెలికం అడ్వైజర్ నెంబర్ మచ్చ రామారావు, అనుమోలు శ్రీనివాసరావు ,మిట్టపల్లి రాఘవరావు, పెనుగొండ ఉపేందర్,మహిలవరపు శ్రీను,తాటికోండ రాము,బండారి క్రీష్ణారావు, జనార్దన్,కోణతంరామరావు, ప్రసాద్,సత్యం ,రంగ జనార్దన్ ఇతరులు పాల్గొన్నారుద

## భద్రాచలం సబ్ కలెక్టర్ గా బాధ్యతలు
# స్వీకరించిన మ్రీణాల్ శ్రేష్ట



భద్రాచలం ఆగస్టు 4(తెలంగాణ పత్రిక)

భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం కు సబ్ కలెక్టర్ గా మ్రీణాల్ శ్రేష్ట సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సోమవారం సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడానికి భద్రాచలం విచ్చేసిన మ్రిణాల్ శ్రేష్ట ఐఏఎస్ ను ఐటీడీఏ ప్రాంగణంలోని హౌసింగ్ గెస్ట్ హౌస్ లో భద్రాచలం ఆర్డీవో కార్యాలయం సిబ్బంది ఆయనను స్వాగతం పలికారు. అనంతరం భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు నుండి సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్నారు. సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న మ్రీణాల్ శ్రేష్టను దామోదర్ రావు, తహసిల్దార్ ఆయనను ఘనంగా సన్మానించారు. సబ్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రానికి చెందిన నేను శిక్షణ కలెక్టర్గా ఖమ్మం జిల్లాలో పనిచేసిన అనుభవం ఉన్నదని, సబ్ కలెక్టర్ కార్యాలయం పరిధిలోని మండలాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏ సమస్యనైనా తన వంతుగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, అందుకు సబ్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేయుచున్న సిబ్బంది తనకు సహాయ సహకారాలు అందించి, కార్యాలయానికి వచ్చే గిరిజనుల సమస్యలు త్వరితగతిన పరిష్కరించే విధంగా అందరం ఐకమత్యంగా పనిచేద్దామని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, కార్యాలయం సీసీ/వీఆర్వో రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

గుండాల, తెలంగాణ పత్రిక :



గుండాల మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి ఎ శ్రీనివాసరావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిర్మాణ దశలో ఉన్న పనులను సోమవారం పరిశీలించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా త్వరితగతిన పూర్తిచేయాలని లబ్ధిదారులకు సూచించారు.

# అదనపు కలెక్టర్ గా కె. చంద్రా రెడ్డి

**-కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరణ**

ఆదిభట్ల మున్సిపాలిటీ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక ):-



రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) కె.చంద్రా రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏఓ సునీల్ కుమార్ అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి,పరిచయం చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా గతంలో అదనపు కలెక్టర్ గా పని చేసిన ఎం.వి.భూపాల్ రెడ్డి ఏసీబీ కేసులో అరెస్ట్ కావడంతో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ కి ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించడం జరిగినది.ప్రస్తుతం ప్రతిమా సింగ్ మెటర్నిటీ సెలవులో వెళ్లడంతో ప్రభుత్వం హెచ్ఎండీఏ బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఓఎస్డీగా పని చేస్తున్న కె.చంద్రా రెడ్డిని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే బదిలీ చేసింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ కె. చంద్రా రెడ్డి సోమవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు.

# విద్యార్థినులను అమ్మ లా ఓదార్చిన ఎమ్మెల్యే మట్టా

**-గిరిజన ఆశ్రమ పాఠశాలలో**
**-36 మంది విద్యార్థినిలకు అస్వస్థత...**

కల్లూరు ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)

కల్లూరు బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఉదయం అజీర్తితో విద్యార్థులు అస్వస్థతకు గురిఅయ్యారు . హాస్టల్లో ఉంటున్న 96 మంది విద్యార్థినిలందరూ ఉదయం సరిగా ఉడకని కిచిడీ తిన్న వెంటనే వారిలో 36 మంది విద్యార్థినులు కడుపు నొప్పి, ఆయాసం, తలనొప్పి, బలహీనతతో అస్వస్థతకు గురయ్యారు విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హుటా హుటిన కల్లూరు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను సిద్ధం చేసి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు విద్యార్థులను తక్షణం ఆసుపత్రికి తీసుకు వెళ్ళమని ఆదేశించారు. కాంగ్రెస్ నాయకులు సొంత వాహనాల్లో విద్యార్థినీలను గిరిజన ఆశ్రమం నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చి విద్యార్థునుల ప్రాణాలు కాపాడారు. ఈ ఘటనతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విద్యార్థుల స్వస్థత విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ సోమవారం కార్యక్రమాలు అన్ని రద్దు చేసుకొని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థినిలకు స్వయంగా వైద్య పరీక్షలు చేసి ట్రీట్మెంట్ చేసి ఒక అమ్మలా నేనున్నాను మీకేం కాదని ఓదార్చారు ఎమ్మెల్యే. అదేవిధంగా ప్రభుత్వ వైద్యులు డాక్టర్



నవ్య కాంత్ కి పలు సూచనలు చేశారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాలకు వెళ్లి విద్యార్థుల సమస్యలు వింటూ హాస్టల్ మొత్తం స్వయంగా తనిఖీ చేశారు. హాస్టల్ కిచెన్ లో ఎమ్మెల్యే వంటలను పరిశీలించారు. హాస్టల్ సిబ్బందిపై ప్రశ్నల వర్షం కురిపించారు. విద్యార్థునుల సమస్యలపై హాస్టల్ సిబ్బందిపై పిల్లల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారా బాధ్యత లేదా పద్ధతి మార్చుకోండి అని హెచ్చరించారు. త్వరలో గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తామని ఎమ్మెల్యే తెలిపారు,గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో వరుసగా జరుగుతున్న ఈ తరహా ఘటనలు విద్యార్థుల భద్రతపై సందేహాలను కలిగిస్తున్నాయి. ఇది ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనం అంటూ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఆహార ప్రమాణాలు, హాస్టల్ సదుపాయాలపై సర్వే నిర్వహించి తక్షణమే హాస్టల్ వ్యవస్థలో ప్రక్షాళన చేసి మార్పులు తీసుకొస్తామని ఈ ఘటన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్. గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరిగిన విషయాన్ని తీసుకున్న ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థులని పరామర్శించారు, స్టెత్తాస్కోప్ తో విద్యార్థులను పరీక్షించి ఏమీ కాదు భయపడకండి నేనున్నానంటూ ధైర్యం చెప్పారు. ఒక అమ్మలా విద్యార్థులను ఓదార్చడం జరిగింది.సబ్ కలెక్టర్ అజయ్ డాక్టర్లతో మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకోవడానికి కావలసిన వైద్యం అందించాలని సూచించారు.

**డాక్టర్ నవ్య కాంత్ వివరణ:-**

కల్లూరు ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి డాక్టర్ నవ్య కాంత్ అస్వస్థతకు గురైన విద్యార్థినులకు వైద్యం అందించడం జరిగిందని, రాత్రి భోజనం అరగకపోవడం , అదేవిధంగా ఉదయం వండినటువంటి కిచిడి సరిగా ఉడకకుపోవడం వలన అల్పాహారం తీసుకున్న కొద్దిసేపటికి ఆయాసంతో కూడిన విద్యార్థులు అస్వస్థతకు గురి కావడం జరిగిందని, వారికి మెరుగైన వైద్యం అందించి ఆరోగ్య పరిస్థితి నిలకడకు తీసుకురావడం జరిగిందని వారు పేర్కొన్నారు ....

# నల్లగొండ ను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతాం







**- నల్లగొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు రాష్ట్రంలోనే మొదటి స్కూల్ కావాలి**
**-రాష్ట్ర రోడ్లు, భవనాలు ,సినిమాటోగ్రాఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**
**-విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు**
**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 4:

నల్లగొండ జిల్లాను విద్యా హబ్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమమైన చదువులను అందించాలన్న లక్ష్యంతో నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాష్ట్రంలోనే మొదటిది కావాలన్నారు. 9 నెలల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు.సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని గంధం వారి గూడెంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు మంత్రి భూమి పూజ నిర్వహించారు.జిల్లాలోని విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి చేపట్టిన బృహత్తర పాఠశాల యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల అని, రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం 20,000 కోట్ల రూపాయలతో ఇలాంటి పాఠశాలలను డిజైన్ చేసి నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే నల్గొండ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మొదటిదని ,ఇది రికార్డు కావాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ తో పోటీపడి ఈ పాఠశాల నిర్మాణాన్ని అంతకన్నా బాగా తీర్చిదిద్దాలని చెప్పారు.రెసిడెన్షియల్ పాఠశాల పక్కనే మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ఉన్నాయని, నల్గొండ లో అన్ని హంగులతో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉందని, నల్గొండ జిల్లాను విద్యా హబ్ గా మార్చడానికి కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఇటీవలే ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థలను ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్ హాబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని, మధ్యలో బడి మానివేయవద్దని అన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారని, వారందరినీ ఇలాంటి ఉత్తమమైన పాఠశాలల్లో చదివించి వారికి ఇక్కడే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని,విద్య ,ఉపాధిలో తెలంగాణ ను దేశంలోనే నెంబర్ వన్ స్థానంలోనిలిపేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంతున్నదని తెలిపారు. ప్రస్తుతం నల్గొండలో బాలికలకు ఉద్దేశించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు కాగా,బాలురకు కూడా ఇలాంటి పాఠశాల నిర్మాణానికి చర్యలుతీసుకుంటామన్నారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో కూడా త్వరలోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను 25 ఎకరాలలో నిర్మించనున్నామని, ఈ పాఠశాలలో మంచి ఫ్యాకల్టీ తో పాటు, అన్ని వెసులుబాట్లు ఉంటాయని, పాఠశాల భవనాలు నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసేందుకు అడ్వాన్స్ గా నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించిన యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలకు మంచి స్థలాన్ని గుర్తించడం జరిగిందని, త్వరలోనే అక్కడ శంకుస్థాపన పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రొఫెషనల్ గా తయారవ్వడానికి అవకాశం ఉంటుందని, ఈ పాఠశాల విద్యార్థుల జీవితాల్లో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. టి జి ఈ డబ్ల్యు ఎం ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్, నల్గొండ లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను తెలియజేశారు. అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్ నారాయణ అమిత్, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, విద్యాశాఖ అధికారి బిక్షపతి, టి జి ఈ డబ్ల్యు ఐ డి సి డి ఈ శైలజ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో పున:ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 04

శివ్వంపేట మండలంలోని చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి కేంద్ర ప్రభుత్వం సి ఆర్ ఎఫ్ సెంట్రల్ రోడ్ ఫండ్ ద్వారా నిధులను విడుదల చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితమే ఈ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ రోడ్డు మొదటి దశలో ఉసిరికపల్లి, భీమ్లా తాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ వరకు పూర్తయింది. రెండవ దశలో చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై రాష్ట్ర ప్రభుత్వం మరియు రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మధ్యలోనే నిలిచిపోవడం జరిగింది. ఈ విషయమై భారతీయ జనతా పార్టీ యువ నాయకులు, వెల్దుర్తి మండల ఇన్చార్జి అశోక్ సాదుల గత పదిహేను రోజుల క్రిందట మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కలిసి ఆగిపోయిన రోడ్డు పరిస్థితి గురించి వివరించడం జరిగింది. దానికి స్పందించిన ఎంపీ రోడ్డు సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి వీలైనంత త్వరగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని హెచ్చరించారు. కాబట్టి ఇప్పుడు ఈ రోడ్డు విస్తరణ పనులు పున:ప్రారంభమయ్యాయి.



అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిత్యం వహించినతన స్వగ్రామానికి రోడ్డు తీసుకురాలేని ఘనత ఆమెకు దక్కిందని ఎద్దేవా చేశారు. గతంలో పది సంవత్సరాలు ప్రభుత్వంలో నర్సాపూర్ ఎమ్మెల్యేగా మాజీ ఉన్నప్పటికీ ఆయన ఈ రోడ్ల గురించి పట్టించుకోలేదని తెలియజేశారు. రాష్ట్రంలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి అభివృద్ధి పైన ఊసే లేదని, దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. శివ్వంపేట మండలంలో రోడ్ల గురించి మరియు ఏ ఇతర సమస్యల గురించైనా ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని చెప్పుకొచ్చారు.

# కరెంట్ షాక్ తో ఆవు మృతి

**-రైతుకు సుమారుగా లక్ష రూపాయల నష్టం.**
**-నష్టపరిహారం ఇచ్చి రైతును ఆదుకోవాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్న రైతు..**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 4 (తెలంగాణ పత్రిక):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన తోకల లక్ష్మయ్య. ఆవు కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది. గ్రామస్తుల మరియు బాధితునీ కథ నం ప్రకారం సోమవారం మధ్యాహ్నం సుమారుగా మూడు గంటల 30 నిమిషాలకు మొట్ల పల్లిలోని పల్లె ప్రకృతి వనం ముందు జమ్మికుంట రోడ్డుకు గల ట్రాన్స్ పరం దగ్గర ఆవు మేత మేస్తూ ట్రాన్స్ పరం వైర్లకు తాకడంతో ఆవు అక్కడికక్కడే చనిపోయింది. రైతుకు సుమారుగా లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం విద్యుత్ అధికారులు నష్టపరిహారం ఇప్పించి రైతును ఆదుకోవాలని రైతు మోర పెట్టుకున్నాడు.



# సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

-కల్లూరు ఆశ్రమ పాఠశాల వార్డెన్ ను సస్పెండ్ చేయాలి

-నీల చారు, పురుగులన్నం ఎంతకాలం

-ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆశ్రమ పాఠశాల ముందు ధర్నా

కల్లూరు ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)

కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మదుపల్లి లక్ష్మణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కల్లూరు సోమవారం నాడు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కావడంతోనే విద్యార్థులను కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు విద్యార్థినిలను ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ నాయకత్వం విద్యార్థినున్న పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో, విద్యార్థులు నీల చారు, పురుగులన్నం, చాలి చాలని అర్ధాఆకలి తో అలమటిస్తూ, వరస ఫుడ్ పాయిజన్ లతో విద్యార్థుల ప్రాణాలతో ప్రభుత్వం చాలగటం ఆడుతుంది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు...ఫుడ్ పాయిజన్ ఘటనలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనీ వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం పూర్తవుతున్నప్పటికీ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ విద్య పట్ల దొంద వైఖరిన ప్రదర్శిస్తుందన్నారు. విద్యాశాఖ మంత్రి నీ కేటాయించకుండా విద్యారంగంపై సమీక్షా నిర్వహించకుండా విద్య వ్యవస్థను పూర్తిగా బ్రష్టు పట్టిస్తున్నారు పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్,గురుకులలో భోజనం నేరాలు చేసి జైల్లో ఖైదీలకన్నా గోరంగా విద్యార్థులకు మెస్ బిల్లుల అని ప్రశ్నిచ్చారు. ఇంకెంతకాలం పురుగులన్నం,నీలచారు అంటు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకి ఆందోళన బాట పడుతున్న ప్రభుత్వానికి కనికరం లేదా అని ప్రశ్నించారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించలని అన్నారు, లేనియెడల వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దామల దయాకర్ రావు మాట్లాడుతూ ఎస్టి గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు గుడికి ఉడకని అన్నం కూరలో చాలీచాలని అన్నం పెట్టడం సభ్యపు సమాజం సిగ్గుతో తలదించుకునే అంశమని ఈ ఘటనకు సంబంధించిన బాధ్యులపై సస్పెండ్






వెయిట్ వేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కల్లూరు డివిజన్ నాయకులు గోపి ఉపేంద్ర రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఆర్సిఎస్ కి విశేష సేవలు అందించిన జిల్లా సర్వే అధికారికి

# వులుగుండ శ్రీరామ్ కు ఘన సన్మానం..

-శ్రీరామ్ చొరవను ప్రశంసించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్04 తెలంగాణ పత్రిక :

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖకు విశేష కృషి చేసినందుకు గాను జిల్లా సర్వే భూ రికార్డుల అధికారి వులుగుండ శ్రీరామ్ ను ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, శ్రీరామ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోసం 10 మంది పాట్రన్ (మహా రాజా పోషకులు) సభ్యత్వాలు,4 మంది వైస్ పాట్రన్ సభ్యత్వాలు,7 జీవితకాలసభ్యత్వాలను నమోదు చేయించి, జిల్లా అధికారులందరి లోను ఎక్కువ ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా నిలిచారు.అంతేకాకుండా, ఆయన జూలై 23, 2025న విజయవంతంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి,సామాజిక సంక్షేమం పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. ఈసన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి శ్రీరామ్ చొరవను ప్రశంసించారు.ఆయనను ఆదర్శంగా తీసుకుని అధికారులు అందరూ కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కు



హైదరాబాద్ లో గవర్నర్ నిర్దేశించిన 3000 సభ్యత్వాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని,ఈ విషయంలో హైదరాబాద్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని సూచించారు.ఈ చొరవ హైదరాబాద్ జిల్లా యంత్రాంగం సమాజ సంక్షేమం పట్ల నిబద్ధత,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యొక్క గొప్ప కార్యకలాపాలకు బలమైన మద్దతును తెలియజేస్తుంది. అనంతరం జిల్లా కలెక్టర్ కి రూ.3 లక్షల 17 వేల చెక్కు ఈ సందర్భంగా అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఛైర్మన్ మామిడి భీమ్ రెడ్డి,అదనపు కలెక్టర్ కదిర వన్ పలని, డిఆర్ఓ వెంకటాచారి,తదితర ప్రముఖులు పాల్గొన్నారు..

## కేజీబీవీ స్కూల్లో ఆరోగ్య శిబిరం



నల్లబెల్లి ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

కేజీబీవీ స్కూల్లో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది దీనిలో పిహెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిల, ఆర్ బి స్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుందర్లత, డాక్టర్ భవిత, పి హెచ్ ఎన్ కోమల, ఎల్ టి నాగరాజు, హెల్త్ అసిస్టెంట్ కిషన్ , ఏ ఎన్ ఎం మాధవి, సుమలత, కే జ్యోతి, పాల్గొనడం జరిగింది ఈ క్యాంపు లో భాగంగా విద్యార్థులకు కిషోర రక్షా కార్డులు పంపిణీ చేయడం జరిగింది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఏ సునీత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం 04జూలై ( తెలంగాణ పత్రిక)

కరకగూడెంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ పాఠశాల లోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది మరియు మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న సదుపాయాలు విద్య బోధన ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో బాలికలకు సమగ్ర విద్యను అందించడంలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన వసతులు, భద్రతా ప్రమాణాలు, ఆరోగ్యకరమైన ఆహారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రతి విద్యార్థి చదువులో ఉన్నత స్థాయికి చేరేందుకు అవసరమైన పరిసర వాతావరణం పాఠశాలలో



ఉండాలి. మౌలిక వసతుల కల్పనలో రాజీ ఉండరాదు కలెక్టర్ స్పష్టం చేశారు.పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలి. మరియు విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలి అని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు, ఉసిరి మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. విద్యార్థులకు ఔషధ మొక్కలు పై అవగాహన కల్పించాలని అన్నారు. పాఠశాలల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ నిర్మించాలని దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ కరకగూడెంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలో ఏర్పాటుచేసిన తరగతి గదిలు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యత్యా సంవత్సరంలో నవోదయ పాఠశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి మంజుల, తాసిల్దార్ ఘంటా ప్రతాప్, డిప్యూటీ తాసిల్దార్ కాంతారావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ మరియు ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల అర్జీలపై సత్వరమే స్పందించాలి : జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

-వాట్సాప్ ద్వారా వచ్చిన అర్జీలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్04 తెలంగాణ పత్రిక :

ప్రజా సమస్యల అర్జీలపై సత్వరమే అధికారులు స్పందించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలని తో కలిసి కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులుపరిశీలన చేసి పరిష్కరించాలని అన్నారు.వికలాంగులు,వయోవృద్ధుల అర్జీ సమర్పణ




సులభతరం చేసేందుకు సిఎం సూచనల మేరకు గతవారం ప్రవేశపెట్టిన వాట్సాప్ నెంబరు ద్వారా వచ్చే అర్జీలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈరోజు ప్రజావాణిలో 251 అర్జీలు రాగా అందులో హౌసింగ్ శాఖ 151 (2 బిహెచ్ కె 25,ఇందిరమ్మ ఇండ్లు 126),పెన్షన్స్ 33, కలెక్టరేట్ సెక్షన్లు 23,ఆర్ డి ఓ,తహసిల్దార్ 8,ఇతర శాఖలు



36 కలవని కలెక్టర్ పేర్కొన్నారు.తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ యొక్క వాల్ పోస్టర్ ను జిల్లా అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఈ.వెంకటాచారి, సిపిఓ డాక్టర్ ఎన్.సురేందర్, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి,వివిధశాఖల జిల్లాఅధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు..

## నిర్మాణం పూర్తయిన ప్రారంభానికి నోచుకోని ప్రభుత్వ మహిళా సాంకేతిక వసతిగృహం

-నిర్వహణ స్థితి లేక పూర్తిగా చెట్లతో చెత్తతో ఉన్న వసతిగృహం

-పెబ్బేరు పట్టణంలో విద్యావ్యవస్థను పట్టించుకోని విద్యాధికారులు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 4 పెబ్బేరు పట్టణం:

అఖిల భారతీయ విద్యార్తి పరిషత్ గద్వాల జిల్లా సాతర్ల అర్జున్ ఆధ్వర్యంలో పెంబేరు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ కళాశాలను ఏబీవీపీ తెలంగాణ ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితమే బాలికల వసతిగృహము నిర్మాణం పూర్తయినప్పటికీ ఇంకా ప్రారంభానికి నోచుకోకుండా శిథిలావస్థకు రావడమే కాకుండా పూర్తిగా పిచ్చి మొక్కలతో నిండిపోయిందని, హాస్టల్ ప్రారంభానికి ఎందుకు నోచుకోవడం లేదో స్థానిక ఎమ్మెల్యే, అధికారులు, విద్యార్థులకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి ఈ ప్రభుత్వ మహిళా సాంకేతిక వసతిగృహమును ప్రారంభించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అతి తొందరలో ప్రారంభానికి నోచుకోకపోతే విద్యాసంఘాలు, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకుమార్, శివ, శరత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని, చంద్రు గూడెం అంగన్వాడి సెంటర్ వన్ లో, అదేవిధంగా గూడూరు మండల కేంద్రం పరిధిలోని వెంగంపేట గ్రామ పంచాయతీలోని, వెంగంపేట, పాల్య తండా అంగన్వాడి సెంటర్ లు కలిసి, తల్లిపాల వారోత్సవాలు, శ్రీమంతాలు, అన్నప్రాసనల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. తదానంతరం అంగన్వాడి సూపర్వైజర్ కళావతి మాట్లాడుతూ.. తల్లి ప్రాముఖ్యత గురించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు తెలియపరిచారు. బిడ్డ పుట్టిన వెంటనే ఇవ్వాలని కేవలం తల్లిపాలు ఆరు నెలల వరకు మాత్రమే ఇవ్వాలని ఏ ఇతర పానీయాలు ఇవ్వరాదని, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కళావతి అంగన్వాడీ టీచర్లు కే. మంగమ్మ, జే. అనిత కే. ప్రకృత, పి. రామక్క, కే. ఉమా, బి. సువర్ణ, సౌందర్య, యాకలక్ష్మి, గ్రామ కార్యదర్శి స్వరూప, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## గ్రామాలలో కార్యకర్తల సమావేశానికి హాజరైన కొండూరి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని దమ్మన్నపేట, నాగంపేట, సముద్ర లింగాపూర్, గోరంటాల గ్రామాలలో ఎంపీటీసీ నియోజకవర్గ గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను సంయుక్తం చేస్తూ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ నెల 8వ తేదీన కరీంనగర్ లో జరిగే బీసి గర్జన సభ కోసం కార్యకర్తలతో ముచ్చటించారు ఈ కార్యక్రమంలో నాఫ్కోస్కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు తోపాటు మండల గ్రామ కార్యవర్గం తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి తీసుకువచ్చేలా కృషి చేయాలి

-మండల స్థాయి అధికారులను ఆదేశాలు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 04:

సోమవారం ఆమె గుర్రంపోడు ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించారు.ముందుగా లబ్దిదారులు బేస్మెంట్ వేసుకునేలా ప్రోత్సహించాలని,బేస్ మెంట్ స్థాయి నుండి పురోగతి పెంచుతూనే లేంటల్ స్థాయికి,ఆ తదుపరి పూర్తిస్థాయిలో నిర్మించుకునేలా చూడాలన్నారు.ఇండ్లు మంజూరైన అత్యంత నిరుపేదలు ,ఇండ్లు నిర్మించుకునేందుకు ఆర్థిక స్థోమత లేని వారిని గుర్తించి జాబితా పంపించాలని ,వారికి స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఆర్థికంగా ఋణమందించే బాధ్యత ఏపీ ఏ పి ఓ లు తీసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఎక్కడైనా ఇసుక, లేబర్ సమస్య ఉంటే తక్షణమే తహసిల్దార్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవోకు సూచించారు . మండలానికి మంజూరైన ఇండ్ల పురోగతి విషయంలో ఆర్డిఓ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డిని ఆదేశించారు.గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు,దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## దంచికొట్టిన వానతో... నియోజక ప్రజలు ఉక్కిరిబిక్కిరి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి లో వర్షం బీభత్సం సృష్టించింది. సోమవారం కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గం లోని పలు ప్రాంతాలు, కాలనీలు నీటి మునిగాయి. భారీ వర్షం కారణంగా ట్రాఫిక్ జామ్ అంతరాయం కలిగింది. ముఖ్యంగా కే ఎల్ హెచ్ యూనివర్సిటీ నుంచి బౌరంపేట వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలులు నియోజకవర్గ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నియోజకవర్గంలోని గాజుల రామారం, కుత్బుల్లాపూర్, దుండిగల్, బాచుపల్లి పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో జీహెచ్ఎంసీ, హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు.

## దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్




కామారెడ్డి, ఆగస్టు 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సోమవారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో భిక్నూర్ మండలంలోని పునరావాస కేంద్రం నందు గల దివ్యాంగుల ద్వారా తయారు చేయబడిన రాఖీల ప్రదర్శన జరిగింది. కలెక్టర్ అనుమతి తో సిబ్బంది కలెక్టర్ ప్రాంగణం లో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో వివిధ రకాల దివ్యంగులు తయారు చేసిన రాఖీలు ఆకర్షణ గా నిలిచాయి. ఇట్టి కార్యక్రమాన్ని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించి డబ్బులు చెల్లించి మొదటి రాఖీ కొనుగోలు చెసి దివ్యాంగులలో ఉత్సాహాన్ని నింపడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు విరివి గా నిర్వహిస్తూ దివ్యాంగులను ప్రోత్సాహించాలని కలెక్టర్ సలహాను అందించారు. ఈ కార్యక్రమం కలెక్టరేట్ కి వచ్చిన పలువురి ని ఆకర్షించింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చందర్ నాయక్, సురేందర్ , విజయలక్ష్మి , డీపీఎం శ్రీనివాస్, సాయిలు, సీసీ హరిలాల్ , ప్రొఫెషనల్స్ . నవీన్ శ్రీరాములు , స్పీచ్ తెరపిస్ట్ రాధిక, స్పెషల్ ఎడ్యుకేటర్ రేణుక మరియు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు ఇతరతర అధికారులు, సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యమ నాయకురాలు మంజులకు జిల్లా ప్రెస్ క్లబ్ పరామర్శ

-ఆర్థిక సహాయాన్ని అందించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్



కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం రైటర్ బస్తి నందు జాడి మంజుల ఉద్యమ నాయకులను పరామర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ సభ్యులు.గత కొంతకాలంగా గుండె కాలేయ ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల కాలంలో హైదరాబాద్ మహావీర్ హాస్పిటల్ నందు వైద్యం చేయించుకుని తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటూ ఉన్నట్టు తెలిసిన సమాచారం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు, జాడి మంజులను కలిసి ఆమె ఆరోగ్య సమాచారం తెలుసుకుని పరామర్శించినారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్న కుమార్ మాట్లాడుతూ జాడి మంజుల ఎన్నో ప్రగతిశీల ఉద్యమాలు చేసిందని ఈ సమాజ స్త్రీల మార్పుకు తన వంతు ఆమె కృషి చేసిందని ఇటువంటి పరిస్థితి రావడం బాధాకరమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాడి మంజులకు ప్రెస్ క్లబ్ తరఫున కొంత ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ సెక్రెటరీ ముత్యాల రాజేష్, జక్కుల పాల్గొన, కత్తి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, ఆగస్టు 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలపై 142 ఆర్జీలను సమర్పించారు. ఫిర్యాదుదారుల నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పదోన్నతి బదిలీపై వెళ్తున్న కానిస్టేబుల్ ల్లను సన్మానించిన

-టౌన్ సిఐ రఘుపతి రెడ్డి



నర్సంపేట ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

నర్సంపేట పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మంద. బాబు ఏ ఎస్ఐ గా పదోన్నతి పొంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి బదిలీ కావడం జరిగిందీ. అదే విధంగా ఇటీవల జరిగిన కానిస్టేబుళ్ల బదిలీల్లో భాగంగా నర్సంపేట పోలీసు స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న 5 గురు కానిస్టేబుళ్ళు ఆరే. కృష్ణ, గంగుల. శ్రీనివాస్, బొక్కల. శ్రీనివాస్, భూసని. స్వామి, కోట. రాజు వరంగల్ కమిషనరేట్ లోని వివిధ పోలీసు స్టేషన్ లకి బదిలీ కావడం జరిగిందీ. వీరందరినీ ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి సార్, ఎస్ఐ లు, తోటి సిబ్బంది సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది.

## సంగారెడ్డి అన్ని స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి ఆగస్టు 02 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..



సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ లోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా కార్యకర్తలు ఇప్పటినుంచి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. నియోజకవర్గం లోని నాలుగు జెడ్పిటిసి, నాలుగు ఎంపీటీసీ, రెండు మున్సిపల్ చైర్మన్ లను కాంగ్రెస్ జెండా ఎగిరేలా అందరూ కృషి చేయాలని ఆయన తెలిపారు. సోదర భావంతో ఉన్నటువంటి కార్యకర్తలకు మరియు సీనియర్ గాని జూనియర్ గాని అందరూ ఒకే నడకలు నడిచి ఇలాంటి బావోదేవాలు లేకుండా కలిసి నడిసి కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించాలని ఆయన తెలిపారు. కార్యకర్తలు గాని జెడ్పిటిసిలు గాని సర్పంచులు గాని పోటీ చేసే వారందరూ ఎలాగైనా గెలవాలి. గెలిచి వచ్చి నాకు కలవాలి అని ఆయన కళాఖండంగా చెప్పేశారు. మీకోసం ఎన్నిసార్లైనా సమావేశాలు పెట్టి కష్టపడి మన కాంగ్రెస్ చేపట్టినటువంటి ఆరు గ్యారంటీలు ప్రతి ఊళ్లో మాట్లాడి ప్రజలకు చేసినటువంటి మేలును ప్రజలకు తెలిపి స్థానిక సంస్థల్లో మనం గెలవాలని ఆయన తెలిపారు. మహిళలకు ఫ్రీ బస్సు, ఇందిరమ్మ ఇండ్లు, ఫ్రీ కరెంటు, ఎల్పిజి గ్యాస్ సబ్సిడీ, మహిళా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు, గిరిజన తండాలకు నీటి ఎద్దడి రోడ్లు వేయడం వంటి గ్రామపంచాయతీలో సిసి రోడ్లో నిర్మాణం, మోడల్ స్కూల్ లకు అభివృద్ధి కార్యక్రమాలు నర్సింగ్ కళాశాలలు, ఎంబిబిఎస్ కళాశాల సంగారెడ్డిలో నిర్మించడం, తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందంటే రేవంత్ రెడ్డి సర్కారని కాంగ్రెస్ ప్రభుత్వం అని రాబోయే రోజుల్లో కూడా మిగిలిన ఆర్ గ్యారంటీలను కూడా అమలు చేయబోతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి స్కీం లను ఊర్లలో తెలిపి ఇస్తున్నటువంటి సన్నబియ్యం, ప్రజలలో వెళ్లి అభివృద్ధిని ఓర్వలేక వేరే పార్టీలు ముందుకు వెళుతున్నాయని ఇలాంటప్పుడు మనము గట్టిగా ఉండాలన్నట్టు ఆయన తెలపడం జరిగినది. అభివృద్ధి పథంలో నడుస్తున్నటువంటి కాంగ్రెస్ను మనం కూడా అభివృద్ధి పథంలో తీసుకపోవాలని సమావేశంలో కార్యకర్తలకు సవాల్గా చెప్పారు. ఇలాంటి అప్పుడు అందరూ కాంగ్రెస్ నాయకులే అని ఇక వేరే నాయకులు కనపడద్దని అందరూ కలిసికట్టుగా ఉండి కాంగ్రెస్కు సహకరించాలని ఆయన కోరారు.

**కన్నీళ్లు పెట్టుకున్నా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

సమావేశంలో ముఖ్య కార్యకర్తలతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ సభ నిర్వహణ కోసం కాంగ్రెస్ నాయకుడు ఆంజనేయులు తన భూమిని అమ్మి సాయం చేసిన సంఘటనను గుర్తు చేసుకుని బహుదేవానికి లోనైనా జగ్గారెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ నేతలోని నిజాయితీ, పార్టీ పట్ల నిబద్ధత, కార్యకర్తల పట్ల ప్రేమ, ఇవి చూడగానే మనసు కరిగిపోతుంది... ఇది నాయకత్వం కాదు ఇది కుటుంబం!

## 13 కోట్ల రూ...వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి "ఇందిరా భవన్ "గా నామకరణం







- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అందరిది

-రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

-చరవాణి లో మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 4:

నల్లగొండ పట్టణంలో 5 బెడ్ రూములు, వీడియో కాన్ఫరెన్స్ హాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ గదులతో అత్యంత అదనాతన సౌకర్యాలతో నల్గొండ పట్టణం నడిబొడ్డున నిర్మించిన నల్గొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మినిస్టర్ బంగ్లా కు "ఇందిరా భవన్" అని పేరు పెడుతున్నట్లు రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో 13 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం అయన ప్రారంభించారు.పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్లాక్ టవర్ సెంటర్లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే ఒక్కడిదే కాదని అందరిదని ,రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు నల్గొండకు వచ్చినప్పుడు వసతి ఉండే విధంగా క్యాంపు కార్యాలయాన్ని నిర్మించామని తెలిపారు. అందుకే ఈ కార్యాలయానికి "ఇందిర భవన్" అని నామకరణం చేసినట్లు వెల్లడించారు.నల్గొండ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా నడుస్తున్నాయని, అంతేకాక ఆయా నియోజకవర్గాలలో కొత్త పనులు మంజూరయ్యాయని తెలిపారు.నకిరేకల్ నియోజకవర్గంలో తహసిల్దార్, ఎంపీడీవో ,పోలీస్ స్టేషన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలకు 20 కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మొదటి ఫైల్ పై సంతకం పెట్టారు. అలాగే నకిరేకల్ వంద పడకల ఆసుపత్రిని నవంబర్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇరిగేషన్ శాఖ ద్వారా బ్రాహ్మణ వెల్లేములకు నీటిని నింపినట్లే నార్కెట్పల్లి పెద్ద చెరువును కూడా నీటితో నింపి పూర్వ వైభవం తీసుకువచ్చి, కట్టను పట్టిష్టపరచడమే కాక ,పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు 15 రోజుల్లో టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నామన్నారు. కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బ్రాహ్మణవెల్లేముల గ్రామపంచాయతీ భవనం దక్షిణ భారతదేశంలోనే ఆదర్శంగా ఉండేలా కట్టనున్నామని వెల్లడించారు.మిర్యాలగూడ నియోజకవర్గంలో చింతపల్లి, నందిపాడు 2 బ్రిడ్జిలను హామ్ విధానంలో చేపట్టనున్నామని, పది రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రధాన రహదారి నుండి వై టి పి ఎస్ కు వెళ్లే రహదారి నిర్మాణానికి 260 కోట్ల రూపాయలతో టెండర్లు పూర్తి అయ్యాయని, భూసేకరణకు సంబంధించి 31 కోట్ల రూపాయలు తక్షణమే విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు.హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎల్బీ నగర్ నుంచి హయత్‌నగర్ వరకు డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ రోడ్డు ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందని, కింది భాగంలో సర్వీస్ రోడ్, మధ్యలో ఎన్‌హెచ్-65 మార్గం అనుసంధానమవుతుందని, దానిపైన మెట్రో రైలు మార్గం ఉంటుందన్నారు. ఈ విషయంపై ఈనెల 5న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఎలివేటెడ్ కారిడార్ కి సంబంధించి ప్రతిపాదనలతో పాటు, ఎన్ హెచ్ 65 ను 8 లైన్లలో విస్తరించడానికి డీపీఆర్ కూడా సిద్ధం చేశామన్నారు.విజయవాడ-హైదరాబాద్ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ని కూడా నల్గొండ మధ్యలో పోయే విధంగా మంత్రి నితిన్ గడ్కరీతో చర్చిస్తామన్నారు.నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో నెలకు 750 ప్రసవాలు అవుతున్నాయని, ఉస్మానియా తర్వాత ఇదే అతి పెద్ద ఆసుపత్రి అని అన్నారు. తిప్పర్తి, కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలను 30 పడకల ఆసుపత్రులుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. నల్గొండలో 200 కోట్ల రూపాయలతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, డిండి ఎత్తిపోతల పథకానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, వచ్చే క్యాబినెట్లో ఏ ఎంఆర్ పి లైనింగ్ పనులకు జీవో వచ్చే విధంగా చూస్తామని, సంవత్సర కాలంలో లైనింగ్ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. 1000 కోట్ల రూపాయల వ్యయంతో త్వరలోనే గంధ మల్ల పనులు చేపట్టనున్నమని చెప్పారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎం ఫార్మసీ ,ఎల్ఎల్ బి కోర్సులకు అన్ని ఏర్పాటు చేస్తున్నామని,వచ్చే వారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎల్ఎల్ బి,ఎం ఫార్మసీ భవనాల నిర్మాణానికి టెండర్లు ఇచ్చే విధంగా వచ్చే క్యాబినెట్లో అనుమతి తీసుకుంటామని తెలిపారు.నల్గొండ పట్టణంలో లతీఫ్ సాబ్ దర్గా , బ్రహ్మంగారిమఠం పైకి వెళ్లేందుకు మంజూరు చేసిన ఘాట్ రోడ్ పనులు నడుస్తున్నాయని, రోప్ వే కూడా మంజూరైనట్లు మంత్రి తెలిపారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేసేందుకు ప్రణాళికతో ముందుకెళు _న్నామని తెలిపారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గుర్రంపోడు బ్రిడ్జిని అత్యంత ప్రాధాన్యత క్రమంలో తీసుకుని పూర్తి చేసేందుకు మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే నల్గొండ మీదుగా గ్రీన్ఫీల్డ్ రహదారి కార్నర్ నుండి కాకుండా నల్గొండ మధ్యలో వెళ్లేలా చూడాలని కోరారు. బ్రాహ్మణ వెల్లెముల ,ఉడుమర్లవద్ద ఆర్వో బీసీలు మంజూరు చేయాలని కోరారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షులు ఆఫీస్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ఓబీసీ జాతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

-కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు సముచిత న్యాయం

-మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 4 (తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ పార్టీ తోనే బీసీలకు సముచిత న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ అన్నారు. సోమవారం హన్మకొండ రాంనగర్ లోని కొండా దంపతుల నివాసంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ నేతృత్వంలో ఓబీసీ జాతీయ మహాసభ వాల్ పోస్టర్ ను కొండా మురళీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలు అభివృద్ధి చెందుతేనే దేశం ప్రగతి సాధిస్తుందని భావించి..కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చిన సందర్భంలో..దేశంలో, రాష్ట్రంలో కులగణన చేపట్టి..బీసీల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో, విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపట్టి బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో రిజర్వేషన్లను కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తీర్మానం చేసి..గవర్నర్ ద్వారా..రాష్ట్రపతికి ఆ బిల్లును పంపిస్తే..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం..బీసీ రిజర్వేషన్ల బిల్లును అడ్డుకుంటుందన్నారు. బీసీల వ్యతిరేక వైఖరి అవలంబిస్తున్న బిజెపి పార్టీపై బీసీలు తిరుగుబావుటా ఎగురవేయాలన్నారు. బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాడి మల్లయ్య యాదవ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పంజాల మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ జన్మదిన వేడుకలు



హుజూరాబాద్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ జన్మదిన వేడుకలు జమ్మికుంట పట్టణం తోపాటు ఇల్లంతకుంట మండల కేంద్రంలో యూత్ నాయకులు అట్టహాసంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో అన్నదానం నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు జెకె జానీ అఖిల్ గౌడ్ కొమ్ము నరేష్ మాట్లాడుతూ, మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించిన రమేష్ తన రాజకీయ ప్రస్తానాన్ని అప్పటి మాజీ మంత్రి టిడిపి నేత ముద్దసాని దామోదర్ రెడ్డి హయాంలో రాజకీయాల్లోకి వచ్చాడని తెలిపారు. అప్పటినుండి తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన రమేష్ అతి చిన్న వయసులోనే విలాసాగర్ గ్రామ సర్పంచ్ గా గెలిచి తన సేవలను అందించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి జమ్మికుంట మండల అధ్యక్షుడిగా పనిచేస్తూనే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నియమితులై రైతులకు కార్మికులకు తన సేవలను అందించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ గా తన సేవలను అందిస్తూ వస్తున్నారని రాబోయే రోజుల్లో రమేష్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది ముందుకు సాగాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిస్వార్థ సేవకుడిగా పేరుపొందిన రమేష్ అన్ని తరాల వారితో అన్ని వర్గాల వారితో సత్సంబంధాలు కలిగి ఉన్నాడని అన్నా అని పిలిస్తే పలికే మనస్తత్వం రమేష్ కు ఉన్నదని వారు అన్నారు. భవిష్యత్తులో పింగిలి రమేష్ కు అండగా నిలబడి వారి రాజకీయ ప్రయాణంలో అండగా నిలుస్తామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి అనిల్ వజపల్లి రాజు అర్జున్ ఎం రవీందర్రావు తో పాటు సుమారు వందమంది కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలి

– జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ఆదిభట్ల మున్సిపాలిటీ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక ):-

1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరికీ,విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో డీ- వార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం) పై కలెక్టర్ జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు,అంగన్‌వాడీలు,జూనియర్ కళాశాలలు,సంక్షేమ హాస్టళ్ల ప్రిన్సిపాళ్లు ఈ నెల 11న అల్బెండజోల్ మాత్రలు వేయడానికి,ప్రతి విద్యార్థికి మాత్రలు వేసేలా చూసుకోవడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన అన్నారు.గత సంవత్సరం మాదిరిగానే,ఈసారి కూడా ఈ కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేయాలని ఆయన సూచించారు.అనంతరం కలెక్టర్ అల్బెండజోల్ మాత్రలు వేసుకుని అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,అల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వల్ల పిల్లలకు ఎటువంటి



దుష్ప్రభావాలు ఉండవని,మట్టి,గడ్డిలో పాదరక్షలు లేకుండా ఆడటం వల్ల శరీరంలోకి నులి పురుగులు ప్రవేశించి కడుపు నొప్పి,రక్తహీనత,వాంతులు,బరువు తగ్గడం,ఆకలి వేయకపోవటం,అలసట వంటి సమస్యలు వస్తాయని అన్నారు.చిన్నారులకు పిల్లలకు సిరప్,2-3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పూర్తి మాత్రలు అందిస్తామని,దీని కోసం సంబంధిత పాఠశాలల్లో సైన్స్ టీచర్లను నోడల్ ఆఫీసర్లుగా నియమిస్తామని ఆయన వివరించారు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి,డీఆర్ ఓ సంగీత,డిఆర్‌డిఎ పిడి శ్రీలత,డిపిఓ సురేష్ మోహన్,డిఇఓ సుశీందర్ రావు,ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలు కోసం హలో బీసీ చలో ఢిల్లీ

-దేవస్థాన చైర్మెన్ ఇంగిలే రామారావు

హుజురాబాద్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)

సోమవారం రోజు హైదరాబాద్ నుండి ఢిల్లీ బీసీ గర్జనకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు ఈ నెల 6వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగే బీసీ గర్జన కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి పలువురు నాయకులు ఆదివారం ఉదయం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఢిల్లీకి బయలుదేరారు. నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఢిల్లీ కి హుజురాబాద్ నియోజకవర్గం నుండి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఈ నెల 5,6,7 లలో బీసీ రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,



రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా లో పాల్గొననున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42% రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి, గవర్నర్ కు పంపిన దాని రాష్ట్రపతి ఆమోదించి తక్షణమే రిజర్వేషన్లు ఇవ్వాలని తరలి వెళ్లడం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ, హక్కుల కోసం కేంద్రాన్ని నిలదియాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, హుజురాబాద్ మండల అధ్యక్షులు కిరణ్, మాజీ అధ్యక్షులు మహేందర్, మాజీ ఎంపీపీ శ్రీకాంత్,సీనియర్ నాయకులు శివ, సాహెబ్ హుస్సేన్, అప్సర్,కమలాపూర్ మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రేగా కాంతారావు

పినపాక, ఆగష్టు 04(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం హనుమాన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై సమావేశంలో ప్రసంగించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలో ఉన్న జడ్పిటిసి,ఎంపీపీ,ఎంపిటీసీ, సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్ల స్థానాలను అత్యధిక మెజారిటీతో కైవసం చేసుకోవడానికి ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ కార్యకర్త కష్టపడాలని తెలియజేశారు. ఎన్నికలలో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ఎల్లవేళలా ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవాలని అన్నారు.. అమలు కానీ ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన





కాంగ్రెస్ పార్టీ తప్పిదాలను అదేవిధంగా మన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. స్థానిక శాసన సభ్యుడు ప్రజాపాలనన్ని వదిలేసి కమిషన్ల పాలన మీద నియోజకవర్గంలో తిరుగుతూ గెలిపించిన ప్రజానీకాన్ని గాలికి వదిలేసి గాలి మోటర్ లో తిరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం మొండి పాలనను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక శాసనసభ స్థానాలను కైవసం చేసుకొని అధికారం చేపడుతుందని తెలియజేసి,బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని,తెలియజేశారు.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలి : ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, ఆగస్టు 4, ( తెలంగాణ పత్రిక )

పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వెటు వేయాలని అసెంబ్లీలోని గాంధీ విగ్రహం ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిర్వహించిన ధర్నాలో సంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే లు చింత ప్రభాకర్ గ , మాణిక్ రావు పాల్గొన్నారు... అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందుబాటులో లేకపోవడంతో గాంధీ విగ్రహానికి వినతి



పత్రం ఇచ్చారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ... పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హతమేయాలని తెలిపారు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అర్హత వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సభపాతిని కోరుతున్నామని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలిపారు.

# అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి పాలు అమృతం లాంటివి

-బండ్లగూడ అంగన్ వాడి టీచర్ వి.నాగలక్ష్మి

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగష్టు 04,తెలంగాణ పత్రిక

అప్పుడే పుట్టిన శిశువుకు తప్పనిసరిగా ముర్రు పాలు తాగించాలని అప్పుడే శిశువు చురుకుగా ఉషారుగా ఉంటారని బండ్లగూడ అంగన్ వాడి కేంద్రం 2 టీచర్ వి.నాగలక్ష్మి అన్నారు. ఇంటిగ్రేటెడ్ చిల్డ్రన్స్ డెవలప్మెంట్ సొసైటీ శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ కిస్మత్ పూర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం 2 ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం నుంచి బండ్లగూడ బస్ స్టాప్ వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ.... అమృతం లాంటి



తల్లి పాలు తాగిన బిడ్డకు ఎలాంటి వ్యాధులకు గురికాకుండా తల్లీ,బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు.శిశువుకు మొదటి టీకా ముర్రుపాలు అని, ముర్రుపాలు తాగిన బిడ్డ ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. శిశువుకు తల్లి పాలు ఎప్పుడైనా ఎక్కడైనా తాగించవచ్చని తల్లిపాలు ఇచ్చే ముందు బ్రెస్ట్ శుభ్రం చేసుకుని తల్లిపాలు పడితే బ్రెస్ట్ క్యాన్సర్ రాదన్నారు. ముర్రుపాలు ఎల్లో కలర్ లో జిగటగా ఉంటాయని, తల్లిపాలు వల్ల కలిగే లాభాలను వివరిస్తూ డబ్బా పాలు తాగించవద్దని బాలింతలకు ఆమె సూచించారు. శిశువుకు డబ్బా పాలు తాపిస్తే కల్తీ వాటర్ వల్ల వాంతులు, విరోచనాలు, బిడ్డ ఎదుగుదల కుంటుపడుతుందని, బరువు తగ్గడం లాంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. అందుకే తప్పనిసరిగా శిశువులకు ఆరు నెలల పాటు తల్లిపాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ విజయ గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పిర్యాదులకు అధిక ప్రాధాన్యత

-సమస్యల పరిష్కారానికి అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

-జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

-నేడు ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి.

-రెవెన్యూ - 57, ఇతర శాఖలు - 25,

తెలంగాణ పత్రిక.రంగా రెడ్డి జిల్లా

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమవేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, డీఆర్ఓ సంగీత పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా, సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించాలి. ప్రజల





సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, త్వరితగతిన పరిష్కారం చూపాలి.హాస్టళ్లలో పరిశుభ్రతపై దృష్టి కలెక్టర్ నారాయణ రెడ్డి జిల్లా అధికారులతో మాట్లాడుతూ, హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని, వంటగదులు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎక్కడా పొరపాట్లు జరగకుండా అధికారులు కచ్చితంగా పర్యవేక్షించాలని సూచించారు.పాల్గొన్న వారు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహసీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

-పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 4 (తెలంగాణ పత్రిక):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కేంద్రంలో నివాసముంటున్న గడదాసరి శ్రీనివాస్ ఇల్లు మరియు బట్టల షాప్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. ఈ విషాదకర పరిస్థితిని తెలుసుకున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి వెంటనే స్పందించి శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్నిపరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఇలాంటి ప్రమాదకర ఘటనలు ఎవరికి జరుగకూడదు. ప్రభుత్వ సహాయ సహకారాలను తప్పకుండా మీకు అందేలా చూస్తాను. రాబోవు రోజుల్లో రాజీవ్ యువ వికాస్ పథకం క్రింద లోన్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

-బాధితులనుండి పిర్యాదులు స్వీకరణ

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 04:

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 48 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ



చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పి తెలిపారు. ఎస్పీ ఆఫీస్ కి, పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.

# 22 తులాల బంగారం ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

తెలంగాణ పత్రిక ఆగస్టు 4 ఖమ్మం స్టాఫర్/వైరా

వైరా బస్టాండ్ సమీపంలో రిటైర్డ్ ఎస్సై బిడి కి రత్నం ఇంట్లో 22 తులాల బంగారం గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఈనెల ఒకటో తారీఖున వేలంగిని వెళ్లిన బి డి కె రత్నం తిరిగి సోమవారం ఇంటికి వచ్చి పనులు చేసుకున్న అనంతరం పరిశీలించగా సుమారు 22 తరాల బంగారం పోయిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు .రత్నం ఇంటి తలుపులు వేసినట్లే ఉన్నాయి తాళం తీయలేదు ఎక్కడ ఏమి పగల కొట్టలేదు కానీ ఇంట్లోనే ఉన్నవి మాయమవడం పట్ల ఆయన అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# 96 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపు సీజ్.. విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు..

-వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి...

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 4( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం చల్లూరు మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న టీఎస్ 22 టి 0232నెంబరు గల ట్రాక్టర్ను పట్టుకునే క్రమంలో పోలీస్ వారి విధులకు ఆటంకం కలిగించినటువంటి శివరాత్రి బాపు



చల్లూరు పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో సర్వే నెం.222 లో గల భూమిలో అక్రమంగా నిలువ ఉన్న ఇసుక సుమారు 96 ట్రాక్టర్ ట్రిప్పులను, మండల రెవెన్యూ అధికారులతో కలసి సీజ్ చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాల సీజ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 4

జగిత్యాలలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న స్థానిక నూర్ మజీద్ పక్కన ఉన్న శ్రీ చైతన్య పాఠశాలను ఏఐఎస్ఎఫ్ నాయకుల ఫిర్యాదుతో స్థానిక మండల విద్యాశాఖ అధికారి చంద్రకళ వారి సిబ్బందితో కలిసి వచ్చి సీజ్ చేసి పిల్లలను పంపించడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఇదే విధంగా పాఠశాల నడుస్తున్న అధికారులు పట్టించుకోవడంలో విఫలమయ్యారని చైతన్య పాఠశాల తన రాజకీయ డబ్బు బలంతో పాఠశాలను రాష్ట్రవ్యాప్తంగా అనేక రకమైన బ్రాంచ్ లను ఓపెన్ చేసి టెక్నో పేర్లతో పేద విద్యార్థుల తల్లిదండ్రులను



మోసం చేస్తూ విద్య వ్యాపారమే ధ్యేయంగా యదేచ్ఛగా పలువురు నాయకుల, అధికారుల అండ దండలతో నడుస్తుందని ఇటువంటి పాఠశాలకు అనుమతులు ఇవ్వద్దని తల్లిదండ్రులు కూడా ఇటువంటి పాఠశాలలో చేరే ముందు ఆలోచించుకొని పిల్లలను చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ఆదివాసి గూడెం లో ఆగస్టు 9న ఆకుపచ్చజెండాను ఎగుర వేయండి

**-ఈసం సుధాకర్ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని మచ్చర్ల గ్రామంలో, ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ.. ఆగస్టు 9 ఆదివాసి ప్రపంచ దినోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఆదివాసి గూడెంలో ఆకుపచ్చలు జెండాను ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసుల హక్కులు, చట్టాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 5వ, 6వ షెడ్యూల్ ఏజెన్సీ చట్టం ఆదివాసి ప్రాంతంలో సంపూర్ణంగా అమలు చేయాలని, ఆదివాసి ప్రపంచ మేధావులు, ఆదివాసుల పరిరక్షణ కోసం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు 9న, ప్రపంచ దేశాలలో నిర్వహించడం జరుగుతుందని, అందుకుగాను ప్రతి గూడెం మహిళలు, విద్యార్థులు, యువకులు, దొర, పటేల్ గూడూరు మండల కేంద్రంలో ఆగస్టు 9న జరగబోవు ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి హాజరై, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వర రావు దొర, జరా జేఏసీ నాయకులు ముఖర్జీ దొర, ఉపాధ్యాయులు బాలయ్య, రమేష్, శ్రీను, కృష్ణ, వీరస్వామి దొర, పటేల్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఫిష్ వెంకట్ కుటుంబాన్ని పరామర్శించిన సోనూసూద్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్04 తెలంగాణ పత్రిక



: ఫిష్ వెంకట్ కుటుంబాన్ని బాలీవుడ్ నటుడు సోనూసూద్ సోమవారం పరామర్శించారు.అడ్డగుట్ట లోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వెంకట్ మరణం తనను కలచివేసిందన్నారు.కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వెంకట్ కొన్ని రోజుల క్రితం మరణించారు.వెంటనే స్పందించిన సోనూసూద్ తన వంతుగా వెంకట్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన సంగతి తెలిసిందే.ఫిష్ వెంకట్ మరణం తీరని లోటని తనతో అత్యంత ఆప్యాయంగా ఉండే వ్యక్తి అని గుర్తు చేసుకున్నారు.ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యాన్నిచ్చారు..

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో



ఊరుకొండ ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో సోమవారం రోజు రాచాలపల్లి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో కృష్ణయ్య పరిశీలించడం జరిగింది. లబ్ధిదారులతో మాట్లాడి తొందరగా బేస్మెంట్ వరకు పనులను పూర్తి చేసుకోవాలని, ఇంకా పనులు ప్రారంభించని వారు వెంటనే ప్రారంభించాలని సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్శనలో ఎంపీడీవో కృష్ణయ్యతో పాటు లక్ష్మణ్ ఎంపీఓ, తరుణ్ అసిస్టెంట్ ఇంజనీర్ హౌజింగ్, నర్సింహా ఏపీఓ, ఇందిర పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొనడం జరిగింది.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ వ్యక్తికి తీవ్ర గాయాలు

నార్సింగి ఆగస్టు 04 తెలంగాణ పత్రిక




మెదక్ జిల్లా నార్సింగి మండల పరిధిలోని 44వ జాతీయ రహదారి పై లారీని డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టగా వ్యక్తి కి తీవ్ర గాయాలైన ఘటన వడ్డెర కాలనీ వద్ద చోటు చేసుకుంది. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ సృజన తెలిపిన వివరాల ప్రకారం చిన్న శివునూరు గ్రామం చేగుంట మండలానికి చెందిన కుక్కదువ్వ పోచయ్య (60) తన ద్విచక్ర వాహనం పై వ్యవసాయ పనుల నిమిత్తం శేరిపల్లి గ్రామానికి చెందిన తన కూతురు రాచపల్లి నాగలక్ష్మి వద్దకు వెళ్లి శనివారం ఉదయం తిరిగి తన గ్రామానికి బయలుదేరాడు.తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యంలో జాతీయ రహదారి 44 వడ్డెర కాలనీ వద్ద రాగానే హర్యానా రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ లారీని అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ పోచయ్య ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీ కొట్టాడు. ప్రమాదంలో పోచయ్య తలకు,ఎడమ కాలు ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు అయ్యాయి.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రునికి చికిత్స కోసం తొలుత రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రి కి తీసుకువెళ్ళి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.ఆలస్యంగా అందిన పోచయ్య కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# తెయూ సౌత్? క్యాంపస్?లో విద్యార్థుల ఆందోళన

కామారెడ్డి, ఆగస్టు 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)







కామారెడ్డి జిల్లా భిక్కనూరు సౌత్ క్యాంపస్ హాస్టల్ గదిలో ఆదివారం రాత్రి పీజీ సెకండ్ ఇయర్ విద్యార్థి అశ్విని ఆత్మహత్య కలకలం సృష్టించింది. దీంతో సోమవారం విద్యార్థులు క్యాంపస్? ఆవరణలో ఆందోళనకు దిగారు. కళాశాలలో అనారోగ్య సమస్యలు, ఏవైనా ప్రమాదాలు జరిగినా ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సరైన వసతులు లేవంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు అంబులెన్స్? స్టార్ట్? కాకపోవడం వల్లే..క్యాంపస్?లో అంబులెన్స్ సమయానికి స్టార్ట్? అయిఉంటే.. అశ్విని బతికేదని విద్యార్థులు వాపోయారు. క్యాంపస్ సిబ్బంది కూడా సరైన సమయంలో స్పందించలేదని వారు ఆరోపించారు. ఇద్దరు సెక్యూరిటీ గార్డులకు ఒక్కరే విధుల్లో ఉన్నారని తెలిపారు. ఉన్న అంబులెన్స్ స్టార్ కావడానికి గంట సమయం పట్టిందని పేర్కొన్నారు. అంబులెన్స్ వల్లే విద్యార్థిని ప్రాణాలు కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో అశ్వినిని బైక్?పై దోమకొండ అక్కడి నుంచి జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లామని విద్యార్థులు పేర్కొన్నారు. జిల్లా ఆస్పత్రికి వెళ్లేసరికి అశ్విని మృతి చెందిందని వైద్యులు చెప్పినట్లు బాలుడి మృతి ప్రైవేట్? ఆస్పత్రి ఎదుట కుటుంబీకుల ఆందో లన విద్యార్థుల ఆందోళన క్యాంపస్?లో అంబులెన్స్ సౌకర్యం లేక విద్యార్థుల ప్రాణాల మీదకు వస్తోందని ప్రిన్సిపాల్?ను ప్రశ్నించారు. సరిగ్గా ఏడాది క్రితం ప్రీతం అనే విద్యార్థి రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని, అప్పుడు కూడా అంబులెన్స్?తో ఇలాంటి పరిస్థితే ఎదురైందని వారు గుర్తు చేశారు. ఏడాదిలో రెండు ఘటనలు ఇలాగే జరగడంతో ఇంకెప్పుడు అంబులెన్స్?ను బాగు చేస్తారని విద్యార్థులు అధికారుల నిలదీశారు

# మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని

**-ఎలాంటి సంబంధం లేని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ఎందుకని**

**-రైతుల సమస్యలపై కలెక్టరేట్ ముందు ధర్నా**

**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు**

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,04 (తెలంగాణ పత్రిక):



మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో సోమవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. రుణమాఫీ 40 శాతం మాత్రమే చేశారని, రైతు భరోసా డబ్బులు కూడా రెండు విడతలు పంపిణీ చేయలేదని మండిపడ్డారు. వర్షాలు లేక రైతులు ఇబ్బంది పడుతున్న కాళేశ్వరం నీటిని విడుదల చేయలేదని తద్వారా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రభుత్వంపై పోరాటం చేర్చమని హెచ్చరించారు. ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని అందులో భాగంగానే స్థానిక సంస్థల ఎన్నికల దృష్టిలో పెట్టుకొని రైతుబంధు కొన్ని ఉద్యోగాలు ఇచ్చారని ఆమె మండిపడ్డారు ముఖ్యంగా ఆడపడుచులకు 2500 భూమిలేని రైతులకు 12 వేల రూపాయలు సన్నాళ్లకు బోనస్ లాంటి పథకాలకు ఆదిలోని మంగళం పాడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఇక్కడి ప్రజలతో ఎలాంటి సంబంధం లేని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ పాదయాత్ర ఎందుకని ఆమె ప్రశ్నించారు. రైతు సమస్యలపై ఈనెల ఏడో తేదీన జిల్లా కలెక్టరేట్ ధర్నా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు హరీష్ రావు నిరంజన్ రెడ్డి హాజరుకానున్నారని ఆమె తెలిపారుఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, వెల్దుర్తి మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మాజీ మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సాకారం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# క్యాంపస్?లో అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తా

**-తెయూ రిజిస్ట్రార్? యాదగిరి**

కామారెడ్డి ,ఆగస్టు 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బేసిక్ వద్దగల తెయూ సౌత్ క్యాంపస్?లో అంబులెన్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరి తెలిపారు. సౌత్ క్యాంపస్ హాస్టల్ గదిలో ఆదివారం రాత్రి అశ్విని అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగా.. ఘటనపై విద్యార్థులు సోమవారం క్యాంపస్ ముందు మూడు గంటల పాటు ఆందోళన చేపట్టారు. అంబులెన్స్ సరిగా లేకపోవడం వల్లే అశ్విని మృతి చెందిందని ఆరోపించారు. వీపీ వచ్చి క్యాంపస్?లో వసతులపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేయగా.. వీసీ అందుబాటులో లేరని, రిజిస్ట్రార్?తో మాట్లాడించారు. రిజిస్ట్రార్ క్యాంపస్?కు వచ్చి పరిస్థితులను తెలుసుకోవాలని విద్యార్థులు భీష్మించుకుని కూర్చున్నారు. దీంతో పోలీసులు, క్యాంపస్? అధికారులు రిజిస్ట్రార్?తో మాట్లాడారు. ఈమేరకు రిజిస్ట్రార్? యాదగిరి క్యాంపస్?కు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. ఉమ్మడి జిల్లాకు ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేయాలి విద్యార్థిని మృతి బాధాకరంపీజీ విద్యార్థిని అశ్విని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని తెయూ రిజిస్ట్రార్ యాదగిరి అన్నారు. భవిష్యత్?లో మంచిస్థానంలో ఉండాల్సిన విద్యార్థులు ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. క్యాంపస్?లో అంబులెన్స్ ఏర్పాటు చేయడం కోసం వీసీతో మాట్లాడతానన్నారు. ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లానని తెలిపారు. క్యాంపస్?లో మెడిసిన్ అందుబాటులో ఉంచుతామని, తాత్కాలికంగా వైద్యుడిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అశ్విని మృతి విషయంలో క్యాంపస్ సిబ్బంది తప్పిదం ఉంటే విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామ

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



మందమర్రి టౌన్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)

మందమరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి, ఆదేశాలకు మేరకు వివేక్, నాయకత్వంలో పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో,సీఎం రిలీఫ్ ఫండ్,చెక్కులు పంపించడం జరిగింది. చెక్కులు పంపిణీ చేసిన వారిలో. పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్. రాష్ట్ర నాయకులు సోతుకు సుదర్శన్. సేవాదళ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఆఫీస్.జిల్లా నాయకులు పైడిమల నర్సింగ్.కడారి జీవన్ కుమార్. సోతుకు ఉదయ్. మాయ తిరుపతి. బుర్ర ఆంజనేయులు గౌడ్. గజ్జెలి నరేష్. ఎండి జలీల్. ఎండి ఖలీల్. ఆడెపు వేణు. ఉన్నారు.

# మణుగూరు మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయండి

**- ఆధార్ కేంద్రం లేక ఇబ్బందులు పడుతున్న స్థానికులు విద్యార్థులు**

**-ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని భద్రాచలం ఐటిడిఏ లో ఫిర్యాదు**

**-మణుగూరు అడ్వకేట్ సామాజిక కార్యకర్త కర్నె రవి**

పినపాక,ఆగస్టు 04(తెలంగాణ పత్రిక)





ఆధార్ నమోదు శిబిరాల ఏర్పాటు కోసం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారికి, మణుగూరు మండలంలోని గిరిజన పిల్లలకు ఆధార్ లేక విద్యావకాశాలు దూరం అవుతున్నాయని, తక్షణమే ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు. మణుగూరు మండలంలోని పలువురు గిరిజన గ్రామాలలో జీవిస్తున్న పిల్లలకు ఆధార్ కార్డులే లేవన్న కారణంతో విద్యా వ్యవస్థ నుండి దూరంగా పడిపోతున్న పరిస్థితిని గమనించిన సామాజిక కార్యకర్త కర్నే రవి సోమవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కలిసి వినతిపత్రం సమర్పించారు. మణుగూరు మండలంలోని బుగ్గ, ఖమ్మం తొగు, బుడుగు, రెగులగండి, పెద్దపల్లి, ఇప్పలగుంపు, వైఎస్ఆర్ నగర్ మరియు పరిసర గిరిజన గ్రామాలలో ఉన్న చిన్నారులకు పుట్టిన సర్టిఫికెట్లు లేకపోవడంతో ఆధార్ నమోదు జరగలేదు. దీనివల్ల వారు పాఠశాలల్లో చేర్పు కావడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్య, ప్రభుత్వ పథకాలు, గుర్తింపు అనేవి ఆధార్ లేకుండా వారికి అందడం లేదన్నారు. గిరిజన తల్లిదండ్రులలో అక్షరాస్యత లేని స్థితి, దూర ప్రాంతాలలో ఆధార్ కేంద్రాల లభ్యత లేకపోవడం, ఆర్థిక పరిస్థితులు వీరిని మరింత వెనక్కి నెట్టుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో, ఆయా గ్రామాల్లో ప్రత్యేక ఆధార్ నమోదు మరియు నవీకరణ శిబిరాలు ఏర్పాటు చేయాలని, పుట్టిన సర్టిఫికెట్ లేని చిన్నారులకు ఐడిఏఐ నిబంధనల ప్రకారం ప్రత్యామ్నాయ ధృవీకరణ పద్ధతులను అనుమతిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలని కర్నే రవి ప్రాజెక్ట్ అధికారిని అభ్యర్థించారు. ఈ శిబిరాల ద్వారా గిరిజన చిన్నారులకు విద్యావకాశాలు మళ్ళీ లభించడంతో పాటు, వారి జీవితంలో నూతన ఆశలు చిగురించనున్నాయని అన్నారు.

# సాక్షి గణపతి ఉత్సవ కమిటీ బోనాలు పండుగ సంబరాలు

కోదాడ : ఆగస్టు 04 ( తెలంగాణ పత్రిక )

22 వ వార్డులోని స్వాతి అపార్ట్మెంట్ వద్ద నుండి పెరిక హాస్టల్ వద్ద గల పెద్దమ్మ తల్లి గుడి వరకు ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి బోనం నైవేద్యాన్ని సమర్పించారు. ఉత్సవాలలో పోతురాజులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఇట్టి కార్యక్రమంలో 22వ వార్డు పెద్దలు తూనం కృష్ణ , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పత్తిపాక జనార్ధన్, మధు,అలీ కమిటీ సభ్యులు మేకల సందీప్, పురుషోత్తం, అక్షయ్, ఉదయ్ సాయి, మణికంఠ, వంశీ, వినయ్, మణిదీప్, ప్రసన్న బాబు, రాజా, నవీన్, భరత్, శంకర్, జానీ, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# విధులలో జుక్కల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డ్యూటీ డాక్టర్లకు నోటీసులు ఇవ్వాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి, ఆగస్టు 4,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

విధులలో నిర్లక్ష్యం వహించిన కామారెడ్డి జిల్లా జుక్కల్ సామాజిక ఆసుపత్రి సూపరింటిండెంట్ డ్యూటీ డాక్టర్ కు షోకాష్ నోటీస్ ఇవ్వాలని డిసిహెచ్ఎస్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా జుక్కల్ మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్య సిబ్బంది డ్యూటీ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆస్పత్రి



సూపరింటెండెంట్ డాక్టర్ ఆనంద్, డ్యూటీ డాక్టర్ డాక్టర్ విట్టల్ లు అందుబాటులో లేకపోవడంతో అగ్రహం వ్యక్తం చేసి వర్షాకాలం అనేక వ్యాధులతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవలు కొరకు వస్తూ ఉంటారు ఇలాంటి సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోతే పేద ప్రజలకు ఎవరు వైద్యం చేస్తారని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్ కు మరి డ్యూటీ డాక్టర్ కు షోకాజ్ నోటీస్ అందించాల్సిందిగా డి సి హెచ్ ఎస్ డాక్టర్ విజయలక్ష్మిని జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జుక్కల్ తాసిల్దార్ తదితరులు ఉన్నారు.

# ఒక్క బటన్‌తో 9.7 కోట్ల రైతుల ఖాతాల్లో రూ.20,500 కోట్లు జమ

**-క్రమం తప్పకుండా 20 విడతలుగా రైతులకు ?2,000 లబ్ధి**

**-రైతుల పట్ల మోదీ నిబద్ధతకు నిదర్శనం - పీఎం కిసాన్ సమ్మాన్ నిధి**

**-కొందుర్గు మండల రైతుల తరపున ధన్యవాదాలు - బీజేపీ మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**

కొందుర్గు, ఆగస్టు 4( తెలంగాణ పత్రిక)(ప్రతినిధి):

ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశంలోని 9.7 కోట్ల మంది రైతులకు 20వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున మొత్తం రూ. 20,500 కోట్లు



జమ చేశారు. ఈ సందర్భంగా కొందుర్గు మండల బీజేపీ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు.రైతుల పట్ల మోదీకి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా రైతుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని తెలిపారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంతో ప్రతి సంవత్సరం పంటలకు మద్దతు ధర పెంపు, పంట బీమా యోజన, ఎరువుల సబ్సిడీ, సకాలంలో కిసాన్ సమ్మాన్ నిధి విడుదల వంటి పథకాలు అన్నదాతలకు మేలు చేస్తున్నాయని చెప్పారు.ప్రస్తుతం సాగు పనులు జోరుగా జరుగుతున్న తరుణంలో పీఎం కిసాన్ నిధులు ఎంతో ఉపయోగపడతాయని, కొందుర్గు మండల అన్నదాతల తరపున ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల కోసమే ప్రజా ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నది**

**-మండల అధ్యక్షులు నారాయణ**

వాంకిడి ఆగస్టు 4(తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని ఖమాన గ్రామంలో సోమవారము కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ గారు మంజూరైన కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ..గత పది సంవత్సరాలలో 10 ఏళ్లలో బి.ఆర్.ఎస్ పార్టీ ఒక్క రేషన్ కార్డ్ కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన 15 నెలలకే పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసి, రేషన్



కార్డ్ కోసం పదేళ్లుగా ఎదురు చూస్తున్న పేద ప్రజల కలను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిజం చేసిందని నారాయణ గారు తెలిపారు. నూతన లబ్ధిదారులకు వచ్చే నెల నుండి రేషన్ దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ చేయాలని స్థానిక డీలర్ ని ఆదేశించారు. మరియు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్లను త్వరితగతిన నిర్మించాలని ,ఇంటి నిర్మాణాలకు రోజుకు రెండు ట్రాక్టర్ల ఇసుక ఉచితంగా సరఫరా చేయడం జరుగుతున్నదని ఆయన వెల్లడించారు. నాలుగు విడతల్లో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ , లబ్ధిదారులు గ్రామ గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల వెలుగు హాస్టల్ ను ఆకస్మికంగా సందర్శించిన

# ఎమ్మెల్యే జీఎస్సార్



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్టు, 4 (తెలంగాణ పత్రిక):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని వెలుగు హాస్టల్ ను ఆకస్మికంగా సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులతో స్వయంగా మాట్లాడిన ఎమ్మెల్యే వారి భోజనం, వసతి, విద్యా ప్రమాణాలు,బోధన గుణ నిల్వ వంటి అంశాలపై విద్యార్థులను,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని అన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసిందని,విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు అని, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేయలేనీ వారు ఇప్పుడు హాస్టల్స్ సందర్శించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.పాఠశాలలో కొరతలున్న వసతులు, మౌలిక సదుపాయాలపై స్పందించిన ఆయన, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని సూచించారు. భవిష్యత్‌లో ఇలాంటి పాఠశాలల పరిరక్షణపై మరింత శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట హాస్టల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందేలా చూడండి

**-మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్...**





తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 04 :-

బోథ్ పట్టణానికి చెందిన సోలంకి సాయి సులోచన దంపతులు పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడగా మెరుగైన వైద్య సేవల కోసం వారిని రిమ్స్ ఆసుపత్రి కి తరలించారు విషయం తెలుసుకున్న బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్ మాజీ పార్లమెంట్ సభ్యులు సోయం బాపూరావు తో కలిసి వారిని పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. మెరుగైన వైద్య సేవలు అందేలా రిమ్స్ డైరెక్టర్ తో మాట్లాడారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవేట్ హాస్పిటల్ల దందా

**-చికిత్స కోసంకు ప్రభుత్వ హాస్పిటల్'కు వస్తే ప్రైవేటు ఆసుపత్రికి పంపుతున్న ప్రభుత్వ డాక్టర్లు**

**-ప్రవేట్ హాస్పిటల్ పిఆర్ఓ లా నెంబర్లు ఇచ్చి రోగులను పంపుతున్న ప్రభుత్వ డాక్టర్ల నిర్వహకం**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 04:

పెబ్బేరు పట్టణం కేంద్రంలో గల ప్రభుత్వ ఆస్పటల్ కు పునాది పురం గ్రామానికి చెందిన శ్రీలం వసంత వయసు 26 భర్త బత్తిని వీరస్వామి రోగి మహిళల సమస్యకై ప్రభుత్వ ఆసుపత్రి గత మూడు రోజుల క్రితం రావడం జరిగింది. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పంపి చికిత్స అందించినప్పటికీ రోగం నయమై కాకపోవడంతో సోమవారం నాడు పెబ్బేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు రోగి వచ్చి చూపించుకోగా వనపర్తి ప్రభుత్వ ఆస్పటల్ ఎవరో మేడం అని ప్రభుత్వ డాక్టర్ కాల్ చేసి మాట్లాడి, కర్నూల్ లో గల ప్రవేట్ హాస్పిటల్ పిఆర్ఓ నెంబర్ ఇచ్చారు పిఆర్ఓ బండ్ల దయాకర్ రెడ్డి సెల్ నెంబర్ 9701978364 కు రోగి భర్త కాల్ చేయగా పిఆర్ఓ కర్నూల్ లోట ప్రవేట్ హస్పటల్ అడ్రస్ చెప్పి హాస్పిటల్'కు రావాలని చెప్పారంట, ప్రవేట్ హాస్పిటల్లో చూయించుకోలేని స్తోమతలో లేని బాధిత రోగి ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే మా దగ్గర చికిత్స లేదంటూ ప్రైవేటు హాస్పిటల్ కి పంపడం ఆశ్చర్యానికి గురి చేసింది. ప్రభుత్వ హాస్పిటల్లో ప్రైవేట్ హాస్పటలా దందాగా చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రోగాలకు చికిత్స అందించే డాక్టర్లు ఉన్నారు, ల్యాబ్లో ఉన్నాయి, టెక్నీషియన్స్ ఉన్నారు. అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు ప్రైవేటు హాస్పటల్ ఎందుకు పంపుతున్నారు, ప్రవేట్ ఆసుపత్రికు ప్రభుత్వ డాక్టర్లు సహకరిస్తున్నారా! బయటికి వస్తున్నాయి కొన్నే, లోలోపల జరుగుతున్నాయి మరెన్నో ఇలాంటి కార్యక్రమాలకు అడ్డుకట్ట వేసేది ఎవరు?



# టిడబ్ల్యూజేప మానుకోట జిల్లా ద్వితీయ మహాసభల కరపత్రం ఆవిష్కరణ

**-నిజాన్ని నిర్భయంగా వెలికి తీసేదే జర్నలిజం.**

**-మరిపెడ తాసిల్దార్ కృష్ణవేణి.**




డోర్నకల్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)

గిరిజన జర్నలిస్టులు ఐక్యత అభినందనీయమని మరిపెడ మండల తాసిల్దార్ కృష్ణవేణి, మరిపెడ అగ్రికల్చర్ ఆఫీసర్ వీరాసింగ్ ఆగస్టు 8న మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ (టియుడబ్ల్యూజేఏ) జిల్లా ద్వితీయ మహాసభ నిర్వహిస్తున్న సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కృష్ణవేణి, మండల వ్యవసాయ అధికారి వీరా సింగ్ ,మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వెలికి తీసేది జర్నలిజం అన్నారు. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర గౌడ్, మరిపెడ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ కుమార్, మరిపెడ మండల ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు బానోతు ప్రవీణ్ నాయక్, బోడ శ్రీను నాయక్ ,గుగులోతు రాజు నాయక్, హేమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి



సంగారెడ్డి ఆగస్టు 04(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం..

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణిలో వచ్చినటువంటి దరఖాస్తులను నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాభారతి, మరియు ఆర్డిఓ పద్మజ రాణి, ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. గడిచిన వారం తీసుకోనందున ఈ వారంలో పరిష్కారాలు వచ్చినా ప్రతి వినతిపత్రాలను స్వీకరించి ప్రజలలో ఉత్సవం కలిగేలా సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా ఆయా శాఖల వారు జిల్లా అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు అందరూ పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో పిడుగు

**- భయబ్రాంతులకు గురైన ప్రజలు.**

రాజేంద్రనగర్ ప్రతినిధి ఆగస్టు 04 తెలంగాణ పత్రిక.



గ్రేటర్ హైదరాబాద్‌లో మరోసారి వర్షం దంచికొట్టింది. సోమవారం సాయంత్రం కుండపోతగా కురిసింది. నల్లటి మబ్బులతో ఈదురు గాలులతో గంటల పాటు కురిసిన వర్షానికి జనజీవనం అస్థవ్యస్తమైంది. రోడ్లు చెరువులను తలపించాయి. ఫలితంగా ఎక్కడి ట్రాఫిక్ అక్కడే నిలిచిపోయింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్-1లో ఓ చెట్టు కూలి రోడ్డుకు అడ్డంగా పడడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. మరోవైపు ఎక్కడిక్కడ వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. గచ్చిబౌలి పరిధి ఖాజాగూడలోని లంకోహిల్స్ సర్కిల్ హెచ్.పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న తాటి చెట్టు పైన పిడుగు పడింది. పిడుగుపాటుతో చెట్టు మొత్తం కాలిపోయింది. గమనించిన స్థానికులు ప్రాణభయంతో పరుగులు తీశారు.

# గీత కార్మికుడు మృతి

ఎలిగేడు, ఆగస్టు04, (తెలంగాణ పత్రిక) -



ఎలిగేడు మండల్, ముప్పిరితోట గ్రామానికి చెందిన కోట లింగయ్య గౌడ్ (55) తాటి చెట్టు పై నుండి పడి మృతి. వివరాల్లోకి వెళితే సోమవారం రోజున ఉదయం ఏడు గంటలకు తాటిచెట్టు పైనుండి ప్రమాదవశాత్తు పడడంతో తోటి కల్లుగీత కార్మికులు లింగయ్య గౌడును పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కొరకు వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ లింగయ్య 12 గంటలకు చనిపోయాడని మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# మిమ్స్ విద్యాసంస్థలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**-అనుమతులు లేని భవనాన్ని సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి ఎ**

**- ఏ ఐ ఏస్ బి, పి డి ఏస్ యు**

మంచిర్యాల జిల్లా, తెలంగాణ పత్రిక , జిల్లా స్టాఫ్ రిపోర్టర్,ఆగష్టు 4:



మంచిర్యాల మిమ్స్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా ఇష్టారీతిన వ్యహరిస్తున్నారని ఏఐఏస్ బి జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్ని గౌడ్ ఆరోపించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా వాణి లో కలెక్టర్ కుమార్ దీపక్ కి ఫిర్యాదు చేశారు. మిమ్స్ విద్యా సంస్థల నిర్లక్ష్యం కారణంగా ఇటీవల ఓ విద్యార్థిని అనుమతుల లేకుండా కొనసాగుతున్న భవనం మూడో అంతస్తు నుండి కింద పడి మృతి చెందిందని, ఫైర్ సేఫ్టీ, మున్సిపాలిటి నుండి అనుమతులు లేకుండానే తరగతులు నిర్వహించడంతోటే ఘటన జరిగిందన్నారు. ప్రభుత్వాన్ని, ఇంటర్మీడియట్ బోర్డును తప్పుదోవ పట్టించి తరగతులు నిర్వహించిన మిమ్స్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన భవనాన్ని సీజ్ చేయాలని కోరారు. ఎటువంటి వసతులు కానీ అనుమతులు కానీ లేకుండా హాస్టల్ పేరుతో తరగతులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఇదే అంశంపై జిల్లా ఇంటర్ అధికారి ఇంటర్మీడియట్ బోర్డు కి కూడా ఫిర్యాదు చేశారని, అయినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు సికిందర్, ఏఐ ఏస్ బి నాయకులు సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



నర్సంపేట ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణానికి చెందిన సొల్తీ సుజాత -సాంబయ్య గౌడ్ కుమారుడు సౌజన్య -ఉమేష్ చంద్ర గౌడ్ పుత్రిక సమీరా చంద్ర మొదటి పుట్టినరోజు వేడుకలు నెక్కొండ రోడ్డు లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగాయి. ఈ వేడుకలకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై చిన్నారి గౌడ్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ జిల్లా గౌరవ సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్,పెద్దపల్లి ఏసీపీ మడత రమేష్ గౌడ్, పుల్లూరి సాంబయ్య గౌడ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జూలూరి హరి ప్రసాద్ గౌడ్, కట్ల సుధాకర్ గౌడ్, బత్తిని సాంబయ్య గౌడ్,శీలంసత్యనారాయణ గౌడ్, సొల్తీ రాజు కుమార్ గౌడ్, రవికుమార్ గౌడ్,గండు రాము గౌడ్,దుపటికుమార్ గౌడ్, సొల్తీ అనిల్ గౌడ్, గండు రవి గౌడ్, నవీన్ గౌడ్, జూలూరి శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ తల్లి కటాక్షం మన అందరిమీద ఉండాలి

-ఇప్పలగడ్డ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఘనంగా

-ప్రత్యేక పూజలతో పాల్గొన్న మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి



కొత్తూరు, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక

మన ఊళ్లకి, మన ప్రజలకి మైసమ్మ తల్లి ఎల్లప్పుడూ కాపాడుతూ ఉండాలని, అమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలంటూ మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు.సోమవారం కొత్తూరు మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, గ్రామస్తుల సహకారంతో నిర్మించిన నూతన ఇప్పలగడ్డ మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఉత్సాహంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మధుసూదన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారి మంగళ ఆరతులు తీశారు."మైసమ్మ తల్లి కటాక్షం ఉంటే, ఊళ్లో సుఖశాంతులు, పంటల పండుగలు ఎల్లప్పుడూ ఉంటాయి. గ్రామం ఏకతాటిపై వస్తే, ఏ పనైనా సాధ్యమే" అని ఆయన అన్నారు.ఈ వేడుకలో మాజీ సర్పంచులు రవి నాయక్, రమేష్ నాయక్, మాజీ ఎంపిటిసి జంగయ్య, మోడీ దర్శన్, కాంగ్రెస్ నాయకులు దయ్యాల మల్లేష్, బోకుల రాజు, రాములు గౌడ్, నరేందర్ రెడ్డి, దయానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూక్యా దేవి తండాలో తల్లి పాల వారోత్సవాలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, పొనుగోడు గ్రామ శివారు భూక్య దేవి తండాలో, అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి పాల్గొని తల్లిపాలలో ఉండే పోషకాలను, తల్లి బిడ్డల అనుబంధం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, ఏఎన్ఎం మంజుల అంగన్వాడి టీచర్లు ఎస్. ప్రమీల, నాగమణి, మంజుల, ఆయా భద్రమ్మ, గ్రామంలోని తల్లులు, బాలింతలు, గర్భిణీలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని శాలువాతో సన్మానించిన ఆసిఫాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:

లప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా అత్యుత్తమంగా నిలిచినది. శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రాజ్ భవన్ లో గల దర్బార్ మందిరంలో సంపూర్ణత అభియాన్ లో అత్యుత్తమ సేవలు అందించిన కుంరంభీం ఆసిఫాబాద్ జిల్లా తరఫున జిల్లా కలెక్టర్ గౌరవ వెంకటేష్ దోత్రే కి,రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పురస్కారం పొందిన సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సకు లు సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఆసిఫాబాద్ మండల్ ప్రెసిడెంట్ మసాదే చరణ్, ఆసిఫాబాద్ అసెంబ్లీ ఎన్ ఎస్ యు ఐ ప్రెసిడెంట్ జమీర్ అహ్మద్, వాసుదేవన బసువైయ్య, బొల్లావేణి తిరుపతి, బబ్లు, శంకర్, బండి సాయి. పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతనే వ్యాధులు సమూలంగా నిర్మూలించవచ్చని







-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,04 (తెలంగాణ పత్రిక):

సోమవారం మాసాయిపేట మండలంలో పర్యటించిన కలెక్టర్ గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను సంబంధిత ఆశ, పంచాయతి సెక్రటరీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ప్రజారోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచన చేశారు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు నీటిని నిలువ ఉండకుండా చూడాలని డ్రైనేజీ క్లీనింగ్, దోమల నిర్మూలనకు ఆయిల్ బాల్స్ తడి చెత్త పొడి చెత్త సేకరణ ఈ కార్యక్రమాలన్నిటిని సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు ప్రజలు రోగాల బారిన పడకుండా. కాచి చల్లార్చిన నీటిని తీసుకోవడంతో పాటు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి లబ్ధిదారులకు తగు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# చిరంజీవి కోడలు ఉపాసనకు కీలక పదవి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

-సంతోషం వ్యక్తం చేసిన ఉపాసన

కామారెడ్డి , ఆగస్టు 4 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మెగా ఇంటి కోడలు.. రాం చరణ్ సతీమణికి తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ముఖ్యమంత్రి రేవంత్ తనకు అప్పగించిన బాధ్యతల పట్ల ఉపాసన సంతోషం వ్యక్తం చేశారు సీఎం కు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేసే లక్ష్యంతో కాంగ్రెస్ సర్కార్ 'స్పోర్ట్స్ పాలసీ 2025'ను తీసుకొచ్చిన రేవంత్ ప్రభుత్వం తాజాగా 'స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణ'ను ఏర్పాటు చేసింది. ఈ సంస్థకు చైర్మన్‌గా సంజీవ్ గోయెంకాను నియమించింది. మెగా కోడలు ఉపాసన కామినేనిని కో చైర్మన్‌గా నియమించింది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఉపాసనకు బాధ్యతలు కేటాయిస్తూ అధికారికంగా ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ బాధ్యతల కేటాయింపు పైన ఉపాసన స్పందించారు. స్పోర్ట్స్ హబ్ ఆఫ్ తెలంగాణకు తనను కో చైర్మన్‌గా నియమించటంపై ఉపాసన సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఈ నియామకం తనకు ఎంతో గౌరవాన్ని ఇచ్చిందని చెప్పుకొచ్చారు. తనకు సంజీవ్ గోయెంకాతో కలిసి పనిచేసే అవకాశం రావటం మరింత గౌరవంగా భావిస్తున్నట్లు ఉపాసన పేర్కొన్నారు.బోర్డు సభ్యులుగా సన్ టీవీ నెట్‌వర్క్, సన్ రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్, ప్రముఖ క్రికెటర్ కపిల్ దేవ్, పుల్లెల గోపిచంద్, భూటియా, అభినవ్ బింద్రా, రవికాంత్ రెడ్డి తదితరులను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. క్రీడల్లో తెలంగాణను దేశానికి రోల్ మాడల్‌గా నిలపాలన్న సంకల్పంతో క్రీడా విధానం తెచ్చామని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

-సిడిపిఓ ఆర్.మమత

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 4:





తల్లిపాలలో ఎన్నో పోషక విలువలు ఉంటాయని బిడ్డ మనుగడకి తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఆర్.మమత అన్నారు.తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని చిల్లపురం సెక్టార్ లో శ్రీనివాస్ నగర్ అంగన్వాడీ టీచర్ వి.దుర్గాభవాని ఆధ్వర్యంలో తల్లిపాల విశిష్టతను వివరించారు.బిడ్డకు మొదటి గంటలో ఇచ్చే ముర్రు పాలు బిడ్డకు మొదటి వ్యాధి నిరోధక టీకా అని ముర్రుపాలపై సమాజంలో ఉన్న మూఢనమ్మకం పై అవగాహన కల్పిస్తూపసుపు పచ్చని రంగులో వచ్చే ముర్రుపాలను తప్పకుండా బిడ్డకు పట్టాలని ఈ పాలు పట్టడం లోనే తల్లికి బిడ్డ కోసం పాల ఉత్పత్తి ఆధారపడి ఉంటుందని, తల్లి బిడ్డకు పాలు పట్టే విధానం గురించి పాటించవలసిన పరిశు భ్రతను గురించి, బిడ్డకు తల్లి పాలు పడుతూనే తల్లి తన ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన పౌష్టికాహారం క్యాల్షియం ఐరన్ సప్లిమెంట్ 8నెల నిండిన గర్భిణీల గృహ సందర్శనలు చేసి ప్రసవించిన గంటలోపు పుట్టిన బిడ్డకు తల్లికి వచ్చే ముర్రుపాలు తప్పకుండా పట్టించాలి .ఆరు నెలలు నిండేదాకా కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి .అలాగే ఆరు నెలలు నుంచి అనుబంధ పోషకాహారం ఇస్తూ పిల్లలకి రెండు సంవత్సరాలు నిండే దాకా తల్లి పాలు ఇవ్వాలని వివరించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీఓ,శేషగిరి శర్మ, మాజీ సర్పంచ్, వెంకటరమణ చౌదరి, సూపర్వైజర్ ఆర్.వాణి అంగన్వాడీ టీచర్లు వి.దుర్గాభవాని,శంకరమ్మ,సక్కు,అంగన్వాడి హెల్పర్, మంగ ఆరోగ్యశాఖ,రూప ,జయరాణి, రెహానా, శ్రీనివాస్ ,కుమారి, గర్భిణీలు, బాలింతలు ప్రీ స్కూల్ పిల్లల తల్లులు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# బీసీ బిల్లు ఆమోద ధర్నాకి బయలుదేరిన ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రికదమ్మపేట, (ఆగస్టు 04) :



మంగళవారం నుంచి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న బీసీ కులగణన బిల్లు ఆమదం కోసం చేపట్టే ధర్నాకి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ కాంగ్రెస్ శ్రేణులతో బయలుదేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అడ్డంకిగా మారిందని ఆయన ఆరోపించారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 5, 6, 7 తేదీలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలకు రాహుల్ గాంధీ అండగా ఉంటారని వారి హక్కుల కోసం పోరాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. 9వ షెడ్యూల్‌లో బీసీ బిల్లును చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తుంది అని ఆయన విమర్శించారు. బీసీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని కానీ కేంద్రం సహకరించక పోవడం వలన అవి పూర్తిగా ఆచరణలోకి రావడం లేదన్నారు. బీసీల ఆశయాలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఇందుకోసం అన్ని విధాలా పోరాడుతుంది అన్నారు. బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగే ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బీసీల ప్రయోజనాలను కాపాడుతుందని వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రంలో సోమవారం ఉదయం సీతాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కీసరి భద్రయ్య కుమారుడు కీసరి వెంకటేశ్వర్లు నూతన ఇంటర్ నెట్ సెంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఎర్రగుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు ఎస్.కే సుభాని నూతన చికెన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లను రవాణాకు అనుకూలంగా మార్చండి

కామారెడ్డి

తండాలకు వెళ్లే రోడ్లను రవాణాకు అనుకూలంగా మార్చాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజేపల్లి గ్రామంలోని మోటార్ పడ్డ లోది తాండ, సిక్కులోని లొద్ది తాండ, కొత్తగూడెం తాండ, రోడ్డు మంజూరు అయి ఆరు నెలలుగా అవుతున్నా కాంట్రాక్టర్లు నిర్మాణం మొదలు పెట్టడం లేదన్నారు. ఈ వర్షాకాలంలో వర్షం పడి రోడ్డు మొత్తం బురదమయం అయిపోయిందనీ దీంతో బైకులు, ఆటోలు, ట్రాక్టర్లు ఏ వాహనాలు ఆ రోడ్ల గుండా వెళ్లడానికి అవకాశం లేదన్నారు. నడవడానికి లేదనీ కనీసం నడిచి వెళ్లాలన్నా కూడా అతి కష్టంగా ఉన్నదనీ, నిత్య అవసరాలకు, హాస్పిటల్లకు, వ్యవసాయదారులు ఊరియా, ఇతర పంటలకు సంబంధించిన వస్తువులు తెచ్చుకోవడానికి, మోటర్ బైక్ మీద తీసుకెళ్లడానికి రోడ్డు మొత్తం బురదమయం కావడం వల్ల భుజాలపై మోసుకొని 600 మీటర్ల దూరం అంటే ఎక్కువ దూరం తీసుకువెళ్లాల్సి వస్తుందన్నారు. మోటర్ పడ్డా లొద్ది లో వాగు పైన బ్రిడ్జి అత్యవసరం ఉన్నదనీ, గత 25 సంవత్సరాల క్రితం పరింగ్య అనే వ్యక్తికి పాము కరచి వాగు దాటలేక చనిపోవడం జరిగింది. మూడు సంవత్సరాల క్రితం బాధావత్ చందర్ అనే వ్యక్తికి పాము కరిచి ఆ వాగు పైనుంచి ట్రాక్టర్, జెసిబి సహాయంతో హాస్పిటల్కు తీసుకెళ్లడం జరిగిందనీ, మా తాండ ప్రజలకు రోడ్డుతో పాటు బ్రిడ్జి కూడా చాలా అవసరం ఉందనీ, ఇకనైనా అధికారులు స్పందించి అతి తొందరగా రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం ఆ ఫిర్యాదులో పేర్కొనడం జరిగిందన్నారు.



RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :110 మంగళవారం, ఆగుష్టు 05, 2025, పేజీలు -20 వెల :5/-

# రేషన్ కార్డులు పంపిణీకి ఏర్పాట్లు



అశ్వారావుపేట: ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ ప్రస్తుతానికి పాత కార్డ్ ల్లో కొత్తగా కుటుంబ సభ్యులను మాత్రమే చేర్చి వాటినే కొత్త రేషన్ కార్డ్ లుగా పంపిణి చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రజాపాలన లో అశ్వారావుపేట మండలంలో 30 పంచాయితీల నుండి 1781 మంది కార్డ్ లో సభ్యులు చేర్చడానికి గాను దరఖాస్తు చేసుకున్నారు.సర్వే సిబ్బంది,అధికారుల విచారణ అనంతరం 1729 దరఖాస్తులు అర్హత పొందినట్లు నివేదికలో తెలిపారు. నూతన కార్డ్ లు విషయం అయి తహశీల్దార్ సీహెచ్వీ రామక్రిష్ణ ను ఆరా తీయగా ప్రస్తుతానికి పాత కార్డ్ ల్లో నూతన సభ్యులు చేర్చిన వారికి మాత్రమే అర్హత పత్రాలను అందిస్తున్నామని,నూతన కార్డ్ లు పంపిణీకి ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదని తెలిపారు.

# ఎంపీ చైన్‌ను దొంగలించిన దొంగ

- దేశంలో మహిళలకు రక్షణ లేదు
ఎంపీ ఆర్ సుధా



హైదరాబాద్: తమిళనాడు ఎంపీ ఆర్ సుధా బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశంలో మహిళలకు రక్షణ లేదని ఎంపీ ఆర్.సుధా అన్నారు. తన పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన సామాన్య జనాల పరిస్థితేంటని ఢిల్లీ బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఢిల్లీ సీఎంగా మహిళ ఉన్నా.. స్త్రీలకు రక్షణ లేదని మండిపడ్డారు. దేశ రాజధానిలో భద్రత, రక్షణ ఎక్కడ ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

- మిగతా2లో



-సీఎం రేవంత్‌రెడ్డి

## కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో
# అసెంబ్లీలో ప్రవేశపెడతాం

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ నివేదికను త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.క్యాబినెట్ భేటీ అనంతరం మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ సమర్పించిన నివేదిక ()కు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని సీఎం () వెల్లడించారు. విచారణకు సంబంధించిన వివరాలను కమిషన్ విశ్లేషణాత్మకంగా నివేదికలో పొందుపరిచిందని చెప్పారు.అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నాక భవిష్యత్తు కార్యాచరణతో పాటు కమిషన్ సూచనలను అమలు చేసేందుకు ముందుకెళ్తామని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. ఎవరిపైనా కక్ష సాధింపులు, వ్యక్తిగత ద్వేషం తమ ఉద్దేశం కాదనే అన్ని వివరాలనూ మీడియా ముందు ఉంచామని తెలిపారు.

# సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీకి భారీ ఊరట

-2లో



# బీఆర్ఎస్ కు బిగ్ షాక్



- ఒకరి వెంట ఒకరు బీఆర్ఎస్ కు ముగ్గురు రాజీనామా!-

వివరాలు2లో

## రాష్ట్రపతితో ప్రధాని, షా భేటీలు
# మతలబు ఏంటి..?

-వివరాలు2లో



## రామ్ చరణ్ భార్య ఉపాసనకు ప్రభుత్వం కీలక బాధ్యతలు

-బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ కో ఛైర్మన్‌గా అవకాశం ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నట్లు ఉపాసన

హైదరాబాద్: మెగా కోడలు, హీరో రామ్ చరణ్ భార్య ఉపాసనకు తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలను అప్పగించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మధ్యే కొత్తగా క్రీడా పాలసీని ప్రకటించారు. ఇందులో భాగంగా పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ విషయంమై క్రీడారంగాల్ని ప్రోత్సాహిస్తున్న కార్పొరేట్ సంస్థలు, ఆ రంగంలో విశేష అనుభవం ఉన్నవాళ్లతో ఓ బోర్ట్ ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే తెలంగాణ స్పోర్ట్స్ హబ్ కోసం బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్‌ని నియమించింది. ఇందులో ఉపాసనకు చోటు దక్కింది. ఐపీఎల్‌లో లక్నో జట్టుకు యజమానిగా వ్యవహరిస్తున్న సంజీవ్ గోయెంకాని ఛైర్మన్‌గా నియమించారు. కో ఛైర్మన్‌గా ఉపాసనకు బాధ్యతలు అప్పగించారు. బోర్డ్ సభ్యులుగా సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు యజమాని కావ్య మారన్, దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్, ఒలింపిక్ విజేత అభినవ్ బింద్రా, భూటియా, రవికాంత్ రెడ్డి తదితరులని నియమించారు. ఈ మేరకు తాజాగా ట్వీట్ చేసిన ఉపాసన.. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ కో ఛైర్మన్‌గా అవకాశం ఇవ్వడం గౌరవంగా భావిస్తున్నట్లు ఉపాసన చెప్పారు. తనను నియమించిన సీఎం రేవంత్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి ఇదో శక్తివంతమైన అడుగు అని రాసుకొచ్చారు. రానున్న రోజుల్లో మంచి క్రీడాకారులను తయారు చేయాలనే లక్ష్యంతో ఈ పాలసీ తీసుకొచ్చినట్లు ఈ మధ్యే రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. రానున్న రోజుల్లో ఈ దేశాన్ని ముందుకు నడిపించడానికి, ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించడమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని అభిప్రాయపడ్డారు.

## కవిత ఎవరో నాకు తెలియదు
# కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

వివరాలు2లో






## ములుగు అభివృద్ధికి అటవి శాఖ గ్రీన్ సిగ్నల్

## వారిపై చర్యలకు కాళేశ్వరం కమిషన్ కీలక సిఫార్స్

-వివరాలు2లో




## కూలీని కోటీశ్వరుడిని చేసిన ఆరు రూపాయలు

-2లో

-ఆ టికెట్ అతడిని కోటీశ్వరుడిని చేసింది

## దేశంలో మహిళలకు రక్షణ లేదు
# ఎంపీ ఆర్ సుధా



-మొదటిపేజీ తరువాయి

మహిళ సీఎంగా ఉన్నా ఢిల్లీలో స్త్రీలకు రక్షణ కరువైందని ఆమె విమర్శించారు. తన మెడలో చైన్ లాక్కెళ్లిన సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి సమాచారమిచ్చిన ఎలాంటి స్పందన లేకుండా అలాగే నిలబడి ఉండిపోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తన ఫోన్ నెంబర్, తన వివరాలు తీసుకొని అంతటితో సరిపెట్టారని వివరించారు. "అతను నా గొలుసు లాగి నా బట్టలు చింపేశాడు. నేను నా బట్టలు సరిచేసుకోవాలనుకున్నాను, అందుకే నా గొలుసు గురించి నేను బాధపడలేదు. లాక్కున్న తర్వాత, అతను వెంటనే వెళ్లిపోయాడని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ నేత, పార్లమెంట్ సభ్యురాలు సుధా రామకృష్ణన్ ఢిల్లీలో మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో తన మెడలోని చైన్ కొట్టేశారని ఆమె సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎంకే నాయకురాలు రజతితో కలిసి చాణక్యపురిలోని పోలండ్ ఎంబసీ సమీపంలో మార్నింగ్ వాక్ చేస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టులో
## రాహుల్ గాంధీకి భారీ ఊరట

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్:
లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై దాఖలైన క్రిమినల్ పరువునష్టం కేసులో విచారణను సుప్రీంకోర్టు సోమవారం నిలిపివేసింది. భారత్ జోడోయాత్ర సందర్భంగా సరిహద్దుల్లో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణల గురించి మీడియాతో రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై లక్నో కోర్టులో క్రిమినల్ పరువునష్టం కేసు దాఖలైన సంగతి తెలిసిందే. భారత భూభాగంలో చైనా 2,000కిలోమీటర్లు ఆక్రమించిందని మీకు ఎలా తెలుసు మీరు అక్కడ ఉన్నారా, అందుకు సాక్ష్యంగా మీదగ్గర ఏదైనా విశ్వసనీయమైన ఆధారం ఉందా మీరు నిజమైన భారతీయులైతే ఇటువంటి వ్యాఖ్యలు చేయరు అని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ ఎ.జి.మాసిహ్‌లతో కూడిన ధర్మాసనం రాహుల్ గాంధీని ప్రశ్నించారు. రాహుల్ వ్యాఖ్యలు ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సమాచారాన్ని బహిర్గతం చేయడానికేనని సీనియర్ న్యాయవాది ఎ.ఎం.సింఘ్వీ, న్యాయవాది ప్రసన్న ఎస్.లు కోర్టుకు తెలిపారు. సోషల్ మీడియలో తన అభిప్రాయాలను ఎందుకు వ్యక్తం చేశారని, పార్లమెంటులో మాట్లాడాలని ధర్మాసనం పేర్కొంది. పార్లమెంటులో సమస్యలను లేవనెత్తాలని తెలిపింది. యుపి ప్రభుత్వానికి, రిటైర్డ్ బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ ఒ) అధికారి ఉదయ్ శంకర్ శ్రీవాస్తవకి నోటీసులు జారీ చేసింది. వివిధ కోర్టుల్లో రాహుల్‌పై 20కి పైగా ప్రసంగ సంబంధిత క్రిమినల్ కేసులు ఉన్నాయని, ఆయనను కేసులతో అణచివేయాలని అనేక మంది చూస్తున్నారని సింఘ్వీ పేర్కొన్నారు. ఈ చర్యలన్నీ చట్టవిరుద్ధమైనవి తప్ప మరోకటి కాదని, ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వ విధానాలు మరియు వైఖరులపై వ్యతిరేకతను వ్యక్తం చేయకుండా ఆయన నోరు నొక్కేందుకు యత్నిస్తున్నారని పేర్కొన్నారు.

# కూలీని కోటీశ్వరుడిని చేసిన ఆరు రూపాయలు

-మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్:
ఎప్పుడు ఎవరికీ ఎలా అదృష్టం కలిసి వస్తుందో చెప్పలేం, ఒక్కోసారి రాత్రికి రాత్రే కొందరు కోటీశ్వరులు అవుతారు. ఓ కూలీ ఆరు రూపాయలు పెట్టి లాటరీ టికెట్ కొన్నాడు. ఆ టికెట్ అతడిని కోటీశ్వరుడిని చేసింది. ఆ టికెట్ అతడిని కోటీ రూపాయలు గెలుచుకునే విధంగా చేసింది. పంజాబ్ రాష్ట్రం మెగా జిల్లాకు చెందిన జస్మాయిల్ సింగ్ అనే వ్యక్తి ఇటుక బట్టీలో కూలీగా పని చేసేవాడు. ఫిరోజ్‌పూర్ జిల్లాలోని జిరాలో ఆరు రూపాయలు పెట్టి 50ఇ42140 అనే నంబర్ లాటరీ టికెట్ కొన్నాడు. ఆయన టికెట్ కొన్ని 24 గంటలకే నిర్వహకులు ఫోన్ చేసి కోటి రూపాయలు గెలుచుకున్నారని అతడికి సమాచారం ఇచ్చారు. ఈ వార్త తాను నమ్మలేకపోతున్నానని జస్మాయిల్ ఆనందం వ్యక్తం చేశాడు. వచ్చిన సొమ్ములతో రూ.25 లక్షల అప్పు తీర్చుకోవడంతో పాటు మిగిలిన డబ్బులు పిల్లల భవిష్యత్ కోసం ఉపయోగిస్తానని వివరణ ఇచ్చాడు. ముగ్గురు పిల్లలకు మంచి విద్యను అందిస్తానని చెప్పారు. జస్మాయిల్ కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఇప్పుడు తమ పిల్లలకు మంచి భవిష్యత్ ఇస్తామని జస్మాయిల్ భార్య విర్పాల్ కౌర్ వెల్లడించారు. ఇలాంటి రోజు వస్తుందని తాను ఎప్పుడు ఊహించలేదని కౌర్ పేర్కొన్నారు. ఫిరోజ్ పూర్ లో గతంలో నలుగురు లాటరీ టికెట్ గెలిచి కోటీశ్వరులు అయ్యారని నిర్వహకులు వెల్లడించారు.

# బీఆర్ఎస్ కు బిగ్ షాక్
## ఒకరి వెంట ఒకరు బీఆర్ఎస్ కు ముగ్గురు రాజీనామా!

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్:
బీఆర్ఎస్ కు ఒకేరోజు భారీ షాక్ తగిలింది. ఒకరి తరువాత ఒకరు ఒకే ఉమ్మడి జిల్లా నుంచి ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి రాజీనామా చేసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ వెంటనే అదే బాటలో మరో ఇద్దరు సీనియర్లు నేతలైన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే అబ్రహం, నాగర్ కర్నూల్ మాజీ శాసనసభ్యులు మర్రి జనార్ధన్ రెడ్డి కూడా రాజీనామా చేసినట్టు సమాచారం. అయితే రాజీనామాకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఇప్పటికే ఆ పార్టీ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్ పై విరుచుకుపడుతున్నారు. మరోవైపు కాళేశ్వరం విషయంలో, ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తుండటం గులాబీ నేతలను కలవరపెడుతోంది. దీంతో అసలు బీఆర్ఎస్ లో ఏం జరగబోతుంది అన్నది ఇప్పుడు వరుస రాజీనామాలు రాష్ట్ర రాజకీయాల్లో హట్ టాఫిక్ గా మారింది.



బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది.

ఆ పార్టీ కీలక నేత, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే రాజీనామా చేశారు. సోమవారం ఆయన రాజీనామా లేఖను అధినేత కేసీఆర్ కు పంపించారు. కారణాలు ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే.. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తోన్న వేళ బీఆర్ఎస్కు వరుస షాక్ లు తగులుతున్నాయి. ఇప్పటికే ఆ



పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యతిరేక రాగం పాడుతుండటం, ఫోన్ ట్యాపింగ్ కేసులో, కాళేశ్వరం విషయంలో ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తుండటం గులాబీ నేతలను కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా గువ్వల బాలరాజు రాజీనామా చేయడం ఆ పార్టీ శ్రేణులను మరింత గందరగోళానికి గురి చేస్తోంది. దీనిపై అధిష్ఠానం ఎలా రియాక్ట్ అవుతుందో చూడాలి.

# రాష్ట్రపతితో ప్రధాని, షా భేటీలు..మతలబు ఏంటి..?

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్:
వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీహార్ ఓటర్ జాబితా సవరణ, ఈసీ ప్రక్రియపై, ఆపరేషన్ సిందూర్, పాక్-ఇండియా దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జోక్యం తదితర అంశాలపై రచ్చ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ అంశాలపై ఉభయసభల్లో చర్చ జరగాలని విపక్షాలు పట్టుబడుతున్నాయి. దీంతో పార్లమెంట్ సమావేశాలు మొదలైన తొలి రోజు నుంచి లోక్, రాజ్యసభలు పలు రోజులనుంచి వాయిదా పడుతు వస్తున్నాయి. దీంతో విపక్షాల డిమాండ్‌కు తలొగ్గిన మోడీ ప్రభుత్వం..ఉభయసభలలో ఆపరేషన్ సిందూర్ పై రెండు రోజుల పాటు చర్చ కొనసాగించింది. ఈ తర్వాత బీహార్ రాష్ట్రంలో ఈసీ చేపట్టిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణపై చర్చ సాగాలని ఇండియా బ్లాక్ కూటమి పార్టీలు ఆందోళన చేస్తుండగా..కేంద్రంలో కీలక పరిణామాలు



చోటుచేసుకుంటున్నాయి. ప్రధాని నరేంద్రమోదీ , కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆదివారం ఒకరి తర్వాత ఒకరు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయ్యారు. వీరిద్దరూ వేర్వేరుగా భేటీ కావడం వెనుక కారణం ఏమై ఉంటుందోనని సర్వత్రా చర్చ జరిగింది. ఈ క్రమంలో కొన్ని ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. జమ్ముకశ్మీర్ కు రాష్ట్ర హెూదాను పునరుద్ధరించే విషయంపైనే వీరిద్దరూ రాష్ట్రపతితో చర్చించారంటూ.. సోషల్ మీడియాలో ప్రచారం



జరుగుతోంది. 2019 ఆగస్టు 5న ఆర్టికల్ 370ని రద్దు చేయగా.. ఈ తేదీకి రెండ్రోజుల ముందే ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోవడం కూడా ఈ అంశంపై చర్చకు దారితీశాయంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మరోవైపు బిహార ఓటర్ల లిస్ట్ పై చర్చకు పార్లమెంటులో విపక్షాలు పట్టుపడుతున్న తరుణంలోనూ ప్రధాని, హెూంమంత్రి రాష్ట్రపతిని కలవడం చర్చనీయాంశమైంది.

# కవిత ఎవరో నాకు తెలియదు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్:
బిఆర్ఎస్ ఎంఎల్‌సి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఎవరో తనకు తెలియదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బిసిల కోసం కవిత ధర్నా చేయడమనేది పెద్ద జోక్ అని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంబించారు. మినిస్టర్ క్యాంప్ ఆఫీస్‌కు ఇందిరా భవన్‌కు నామకరణం చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. నల్లగొండ ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని, వారికి మరింత చేరువగా సేవలందించేందుకు ఇందిరా భవన్ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో స్కామ్ జరిగిందని, ఇప్పటికే కొందరిపై చర్యలు తీసుకున్నామని, ఫోన్ ట్యాపింగ్ నిందితులు జైలుకు వెళ్లారని, తన ఫోన్ మాత్ర ట్యాపింగ్ గురికాలేదని స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్ల కోసం మోడీ ప్రభుత్వంతో కొట్లాడుతానని, ఆర్డినెన్సు తీసుకోస్తానని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల విషయంలో కేంద్రతో కొట్లాడుతామని, బనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఎపి మంత్రి నారా లోకేష్‌కు రాజకీయ అవగాహన లేదని మండిపడ్డారు. కేబినెట్‌లో జరగబోయే చర్చపై తాను ముందుగా మాట్లాడనని వివరణ ఇచ్చారు. నల్లగొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు అని ఈ సంవత్సరంలో పూర్తి చేస్తామన్నారు. గత సంవత్సరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడంతో తాను బాధపడ్డానని, ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగుతుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి, వేముల వీరేశం, బత్తుల లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ములుగు అభివృద్ధికి అటవి శాఖ గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

ములుగు, ఆగస్టు 4:
తెలంగాణ కేబినెట్ సమావేశాల్లో మంత్రి సీతక్క సుధీర్ఘ పోరాటానికి ఫలితం దక్కింది. ములుగు అభివృద్ధికి అటవీశాఖ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్ సమావేశంలో మంత్రి సీతక్క తన ప్రతిపాదనలను వినిపించారు. సీతక్క ప్రతిపాదనలను అటవీశాఖ పచ్చజెండా ఊపింది. దీంతో ములుగు జిల్లా అభివృద్ధికి సీతక్క ఆధ్వర్యంలో బీజం పడింది.

**30 పడకల ఆస్పత్రి..**

జిల్లా పరిధిలోని కంతనపల్లి, కొండపర్తి, కొడిశెల, ఐలాపురం, పాకాల.. దుబ్బగూడెం వరకు రోడ్ల నిర్మాణానికి అనుమతులు లభించినట్లు మంత్రి సీతక్క తెలిపారు. పాకాల కొత్తగూడెంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి క్లియరెన్స్ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణంతో ఎంతోమంది గిరిజన ప్రజలకు వైద్యం దొరుకుతుందని ఆమె సభకు వివరించారు. తాడ్వాయి, ఏటూరు నాగరం ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక సఫారీ వాహనాలు కూడా మంజూరు చేసినట్లు చెప్పుకొచ్చారు.

## అవయవదానంలో తెలంగాణ అగ్రస్థానం

హైదరాబాద్:
అవయవదానంలో తెలంగాణ రాష్ట్రం మరోసారి తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. 2024 సంవత్సరానికి గాను దేశంలోనే అత్యధిక అవయవదానాలు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచింది. ఈ విషయాన్ని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు జాతీయ అవయవ, కణజాల మార్పిడి సంస్థ (నోటో) విడుదల చేసిన అధికారిక గణాంకాలు స్పష్టం



చేస్తున్నాయి. ముఖ్యంగా మరణానంతరం చేసే అవయవదానంలో తెలంగాణ దేశంలోనే ముందు వరుసలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'జీవన్‌దాన్' కార్యక్రమం ఈ ఘనత సాధించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా ఏటా అవయవదాతల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. 2021లో 162 మంది దాతలు ఉండగా, 2022 నాటికి ఆ సంఖ్య 194కి పెరిగింది. ఇదే ఒరవడి 2023, 2024 సంవత్సరాల్లోనూ కొనసాగింది. 2023లో కూడా తెలంగాణ.. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోటీపడి అగ్రస్థానంలో నిలవడం గమనార్హం.

# వారిపై చర్యలకు
## కాళేశ్వరం కమిషన్ కీలక సిఫార్స్

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్, ఆగస్ట్ 04:
కాళేశ్వరం ప్రాజెక్టపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌ను అధ్యయనం చేసిన ముగ్గురు అధికారుల కమిషన్ 60 పేజీల సారాంశాన్ని తయారు చేసి.. సోమవారం కేబినెట్ ముందు ఉంచింది. ఈ నివేదికలో మాజీ సీఎం కేసీఆర్ పేరు 32 సార్లు, హరీష్ రావు పేరు 19 సార్లు, ఈటల పేరు 5 స్లారు ప్రస్తావనకు వచ్చినట్లు గుర్తించారు. అయితే బ్యారేజీల



నిర్మాణానికి కేబినెట్ సబ్ కమిటీ సిఫారసు చేసిందని.. కేబినెట్ అనుమతి ఉందని అప్పటి ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తప్పుడు సమాచారం ఇచ్చినట్లు కమిషన్ తన నివేదికలో స్పష్టం చేసింది. అంతే కాదు.. ఆ శాఖ మంత్రిగా ఈటల రాజేందర్ ఉదాసీనంగా, తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించారని తప్పు పట్టింది. కొందరు అధికారులు తప్పుడు సాక్ష్యాలు సమర్పించారని.. వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కమిషన్ సూచించింది.కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. 650 పేజీలతో ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ నివేదికలోని సారాన్ని తీసేందుకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిషన్‌కు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్.. ఆదివారం అంటే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధ్యక్షతన సమావేశమై చర్చించారు.అనంతరం జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అందించిన 650 పేజీల సారాన్ని 60 పేజీలకు కుదించారు. ఈ నివేదికను సోమవారం తెలంగాణ సచివాలయంలో జరుగుతున్న కేబినెట్ సమావేశంలో ఉంచారు. అందుకు సంబంధించిన అంశాలను భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ద్వారా ప్రజంటేషన్ ఇచ్చారు.

## జిల్లా కోర్ కమిటీ సభ్యులుగా సింగారం ఉప్పలయ్య



గుండాల, తెలంగాణ వత్రిక:

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కన్వీనర్ సంగిశెట్టి క్రిస్టఫర్ ఆధ్వర్యంలో భువనగిరిలో జరిగిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో గుండాల మండలం మరిపడిగ గ్రామానికి చెందిన సింగారం ఉప్పలయ్య ను జిల్లా కోర్ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రన్న ప్రసాద్, ఎండి జహంగీర్, మండల ఇంచార్జ్ ఎలిమినేటి నాగరాజు, అనంతల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

-కలెక్టర్ సందీప్ కుమార్

-అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక ఆగస్టు 04

జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు . సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్బన్ పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ , మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది , మందులు ఇచ్చే గదిని , అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు . దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని , ఇక్కడ అందుతున్న సేవలు , వసతుల పై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు . సర్కార్ దవాఖానల్లోనే



ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు . ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి , సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి వివరించాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీ అందచేత



వనపర్తి జిల్లా తెలంగాణ పత్రిక చిన్నంబావి మండలం తేదీ ఆగస్టు04

చిన్నంబావి మండలం కొప్పునూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు గ్రామ పంచాయితీ కార్యదర్శి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అగ్గన్నగారి శ్రీలతారెడ్డి మండల నాయకుడు బీచుపల్లి యాదవ్ ల ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ కాపీని అందచేశారు.అనంతరం వారికి దిశా నిర్దేశం చేస్తూ ప్రొసిడింగ్ కాపీస్ అందుకున్న 45 రోజులలో గా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసి నిర్మాణాలు చేపట్టాలని లేకపోతే ప్రొసిడింగ్ క్యాన్సిల్ అవుతుందని తెలుపుతూ గవర్నమెంట్ సూచించిన నియమాలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చిన్నంబావి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు నంది పుల్లారెడ్డి,బాలు యాదవ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి, జ్యోతి,ప్రతాప్ రెడ్డి,వడ్డేమాన్ బిచ్చన్న, ఇంద్రసేనారెడ్డి,భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10న దివ్యాంగుల గర్జన విజయవంతం చేయండి

- మంద కృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయండి
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి రవి మాదిగ

పినపాక, ఆగష్టు 04 (తెలంగాణ వత్రిక)

దివ్యాంగుల సమస్యలపై ఆగస్టు 10న పినపాక మండలంలో నిర్వహించే మహా గర్జన సభను విజయవంతం చేయా లని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి ములకపల్లి రవి మాదిగ పిలుపునిచ్చారు.సోమవారం పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగులను పెన్షన్ పెంచుతామని ఆ హామీ అమలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. ఎన్నికల మే నిఫెస్టోలో పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి, 20 నెలలు గడిచినా పెన్షన్



పెంచలేదన్నారు. దీంతో దివ్యాంగులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేసిన డబ్బులు దివ్యాంగులకు సంబంధించినవేనని అన్నారు. పేద వర్గాల డబ్బులు దోచి భూమి ఉన్నవర్గాలకు రేవంత్ రెడ్డి దోచిపెట్టాడని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్లు ప్రకటిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లోనూ దివ్యాంగులకు ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఈనెల 10న మందకృష్ణ మాదిగ ఈ సమావేశానికి వస్తున్నారని వివిధ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు నేరుగా ఆయనకు సమస్యలు తెలియజేయవచ్చని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఈసంపల్లి కృష్ణ మాదిగ, వల్లపోగు వెంకటేశ్వర్లు మాదిగ, కొమ్ము హుస్సేన్ మాదిగ, ఉషి కలల కొండయ్య మాదిగ, ప్రభాకర్ మాదిగ, సోంపల్లి తిరుపతి మాదిగ, విహెచ్పిఎస్ నాయకులు కల్తీ లక్ష్మణ్, ఎక్కుండి కొండారెడ్డి, తోలెం వలావతి, పాయం కృష్ణ, వీర్రాజు, రవి మాదిగ, లాలయ్య, బొమ్మల వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## 18వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీ అందజేసిన కాంగ్రెస్ నాయకులు



సదాశివపేట, ఆగస్టు 4, ( తెలంగాణ వత్రిక)

సదాశివపేట పట్టణం 18వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి, ఆదేశాలమేరకు మరియు రాష్ట్ర TGIIC చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి సూచన మేరకు వార్డుకి సంబంధించిన 10 మంది లబ్దిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిట్ల ప్రేమ్ కుమార్,సాబేర్,వసీం, శజ్జి,కళావతి,వార్డు ఆఫీసర్ నిఖిల్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు త్వరలో బయోమెట్రిక్

- ఆ ఉద్యోగులకు ఇకనుంచి బయోమెట్రిక్ తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం
-టి జి టి ఎస్ సంస్థకు కాంట్రాక్టు అప్పగించినట్లు సమాచారం

కామారెడ్డి జిల్లా, ఆగస్ట్ 04, ( తెలంగాణ పత్రిక)

పంచాయతీ కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణల నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పంచాయతీ కార్యదర్శులకు బయోమెట్రిక్ హాజరును ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు త్వరలో అన్ని గ్రామ పంచాయతీల్లో బయోమెట్రిక్ మిషన్లు ఏర్పాటు చేసి హాజరు నమోదును పర్యవేక్షించాలని నిర్ణయం. కొందరు కార్యదర్శులు ఫేక్ అటెండెన్స్ ఇస్తున్నారని పంచాయతీలకు వెళ్లకుండానే ఫోటోలతో హాజరు నమోదు చేసుకుంటున్నారని అధికారుల పరిశీలనలలో వెల్లడైంది. ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో



బయోమెట్రిక్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇట్టి కాంట్రాక్టును టి జి టి ఎస్ సంస్థకు కాంట్రాక్టు అప్పగించినట్లు తెలిసింది. గతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైలీ సానిటేషన్ రిపోర్ట్ యాప్ లో ఫేస్ రికగ్నిజేషన్ మడ్యూల్ ఉన్నప్పటికీ కొంతమంది కార్యదర్శులు దాన్ని మోసం చేయడానికి వివిధ రకాల దారులు అన్వేషిస్తున్నారు. అదనపు బాధ్యతలు అప్పగించిన కార్యదర్శులు అలాగే వ్యక్తిగత కారణాలవల్ల సెలవుల్లో ఉన్న కొంత మంది ఉద్యోగులు కూడా ఈ నకిలీ పద్ధతులను అవలంబిస్తున్నారని అధికారులు గుర్తించారు. తమ ఫోన్లను మల్టీపర్పస్ వర్కర్లకు ఇచ్చి హాజరు నమోదు చేయిస్తున్నట్లు కూడా తేలింది. అలా హాజరు నమోదును పక్కదారి పట్టించే కార్యదర్శులకు చెక్ పెట్టేలా బయోమెట్రిక్ విధానాన్ని తీసుకువచ్చి వ్యవస్థలో మార్పు తేవాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం. పంచాయతీ కార్యదర్శుల హాజరు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఎంపీ ఓల పైన ఉంది. కానీ వారి నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని. కాళీ కుర్చీల ఫోటోలు ఇతర వ్యక్తుల ఫోటోలు అప్లోడ్ చేస్తున్నప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఇలాంటి బయోమెట్రిక్ తీసుకురావాల్సిన అవసరం వచ్చిందని పరిశీలనలో తేలింది. త్వరలోనే అన్ని గ్రామపంచాయతీల్లో బయోమెట్రిక్ మిషిన్లు ఏర్పాటు చేసి కార్యదర్శులు తప్పనిసరిగా పంచాయతీ కార్యాలయాలకు వెళ్లి హాజరు వేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.

## చిన్నమడూరు గ్రామ ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

మండలంలోని చిన్నమడూరు గ్రామంలోని శ్రీ వీరాంజనేయ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా పానుగంటి భాస్కర్, ఉపాధ్యక్షులుగా కోట ధర్గయ్య, కార్యదర్శిగా మైధం వృకోదర్



ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పానుగంటి భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలు చేయడం వల్ల ఆటో డ్రైవర్ల మంతా కుటుంబాలను పోషించలేక వీధిలో పడ్డామన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు పరచాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానిది అసమర్థ పాలన

-వర్షాభావంతో వ్యవసాయం ఆగమాగం.. ఘనపూర్ నుండి నీరు విడుదల “షో పుటప్” మాత్రమే

-కాలువల ద్వారా వెంటనే చెరువులను నింపి రైతాంగాన్ని ఆదుకోవాలి

-నియోజకవర్గంలో కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిధులను విడుదల చేయాలి

-ఉస్మానియా విద్యార్థి జేఏసీ నేత ఇప్ప పృథ్వి రెడ్డి

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

జిల్లాలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రిజర్వాయర్ల ద్వారా చెరువులు, కుంటలు నింపకపోవడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఉస్మానియా విద్యార్థి జేఏసీ నేత ఇప్ప పృథ్వి రెడ్డి ఆరోపించారు. సోమవారం దేవరుప్పుల



మండలం సింగరాజు పల్లి లో ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వలన రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోయి బావులు, బోర్లు ఎండిపోయాయని వ్యవసాయ శాఖ కనీసం ప్రత్యామ్నాయ ప్రణాళిక

## కోదాడ నూతన ట్రాఫిక్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన అంజిరెడ్డి

కోదాడ : ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)

కోదాడ పట్టణ నూతన ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి. గతంలో ఇక్కడ నిధులు నిర్వహించిన ఎస్సై మల్లేష్ సూర్యాపేట విఆర్ కు బదిలీ కాగా



ఆయన స్థానంలో ఎస్సై అంజిరెడ్డి బాధ్యతలు చేపట్టారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 04, తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం కవేలిగూడా గ్రామ చౌరస్తా నుండి వెంకటాపూర్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు సోమవారం నాడు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి శంకుస్థాపనలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు ప్రజల మధ్యకు తీసుకువచ్చి ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా తన వంతు సహాయ సహకారాలు నియోజకవర్గ ప్రజలకు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రభు సాగర్,మాజీ సర్పంచ్లు యాదగిరి రెడ్డి,రమేష్ యాదవ్,చిలకమర్రి మహేందర్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ సందనవెల్లి శ్రీనివాస్,బోద్దం శ్రీశైలం యాదవ్,నీరటి శేఖర్ అశోక్,కవేలిగూడ గ్రామ ప్రజలు రఫీక్, చిన్న సత్తయ్య , బాబురావు బురాన్ రమేష్ శ్రీశైలం యాదవ్,జంగయ్య,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఔషధ మొక్కల దినోత్సవం( జడిబుడి) దివస్

-ఆచార్య బాలకృష్ణ జన్మదినం సందర్భంగా-



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 4.



రుద్రూర్ మండల కేంద్రంలో యోగ భవన్ యందు ఆచార్య బాలకృష్ణ జన్మదిన పురస్కరించుకొని ఉదయం యజ్ఞం నిర్వహించారు. యోగ, ధ్యాన కేంద్రంలో సోమవారం నాడు ఔషధ మొక్కల దినోత్సవం (జడిబుడి దివస్)ను ఘనంగా నిర్వహించారు. యోగ సభ్యులు యోగ భవన్ ఆవరణలో ఔషధ మొక్కలను నాటారు. వారు మాట్లాడుతూ ప్రతినిత్యం యోగా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు యోగ ధాన్యం వలన శరీరాన్ని దృఢంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ సమితి తెలంగాణ రాష్ట్ర మీడియా విభాగం ఇంచార్జ్ విశ్వనాథ్ మహాజన్, యోగ ఇన్స్పెక్టర్ డి. సతీష్ గౌడ్ సభ్యులు బెజగం వెంకటేష్, ప్రదీప్, శ్రీనివాస్, రామరాజు, శివప్రసాద్, బాలరాజ్, సాయిలు, జగన్ గౌడ్, పోశెట్టి, నర్సింలు పాల్గొన్నారు.

## వికలాంగుల సింహ గర్జన సభను విజయవంతం చేయండి

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

ఈ నెల 13న ఎల్బీ స్టేడియంలో నిర్వహించే వికలాంగుల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి పిలుపునిచ్చారు. సోమవారం



మండలంలోని ధరావత్ తండా లో పెన్షన్ దార్ల చైతన్య సమావేశం భూక్య యాకూబ్ అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత వచ్చేది మా ప్రభుత్వమే డిసెంబర్ లోనే పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చి 20 నెలలు గడుస్తున్నా రేవంత్ రెడ్డి గారి సర్కార్ పెన్షన్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి వికలాంగులు, చాతగానోళ్లు, వయసు మీద బడ్డ ముసలోళ్ళు, కాళ్లు లేనోళ్ళు, చేతులు లేనోళ్ళు, కండ్లు లేనోళ్ళు, ఏమి చేయలేనోళ్లు, పేదోళ్లు కాబట్టే మా బాధలు మీకు పట్టవా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే వికలాంగులకు 6000 చేయూత పింఛన్దారులకు 4000 రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే వచ్చే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

సి పి హెచ్ పి ఎస్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షురాలుగా ఎండి గోరిబా, ఉపాధ్యక్షులుగా బూడిద శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా భూక్య దస్రు, కోశాధికారిగా బూడిద యాదమ్మ, సహాయ కార్యదర్శి ధరావత్ నిమా యాకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు గా ఆకుల యాదమ్మ భూక్యా స్వరూప, గూగులోల్ చావలి నియమితులయ్యారు.

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు.

-జూరాల ప్రాజెక్టులో ఆరు గేట్లు ఎత్తివేత-

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 5

అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు ఒక లక్ష క్యూసెక్కుల ఇన్ ఫ్లోల్ కొనసాగుతున్నట్లు ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు అందులో భాగంగానే ఆరు గేట్లు పైకెత్తి 90 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని దిగువకు తొమ్మిది టీఎంసీలుగా 7 టిఎంసిల నీరు నిల్వ ఉంది ఎగువ దిగువ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తులు కొనసాగుతున్నట్లు వారు స్పష్టం చేశారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన పాలమాకుల జంగయ్య



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఆగస్టు 04,తెలంగాణ పత్రిక.

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన పాలమాకుల జంగయ్యను ఆదివారం నాడు శంషాబాద్ లోని వారి స్వగృహంలో కలిశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి పాల్గొని పాలమాకుల జంగయ్యను ఘనంగా శాలువాతో సత్కరించి పూల బొక్కే అందించి శుభాకాంక్షలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్ర గిరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పేదలకు న్యాయం జరగాలని నిరుపేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు, పింఛన్లు,కాలనీలలో బస్తీలలో మౌలిక వసతులు మెరుగుపరిచే విధంగా అనేక ఉద్యమాలు చేసినటువంటి నాయకుడు జంగన్న అని కొనియాడారు.ఇకముందు కూడా ప్రజా సమస్యలపై నిరంతరం సిపిఐ పార్టీ తరపున జిల్లా సమితి పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలలో పాల్గొంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ యాదగిరి, కన్య గారి నరసింహారెడ్డి, ఎంఏ రియాజ్,మున్సిపల్ రంగం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రామావత్ సక్రునాయక్, ఏఐటియుసి శంషాబాద్ మండల కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.ద

# ముర్రు పాలే పుట్టిన బిడ్డకు ఆరోగ్యకరం



దోర్నకల్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)

మరిపెడ మండలంలోని ఎలమంచిలి తండా గ్రామపంచాయతీలో సోమవారం అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడి టీచర్ భద్రమ్మ సరిత మాట్లాడుతూ ఆగస్టు ఒకటి నుండి ఏడవ తారీఖు వరకు ప్రతి సంవత్సరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఎలమంచిలి తండా గ్రామపంచాయతీ అంగన్వాడి సెంటర్ 01 అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టాలనీ అలాగే తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలకు సంబంధించిన విశిష్ట పోషక విలువలను తెలియజేశారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి ఎలమంచిలి తండా 1,2 టీచర్స్ బానోతు భద్రమ్మ ,సరిత, అంగన్వాడి హెల్పర్ బానోత్ నాగమణి, తల్లులు అనూష, సుమతి, మలి , నెజ్జి, లాలమ్మ, దశరథ్, కిరు తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ జిల్లా 5 వ మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం

-సదాశివపేటకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు రాక

సదాశివపేట,ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక )



సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సీఐటీయూ జిల్లా ఐదవ మహాసభలు సదాశివపేట పట్టణంలో సెప్టెంబర్ 20 21 తేదీల్లో జరుగుతున్నాయని ఈ మహాసభల జయప్రదం కోసం రేపు సదాశివపేట పట్టణం బంగారు మైసమ్మ గుడి ఫంక్షన్ హాల్ లో ఆహ్వాన సంఘ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు హాజరవుతున్నారని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ప్రాంతంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం సిఐటియు అని అన్నారు పరిశ్రమలలో యూనియన్లు పెట్టి కార్మికుల సౌకర్యాల కోసం మెరుగైన వేతన ఒప్పందాలు సాధిస్తూ జిల్లాలోనే కార్మిక పక్షపాతిగా సీఐటీయూ సంఘం పనిచేస్తుంది అన్నారు. ఈ సంఘం జిల్లా మహాసభలు సదాశివపేటలో నిర్వహించాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా కమిటీ నిర్ణయం చేయడం జరిగింది అన్నారు మహాసభల జయప్రదం కోసం రేపు ఆహ్వాన సంఘ సమావేశం ఉంటుందని ఈ సమావేశంలో అన్ని రంగాల కార్మికులు పరిశ్రమ కార్మికులు శ్రమజీవులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు రేపు జరిగే సమావేశానికి ముఖ్యఅతులుగా సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు గారు హాజరవుతున్నారని అన్నారు.

# చలో ఢిల్లీకి తరలిన కాంగ్రెస్ నాయకులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కొరకు ఈ నెల 5,6,7 తేదీలలో ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర నిర్వహిస్తున్న చలో ఢిల్లీ నిరసన, ధర్నా కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు మేర్గు నాగభూషణం, యెల్లె బాలకృష్ణ, ఒరగంటి నర్సింలు, దేశెట్టి రాజశేఖర్ ప్రత్యేక రైలులో చెర్లపల్లి నుండి తరలివెళ్లారు.

# శిగాచి పరిశ్రమ లో మరణించిన కార్మికులకు అండగా ఉంటాం సిఐటియు

-సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా.

సంగారెడ్డి ఆగస్టు 04(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి టీ .మాణిక్యం..



శిగాచి పరిశ్రమ ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సోమవారం నిరాహార దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి విధానాలు కార్మికులకు శాపంగా మారాయని ,అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా కార్మికులపై లేనిపోని చట్టాలు తెచ్చి కార్మికులను రెచ్చగొట్టే విధంగా కార్మికులు బ్రతికే విధంగా లేవని ఆయన తెలిపారు. శిగాచి పరిశ్రమలో ఎన్ని రోజులైనా సంఘటన జరిగినా పట్టించుకునే నాధుడు లేడని ఎన్ని ధర్నాలు చేసిన గాని , మరణించే కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడంలో జాపం చేస్తుందని ముందుగాల వచ్చి పరిశ్రమ వద్ద కోటి రూపాయలు అనౌన్స్ చేసి తప్పించుకునే పరిస్థితిలో ఉన్నారని మల్లేశం డిమాండ్ చేశారు. ఏమాత్రం కార్మికులకు నష్టం జరిగినా సిఐటియు అండగా ఉండి నిరంతరం పోరాటం చేస్తుందని లేనియెడల రాష్ట్ర ప్రభుత్వం మెడల్వంచి ఇప్పించే బాధ్యత తీసుకుంటుందని ఆయన తెలిపారు. కార్మికులకు అండగా నిలిచినటువంటి రాష్ట్ర ప్రభుత్వాలు మాయమైతున్నాయని అలాంటప్పుడు ఎర్రజెండా ముందుండి బ్రతుకుతెరువు కోసం పోరాటాలు చేయడం అలవాటు ఉంది కాబట్టి మేము ఎప్పుడైనా పోరాటాల తోటి ముందుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజయ్య, జయరాజ్, సాయిలు మరియు సిఐటియు సిగాజీ పరిశ్రమ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

# చెర్లపాలెంలో అంజనేయ స్వామి ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవం

-ముఖ్యఅతిథి పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి







పాలకుర్తి,తొర్రూరు(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో శ్రీ అబయజనేయ స్వామి ఆలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం నాడు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ ప్రాంగణం మంత్రముగ్ధమైంది. ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలతో సమస్త గ్రామం ఆధ్యాత్మిక వాతావరణంలో నిమగ్నమైంది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రాజరామ్మోహన్ రెడ్డి గారి దంపతులు, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి దంపతులు, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయం చెర్లపాలెం గ్రామానికి ఆధ్యాత్మిక ప్రాతినిధ్యం వహిస్తోంది. గ్రామస్తుల ఏకతాటిపై ప్రయత్నంతో పునఃప్రతిష్ఠ ఘనంగా నిర్వహించడం అభినందనీయం. భగవంతుని ఆశీస్సులతో గ్రామానికి శాంతి, అభివృద్ధి కలగాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయం మా స్వగ్రామంలో ఉండటం గర్వకారణం. భక్తుల నిబద్ధత, సమిష్టి కృషికి ఇది నిదర్శనం. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ సమైక్యతకు మార్గదర్శకాలు" అని అభిప్రాయపడ్డారు.జెన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ అంజనేయ స్వామి భక్తులకి ఈ ఆలయం ఆధ్యాత్మిక శక్తిని అందించే క్షేత్రంగా నిలుస్తోంది. సాంప్రదాయ విలువలు, ధార్మిక చైతన్యానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయి అన్నారు.కార్యక్రమం అనంతరం అన్నదానాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాట కరపత్రాన్ని విడుదల చేసిన డి టి ఎఫ్ మండల కమిటీ

-డి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ చందా ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, సోమవారం రోజున జడ్.పి.హెచ్.ఎస్. బాయ్స్ పాఠశాల గూడూరు నందు, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ, గూడూరు డి టి ఎఫ్. మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ చందా ఆధ్వర్యంలో, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై, దశల వారి పోరాట కార్యక్రమం ""కరపత్రాన్ని"" విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యు టి ఎఫ్. జిల్లా కార్యదర్శి దనసరి రమేష్ మాట్లాడుతూ.. ఏకీకృత సర్వీసును రూపొందించి డిప్యూటీ, డిఇఓ, ఎంఈఓ వంటి పోస్టులను శాశ్వత పద్ధతిలో నియమకాలు చేపట్టాలని అన్నారు. డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి శ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఆగస్టు 5న, హైదరాబాదులో ఆగస్టు 23న రాష్ట్రస్థాయి మహా ధర్నాలో, ఉపాధ్యాయులందరూ పాల్గొనాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన డియేలు, పిఆర్సి, జూనియర్ లెక్చరర్స్ ప్రమోషన్లలో స్కూల్ అసిస్టెంట్లకు 40% వాటాను పునరుద్ధరించాలని అన్నారు. టి పి టి ఎఫ్ గూడూరు మండల అధ్యక్షుడు ఆదినారాయణ, ఏటి ఏ గూడూరు మండల అధ్యక్షుడు ఎం. వెంకన్న, ఏటీఎఫ్ గూడూరు మండల అధ్యక్షుడు టి. వెంకటేశ్వర రావు, టి డబ్ల్యూ టి యు గూడూరు మండలం అధ్యక్షుడు పి. శ్రీనివాస్, వివిధ సంఘాల సీనియర్ సభ్యులు పి. హరి శంకర్, రమణ, సదాశివ, సురేందర్, ప్రమీల, సంధ్యారాణి, యాకలక్ష్మి పాల్గొన్నారు.

# కమ్యూనిజాన్ని తుడిచిపెట్టడం ఎవరి తరం కాదు

-కమ్యూనిజం ప్రజల కష్టాలలొ నుండి పుట్టింది.
-కమ్యూనిజాన్ని చంపడం బిజెపి, ఆర్ఎస్ఎస్ కు అసాధ్యం
-సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ లొ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య .

రాజేంద్రనగర్ ప్రతినిధి,ఆగస్టు 04,తెలంగాణ పత్రిక.



భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఆగస్టు 20 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ లో జరుగనున్నాయి.ఆ మహాసభల గోడపత్రికలను సోమవారం నాడు శంషాబాద్ పట్టణంలో విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల విజయవంతానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని తెలిపారు. సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభల లో ప్రజా సమస్యలు రాజకీయ సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలపై సమగ్రంగా విధి విధానాలను రూపొందించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులను మొత్తం తుదముట్టించడానికి కుట్ర చేస్తుందని 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేని భారతదేశాన్ని చూస్తారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటనలు చేయడం బాధాకరమని ఆయన విమర్శించారు. కమ్యూనిజాన్ని తుడిచిపెట్టడం ఎవరి తరం కాదని అది ఒక సైద్ధాంతిక సిద్ధాంతమని కమ్యూనిజం ప్రజల కష్టాల్లో నుండి పుట్టిందని దాన్ని చంపడం అమీషా లేదా బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లకు అసాధ్యమని తెలిపారు. రాష్ట్ర మహాసభలకు రంగారెడ్డి జిల్లా నుండి పార్టీ శ్రేణులు కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం విడుదల చేసిన పోస్టర్ విడుదల కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు,రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు,కే రామస్వామి, ఓరుగంటి యాదయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం, బుద్ధుల జంగయ్య, పల్నాటి యాదయ్య,బాధరాజు, నరసింహ, కన్య గారి నరసింహారెడ్డి,ఆర్ యాదగిరి, వడ్ల సత్యనారాయణ,ఎం ఏ రియాజ్,జిల్లా సమితి సభ్యులు నర్ర గిరి,సక్రు నాయక్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల అండదండలతో అక్రమ వెంచర్లు

-పలుమార్లు కథనాలు వచ్చిన పట్టించుకోని వైనం
-ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి...?

పాలకుర్తి,తొర్రూరు,(తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య





అధికారుల అండదండలతో అక్రమ వెంచర్లు వేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.దీనిపై పత్రికలో కథనాలు నో డీసులు జారీ చేశామని చెప్పి చేతులు దులుపుకున్నారు.మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం లోని గోపాలగిరి గ్రామ శివారులో బాల మైసమ్మ దేవాలయం వెనుక భాగంలో, సర్వే నెంబర్ 44/B/1/1/1/1/2, లో సుమారు రెండు ఎకరాల పైచిలుకు,నాన్ లేఔట్ వెంచర్ నిబంధనల్ని తుంగలో తొక్కుతూ భారీ స్థాయిలో వెంచర్ పనులు చేపడుతున్నారు. అనుమతులు లేని వెంచర్ లో పనులు నిర్వహిస్తున్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఈ అక్రమ వెంచర్ పై పలుమార్లు కథనాలు రాసిన అధికారులు మాత్రం నోటీసులు జారీ చేశాం,హద్దు రాళ్లు తీసేస్తామని మాటలు చెపుతు దాటవేస్తున్నారు.పట్టణంలో సొంతిల్లు కట్టుకోవాలని కళతో స్థలాలు కొనుక్కోవడానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని రియాల్టర్లు అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడి చర్యలు మరిచారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

నోటీసులు జారీ చేశాం...చర్యలు తీసుకుంటాం

గత కొన్ని రోజులుగా పలు సార్లు పత్రికలో ఈ అక్రమాలపై కథనాలు వచ్చినా, తగిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం నిర్వీర్యంగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. దీంతో స్థానికుల ఆరోపణలు అధికారులకు ముడుపులు అందుతున్నాయి కాబట్టి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలుచోట్ల స్థానికులు చర్చించుకుంటున్నారు. అధికారులు చెప్పేది ఒకటి చేసేది ఒకటి అన్న తీరుగా వ్యవహరిస్తున్నారు. అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకుంటామని చెప్పిన అధికారులు గప్ చుప్ గా ఉండడం పట్ల అధికారులపై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.వెంచర్ నిర్వాహకులకు అధికారులు కొమ్ముకాస్తున్నారా...?అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎం.పీ.ఓ జాడేక్కడ..?

వ్యవసాయ భూమినీ అక్రమ వెంచర్ గా మార్చి అమ్మకాలు జరుగుపుతున్న కూడా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఇది అధికారుల మౌనసమ్మతంతోనే జరిగిందనీ స్థానికుల ఆరోపిస్తున్నారు.ఇది ప్రభుత్వ ఆదాయానికి గండికాదా..? అయిన కూడా అధికారులు పట్టించుకోకపోవడానికి కారణం ఏంటి...? అధికారులకు ముడుపులు ముట్టయా..? లేదా పట్టించుకోవడం లేదా..? రాజకీయ నాయకుల ఒత్తిడి ఏం అయిన ఉందా..? అనే విమర్శలు తలెత్తున్నాయి.తొర్రూరు ఎం పీ ఓ నిర్లక్ష్యంతో ప్రతిరోజూ పెరుగుతున్న అక్రమ వెంచర్ల సంఖ్యకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని, లేకపోతే ప్రజల నమ్మకమే దెబ్బతింటుందని పలువురు హితవుపలుకుతున్నారు.దీనిపై ఇప్పటికైనా ఎంపీవో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇళ్ళకు ఆనుకొని ఉన్నా పాత వీధి ఇనుము విద్యుత్ స్తంభాలను, తీగలను తొలగించాలి

**-కాలనీ వాసుల డిమాండ్**

వాంకిడి ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక) :-

మండల కేంద్రము లోని అంబేద్కర్ కాలనీలో బస్టాండ్ నుంచి శివాలయం వరకు నలభై ఏళ్ళ క్రితం విద్యుత్ అధికారులు ఏర్పాటు చేసిన మొత్తం ఐదు వీధి ఇనుము విద్యుత్ స్తంబాలున్నాయి. ఒక స్తంభం పూర్తిగా ఇంటికి ఆనుకొని ఉండడం తో వర్షాకాలం లో ఆ స్తంభానికి,ఇంటి గోడలకు విద్యుత్ సరఫరా అవుతున్నది. దాంతో స్తంభానికి ఆనుకొని ఉన్నా ఇంటి కుటుంబ సభ్యులు గత వారం రోజులుగా బిక్కు బిక్కు మని తమ ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని జీవిస్తున్నారు. దుర్గం ఆకాష్ ఇంటికి ఆనుకొని ఉన్న స్తంభం తో పాటు ఇంటి గోడకు మరియు రేకులకు కూడా పూర్తిగా విద్యుత్ సరఫరా కావడం తో గోడ తో పాటు రేకులు మొత్తం షాక్ కొడు తున్నదని స్తంభాలను తొలగించకుండా అధికారులు చోద్యం చూస్తున్నారని ఎప్పుడు ఎక్కడ షాక్ కు గురి అవుతామో అని కుటుంబ సభ్యులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. షాక్ తో మా కుటుంబ సభ్యుల ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని అని అధికారులను ప్రశ్నిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మే నెల చివరి వారం లో మండల ఏ.ఈ గారు అంబేద్కర్ కాలనీ సందర్శించి, పాత విద్యుత్ స్తంభాలను తీగలను చూసి, వాటి స్థానంలో కొత్త సిమెంట్ విద్యుత్ స్తంభాలతో పాటు తీగలను త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాని రెండు నెలలు గడిచినా అంబేద్కర్ కాలనీలో ఏ ఒక్క విద్యుత్ శాఖ అధికారి కూడా వచ్చి చూసిన పాపాన పోలేదు. స్తంభాల ద్వారా ఇంటి గోడలకు, రేకు లకు షాక్ కొడుతుందని మండల అధికారులకు విన్నవించినా ఎవరు పట్టించుకోవడం లేదు. కుక్క కాటుకు చెప్పుదెబ్బ అని విన్నాం,ఇక్కడ విద్యుత్ షాక్ కు కూడా చెప్పు దెబ్బ అన్నట్టు గానే విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారు. పాత ఇనుము స్తంభాన్ని తొలగించ కుండా ఇంటి గోడలకు మరియు రేకు లకు మధ్య విద్యుత్ సరఫరా కాకుండా ఒక చెప్పును మధ్యలో అడ్డంగా





ఇరికించారు అంటే విద్యుత్ అధికారుల పనితనం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఆకాష్ విద్యుత్ శాఖ అధికారుల పై తీవ్ర స్థాయిలో మండి పడ్డాడు. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి , పాత ఇనుము స్తంభాలను మరియు ఇంటి పైనుంచి పోతున్న పాత విద్యుత్తు తీగలను త్వరిత గతిన తొలగించి సిమెంట్ స్తంభాలను మరియు కొత్త విద్యుత్ తీగలను అమర్చాలని కాలనీ వాసులకు రక్షణ కల్పించాలని, సంబంధిత జిల్లా అధికారులకు ఇంటి యజమాని తో పాటు కాలనీవాసులు వినయము గా కోరుకుంటున్నారు.

# ప్రతి గ్రామంలో సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్







**-సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్**
**-మీ ఆరోగ్యం - మా బాధ్యత**
**-ప్రతి ఇంటికి ఆరోగ్యం**
**-ఆరోగ్యవంతమైన కల్వకుర్తి లక్ష్యంగా సుంకిరెడ్డి కార్యాచరణ**

ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక) :-

నియోజకవర్గంలోని ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు ఉచితంగా అందించాలనే ఉద్దేశంతో గ్రామ,గ్రామాన ఏర్పాటు చేయనున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి .మొబైల్ హెల్త్ క్యాంప్"లను ఉద్దేశించి వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆరోగ్యవంతమైన కల్వకుర్తికై ప్రతి గ్రామానికి సుంకిరెడ్డి - మొబైల్ హెల్త్ క్యాంప్ సేవలు మా ఐక్యత ఫౌండేషన్ యొక్క ముఖ్య లక్ష్యం నియోజకవర్గ వ్యాప్తంగా..విద్య - వైద్యం - ఉపాధి రంగాలలో ప్రతి కుటుంబానికి అండగా ఉండాలనే ధృడ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని, మా సంకల్పం ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ప్రాథమిక వైద్యసేవలు ఉచితంగా అందుబాటులో ఉంచి, ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా చూడాలనే ప్రయత్నం చేస్తున్నానని తెలియజేస్తూ, మేము ఏర్పాటు చేస్తున్న సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ లను ప్రముఖ వన్ మెడి హబ్ అనే సంస్థతో కలిసి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేస్తున్నామని, సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్లినిక్ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు... ప్రతి గ్రామానికి,ప్రతి కుటుంబానికి ఉచిత ప్రాథమిక వైద్యసేవలను అందించడం, పెద్ద పెద్ద వ్యాధులను ముందుగా గుర్తించి,వాటిని అడ్డుకోకునే,సూచనలు సలహాలు, ప్రతి మారుమూల గ్రామంలో కూడా ఆరోగ్యం పై అవగాహన కల్పించి,వారిని చైతన్య పరచడం, సుంకిరెడ్డి మొబైల్ హెల్త్ క్యాంప్ ద్వారా ముఖ్యంగా... ఆధునాతన టెక్నాలజీ తో రూపొందించిన వన్ మెడి హబ్ మొబైల్ యూనిట్ ద్వారా ఒక గంటలో 150 పైగా పరీక్షలు నిర్వహించే సామర్థ్యంతో డిజైన్ చేయడం జరిగిందని, ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు చాలా ఖర్చుతో కూడుకున్న ప్రక్రియ అని,ఖర్చుకి వెనకడుగు వేస్తూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్న మారుమూల గ్రామ ప్రజలకు దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమంతో ముందుకు వెళుతున్నామని,ముఖ్యంగా లివర్ కి సంబంధించి బిలిరుబిన్,కిడ్నీలకు సంబంధించి క్రియాటిన్,గుండెకు సంబంధించి కొలెస్ట్రాల్ మరియు కాల్షియం, యూరియా,షుగర్ మొదలగు టెస్ట్ లను ఉచితంగా మారుమూల గ్రామాల ప్రజలకు అందించి,వారికి అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యం అని తెలియజేశారు. మా మొదటి క్యాంప్ ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో ఈనెల 6వ తారీఖు బుధవారం రోజున ప్రారంభించబోతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వన్ మెడి హబ్ ఫౌండర్ సంతోష్ కుమార్ , వెల్దండ సీనియర్ నాయకులు,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు స్కాలర్షిప్లు పంపిణీ చేసిన యుఫ్ టీవీ సీఈవో ఉదయ నందన్ రెడ్డి

వీణవంక ప్రతినిధి,ఆగస్టు 4( తెలంగాణ పత్రిక)



చదువు ద్వారానే సమాజంలో మంచి మార్పు వస్తుందని,వీణవంక గ్రామంలో నిరుపేద విద్యార్థులకు చదువు ఆర్థిక భారం కావద్దని, వీణవంక గ్రామంలో 100 శాతం అక్షరాస్యత సాధించాలని, విద్య ద్వారా పొందిన విజ్ఞానం ప్రపంచ స్థాయికి వెళ్తారని నమ్మిన వ్యక్తి మన పాడి ఉదయ నందన్ రెడ్డి అలాంటి వ్యక్తి తాను పుట్టిన వీణవంక గ్రామంలో నిరుపేద కుటుంబంలో తల్లి,తండ్రి చనిపోయి ఆర్థికభారంతో బాధపడుతున్న కుటుంబంలోని నిరుపేద విద్యార్థుల కుటుంబాలకి మంచి నాణ్యమైన విద్యా అందించాలని మంచి ఉద్దేశంతో 220 మంది అనాథ,నిరుపేద విద్యార్థులకు యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి నెలకి 1000 చొప్పున ఆర్థిక సాయం అందించే దానిలో భాగంగా రెండు నెలల స్కాలర్షిప్లను తన సిబ్బంది ద్వారా మొత్తం 2000 చొప్పున 220 మంది విద్యార్థులకు 4,40,000/- రూపాయల స్కాలర్షిప్ లను విద్యార్థులకు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థుల యొక్క ఉన్నత భవిష్యత్తు కోసం మంచి నాణ్యమైన విద్యను వారి ట్యూషన్ ఫీజు, బుక్స్, పెన్స్ ఇతర స్టడీ మెటీరియల్ కోసం వీణవంక గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామాలలోని విద్యార్థులకి అందించాలని గొప్ప లక్ష్యంతో ప్రతినెల విద్యార్థులకు స్కాలర్షిప్ లను అందిస్తున్నారు. ఈ స్కాలర్షిప్స్ ను విద్యార్థులు వారి యొక్క చదువుల కోసం వినియోగించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్షిప్ పంపిణీలో వీణవంక మండల్ బ్రైట్ లైఫ్ కో-ఆర్డినేటర్ తాళ్లపెల్లి కుమారస్వామి పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి పదవీ విరమణ పొందడం సహజం

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి**

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):



ప్రతి ఉద్యోగి పదవి విరమణ పొందడం అనేది సహజమని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. సోమవారం మండలం లోని మాదాపురం శివారు దుబ్బా తండాకు చెందిన లకావత్ యాదగిరి డ్రైవర్ గా ఉద్యోగం చేస్తూ కాకతీయ యూనివర్సిటీ ఎన్జీవో అసోసియేషన్ ప్రతినిధిగా, కేయూ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడి గా పనిచేసి మూడు రోజుల క్రితం పదవి విరమణ పొందారు. ఈ నేపథ్యంలో కేయూ అతిథి గృహంలో పదవి విరమణ పొందిన లకావత్ యాదగిరిని మాజీ మంత్రి దయాకర్ రావు శాలువాతో సత్కరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదగిరి ఉద్యోగ వృత్తిలో తన బాధ్యతలు చక్కగా నిర్వహించారని, ఆయన సేవలు చిరస్మరణీయంగా మిగిలిపోతాయన్నారు. ఉద్యోగం చేసుకుంటూ తోటి ఉద్యోగస్తుల కోసం సంఘ ప్రతినిధిగా ఎదుగుతూ వారి సమస్యల పట్ల ప్రభుత్వానికి వారధిగా ఉంటూ పని చేశారన్నారు. ప్రభుత్వం ద్వారా ఎదురవుతున్న సమస్యల పట్ల ఆయన పరిష్కారానికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామ్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మాజీ సర్పంచ్ రాజన్న, యువజన నాయకుడు వంగ అర్జున్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, యూత్, సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ధర్నాకు తరలిరావాలి ఆమనగల్లు మార్కెట్ చైర్మన్ గీత నర్సింహా



ఆమనగల్లు ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

బీసీ రిజర్వేషన్ అమలుకై ఢిల్లీలో రేపు నిర్వహించే మహా ధర్నాకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీసీలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆమనగల్లు మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా కోరారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్, ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, వెల్దండ మండలాల నుంచి బీసీలు ఢిల్లీలో నిర్వహించే ధర్నాకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని యాట గీత నర్సింహా కోరారు.

## బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగిస్తే ఆరోగ్యం

**-ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి**

దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):



తల్లి గర్భంలో నుంచి బిడ్డ బయట పడగానే ముర్రుపాలు పట్టిస్తే ఆ బిడ్డ ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటాడని ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని నీర్మాల, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లె, ధర్మగడ్డ తండా, సింగరాజు పల్లి లోని అంగన్వాడి కేంద్రాలలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో వేరువేరుగా జరిగిన సమావేశాల్లో సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ తల్లి పాలల్లో అనేక రకమైన పోషకాలు ఉంటాయని, బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టిస్తే ఆ బిడ్డ ఆరోగ్యంవంతంగా ఉంటాడన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆహారం భుజించాలన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారం గర్భిణీలు భుజిస్తే తల్లి గర్భంలో బిడ్డ ఎదుగుదల బాగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## సమయం పాటించని అధికారులు



ఏన్కూర్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 04

ఏన్కూర్ మండలం తహసిల్దార్ కార్యాలయం నందు వారి ఇష్టం వచ్చిన సమయంలో వచ్చి గ్రీవెన్స్ డేలో కూర్చుంటున్నారు. మేము వచ్చాము అని అటెండెన్స్ లో సంతకం చేస్తున్నారే తప్ప.. జిల్లా కలెక్టర్ సార్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం గ్రీవెన్స్ డేకు సమయపాలన ప్రకారం వచ్చి ప్రజల దగ్గర నుండి అర్జీలు తీసుకోవడానికి వారికి కష్టతరంగా మారింది. 18 శాఖల్లో నాలుగు ఐదు శాఖల అధికారులు సమయానికి వచ్చి బాధ్యతగా వ్యవహరిస్తున్నారు. కొన్ని శాఖల అధికారులు ఏదో మొక్కు బడికి వచ్చామా పోయామా అన్న చందంగా తమ ఇష్టం వచ్చిన సమయానికి వచ్చి గ్రీవెన్స్ డే లో కూర్చుంటున్నారు. ఇలాంటి వారి పట్ల జిల్లా కలెక్టర్ ఏ విధంగా చర్యలు తీసుకుంటారు వేచి చూడవలసిన అవసరం ఉంది. గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్న తహశీల్దార్ ఉదయాన్నే వచ్చి సీట్లో కూర్చుంటే, కొంతమంది అధికారులు అప్ అండ్ డౌన్ చేస్తూ సమయపాలన పాటించకపోవడం గ్రీవెన్స్ డే పట్ల వారికున్న బాధ్యత అర్థం అవుతుంది.

## హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్యంతో విద్యార్థినీలకు ఫుట్ పాయిజన్

కల్లూరు ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)



కల్లూరు ఎస్టీ గిరిజన హాస్టల్ విద్యార్థులకు ఉదయం అల్పాహారం కిచిడి తిన్న తర్వాత పదుల సంఖ్యలో విద్యార్థినీలకు ఫుడ్ పాయిజన్ ఆయాసం తీవ్ర అస్తవ్యస్తతతో ప్రాణాపాయ స్థితిలో 8 సంవత్సరాల నుంచి దాదాపుగా 16 సంవత్సరాల విద్యార్థినిలు అల్లడి తలడయ్యారు విద్యార్థుల ఫుడ్ పాయిజన్ పై చరవాణి లో ఆరా తీసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని కల్లూరు ప్రభుత్వ వైద్యులు డాక్టర్ నవ్య కాంత్ కు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర చికిత్స జరుగుతున్నందున స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థునీలా ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పరామర్శించారు.

## ప్రజావాణిలో కలెక్టర్కు నిరుపేదల ఫిర్యాదులు

**-గృహలక్ష్మి డబ్బులు రాలేదు**
**-ఇందిరమ్మ ఇల్లు రాలేదు**





సర్వంపేట ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

గత ప్రభుత్వములో కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ అధికారులు ఇంటి ఇంటికి తిరిగి గృహలక్ష్మి లబ్దిదారులకు ఇచ్చిన ప్రొసిడింగ్ (గృహ అనుమతి పత్రం )వారి అందరికి డబ్బులు విడుదల చెయ్యాల అని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కి వినతి పత్రం ఇచ్చి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన తిమ్మంపేట మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్. తిమ్మంపేట గ్రామములో 23మంది గృహలక్ష్మి లబ్దిదారులకు సంబంధించి డబ్బులు కలెక్టర్ నిధులల్లో గత ప్రభుత్వం డబ్బులు జమ చేయడం జరిగింది. అట్టి నిధులను లబ్దిదారులకు అందివ్వాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కానీ ఇప్పటివరకు దాని ఊసే లేదు లబ్ది దారులు ఉన్న ఇండ్లను కూల్చివేసి అన్ని కూడా నిర్మాణ దశలో ఉండి మధ్యలోనే ఆపి వేయడం జరిగింది వర్షాల వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు అని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమములో గ్రామములోని లబ్ది దారులు మ్యాక సూరక్క, దండు మల్లికాంబ, బండి సంధ్య, దండు కలమ్మ, మ్యాక ఇంద్రమ్మ తదితరులు పాలుగోన్నారు.

## హలో బీసీ..చలో ఢిల్లీ.. ధర్నాకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 4( తెలంగాణ పత్రిక).



హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో ఢిల్లీ కి హుజురాబాద్ నియోజకవర్గం నుండి తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు ఈ నెల 5,6,7 లలో బీసీ రిజర్వేషన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా ధర్నా లో పాల్గొననున్నారు. తెలంగాణరాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కోసం అసెంబ్లీ తీర్మానం చేసి, గవర్నర్ కు పంపిన దాని రాష్ట్రపతి ఆమోదించి తక్షణమే రిజర్వేషన్లు ఇవ్వాలని తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, హుజురాబాద్ అధ్యక్షులు కొల్లూరికిరణ్, దేవస్థానం చెర్మన్ ఇంగిలే రామారావు, మాజీ అధ్యక్షులు నేరెళ్ల మహేందర్ గౌడ్, బ్లాక్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, ఎండీ ఆఫ్సర్, పూదరి శివకుమార్, తడిక శ్రీకాంత్, ఆవుల సంపత్ తదితరులు తరలి వెళ్లారు.

రెడ్డిపల్లి చెరువుకు గండి..వృథాగా పోతున్న సాగునీరు

# ప్రమాదం అంచున మత్తడి.



వీణవంక ప్రతినిధి, ఆగస్ట్ 4( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ చెరువు గండి పడటంతో చెరువులో నీరు వృధాగా వెళుతుంది. ఇటీవల కురిసిన వర్షాలకు వరద నీరుతో చెరువులో కొంత జలకల కనిపించినప్పటికీ, మత్తడి ముందు భాగంలో భారీ బుంగపడి చెరువులో నీరు వృధాగా బయటకి వెళుతుంది. అసలే వర్షాలు లేక, చెరువులో నీరు లేక అన్నదాత ఇప్పుడిప్పుడే పొలం పనులలో నిమగ్నం కాగా, మొదలు మొదలే చెరువు గండి పడడం గందరగోళ పరిస్థితులు దాపరించాయని, అన్నదాతలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా నీటిపారుదల, రెవెన్యూ అధికారులు మేల్కొని, చెరువుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తు చేపట్టి, సాగునీటిని నిలువచేసి, రైతులను ఆదుకోవాలని అన్నారు.

## భూ భారతి లోని దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్



దేవరుప్పుల, ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

భూ భారతి ద్వారా వచ్చిన దరఖాస్తుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా వర్గ సభ్యులు సింగారపు రమేష్ కోరారు. సోమవారం మండల సిపిఎం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ ఆడేపు అండాలు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 32 గ్రామాల ప్రజల ద్వారా భూభారతిలో పలు రకాల సమస్యలతో 2300 దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిష్కార పురోగతిని పెంచాలన్నారు. భూ సమస్యలతో సతమతం అవుతున్న కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా వీలైనంత త్వరలో పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి, పార్టీ మండల నాయకులు రెడ్డిరాజుల నారాయణ, సిహెచ్ మైసయ్య ,గొడిశాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అన్నప్రాస వారోత్సవాలు



గొల్లపల్లి ఆగస్టు 04తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలం లోని గొల్లపల్లి సెక్టార్ ఇబ్రహీంనగర్ రంగధామునీపల్లి దట్నూరు రాపల్లి అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా పిల్లలకి అన్నప్రాస నిర్వహించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు మంచి పౌష్టికి ఆహారం తీసుకోవాలని మరియు బిడ్డకు పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించాలని,ఆరు నెలలు వచ్చే వరకే తల్లిపాలు మాత్రమే తాగించాలని తెలియజేశారు తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని వ్యాధి నిరోధక శక్తిని కలిగిస్తాయి తొందరగా జీర్ణం అవుతాయి అనేక పోషకాలు ఉంటాయి కాబట్టి పిల్లలకు రెండు సంవత్సరాల వచ్చేవరకు అనుబంధ పౌష్టికాహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జానకి, జ్యోతి,ఏఎన్ఎం చిలకమ్మా, బుజ్జమ్మ సుమలత, సెక్రెటరీ స్రవంతి అంగన్వాడి టీచర్లు తాండ్ర రమదేవి, జలజ,రాజేశ్వరి, మంజుల ఆశా వర్కర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

కోటిలింగాల కోటేశ్వరస్వామి దేవాలయానికి

## నీటి మోటార్ బహుకరణ



వెల్గటూర్ ఆగస్టు 04(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండలం కోటిలింగాలలోని శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో నీటి మోటార్ అవసరం ఉన్నందున సమస్య గురించి తెలియగానే వెంటనే స్పందించిన కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకుడు వేల్పుల బాబు 10000 రూపాయల విలువగల కరెంట్ మోటార్ ని ఇవ్వటం జరిగింది.అనంతరం,ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్ శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గుమ్ముల వెంకటేష్,గుంత సంతోష్, ధర్మాజీ గంగారం,బండారి నరేష్, నోముల వెంకటరెడ్డి,వడకపురం తిరుపతి,అర్చకులు శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

-కొమ్మల,విశ్వనాథపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





పరకాల నియోజకవర్గం ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

గీసుగొండ మండలం కొమ్మల,విశ్వనాథపురం, మరియాపురం,శాయంపేట గ్రామాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల తీరును అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు చేపట్టేలా అన్ని విధాలుగా అధికారులు సహకరించాలన్నారు.ఇంటి నిర్మాణం, పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు.అత్యధిక ధరలకు ఇసుక సరఫరా చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు.ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భీమ గాని సౌజన్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్. నియోజకవర్గ అధికారి ప్రతినిధి చాడ కొమరారెడ్డి. జిల్లా నాయకులు సాయిలి ప్రభాకర్, కొమ్మల ఆలయ మాజీ చైర్మన్ విరాటి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించిన

-బిజెపి పార్టీ నాయకులు

-భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుల పిలుపుమేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి పథకాలు వివరించడం జరిగింది..

-ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా

-జాతీయ కౌన్సిల్ మెంబర్,మాజీ రాజ్య సభ సభ్యులు గరికపాటి మోహన్ రావు.

-మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్.

-జిల్లా అధ్యక్షుడు గంటా రవి కుమార్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరయ్యారు..





నల్లబెల్లి ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

భారత రాజ్యంగా నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి,స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి,ఇంటింటికి తిరిగి బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను వివరిస్తూ కరపత్రాలు ,డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి సంక్షేమ పథకాలను వివరించారు..సోమవారం రోజు గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే ,అందులో భాగంగా కరోనా నుంచి ఉచిత బియ్యం నిరంతరంగా పంపిణీ చేస్తున్నది..రైతు వేదికలు ,పల్లె ప్రకృతివనం,వైకుంఠదామలు, టాయిలెట్స్, ఎరువుసబ్సిడీ, పీఎం విశ్వకర్మ,ముద్రలోన్స్, సిసి రోడ్లు ,వీధిలైట్లు ,అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని వివరించారు.. అదేవిధంగా ఈరోజు దేశ రక్షణలో కూడా మన దేశం చాలా సురక్షితంగా ఉన్నది మొన్న జరిగిన పహల్గాం దాడిలో కూడా చర్యకు ప్రతి చర్య పాకిస్తాన్ వారి ప్రాంతాలలో నడిబొడ్డున బాంబులు పేల్చి వాళ్ళ స్థావరాలను మట్టి పెట్టిన ఘనత మన ప్రియతమ నేత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జీ కే దక్కుతుందని తెలిపారు ..అదే విధంగా ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా ఈరోజు నాలుగో స్థానానికి ఆర్థికంగా చాలా స్ట్రాంగ్ గా రోజు రోజుకి అభివృద్ధి చెందుతున్నది అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం పదేళ్లు పాలించి ఏదో మాయ మాటలు చెప్పి తన పది సంవత్సరాల కాలాన్ని పూర్తి చేసుకున్నది తప్ప రాష్ట్ర ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందించలేదు .. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు అని 160 అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం ఏ ఒక్కటి కూడా ప్రజలకు నెరవేర్చలేదు ..కాబట్టి ఇప్పుడు కేవలం బీజేపీ పార్టీ మాత్రమే దేశం, రాష్ట్ర స్థానిక గ్రామాలలో ప్రతి ఆర్థిక సంక్షేమ పథకం కేంద్ర ప్రభుత్వానిదే కాబట్టి రాష్ట్ర ప్రజలందరూ కూడా రేపు రాబోయే స్థానిక ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచు ,వార్డ్ మెంబర్లను మన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి మన గ్రామాలను చాలా సుభిక్షంగా దినదినాభివృద్ధి పరంగా మన గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించుకుందామని అన్నారు..ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రభారి నాంపల్లి శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను ,జిల్లా కార్యదర్శి తడుక అశోక్ ,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,మండల ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పై సమగ్ర విచారణ పూర్తి స్థాయిలో జరపాలి

-బాధ్యులైన అధికారుల పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలి

-ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్



కల్లూరు ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):

కల్లూరు లోని యన్ ఎస్ పీ కార్యాలయంలో గల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఉదయం తీవ్ర ఫుడ్ పాయిజన్ చోటుచేసుకుంది హాస్టల్లో ఉంటున్న 80 మంది విద్యార్థినులందరూ ఉదయం కిచిడీ తిన్న వెంటనే వారిలో 42 మంది విద్యార్థినులు కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలు, తలనొప్పి, బలహీనతతో అస్వస్థతకు గురయ్యారు వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో వరుసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ డివిజన్ అధికారి జిల్లా అధికారి దీనిపై స్పందిస్తూ చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ కోరారు ఈ తరహా ఘటనలు విద్యార్థుల భద్రతపై సందేహాలను కలిగిస్తున్నాయి ఇది ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనం అని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారుఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఆహార ప్రమాణాలు హాస్టల్ సదుపాయాల పై సర్వే నిర్వహించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు ఫుడ్ పాయిజన్ గురైన గిరిజన బాలికలకు మెరుగైన వైద్యం ప్రభుత్వ యంత్రాంగం అందించాలని శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర సర్కార్ ను కోరారు.

## మండల ప్రత్యేక అధికారిగా ఎ శ్రీనివాసరావు



గుండాల, తెలంగాణ పత్రిక :

గుండాల మండల ప్రత్యేక అధికారిగా యాదాద్రి భువనగిరి జిల్లాచేనేత జోలి శాఖ సహాయ సంచాలకులు ఎ శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు.

# అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

-189 దరఖాస్తుల రాక

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక ఆగస్టు 04

ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో ప్రజల నుంచి కలెక్టర్ సోమవారం అర్జీలు స్వీకరించారు. మొత్తం 189 దరఖాస్తులు వచ్చాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ ఆదేశించారు.ఆయా శాఖలకు వచ్చిన దరఖాస్తుల వివరాలు. రెవెన్యూ శాఖకు 69, హౌసింగ్ శాఖకు 50, డీఆర్డీఓ 17, ఉపాధి కల్పన శాఖ, ఎస్డీసీకి ఎనిమిది చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా విద్యాధికారికి ఆరు చొప్పున, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయం, జిల్లా పంచాయతీ కార్యాలయానికి ఐదు చొప్పున, సెస్, జిల్లా వ్యవసాయ అధికారి, ఎస్పీ ఆఫీస్ కు మూడు చొప్పున, జీజీహెచ్, ఈఓ వేములవాడ రాజరాజేశ్వర ఆలయానికి రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఎల్ డీ ఎం కు ఒకటి చొప్పున వచ్చాయి.

భూ సమస్యను వెంటనే పరిష్కరించాలి

భూ సమస్యను వెంటనే పరిష్కరించాలని సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లను కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కొలకాని శంకరయ్య, లస్మయ్య ఇద్దరు అన్నదమ్ములకు చెందిన 28 గుంటల వారసత్వ భూమిని లస్మయ్య కొడుకు రవి.. శంకరయ్యకు తెలియకుండా 2016లో ధరణిలో పట్టా చేసుకున్నాడు. దీంతో శంకరయ్య గత ఏడాది కలెక్టర్ కు ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. వారసత్వ భూమిపై విచారణ చేసి ఇద్దరికీ సమానంగా పంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ క్షేత్రస్థాయిలో సర్వే చేసి నివేదికను సిరిసిల్ల ఆర్డీఓకు పంపగా, అక్కడ పెండింగ్ లో ఉంది. ఈ క్రమంలో తన భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో శంకరయ్య ఫిర్యాదు చేయగా, వెంటనే సిరిసిల్ల ఆర్డీఓను పిలిచి తాను ఆదేశించినా భూ సమస్యను పరిష్కరించరా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే భూ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.





## మెదక్ ఎంపీ రఘునందన్ రావు చొరవతో పున:ప్రారంభమైన రోడ్డు విస్తరణ పనులు

-వెల్దుర్తి మండల బిజెపి పార్టీ ఇంచార్జ్ అశోక్ సాదుల

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,04 (తెలంగాణ పత్రిక):



శివ్వంపేట మండలంలోని చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం సి ఆర్ ఎఫ్ సెంట్రల్ రోడ్ ఫండ్ ద్వారా నిధులను విడుదల చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితమే ఈ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ రోడ్డు మొదటి దశలో ఉసిరికపల్లి, భీమ్లా తాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ వరకు పూర్తయింది. రెండవ దశలో చండి, రెడ్యా తాండ, భోజ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాలకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమై రాష్ట్ర ప్రభుత్వం మరియు రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల మధ్యలోనే నిలిచిపోవడం జరిగింది. ఈ విషయమై భారతీయ జనతా పార్టీ యువ నాయకులు, వెల్దుర్తి మండల ఇన్చార్జి అశోక్ సాదుల గత పదిహేను రోజుల క్రిందట మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ని కలిసి ఆగిపోయిన రోడ్డు పరిస్థితి గురించి వివరించడం జరిగింది. దానికి స్పందించిన ఎంపీ రోడ్డు సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు ఫోన్ చేసి వీలైనంత త్వరగా రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేయాలని హెచ్చరించారు. ఇప్పుడు ఈ రోడ్డు విస్తరణ పనులు పున:ప్రారంభమయ్యాయి. అనంతరం అశోక్ సాదుల మాట్లాడుతూ గత పదిహేను సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో నర్సాపూర్ నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రాతినిత్యం వహించిన సునితా లక్ష్మారెడ్డి తన స్వగ్రామానికి రోడ్డు తీసుకురాలేని ఘనత ఆమెకు దక్కిందని ఎద్దేవా చేశారు. గతంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ ఎమ్మెల్యేగా చిలుముల మదన్ రెడ్డి ఉన్నప్పటికీ ఆయన ఈ రోడ్ల గురించి పట్టించుకోలేదని తెలియజేశారు. రాష్ట్రంలో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి అభివృద్ధి పైన ఊసే లేదని, దున్నపోతు మీద వాన పడ్డట్టే ఉందని అన్నారు. శివ్వంపేట మండలంలో రోడ్ల గురించి మరియు ఏ ఇతర సమస్యల గురించైనా ప్రజల పక్షాన కొట్లాడే పార్టీ భారతీయ జనతా పార్టీ అనివెల్దుర్తి మండల బిజెపి పార్టీ ఇంచార్జ్ అశోక్ సాదుల చెప్పుకొచ్చారు.

## భద్రాచలం పాదయాత్ర కు బయలుదేరిన బిజెపి రాష్ట్ర నాయకుడు వేణుమాధవ్, అనుచరులు

సదాశివపేట, ఆగస్టు 4, (తెలంగాణ పత్రిక)





హిందూ ధర్మంపై జరుగుతున్న అసాంఘిక శక్తుల దాడులను నిరసిస్తూ, హైందవ సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలని, లోక కళ్యాణమును కాంక్షిస్తూ సదాశివపేట పట్టణానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెమలికొండ వేణుమాధవ్ భద్రాచలం సీతారామ చంద్రుల పుణ్యక్షేత్రం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్ర సోమవారం సదాశివపేట పట్టణంలోని కృష్ణానగర్ కాలనీ లో గల పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుండి వేద బ్రాహ్మణుల ప్రత్యేక పూజలు, ఆశీర్వచనములతో ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు కొవ్వూరు సంగమేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవాలయాలపై ఇటీవల దాడులు జరుగుతున్నాయన్నారు. సమాజంలో అలజడిని సృష్టించే అసాంఘిక శక్తుల మూలాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. హిందూ దేవాలయాలు వాటి ఆస్తులు, హిందూ మహిళలు, సనాతన ధర్మం సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకునేందుకు హిందువులంతా సంఘటితంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు దేశ్పాండే, కొవ్వూరు సంగమేశ్వర్, ఓదెల మాణిక్ రావు, సర్వోత్తమ శర్మ, వెంకటరమణ ఆచార్య, కొత్త రమేష్, సగ్గం రాములు, పల్లె నాగేష్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, కుమ్మరి రాజు, బెస్త రాము ,కుమ్మరి రాజు, శ్రీధర్, కంబాలపల్లి ఆంజనేయులు, ఆత్మకూరు రాజు, విజయ్, మాజీ కౌన్సిలర్ గుండు రవి, ఆదిత్యాకులకర్ణి, బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ గౌడ్, సుధాకర్ రెడ్డి, విష్ణు,ద్వారక రవి,తదితరులు పాల్గొన్నారు.

# ద.మ.రైల్వేలో ఈ నిరీక్షణ చూస్తే ఎన్ని రైళ్లు కావాలో

-నాలుగైదు వందలకు పైగా వెయిటింగ్ లిస్టు

-మూడేళ్లలో కోటి మంది టికెట్ల రద్దు

-అందులో 66 శాతంపైగా స్లీపర్ క్లాస్ ప్రయాణికులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్04 తెలంగాణ పత్రిక

: కుటుంబంతో సహా గ్యాంగ్‌టక్ వెళ్లాలనుకున్న చిన్న బాబు రైలు టికెట్లకు ప్రయత్నిస్తే వెయిటింగ్ లిస్టు కనిపించింది. ప్రయాణానికి ఇంకా 20 రోజుల సమయం ఉంది కాబట్టి అప్పటివరకు కన్ఫర్మ్ అవుతుందని నమ్మకం పెట్టుకున్నారు. బయల్దేరాల్సిన రోజు రానే వచ్చింది.కానీ టికెట్ కన్ఫర్మ్ కాలేదు.దాంతో ప్రయాణాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ద.మ.రైల్వే జోన్‌లో గడిచిన మూడేళ్లలో ఏకంగా కోటి 9 లక్షల మంది టికెట్లు రద్దయ్యాయి.దీనిప్రకారం సగటున ఏడాదికి 36.3 లక్షల మంది రైలు ప్రయాణానికి దూరం అవుతున్నారు.ఈ లెక్కన ప్రయాణికుల ఇక్కట్లు తప్పాలంటే ఎన్నెన్ని రైళ్లు కావాలో రైల్వే శాఖ ఆలోచన చేయాలి.

**కొవిడ్ తర్వాత భారీగా ప్రయాణాలు**

కొవిడ్ తర్వాత ప్రజల్లో చాలా మార్పు వచ్చింది. ప్రకృతి పర్యాటక, ఆధ్యాత్మిక క్షేత్రాలకు వెళ్లిరావడం బాగా పెరిగింది.ఇదే సమయంలో మరోపక్క విమాన టికెట్ల ధరలూ భారీగా పెరిగాయి.దీంతో ఎక్కువ మంది రైలు ప్రయాణానికే మొగ్గు చూపుతున్నారు.ఏ రైలును చూసినా సగటున నాలుగైదు వందలకు పైగా వెయిటింగ్ లిస్టు కనిపిస్తోంది. దీంతో చాలామంది బుకింగ్‌కు దూరంగా ఉంటున్నారు . తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి సికింద్రాబాద్ , దిల్లీ , విశాఖపట్నం, రాజమండ్రి , కాకినాడ, చెన్నై , తిరుపతి , బెంగళూర్ , నర్సాపూర్ , మచిలీపట్నం, విజయవాడలకు రైళ్లు సరిపోవడం లేదు. పండగలు , వేసవి సెలవుల్లో ఈ సమస్య మరీ ఎక్కువ ఉంది.

**వేగవంత రైళ్లకు డిమాండ్**

టికెట్ ధర ఎక్కువైనా వేగంగా ప్రయాణించే వందేభారత్ , రాజధాని,దురంతో,శతాబ్ది వంటి రైళ్ల టికెట్లకు డిమాండ్ ఎక్కువుంటోంది . అన్నీఏసీబోగీలైనా , సికింద్రాబాద్–విశాఖపట్నం మధ్య రెండు వందేభారత్‌లు ఉన్నా టికెట్లు వేగంగా అయిపోతున్నాయి .

స్లీపర్ , సెకండ్ సిటింగ్ , ఛైర్‌కార్

గడిచిన మూడేళ్లలో టికెట్‌లు కన్ఫర్మ్ కానివారు1.09 కోట్ల మంది ఉండగా అందులో ఏకంగా 72.13 లక్షల మంది (66%) స్లీపర్ క్లాస్‌లో బుక్ చేసుకున్నవారే.ఛైర్‌కార్ బోగీల్లో ఏడాదికి 1.15 లక్షల మందికి రిజర్వేషన్ దొరకట్లేదు. సెకండ్ సిటింగ్ ప్రయాణికులు సగటున ఏడాదికి నాలుగు లక్షల మంది ఉంటున్నారు.



**క్లోన్ రైళ్లు**

ఐదారొందల పైచిలుకు వెయిటింగ్‌లిస్టు ఉండే ప్రధాన రైళ్లకు అదేరోజు, అదే రూట్‌లో క్లోన్ రైలు నడిపించాలి.ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని కోచ్ ఫ్యాక్టరీల్లో బోగీల ఉత్పత్తి పెంచాలి. అప్పుడే ఈ సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడినట్లు.

**రూ.395 కోట్ల ఆదాయం కోల్పోయిన ద.మ.రైల్వే..**

టికెట్‌లు కన్ఫర్మ్ కానప్పుడు ద.మ.రైల్వే కూడా ఆర్థికంగా నష్టపోతుంది.గడిచిన మూడేళ్లలో ఇలా రూ.395.03 కోట్లను ప్రయాణికులకు రిఫండ్ చేసింది.అదనపు బోగీలను ఏర్పాటు చేయడం వంటివి చేస్తే ఈ మేరకు రైల్వేకు ఆదాయం సమకూరేది. మరోవైపు క్యాన్సిలేషన్ ఛార్జీల రూపంలో 1 టికెట్ పై స్లీపర్ క్లాస్ ప్రయాణికుడు నుంచి సగటున రూ .120 భారీ నష్టపోతున్నాడు..

# సమీకృత మార్కెట్ పనులు ప్రారంభించాలని రోడ్డుపై ధర్నా

-శిలాఫలకం వేశారు పనులు మరిచారు

-వ్యాపారుల కష్టాలు వర్ణింప తరమా..

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో రోజువారి కూరగాయల మార్కెట్ సంత ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతుంది ప్రతిరోజు రైతులు పండించిన కూరగాయలు అమ్మకం కోసం దూర ప్రాంతల నుండి వచ్చి ఇక్కడ అమ్మకాన్ని కొనసాగించడమే కాకుండా చిరు వ్యాపారులకు కూడా జీవనోపాది నిచ్చే మార్కెట్ సముదాయాన్ని గత పాలకవర్గం సమయంలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుగా ఎంపికైనందున అధునాతన మార్కెట్ నిర్మాణం కోసం నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ద్వారా 50 లక్షల రూపాయల మంజూరు చేయగా అప్పటి ఐటి శాఖ మంత్రి సిరిసిల్ల స్థానిక ఎమ్మెల్యే కేటీ రామారావు 50 లక్షల రూపాయల విలువచేసి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను నిర్మిస్తామని శిలాఫలకం వేశారు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ మంజూరు నిర్మించబోతున్నారని అప్పుడు ఉన్న రేకుల షెడ్డులను మార్కెట్ సముదాయాన్ని, గ్రామపంచాయతీ భవనాన్ని కూలగొట్టి అధునాతన నిర్మిస్తామని చెప్పి నేటికీ మార్కెట్ సముదాయాన్ని నిర్మించలేదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న నేటికీ మార్కెట్ పనులు ప్రారంభం కాకపోవడంతో నిత్యం కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఇబ్బందులు పడుతున్నారు కొత్తది నిర్మిస్తారన్న వారి ఆశలు అడియాశలు అయిపోయి ఆందోళన చెందుతూ గోదును వెళ్ళబోస్తున్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని లేనిచో రానున్న రోజులలో గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోడె రమేష్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు గడ్డమీద ప్రసాద్ రెడ్డి దేవసాని కృష్ణ ప్రధాన కార్యదర్శిలు విగ్నేష్ గౌడ్ మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు నర్సింలు ఎలేందర్ కార్యదర్శి తోక స్వామి సీనియర్ నాయకులు పత్తి స్వామి డాక్టర్ సత్యనారాయణ పంగ బాలరాజు చంద్రం యాదవ్ పుల్యా నాయక్ సత్యం దేవరాజు దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ ఎల్లం శ్రీనివాస్ చారి ప్రశాంత్ సంతోష్ నరేష్ నవీన్ నారా గౌడ్ నరేష్ రాజేష్ రైతులు చిరు వ్యాపారులు చిలుక ఎల్లం, గంజి దేవవ్వ, గంజి నారాయణ, సుతారి చంద్రకళ, సుందరగిరి పోచవ్వ, సాయిని వెంకటలక్ష్మి, స్వప్న, రాజ్యలక్ష్మి, సిరిసిల్ల రాజవ్వ, తోపాటు ఇతరులు పాల్గొన్నారు

## సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పి శివకుమార్ గౌడ్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఆగస్టు 4(తెలంగాణ పత్రిక):-

రంగారెడ్డి జిల్లా ఆగస్టు 2 మొయినాబాద్ లో జరిగిన 17వ మహాసభలలో తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన నాయకులకు జిల్లా కౌన్సిల్లో కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారు.విద్యార్థి యువజన సంఘాలలో క్రియాశీలకంగా పని చేస్తున్న పి.శివకుమార్ గౌడ్ ను సిపిఐ జిల్లా కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది.అదేవిధంగా ప్రస్తుతం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న కాటంరాజు ను,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేస్తున్న మన్నెగూడ ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీకి చెందిన శ్రీకాంత్ ను సిపిఐ జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన పి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం పనిచేస్తామని,మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకై పోరాడుతామని,విద్యార్థి,యువజన ఉద్యోగుల హక్కుల సంరక్షణ కోసం పాటుపడతామని వారు అన్నారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో యువతకు ప్రాధాన్యం ఇస్తూ బలమైన చోట్లలో పోటీ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మొయినాబాదులో జరిగిన రంగారెడ్డి జిల్లా 17వ మహాసభల లో ఆమోదించబడిన తీర్మానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి,బలమైన ప్రజా పోరాటాలను నిర్వహిస్తామని వారు తెలిపారు.23 మందితో ఏర్పడిన జిల్లా కార్యవర్గం,65 మందితో ఏర్పడిన జిల్లా కౌన్సిల్లో తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులకు చోటు దక్కడం పై రాష్ట్ర నాయకత్వానికి,జిల్లా నాయకత్వానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు.



## ఐపిఎల్ ఆధ్వర్యంలో ఘనంగా పద్మనాభ రెడ్డి 12 వర్థంతి.



కోదాడ : ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)

ప్రగతిశీల భావాలతో పౌరహక్కుల రక్షణకు హైకోర్టు సీనియర్ న్యాయవాది ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు స్వర్గీయ పద్మనాభ రెడ్డి అవిశ్రాంత పోరాటం చేశారని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. సోమవారం ఆయన 12వ వర్ధంతి సందర్భంగా కోదాడ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అట్టడుగు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం హైకోర్టులో నిరంతరం న్యాయపోరాటం సాగించి బాధితులకు అండగా నిలిచిన మహనీయుడు పద్మనాభ రెడ్డి అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఎక్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన తన గళాన్ని వినిపించి బాధితులకు అండగా నిలిచేవారని పేర్కొన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గట్ల నరసింహారావు, కోదాడ అధ్యక్షులు అబ్దుల్ రహీం, కార్యదర్శి వెంకటాచలం, సీనియర్ న్యాయవాది సుధాకర్ రెడ్డి, శరత్ బాబు, యశ్వంత్, సిలివేరు వెంకటేశ్వర్లు, ఉయ్యాల నరసయ్య, హేమలత, మురళి, శ్రీధర్,వెంకన్న, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి కేజీబీవీ లో హిందీ అతిథి ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు

-ప్రిన్సిపాల్ ఫాతిమా బేగం తెలిపారు

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు,04 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఫాతిమా బేగం సూచించారు. కేజీబీవీలో హిందీ బోధన చేయుటకు అతిథి ఉపాధ్యాయుల నియామకం చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. బి,ఈడి తో కూడిన హిందీ పట్టబద్రులు చేసుకోవాలని, ఒక సంవత్సరం విద్యా బోధన చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈనెల ఎనిమిదో తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## న్యాయ కళాశాల సాధన కై ప్రాజెక్టు అధికారి వినతి పత్రం

-ఆదివాసుల విద్య చైతన్యమే లక్ష్యం...జి ఎస్ పి సోంది వీరయ్య



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఆగస్టు 4

ఆదిమ తెగలను విద్య రంగంలో చైతన్యం చేయటమే లక్ష్యంగా ముందుకు పోతామని గోండ్వానా సంక్షేమ పరిషత్ స్టేట్ కన్వీనర్ సోంది వీరయ్య అన్నారు.భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,సోమవారం ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ ఏ,పి,ఓ వసంతరావు కి మెమొరాండం ఇవ్వడం జరిగింది.అనంతరం గోండ్వానా సంక్షేమ పరిషత్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ సోంది వీరయ్య మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ బిడ్డలను విద్యారంగంలో ముందుకు రాణించేందుకు లా కళాశాల ఎంతో కొంత మేలుచేస్తుందని,అందుకే ఆదిమ తెగల కోసం భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసుల విద్య చైతన్యమే లక్ష్యం గోండ్వానా సంక్షేమ పరిషత్ పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి పాల్గొన్నారు.

## లింగన్నపేటలో క్షయ వ్యాధిపై అవగాహన

-టి బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం ద్వారా

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 4



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని లింగన్నపేట ఉప ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో టి.బి సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్ మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ,దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారాలు మించి దగ్గు,జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం వున్న వారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 208 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 14 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 22 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్ రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000 రూపాయల పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సిహెచ్ఓ రమేష్,టి.బి సూపర్వైజర్ (ఎస్ టి ఎస్) మహిపాల్, టిబి నోడల్ అమరావతి,కృప,రాజమణి, ఎంఎల్ హెచ్ పి వనజ, ప్రియాంక,ఏన్ఎం ప్రమీల, మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'సదాశివనగర్ ఎస్సై సన్మానించిన బిజెపి నాయకులు'



ఎల్లారెడ్డి, ఆగస్టు4(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండల నూతనంగా నియమితులైన ఎస్సై పుష్పరాజ్ ను మండల బీజేపీ పార్టీ నాయకులు పూలమాలతో సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి,ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు,తిరుమల చక్రధర్ గౌడ్,సీనియర్ నాయకులు మార రమేష్ రెడ్డి,మోహన్ రాజ్,జిల్లాల రమేష్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు గంగాధర్,సాగర్ రెడ్డి,కోట్ల రమేష్,క్యామ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి ఎపిఎం బాలకృష్ణ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సన్మానం

తెలంగాణ పత్రిక ఆగస్టు 04





రాయికోడ్ మండల నూతన ఐకెపి ఎపిఎం బాలకృష్ణ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అల్లాపూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ రాయికోడ్ మండలం కురుమ సంఘం యూత్ అధ్యక్షులు అంజి మరియు శ్రీనిధి మేనేజర్ అంజయ్య సీసీలు శివయ్య జి నర్సింలు యాదయ్య హనుమంత్ రెడ్డి భార్గవి ఐకెపి సిబ్బంది వసంత్ కుమార్ శ్రీదేవి తదితరు లు పాల్గొని ఏపిఎం గారిని సన్మానించడం జరిగింది.

## విద్యుత్ వైర్లను సరిచేయాలి



జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక) జన్నారం మండలంలోని పొన్కల్ గ్రామంలో ఉన్న సుందరయ్య కాలనీ ఫైర్ స్టేషన్ వెనకాల గల విద్యుత్ సర్వీస్ నెంబర్లు 3513, 5731, 5044 విద్యుత్ కేబుల్ వైర్లను సరిచేయాలని సిపిఎం నాయకులు కోరారు. సోమవారం వారు సుందరయ్య కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు స్థానిక సబ్స్టేషన్కు వెళ్లి విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. సుందరయ్య కాలనీలో పలుచోట్ల విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని సరి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కనికరపు అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో కూకటి కారు బుచ్చయ్య,సిపిఎం సీనియర్ నాయకులు దాసండ్ల రాజన్న, మండల కమిటీ నాయకులు మగ్గిడి జయ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మిరియాల విజయ, జంగ తిరుపతి, వొడిపల్లి యశోద, బొమ్మిడి సత్తవ్వ, శారద, వెంకవ్వ, మల్లేశ్వేరి, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సెఫ్టీ విషయంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల బలవుతున్న కాంట్రాక్టు కార్మికులు

-అధికారులకు కాంట్రాక్టు కార్మికులంటే ఎందుకు చులకన భావము.

మందమర్రి టౌన్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక)



మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సివిక్ 3-జోన్ లో విధుల్లో ఉన్న కాంట్రాక్టు కార్మికునికి పాము కాటు వేయడం జరిగింది. సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించాల్సిన అధికారులు, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడం దుర్మార్గం. సివిక్ కాంట్రాక్టు కార్మికులకు కనీస సెఫ్టీ పరికరాలు ఇవ్వకుండా పనులు చేయిస్తున్న పట్టించుకున్న నాధుడే కరువయ్యారు. పాము కాటుకు గురైన కార్మికునికి మెరుగైన వైద్యం అందించాలి. తను కొలుకునే వరకు వేతనంతో కూడిన సెలవు ఇప్పించాలి. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు డిమాండ్ చేస్తుంది

## యువత చూపు భాజపా వైపు

-బీజేపీ లో చేరిన యువకులు

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:



యువత చూపు భాజపా వైపు ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలం, భాజపా సీనియర్ నాయకులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు,మాజీ ఎంపీపీ అరిగెల మల్లికార్జున్ అన్నారు సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో రెబ్బెన మండలం కొండపల్లి గ్రామానికి చెందిన యువకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న అభివృధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భాజపా పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు ప్రసాద్ గౌడ్, దీపక్ రావ్,శ్రీకాంత్,మాటూరి జయరాజ్,సొల్లు లక్ష్మి,ఆంజనేయ గాడ్ తదితరులు ఉన్నారు

# విద్యాసంస్థల్లో కౌన్సెలర్లుగా సోషల్ వర్కర్లను నియమించండి

-విద్యార్థుల ఆత్మహత్యలు నివారించండి

-హనుమకొండ కలెక్టర్ కు సోషల్ వర్క్ అభ్యర్థుల వినతిపత్రం

హనుమకొండ ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక)



మానసిక ఆందోళన కారణంగా కొన్నేళ్లుగా విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, వీటిని అరికట్టేందుకు అన్ని విద్యాసంస్థల్లో తమను కౌన్సెలర్లుగా నియమించాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తెలంగాణ సోషల్ వర్క్ అసోసియేషన్ సభ్యులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలో చదువుతున్న ఎంతో మంది విద్యార్థులు కొందరు పరీక్షలకు సంబంధించిన ఒత్తిడి, కుటుంబంలో సమస్యలు, తల్లిదండ్రులు తమ ఇష్టానికి విరుద్ధంగా చదివించడం, చదువంటే ఇష్టం లేకపోవడం, కొంతమంది ఉపాధ్యాయులు, సీనియర్ విద్యార్థుల వేధింపుల్లాంటి అనేక కారణాలతో మానసికంగా కుంగుబాటుకు గురై ఆత్మహత్యకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కాపాడాలని, ఒత్తిడికిలోనై బలవన్మరణాలకు పాల్పడకుండ నివారించాలని ప్రభుత్వాన్ని కోరారు. అందుకే 100 మంది విద్యార్థులున్న ప్రతి విద్యాసంస్థ తప్పనిసరిగా క్వాలిఫైడ్ కౌన్సెలర్ లేదా సోషల్ వర్కర్ ను నియమించాలని జూలై 25న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిందని, ఆ ఆదేశాలను వెంటనే రాష్ట్రంలోనూ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల్లో మనోధైర్యం నింపేందుకు, మానసిక ఆందోళన నుంచి బయటపడేసేందుకు ప్రాక్టికల్ గా కౌన్సెలింగ్ ఇచ్చేవిధంగా మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (ఎం ఎస్ డబ్ల్యూ) కోర్సులో భాగంగా శిక్షణ పొందిన అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నారని, వారిని విద్యాసంస్థల్లో మెంటల్ హెల్త్ కౌన్సెలర్లుగా నియమించి ఉపాధి అవకాశం కల్పించాలన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో తెలంగాణ సోషల్ వర్క్ అసోసియేషన్ సభ్యులు మాలవత్ తిరుపతి, చట్ల సతీష్, మంద నరేష్,కిరణ్ కుమార్, చంద్రశేఖర్, చరణ్ ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం







-ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందేలా చూస్తాం

-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్ మెట్ ఆగస్టు 04 (తెలంగాణ పత్రిక):- గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని అనాజ్ పూర్,గుంతపల్లి,మజీద్ పూర్ గ్రామాలలో దాదాపు 80 లక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మొదటగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అనాజ్ పూర్ గ్రామంలో పెద్ద ఎత్తున ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనాజ్ పూర్ గ్రామంలో ఏడు తలకాయల మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తో కలిసి పాల్గొని,అనంతరం హరిత హారం కార్యక్రమంలో అధికారులు,మహిళ సంఘం సభ్యులతో పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ఎన్ని నిధులు అయినా మంజూరు చేస్తామని,అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పారు. ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్నామని చెప్పారు. ప్రతి గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని 200 యూనిట్లలోపు గృహ జ్యోతి అమలు చేస్తున్నామని,అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు,సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని,రైతు బరోసా,రైతు ఋణ మాఫీ అందించామని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని,వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి గ్రామాలు నోచుకోలేదని కేవలం గత ప్రభుత్వం కమిషన్లు దండుకోని గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి రోజు ప్రజల కోసం పని చేస్తున్నామని చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ గెలుస్తుందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,వైస్ చైర్మన్ భాస్కర చారి,మాజీ జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్,గుంతపల్లి మాజీ సర్పంచ్ కరిమెల వెంకటేష్,మాజీ ఎంపీటీసీ శ్రీమతి మేడిపల్లి బాలమ్మ వెంకటేష్,నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ గౌడ్,శ్రీ ఏళ్ల బాల్ రెడ్డి,ఏళ్ల నరేందర్ రెడ్డి,ఏర్కలి అశోక్ గౌడ్,పాలెం శ్రీనివాస్ గౌడ్,ఏర్పుల శివయ్య,నార్లకొండ శ్రీశైలం యాదవ్,కంటేకార్ రమేష్,శ్రీధర్,ఎండీ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత స్థానాలు సాధించవచ్చు

కోదాడ: ఆగస్టు 04( తెలంగాణ పత్రిక )





తమ విద్యార్థి జీవితంలో విద్యార్థులు రియల్ హీరోలైన తల్లిదండ్రులు, టీచర్లు, దేశ క్షేమం కోసం కృషి చేసే సైనికులు, రైతులను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్ సుధీర్ సండ్ర అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఎన్ ఆర్ ఎస్ కళాశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ , పేరెంట్స్ మీటింగ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవ జీవితంలోనే విద్య తోనే ఉన్నత స్థానాలు, మర్యాద, గౌరవం లభిస్తాయన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ నుండి 6 సంవత్సరాల పాటు కష్టపడితే వారి జీవిత గమనం సాఫీగా సాగుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ స్థాయిలో విద్యార్థులు ఆకర్షణలకు లోను కాకుండా, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు కష్టపడాలని కోరారు. తమ పిల్లల బాగు కోసం తల్లిదండ్రులు కష్టపడతారని, వారి కష్టాన్ని గమనించి భవిష్యత్తులో వారికి కష్టాలు లేకుండా పిల్లలు చదువుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువున్నప్పుడే వారు మంచి ఫలితాలు సాధిస్తారని, విద్యార్థులు చదువును భారంగా కాకుండా ఇష్టంగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి మాట్లాడుతూ తమ కాలేజీ లో విద్యార్థులకు చదువు పై ఇష్టాన్ని పెంచే విధంగా విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కాలేజీలో నిర్వహించిన పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల్, వైస్ ప్రిన్సిపాల్ జీ. వీ, అకడమిక్ డైరెక్టర్ మైనం రామయ్య, పలువురు అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీసీల కోసం ఆనాడే కొట్లాడిన నాగుల మల్లయ్య

-నాగుల మల్లయ్య పురస్కార అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్



సిరిసిల్ల టౌన్ ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నాగుల మల్లయ్య స్మారక పురస్కార అవార్డును ఈ ఏడాది చేనేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. వివిధ రంగాలలో ప్రతిభామూర్తులైన కవులు, కళాకారులకు ప్రతి ఏటా నాగుల మల్లయ్య స్మారక పురస్కారాన్ని అందజేస్తున్నారు. దీనిలో భాగంగా ఈరోజు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పురస్కార ప్రధాన కార్యక్రమంలో చేనేత కళాకారుడు వెల్తి హరిప్రసాద్ కు నాగుల మల్లయ్య స్మారక పురస్కార అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు మూడు రోజులపాటు వివిధ రూపాల్లో విజ్ఞాపనలతో పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. నాగుల మల్లయ్య బీసీల కోసం గతంలోనే అనేక పోరాటాలు చేశారని, బీసీలు రాజకీయంగా ఎదగాలని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. గత మూడు దశాబ్దాలకు పైగా వారిని స్మరించుకుంటూ రంగాలలో ప్రతిభ చూపిన వారికి పురస్కారాలు అందజేయడం పట్ల నాగుల కుటుంబ సభ్యులను అభినందించారు. తెలంగాణలో రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం ఆమోదింపజేసి 9వ షెడ్యూల్లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది అన్నారు. దీనిపై కాలయాపన జరుగుతుండడంతో ఆర్డినెన్స్ తీసుకువచ్చిన కూడా ఆమోదింప చేయలేదని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, గడ్డం నర్సయ్య, చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, నాగుల మల్లయ్య స్మారక అవార్డు కమిటీ నాగుల సంతోష్ గౌడ్, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బ్రో జోన్, ఫ్యాషన్ హబ్, మెన్స్ వేర్ నూతన షాపు ప్రారంభం

-హెూల్ సేల్ రిటైల్ ధరకు లభించును



తెలంగాణపత్రికవలిగొండమండలంయాదాద్రి ఆగస్టు 04. వలిగొండ మండల కేంద్రంలో బ్రో జోన్ ఫ్యాషన్ హబ్ నూతన షాపును ప్రోపరేటర్ రచ్చ మణిదీప్ సోమవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతపు వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా అందుబాటైన ధరలో తాము తెచ్చిన దరకు అత్య అధిక విలువను కలిగి ఉందని ఈ పట్టణానికి చెందిన కస్టమర్లకు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక జీన్ ప్యాంట్లు టీ షర్టు ఫ్యాషన్ హబ్ లభించునని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రచ్చ యాదగిరి లక్ష్మి. రచ్చ సౌజన్య గణేష్. రచ్చ సునీత శ్రీనివాస్. చంద్రమ్మ సూర్యనారాయణ. అనూష. కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు

## స్నేహబంధానికి నిదర్శనంగా ఇన్స్టామార్ట్ రైడర్స్



కరీంనగర్టౌన్,రాపాకశంకర్, ఆగస్టు4(తెలంగాణ పత్రిక ) కరీంనగర్ లోని ఇన్స్టామార్ట్ రైడర్స్ తమ తోటి రైడర్ పతర అరుణ్ కుమార్ కి ఆసరాగానిల్చారు. ప్రమాదవశాత్తు బైక్ ఆక్సిడెంట్ జరిగింది. రైడర్స్ కట్టారాంపూర్ లోని మైదానంలో క్రికెట్ మ్యాచ్ ఆడి ప్రైజ్ మనీ 3500 రూపాయలు అరుణ్ కుమార్ కి అందించారు. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు తమ స్నేహితుడి కుటుంబానికి లేదా స్నేహితుడికి ఆర్థికంగా సహాయం చేయడానికి ముందుకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఇలాంటి సందర్భాలలో,రైడర్స్ ఒకరికొకరు అండగా ఉండటం, కష్ట సమయంలో సహాయం చేసుకోవడం వంటివి కనిపిస్తాయి. ఇలాంటి సహాయాలు స్నేహబంధానికి నిదర్శనంగా నిలుస్తాయి అని అన్నారు. రైడర్స్ అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రైడర్స్ అందరు పాల్గొన్నారు.

# జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో టార్గెట్ 100% మందుల పంపిణీచేయాలి

**-జాతీయ నులి పురుగులు**

తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు 04సంగారెడ్డి జిల్లా

ఆరోగ్య భద్రత కోసం జిల్లాలో ఆల్బెండజోల్ మోతాదు తప్పనిసరి... జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లాలో టార్గెట్ 100% మందుల పంపిణీచేయాలి జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం ఏర్పాట్లపై సమీక్ష జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ అధ్యక్షత , వివిధ శాఖల అధికారులతో జిల్లా టాస్క్ ఫోర్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భముగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ... జాతీయ నులి పురుగులు నివారణ దినోత్సవం ఆగస్టు 11న, మాప్-అప్ డే ఆగస్టు



18న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు కలిగిన 406494 మంది పిల్లలకు ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్రలు పంపిణీ చేయాల్సి ఉందని పేర్కొన్నారు. 1-2 ఏళ్ల పిల్లలకు సగం మాత్ర, 2-3 ఏళ్ల వారికి పొడి చేసి ఒక మాత్ర, 3 సంవత్సరాలు పైబడిన వారికి ఒక మాత్ర నేరుగా మింగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పిల్లవాడికీ పాఠశాలలలో, అంగన్వాడి కేంద్రాలలో టీచర్ల సమక్షంలో మాత్రలు మింగేలా చూడాలని అధికారులకు సూచించారు. ఖాళీ కడుపుతో కాకుండా, భోజనం చేసిన తర్వాత మాత్రలు మింగించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108, 104 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు . అన్ని లైన్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. నాగనిర్మల, ఇమ్మునైజేషన్ ఇంచార్జి అధికారి డా. శశాంక్, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, ప్రోగ్రాం అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# అభిమాని ఇందిరమ్మ ఇంటికి పోచారం భాస్కర్ రెడ్డి భూమి పూజ







**-పలు కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్న పోచారం భాస్కర్ రెడ్డి**

తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల పరిధిలో పలు శుభకార్యాలు ప్రారంభోత్సవాలకు డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి హాజరయ్యారు.. వర్ని మండలం మల్లారం గ్రామంలో పోచారం భాస్కర్ రెడ్డి అభిమాని దిలారి బాబుకు నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం భూమి పూజ చేసి బాబు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. అలాగే వర్ని మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జై జగదంబా పేపర్ ప్లేట్స్ డిస్పోసెల్ దుకాణాన్ని ప్రారంభించారు.. దుకాణం యజమాని వెంకటేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.. వర్ని మండలం జాకోరా వాస్తవ్యులు తడ్డురు దత్తు నూతన గృహప్రవేశ మహోత్సవానికి హాజరయ్యారు.. వర్ని మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి వెంట ఉన్నారు..

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**-టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కోశాధికారి జోగు శ్రీనివాస్**

**-ఇబ్రహీంపట్నంలో టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ సమావేశం**

ఇబ్రహీంపట్నం ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక):-

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ ) జిల్లా కోశాధికారి జోగు శ్రీనివాస్ అన్నారు.అర్హులైన పాత్రికేయ మిత్రులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.చిన్నా,పెద్ద తేడా లేకుండా అర్హులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు.నూతన కార్డులు ఇవ్వకుండా మూడు నెలలకొకసారి స్టిక్కర్ వేసి పొడిగించడం సరైంది కాదన్నారు.గుర్తింపు పొందిన చిన్న పత్రికలకు సైతం ఆక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఎన్ఆర్ గార్డెన్ లో టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ సమావేశం సంఘం నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కందుకూరి నాగేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఇట్టి సమావేశంలో సంఘం సభ్యత్వం,అక్రిడిటేషన్ కార్డులు,జిల్లా మహాసభలు,ప్రెస్ అకాడమీ శిక్షణా తరగతులు,తదితర అంశాలపై ప్రధానంగా



చర్చించారు.ఈ సమావేశానికి సంఘం జిల్లా కోశాధికారి జోగు శ్రీనివాస్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పల్లాటి జగన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు సంఘం సభ్యత్వాన్ని ఉద్యమంలా చేపట్టాలని కోరారు.సంఘంలో నూతన సభ్యులను చేర్చడం కోసం ప్రయత్నం చేయాలన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు.జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని,అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిని కొనసాగిస్తూన్నారని ఆందోళన వ్యక్తం చేశారు.జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.జర్నలిస్టులకు భద్రత కల్పించాలన్నారు.అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు,హెల్త్ కార్డులు ఇవ్వాలన్నారు.జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వాలు అరికట్టాలన్నారు.ఈ క్రమంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రెస్ అకాడమీ ఏకపక్ష నిర్ణయాలు సరైంది కాదన్నారు.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణా తరగతుల పేరుతో కొంతమందికే శిక్షణా ఇవ్వడం,ఓ జర్నలిస్టు సంఘానికి అనుకూలంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి జర్నలిస్టుకు శిక్షణా ఇవ్వాలని డిమాండ్ చేశారు.మండలాల వారీగా నూతన కమిటీలను నియమించాలన్నారు.త్వరలో నియోజకవర్గ పరిధిలో సభ్యులందరి సమక్షంలో పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేయాలన్నారు.త్వరలో జరగనున్న సంఘం జిల్లా మహాసభల విజయవంతం కోసం సభ్యులంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.సంఘం బలోపేతం కోసం సభ్యులందరూ శక్తి,వంచన లేకుండా కృషి చేయాలని కోరారు.జర్నలిస్టుల హక్కుల కోసం కలిసికట్టుగా సమిష్టిగా కృషి చేయాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ కమిటీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పంది శ్రీను,గుండమోని శివకుమార్,జుబ్బూరు కుమార్,సహాయ కార్యదర్శి ఎర్ర లింగం,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ కో డిస్కమ్స్ హాకీ టోర్నమెంట్ ను ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**-క్రీడల వలన మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం బాగుంటుంది - సీపీ సాయి చైతన్య**

తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో

నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ ట్రాన్స్ కో డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ హాకీ టోర్నమెంట్ బ్రిడ్జ్ ఛాంపియన్ షిప్ పోటీలను పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రారంభించారు.. ముందుగా క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని అన్నారు. ప్రతిరోజు వినియోగదారులతో పని ఒత్తిడికి లోనై ట్రాన్ ఫార్మర్ ఫ్యూజులు పోవడం, లైన్స్ సరి చేయడం, ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు విద్యుత్ పునరుద్ధరించడం, వివిధ పనుల్లో ప్రతినిత్యం నిమగ్నమైనా ఇలాంటి క్రీడలతో మానసిక ఉల్లాసానికి ఉత్సాహంగా ఉంటుందని పేర్కొన్నారు.. ఇలాంటి క్రీడలు ప్రోత్సహిస్తున్నటువంటి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కు అభినందనలు తెలిపారు. ఇలాంటి క్రీడల వల్ల ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్ ఈ ఆపరేషన్ రాపల్లి రవీందర్ సభాధ్యక్షులుగా వహించారు. ఎస్ ఈ



మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఐక్యత మత్యాన్ని చాటాలని కోరారు. ఈ క్రీడలు రెండు రోజుల పాటు పోలీస్ పరిరక్షణలో జరగనున్నాయి. ఈ సందర్భంగా విద్యుత్ సౌదా జట్టు కెప్టెన్ శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్స్ అకౌంట్ ఆఫీసర్ సామాజిక సేవా కార్యక్రమంలో కరోనా సమయంలో కార్యక్రమా పాల్గొన్నందుకు అమెరికన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడంతో కమిషనర్ ఆఫ్ పోలీస్ అతిథులు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ఆపరేషన్ కామారెడ్డి శ్రావణ్ కుమార్ ,ఎస్ ఈ ఓఎంసీ పివి రావు, అడిషనల్ డిసిపి కే రామచంద్రరావు, రాష్ట్ర స్పోర్ట్స్ ఆఫీసర్ జగన్నాథ్, డీ ఈ లు ఏ రమేష్, విక్రమ్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ఏడి ఈ తోట రాజశేఖర్ ఏ ఏ ఓ గంగారాం నాయక్ జే ఏ ఓ సురేష్ కుమార్ ఏ డి ఈ ఆర్ బాలేష్ కుమార్ ,శంకర్ నాయక్ స్పోర్ట్స్ సెక్రెటరీ ఏ గోపి, పిఓ పోశెట్టి ,స్పోర్ట్స్ కౌన్సిల్ ఉత్తం, దినేష్, మూర్తి, సునీత, సీనయ్య, వివిధ



సంఘాల నాయకులు రాజేందర్, పి గంగాధర్, చెన్నయ్య, ఐదు జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు, నిజామాబాద్ విద్యుత్ సౌదా నల్గొండ కరీంనగర్ వరంగల్ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు

**-చర్లపల్లి స్టేషన్ లో వీడ్కోలు పలికిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 4 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు సెండాఫ్ ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు సోమవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు రావాల్సిన రాజకీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు ఇస్తామంటే బిజెపి పార్టీ మద్దతు ఇవ్వకుండా మోసం చేస్తుందని పార్లమెంట్ సమావేశంలో బిల్లును ప్రవేశ పెట్టాలని లేకపోతే రాబోయే రోజులు బీసీ లు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ ల రిజర్వేషన్ ల బిల్లు ను అమలు అయ్యే వరకు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఇందుకు పార్టీలకు అతీతంగా బీసీ నాయకులకు పిలుపునిచ్చారు.



## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని డి ఆర్ ఓ పద్మజ రాణి అధికారులకు ఆదేశించారు



తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు 04 సంగారెడ్డి జిల్లా

ప్రజావాణి కి 57 ఫిర్యాదులుడి ఆర్ ఓ పద్మజ రాణి ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డి ఆర్ ఓ పద్మజ రాణి అధికారులకు ఆదేశించారు సోమవారము జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 57 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను డి ఆర్ ఓ పద్మజ రాణి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి , పి డి డి ఆర్ డి ఓ జ్యోతి లకు విన్నవిస్తూ వివిధ సమస్యలకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ లు

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో సోమవారం ఆసిఫాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన పి.బాలాజీ వరప్రసాద్, రెబ్బెన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎం.సంజయ్ లను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఐ.పి.ఎస్. నీ జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఇన్స్పెక్టర్లను అభినందిస్తూ, వారికి శుభాకాంక్షలు తెలిపారు. సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నిరోధం, నిషేధిత పదార్థాల రవాణాపై కఠిన చర్యలు, సమాజంలో పోలీస్ విభాగంపై నమ్మకం పెంచే విధంగా ప్రజలతో సాన్నిహిత్యం కలిగిన రీతిలో పనిచేయాలని సూచనలు చేశారు. అలాగే, కమ్యూనిటీ పోలీసింగ్, రోడ్డు భద్రత, మహిళా భద్రత, యువతలో మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించే కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ ఆదేశించారు.

## ద.మ.రైల్వే అదనపు జనరల్ మేనేజర్ గా సత్య ప్రకాష్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ఆగస్ట్04 తెలంగాణ పత్రిక :



దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ గా సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం లో సోమవారం సత్య ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు.గతంలో దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్స్ట్రక్షన్)గా పనిచేశారు.వీరు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి),ఢిల్లీ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీని కలిగి ఉన్నారు.సత్య ప్రకాష్ భారతీయ రైల్వేలలో వారి 35 సంవత్సరాల విశిష్ట సేవలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు..

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎద్దుకు తీవ్ర గాయాలు

మందమర్రి టౌన్ ఆగస్టు0 4 (తెలంగాణ పత్రిక)



మందమర్రి మండలం, రామకృష్ణాపురంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ప్రాంగణంలో ఒక ఎద్దుకు ఆర్కె - 6 మైన్ దగ్గర గుర్తు తెలియని వాహనం, ఢీకొని క్రింది దవడ మొత్తం విరిగిపోయినందున అరుదైన చికిత్స మైడిబులర్ బోన్ సర్జరీ జరుగుతున్నది.ఈ సర్జరీలో మందమర్రి మండల వెటర్నరీ వైద్యాధికారి, తిరుపతి, మరియు మంచిర్యాల వైద్యాధికారి శ్రీ శంకర్ లింగం, మరియు గోపాలమిత్ర శ్రీ పానుగంటి శ్రీనివాస్ మరియు మా మూగజీవుల సేవా సంఘం సభ్యులు పాల్గొని ఉదయం 9 గంటల నుంచి శస్త్రచికిత్స చేయడం జరుగుతున్నది.

## శ్రీ శ్రీ శ్రీ పోతురాజు విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

మఠంపల్లి,ఆగస్టు 4(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మంచ్యతండా సమీపంలో గల శ్రీ శ్రీ శ్రీ దుప్పల గట్టు బంగారుమైసమ్మ తల్లి విగ్రహంముందు దున్నపోతును బలిస్తున్నట్లు గా పోతురాజు విగ్రహాన్ని నెలకొలిపెందుకు జన మెమోరియల్ ట్రస్ట్ వారు ముందుకు రాగ సోమవారం భూమి పూజ నిర్వహించడం జరిగింది. ట్రస్ట్ వారిఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు మాలోతు బాబు నాయక్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాడి పంటలు సంవృద్ధి గా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో జనానాయక్ కుటుంబ సభ్యులు, తండా నాయక్, కార్బారి, తండా పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి జన్మదిన వేడుకలు



మఠంపల్లి, ఆగష్టు 4(తెలంగాణ పత్రిక)

ప్రజల అభిమాన నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల ఆశాకిరణం వృక్షం మాజీ శాసనసభ్యులు, భారతీయ జనతా పార్టీ నల్గొండ పార్లమెంటు ఇన్చార్జి శానంపూడి సైదిరెడ్డి జన్మదిన మహోత్సవ%శీ% సందర్భంగా స్థానిక మఠంపల్లి మండల బీజేపీ కార్యాలయంలో సైదిరెడ్డి అభిమానుల మధ్య బి జె పి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకట శివ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు రమేష్ నాయక్,తుంగం వీరయ్య,తులసినాయక్,వెంకట్ రెడ్డి, సైదిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామీణ వికాసం బీజేపితోనే సాధ్యం

-మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం



చర్ల ఆగష్టు 4(తెలంగాణ పత్రిక)

రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈరోజు మండల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో సోమవారం మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గడపగడపకు ప్రచారం చేస్తూ, నరేంద్ర మోడీ పాలనలో సాధించిన విజయాలను కీర్తిస్తూ, త్వరలో జరగబోవు స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కౌన్సిలర్ నెంబర్ బాబా పాహిం, మండల ప్రధాన కార్యదర్శి ఇర్పా సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గూనూరి రమణ, మండల కార్యదర్శి ముత్తవరపు శ్రీనివాస చారి, చింతూరి విశ్వనాథం, కుప్పా మాధవరావు, బందా మధు, వెంబడి హరినాథ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమి కబ్జాపై ప్రజావాణిలో ఫిర్యాదు



అబ్దుల్లాపూర్ మెట్ ఆగష్టు 04 (తెలంగాణ పత్రిక ):-

అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పసుమాముల రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్ 386లో పురాతన గుడిని కూల్చి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్న వాటి మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక నాయకులు బీఎస్పీ నాయకులు ప్రహ్లాద ఆధ్వర్యంలో రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణిలో ల్యాండ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి ని కలిసి ఫిర్యాదు చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అబ్దుల్లాపూర్ మెట్ మండలం,పసుమాముల రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్-386 లో జిల్లా పరిషత్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు,1000 గజాల ప్రభుత్వ భూమిని ఆక్రమించి గత కొంతకాలంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవు.ఇట్టి విషయం మీద గత కొంతకాలంగా వార్తాపత్రికలలో కథనాలు కూడా వచ్చాయి.తద్వారా అధికార దృష్టికి వెళ్లిన వాటి మీద ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.ఆక్రమణకు గురైన ఈ భూమి యొక్క విలువ సుమారు ఐదు కోట్ల పైనే ఉంటది.గతంలో ఈ ప్రభుత్వ భూమిలో పురాతన దేవాలయం ఉండగా,ఆ గుడిని కూడా పూర్తిగా కూల్చివేసి కమర్షియల్ కట్టడాలను నిర్మిస్తున్నారు.గతంలో స్థానికుల ఫిర్యాదు మేరకు నామమాత్రంగా కూల్చివేతలు జరిగినా, మరల నిర్మాణాలను కొనసాగిస్తున్నారు.అట్టి నిర్మాణాల మీద చర్యలు తీసుకొని, ప్రభుత్వ భూమిని కాపాడి అలసత్వం వహించిన మండల రెవెన్యూ అధికారి,మున్సిపల్ కమిషనర్ మీద చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో రాంబాబు,స్వామి,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

-కవ్వాల్ లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

జన్నారం భోజనపు సురేందర్ ఆగష్టు 4 (తెలంగాణ పత్రిక)



తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ అన్నారు. జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి కేంద్రం- 1లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని అన్నారు. పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలనే పట్టించాలన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత మొదటగా వచ్చేవి ముర్రుపాలని వాటిలో పోషక పదార్థాలు అధికంగా ఉంటాయన్నారు. 7వ,నెల నుంచి పిల్లలకు రెండు సంవత్సరాల వయసు వచ్చే వరకు పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త చంద్రలీల, తల్లులు, గర్భిణీ స్త్రీలు,తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి

-సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 04జూలై ( తెలంగాణ పత్రిక)



కొత్తగూడెం (అర్బన్)బీ కార్పొరేషన్ పట్టణ పరిధిలోని అన్ని డివిజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి పారిశుద్ధ్యన్నే మెరుగుపరచాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ సుజాతకి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సోమవారం స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో పలు సమస్యలపై వినతిపత్రం అందించిన సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ ప్రజలు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని, అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్యం మెరుగుపరిచి అన్ని డివిజన్లో దోమమందును, దోమల పొగను పిచికారి చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. అలాగే వీధి దీపాలు సమస్య ఉన్నదని తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని డివిజన్లో కుక్కలు, కోతుల సమస్య చెప్పలేని స్థితిలో ఉన్నాయని ఈ సమస్యపై వాటి నివారణ కోసం చర్యలు తీసుకోవాలని వివరించారు. అలాగే ఆగిపోయిన చెత్త వాహనాలు అన్నింటిని రిపేర్ చేయించి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. అలాగే భగీరథ పైప్లైన్ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కాలువలు కూలిపోయి కాలువల్లో నీళ్లు ఆగి మునిగిపోయి అధ్వాన్నంగా ఉన్నాయని తక్షణమే కాలువలను పునరుద్ధరించి ఆయా ప్రాంతాల్లో పరిశుద్ధాత్మ మెరుగుపరచాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందించిన వారిలో కొత్తగూడెం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు మునిగడప వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, వన్ టౌన్ సహాయ కార దర్శి కోలాపూర్ ధర్మరాజు ,3 టౌన్ సిపిఐ కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ ,సహాయ కార్యదర్శులు సత్యనారాయణ చారి, బోయిన విజయ్ కుమార్, నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని ప్రజావాణిలో సబ్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన

-సిపిఐ నాయకులు, బానోత్ శ్రీనివాస్ నాయక్.

కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 4 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం చిట్టి రామవరం తండా వాసులు 19వ డివిజన్లో గిరిజన లంబాడి పోడు రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు బానోత్ చందర్, బానోత్ శ్రీనివాస్ నాయక్ లు మాట్లాడుతూ,గరిపేట గ్రామపంచాయతీ గ్రామ పరిధిలోని అంబేద్కర్ నగర్ బీట్ లోని ఫారెస్ట్ భూమి కంపార్ట్మెంట్ నెం. 1 సర్వే నంబర్ 20 లో గల రోఫర్ ఫారెస్ట్ పోడు భూములను గత 1980 నుండి 45 సంవత్సరాలుగా మా పూర్వీకుల నుండి పోడు నరికి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాము. తెలంగాణ ప్రభుత్వం వారు ఇటీవల గిరిజనుల పోడు భూములకు పట్టాలు మంజూరు చేయుటకు అనుమతి ఇచ్చినారు ఈ కార్యక్రమంలో పోడు రైతులం అందరం జిల్లా కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకోగా షెడ్యూల్ తెగలు ఇతర పరంపరాగాత అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 మరియు నిబంధనలు 2012, అటవీ హక్కుల కమిటీ విచారణ నోటీసులు ద్వారా చిట్టి రామవరం తండా వాసులు గతంలో మొత్తం 340 మంది పోడు రైతులు పట్టాల కొరకు దరఖాస్తు చేయగా అందులో 97 మంది రైతులకు మాత్రమే జాబితాలు తయారు చేయగా అప్పుడు ఉన్న,అధికార పార్టీ అయినా బి ఆర్ ఎస్ ప్రభుత్వం వారు,అనుకూలమైన వారికి మాత్రమే పట్టాలు మంజూరు చేసినారు. అప్పుడున్న ఫారెస్ట్ అధికారి ఎఫ్ డి ఓ.మా భూమి మొత్తం 54 ఎకరాలు ఉండగా అందులో నుంచి 18 ఎకరాలు మాత్రమే పట్టాలు ఇచ్చారు మిగిలిన భూమినీ గిరిజన రైతులకు ఇవ్వకుండా కొంతమందికి అధికారులు డబ్బులు పెట్టినావని పోడు రైతులకు మాయ మాటలు చెప్పి పట్టాలు ఇచ్చినారు. మిగతా రైతులకు 35 మంది అన్యాయం జరిగిందని చిట్టి రామవరం రైతులు మోసపోయామని సిపిఐ పార్టీ నాయకులకు చెప్పగా ఈరోజు ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అయిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ సార్ కి ఫిర్యాదు చేయడం జరిగింది ఇప్పటికైనా మా 35 మంది పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టి రామవరం తండా ప్రజలు పాల్గొన్నారు.

## కృషి,తపన, పట్టుదల ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు

-జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్

-అథ్లెటిక్స్ లో రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనబరిచిన ఆనందరావు-శకుంతల దంపతులను అభినందించిన జిల్లా ఎస్పీ

తెలంగాణ పత్రిక /ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:



కృషి, పట్టుదల, ఆత్మస్థైర్యం ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు .సికింద్రాబాద్ లోని జింఖానా గ్రౌండ్ లో ఈనెల 03 న మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిర్వహించిన పరుగు పందెం , నడక పోటీలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచిన దంపతులను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో అభినందించారు. ఆసిఫాబాద్ మండలం బూరుగుడ గ్రామానికి చెందిన వి ఆనంద్ రావు 55 వయస్సు గ్రూప్ లో, మూడు కిలోమీటర్ల వాక్, 1500 మీటర్ల పరుగు పందెంలో పురుషుల విభాగం లో రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానం, ఆయన సతీమణి శకుంతల (50) వయసు గ్రూప్ లో 3కి.మి వాక్ , 1500 మీటర్ల పరుగు పందెంలో మహిళా విభాగంలో రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానం పొందారు. పెద్ద వయసు ఉన్న ఆనందరావు శకుంతల దంపతులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కు పేరు ప్రఖ్యాతలు తీసుకోవచ్చారని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ వృద్ధ దంపతులు ఎంతోమందికి ఆదర్శమని కొనియాడారు. కృషి, తపన, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని, క్రీడల పట్ల ఆసక్తి అనేది వయసుతో పనిలేదని అన్నారు.

## ప్రముఖ సౌండ్ అండ్ డెకరేటర్స్ అధినేత నంది వీరభద్రం మృతి పట్ల సంతాపం తెలిపిన

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగష్టు 4 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచకు చెందిన ప్రముఖ సౌండ్ అండ్ డెకరేటర్స్ అధినేత,నంది వీరభద్ర రావు,అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి 5 వ వార్డు గాంధీనగర్, లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, తో పాటు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. కేటీపీఎస్ ఫోర్ మెన్ రామ్ లీలా ప్రసాద్ దశదినకర్మల్లో పాల్గొన్న కొత్వాల, 2,కేటీపీఎస్ గ్రేడ్ వన్ ఫోర్ మెన్,రామ్ లీలా ప్రసాద్, ఇటీవల మరణించారు. సోమవారం ఆయన దశదిన కర్మ సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుపాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు,కొత్తపల్లి సోమయ్య, కందుకూరి రాము,కాటుకూరి శేఖర్ కత్తి శ్రీను, కొమ్మరపు ఆదమ్, సీతారాములు, ప్రసాద్ కుటుంబసభ్యులు,వీరభద్రం సార్, నందిగామ జయరాజు,కేసుపాక లక్ష్మీ, కోట వెంకటేశ్వర్లు,నంది శివ, నంది జగదీష్,అన్వర్,బాబా యూసుబ్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంగా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

-ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి

-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి

-అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్

కొత్తగూడెం ఆర్ పి ఆగష్టు 4 (తెలంగాణ పత్రిక )




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాలవంచ :- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఆందోళన నిర్వహించిన ఏఐఎస్ఎఫ్. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సరిపడా తరగదులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని కళాశాల ప్రాంగణంలో చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, వర్షాకాల నేపథ్యంలో తరగతి గదులు సరిపోక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యార్థులు కళాశాలకు వస్తున్నారని మంచినీటి సౌకర్యం మూత్రశాలలో మొదలగు మౌలిక వసతులు లేమితో ప్రభుత్వ కళాశాలలు విచ్ఛిన్నమవుతున్నాయని వెంటనే ఎమ్మార్వో, కి ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్ ఉపాధ్యక్షులు సంజయ్ మహేష్ నవీన్ వంశీ నాగసాయి తదితరులు పాల్గొన్నారు.

## చలో భద్రాద్రి చలో భద్రాద్రి

-తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 04 జూలై ( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యులందరికీ తెలియజేయు విషయమేమనగా ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాలుగో స్తంభంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పాలక ప్రభుత్వాలు జర్నలిస్టులను సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు జర్నలిస్టుల వార్తలు రాసే క్రమంలో దాడులు జరుగుతున్నాయి పీడీ యాక్ట్ పెట్టే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, అక్రిడేషన్ నే సాకుగా చూపి జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దని ప్రతి రిపోర్టర్ కి సంక్షేమాన్ని అందజేయాలని, జర్నలిస్టుల కుటుంబాలకు, పిల్లలకు విద్య వైద్యం ఫీజులలో 50% రాయితీ కల్పించాలని ఇందిరమ్మ ఇల్లులు తదితర సౌకర్యాలు లబ్ధి చేకూర్చడానికి పాలక ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సిన క్రమంలో ఈనెల ఆగష్టు 23 శనివారం రోజున భద్రాచలంలో జరిగే తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ మహాసభను విజయవంతం చేద్దాం కదులుదాం కలుద్దాం చలో భద్రాద్రి చలో భద్రాద్రి తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ 9908796369 ఒక ప్రకటనలో కోరారు

# టూ ది సబ్ రిజిస్టర్ ఉంటేనే రిజిస్ట్రేషన్ అంటున్న సబ్ రిజిస్టర్

**- మండల రెవెన్యూ సర్వేయర్ తో సర్వే చేసి ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తాం అంటున్న జిల్లా రిజిస్టర్**

గంగాధర తెలంగాణ పత్రిక :

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని గంగాధర సబ్ రిజిస్టర్ కార్యాలయం లో ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వహిస్తున్న సదాశివరామకృష్ణ గ్రామాల్లోని ఇంటి నెంబర్ గల రిజిస్ట్రేషన్ చేయడం లేదు. గతంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామేల సత్పతి గ్రామంలోని ఆబాది భూముల రిజిస్ట్రేషన్ కోసం గ్రామపంచాయతీ కార్యదర్శి ఇంటి స్థలం మరియు ఇల్లు వైశాల్యంతో సర్టిఫై చేసి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లోని కార్యదర్శులు కలెక్టర్ సూచన విధంగా ఇల్లు వైశాల్యం స్థలాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి సర్టిఫై చేసి ఇస్తున్నారు. కానీ గంగాధర ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ మాత్రం కార్యదర్శులు సర్టిఫై చేసే పత్రాలను పరిగణలోకి తీసుకోకుండా టు సబ్ రిజిస్టర్



అని కార్యాలయ చిరునామాతో ఆస్తి యొక్క షెడ్యూల్ ధ్రువీకరణ పత్రాల్లో పూర్తి వివరణతో ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని తెలుపుతున్నారు. రిజిస్ట్రేషన్ కు వచ్చిన వారు ఇన్చార్జి సబ్ రిజిస్టర్ చెప్పిన విధంగా సర్టిఫై చేయాలని గ్రామాల్లోని కార్యదర్శులను కోరగా వారు టు సబ్ రిజిస్టర్ అని కార్యాలయ చిరునామాతో ఇవ్వడానికి ఆదేశాలు లేవని తెలుపుతున్నారు. కలెక్టర్ జారీ చేసిన సర్క్యులర్ లో కేవలం అబది భూమిలోని ఇంటి స్థలం మరియు ఇంటి వైశాల్యంతో స్థలం యొక్క హద్దులు క్షేత్రస్థాయిలో సందర్శించి అట్టి పత్రాన్ని మాత్రమే సర్టిఫై చేసి ఇవ్వాలని సూచించినట్టు తెలుపుతున్నారు. ఇంటి నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేసుకొని బ్యాంకు లోన్ తీసుకుందాం అంటే రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నాం అని రిజిస్ట్రేషన్ కి వచ్చిన వారు తెలుపుతున్నారు. సబ్ రిజిస్టర్ తెలిపిన వివరాలపై జిల్లా రిజిస్టర్ ప్రవీణ్ కుమార్ ను వివరణ కోరగా మండల రెవెన్యూ సర్వేయర్ సర్వే చేసిన లెటర్ పై గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతకం చేసి ఇస్తే సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేస్తారు అని జిల్లా రిజిస్టర్ తెలిపినారు

# మాజీ సీఎం శిబు సోరెన్ మరణం పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

(తెలంగాణ పత్రిక ఆగస్టు 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

జార?ండ్ ముక్తి మోర్చా అధినేత, మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఒక ఉద్యమ నాయకుడిగా, ప్రజల కోసమే జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా శిబు సోరెన్ నిలిచారని నామ కొనియాడారు. ఆయన జార?ండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం దశాబ్దాల పాటు పోరాడిన ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, శిబు సోరెన్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తన మద్దతు తెలిపారని నామ గుర్తు చేశారు. పేదలకు, వెనుకబడిన వారికి న్యాయం కోసం నిరంతరం కృషి చేశారని, శిబు సోరెన్ ఒక నిజమైన



ప్రజానాయకుడని, ప్రజల నాడిని అర్థం చేసుకునే నేతగా కొనియాడుతూ, భారత రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి అని నామ తెలిపారు. శిబు సోరెన్ నాయకత్వ లక్షణాలు ప్రతి రాజకీయ నాయకుడికి ఆదర్శమని, ఆయన మరణం జార?ండ్ రాష్ట్రానికే కాదు, దేశానికే తీరని లోటు అని పేర్కొన్నారు. అవకాశాల కోసం కాకుండా, ఉద్యమాల కోసం రాజకీయాల్లోకి వచ్చిన గొప్ప నేత శిబు సోరెన్ అని ఆయన జీవితం, పోరాటం, త్యాగం కొత్త తరానికి ప్రేరణ అని అభిప్రాయపడ్డారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమైన నేతలలో ఆయన ముందు వరుసలో ఉండేవారన్నారని, పార్లమెంట్‌లో ఆదివాసీల గొంతుగా నిలిచిన గొప్ప నేత అని కొనియాడారు. ఎనిమిది సార్లు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన సోరేన్ తో తనకు 15వ లోక్ సభ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా వున్నపుడు ఉన్న రాజకీయ పరిచయాన్ని నామ గుర్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడే విధానం, ప్రజల మధ్య తిరిగే తీరు చిరకాలం గుర్తుండిపోతుందని, జీవితాంతం ప్రజల కోసమే జీవించిన నాయకుడు అని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన నామ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ప్రార్థించారు.

# కరుణించని వరుణుడు..మొహం చాటేసిన వాన

**-ఎండ తాకిడికే నెర్రెలు వారుతున్న భూతల్లి**
**-20 రోజులుగా చినుకుజాడే లేదు**
**-ఆందోళనలో అన్నదాతలు**
**-ఖరీఫ్ సాగు పై గంపెడాశలు పెట్టుకున్న రైతన్నలకు కన్నీళ్లే మిగులుతున్నాయి**

నార్సింగి ఆగస్టు 04 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా గత కొద్దిరోజులుగా చినుకులు మొఖం చాటేయడంతో వరినారు పొలాలు ఎండిపోతున్నాయి.దీంతో రైతులు ఆదోళన వ్యక్తం చేస్తున్నారు.కొన్నిరోజుల క్రితం వరకు వర్షాలు జోరుగా కురవడంతో ఖరీఫ్ సాగుకు ఢోకా లేదనుకున్న రైతన్నల



ఆశలు మెల్లిమెల్లిగా ఆవిరవుతున్నాయి.దాదాపు 20 రోజులుగా చినుకుజాడే లేక పొలంలో నెర్రెలు వారుతున్నాయిని వాపోయారు.వాన దేవుడు కరుణించి వర్షాలు కురిపించాలని రైతులు ఆశగా చూస్తున్నారు.ఓ వైపు వరుణుడు ముఖం చాటేయగా మరోవైపు సాగునీరు అందకపోవడంతో ఖరీఫ్ రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.తడులు లేక వరినాట్లు ఎండిపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.వాటిని కాపుడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.ఖరీఫ్ ప్రారంభంలో వర్షాలు కురవడంతో పలు గ్రామాలకు చెందిన రైతులు వరి ఎదలు,ఉడుపులు నిర్వహించారు.ప్రస్తుతం వేసవిని తలపించేలా ఎండలు కాస్తుండడంతో వరి ఎదలతో పాటు నాట్లు మాడుతున్నాయి.వర్షాలు కురవకపోవడంతో పలు చెరువుల్లో నీరు చేరని పరిస్థితి ఏర్పడింది.పంటను రక్షించుకునేందుకు రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.

# కెసిఆర్ డబుల్ బెడ్రూమ్ వద్దు ఇందిరమ్మ ఇల్లే కావాలి

**-డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన బాధితులతో కలిసి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన జీవన్ రెడ్డి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 4





జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ కు తరలివెళ్లారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని, తమని ఆదుకోవాలని నిరుపేద లబ్ధిదారులు జీవన్ రెడ్డి కి తమ గోడు వెళ్లబోసుకున్నారు.బిందెలతో నీళ్ళు మోసుకొని ఇల్లు నిర్మించుకున్నాం.కేసీఆర్ డబుల్ బెడ్రూమ్ ఇళ్లు వద్దు మాకు ఇందిరమ్మ ఇళ్లే కావాలి మా ఇల్లు మాకు కావాలి అని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మొర పెట్టుకున్నారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.లబ్ధిదారులకు గతంలో కేటాయించిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల కాగితాలు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.2008 లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసిందని, డబుల్ బెడ్రూమ్ నిర్మాణం లో ఇల్లు కోల్పోయిన లబ్ధిదారులకు అందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు.అర్హులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అర్హతకు అనుగుణంగా ఇల్లు మంజూరు చేయాలి.వివిధ దశల్లో ఉన్న 1611పరిశీలించి 52 కోట్లు అవసరం అవుతాయని నివేదిక ఇచ్చారని గుర్తు చేశారు.3500 ఇల్లు కేటాయించి రెండేళ్లు గడుస్తున్న కేవలం 500 మంది మాత్రమే ఇళ్లలోకి చేరారని, మిగిలిన వారు సైతం ఇళ్లలోకి వెళ్ళేందుకు గడువు విధించాలని కోరారు.పాఠశాల, ప్రార్థన మందిరాలు నిర్మించాలని సూచించారు.2008 లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం కింద రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు భూసేకరణ చేపట్టి 4000 మందికి ఇల్లు కేటాయించినాము.4000 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అప్పటి టీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్మాణంలో ఉన్న ఇళ్లకు నిధులు కేటాయించకుండా ఇళ్లను నిలిపి వేశారు.ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తుందో అని వివిధ దశల్లో ఉన్న 2000 ఇళ్లను కూల్చివేసి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణం తెరపైకి తీసుకు వచ్చారు.ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం చేపట్టినం.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇల్లు కూల్చివేయడం తో నిరాశ్రయులు అయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నిరుపేదల్లో ఆశలు చిగురించాయి.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణంలో ఇల్లు కోల్పోయామని,ఇళ్ల మంజూరిలో ప్రాధాన్యత ఇచ్చి, ఇల్లు కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకంలో కేటాయించిన ఇళ్లలో 1611ఇల్లు వివిధ దశల్లో ఉన్నాయి.ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం, తాగునీటి సదుపాయం కోసం నిధులు కేటాయించింది. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లో మౌలిక వసతుల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే ఇళ్ల నిర్మాణాలు పరిశీలించాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేయగా, నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు అవసరం అవుతాయని కలెక్టర్ పరిశీలించి నివేదిక సమర్పించారు.3500 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించి 20 నెలలు గడుస్తున్నాయి.ఎన్నికలకు ముందుగా ఎటువంటి మౌలిక వసతులు కల్పించకుండా ఇల్లు కేటాయించారు. సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేశారు.3000 మంది లబ్ధిదారులు ఇప్పటికీ ఇళ్లలోకి చేరాల్సిన అవసరం ఉంది.పాఠశాల ,ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేయాలి. తాత్కాలికంగా పాఠశాల, బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలి.ప్రార్థన మందిరాల కోసం దాదాపు 20 ఎకరాలు ఖాళీ స్థలం ఉంది.ఆలయ నిర్మాణం, మసీదు,చర్చ్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి.అర్బన హౌసింగ్ కాలనీ లో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి.అర్బన్ హౌసింగ్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తామని కలెక్టర్ సానుకూలంగా స్పందించారనీ అన్నారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద సొంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుంది అని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న

**- గరికపాటి మోహన్ రావు,అజ్మీరా సీతారాం నాయక్,గంటా రవి కుమార్,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

నల్లబెల్లి ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఎం అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ నూతన పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ కౌన్సిల్ మెంబర్ గరికపాటి మోహన్ రావు,మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మిరా సీతారాం నాయక్,జిల్లా అధ్యక్షులు గంటా రవి కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రభారి నాంపల్లి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా శ్రీను,జిల్లా కార్యదర్శి తడుక అశోక్,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,మండల ప్రధాన కార్యదర్శులు,మండల కమిటీ సభ్యులు,వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



చిన్న శంకరం పేట జూలై 4. (తెలంగాణ పత్రిక)

చిన్నశంకరంపేట మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభించింది. సోమవారం ఉదయం స్థానిక జీకే వైర్ కంపెనీ సమీపంలో మగ వ్యక్తి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నారాయణ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడు ఎవరు, అనేది తెలియాల్సి ఉంది. అయితే గత కొన్ని రోజులుగా రోడ్డుపై తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిగా అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నట్లు నారాయణ గౌడ్ తెలిపారు

## అక్రమ ఇసుక టాటా వాహనం పట్టివేత



కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 4.

పోతంగల్ మండల కేంద్రానికి చెందిన షేక్ ఫిరోజ్ అనే వ్యక్తి ఉదయం పోతంగల్ మంజీరా నది నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా రెండవ వంతెన వద్ద టాటా వాహనాన్ని అదుపులో తీసుకొని అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోటగిరి ఎస్సై సునీల్ తెలిపారు. ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గంజాయి అమ్ముతున్న ఇద్దరిపై కేసు నమోదు -రిమాండ్



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఆగస్టు 04

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిరిసిల్ల రూరల్ సీఐ కె. మొగిలి తెలిపారు.ఆదివారం తంగళ్లపల్లి ఎస్సై ఎం.ఉపేంద్రచారి కి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసు బృందం తంగళ్లపల్లి శివారులోని స్మశాన వాటిక వద్ద తనిఖీలు జరిపి గంజాయి అమ్ముతున్న ఇద్దరిని పట్టుకొని అరెస్టు చేశారు.అరెస్టైనవారు బద్దెనపల్లికి చెందిన ఎండి సాదిక్, తంగళ్లపల్లి రాజేష్‌గా పోలీసులు గుర్తించారు. వీరి వద్ద నుంచి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.వీరిద్దరిని విచారించగా కొన్ని రోజులుగా పరిసర గ్రామాల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు తేలింది.కేసు నమోదు చేసి అరెస్ట్ అయిన వీరిద్దరిని సిరిసిల్ల కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు సీఐ వెల్లడించారు.ఈ కేసులో చురుగ్గా పనిచేసిన తంగళ్లపల్లి ఎస్సై ఉపేంద్రచారి,ఏఎస్ఐ రవీందర్, కానిస్టేబుళ్లు నరేందర్, ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్, సందీప్, అబ్బాస్ అలీ, రామ్మోహన్‌లను సీఐ అభినందించారు.గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. ప్రజలు ఈ తరహా సమాచారం పోలీసులకు అందించాలని కోరారు.

## విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కలిసిన జిల్లా కలెక్టర్

**-ఎన్ ఐ టి లో పూలమొక్క అందజేత....**



వరంగల్ జిల్లా ఆగస్టు 4 తెలంగాణ పత్రిక

రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ను సోమవారం హన్మకొండ లోని ఎన్ ఐ టి అతిథి గృహంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. మాన్ సూన్ అప్రమత్తత చర్య ల నేపథ్యం లో బల్దియా పరిధి లో చేపడుతున్న విధానాలను పరిశీలించడానికి నగరానికి చేరుకున్న విపత్తు నిర్వహణ స్పెషల్ సి ఎస్ ను కలెక్టర్ కలిశారు.అనంతరం బల్దియా ప్రధాన కార్యాలయం లో మాన్ సూన్ అప్రమత్తత పై వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో స్పెషల్ సి ఎస్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి వివరాలేంటి

**–లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

(తెలంగాణ పత్రిక ఆగస్టు 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి, గత ఐదేళ్లలో వాస్తవ రుణాల వివరాలేంటి..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఆఫ్- బడ్జెట్ రుణాలను సర్దుబాటు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగ ఏర్పాటు వివరాలను కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా.. అన్ని రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి( ఎన్బిసి).. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డి పి )లో ఒక శాతంగా నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. కోవిడ్ -19 తర్వాత 2020-21 ఆర్థిక సంవత్సరానికి.. రాష్ట్రాల రుణ పరిమితిని రెండు శాతం పెంచినట్లు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఆర్ బీ ఐ) మార్గదర్శకాల మేరకు రుణాల కేటాయింపు ఉంటుందని తెలిపారు. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డిపి )లో రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి ( ఎన్బిసి).. 2020- 21 ఆర్థిక సంవత్సరంలో.. రాష్ట్రాలవారీగా వివరాలు తెలుపుతూ.. తెలంగాణకు 30, 102 కోట్లు, గత ఐదేళ్లలో అన్ని రాష్ట్రాల వాస్తవ బహిరంగ మార్కెట్ వివరాలు పేర్కొంటూ..2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 56,209 కోట్లు, ఆఫ్ - బడ్జెట్ రుణాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 2,697 కోట్ల కేటాయింపులు జరిగినట్లు వివరించారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన జీవన్ రెడ్డి



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) ఆగస్టు 4

జగిత్యాల రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేశారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తోనే ఇంటి సౌకర్యం. గత 10 సంవత్సరాల నుండి ఒక్క ఇల్లు నిర్మించలేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లోకి రాగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేబడుతుంది అని అన్నారు.లబ్ధిదారులు అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తొందరగా ఇంటి నిర్మాణం మొదలు పెట్టలాని తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నియోజవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తా



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33, 31 వ డివిజన్లలో సీసీ రోడ్ పూర్తిగా దెబ్బతినడంతో కాలనీ వాసులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గత నెల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, వారి సమస్యపై స్పందించిన కొలను హన్మంత్ రెడ్డి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ మంజూరు చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, బీసీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్, 33 వ డివిజన్ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, 31 వ డివిజన్ అధ్యక్షులు పితాని శ్రీనివాసరావు, నరసింహారావు, రాంచందర్ నాయక్, దాల్ నాయుడు, ఆటో శ్రీను, గౌస్ బాయ్, భుజంగ రెడ్డి, రాయుడు, వెంకట్ రెడ్డి, సరితా రెడ్డి, రాధా జ్యోతి, ధనలక్ష్మి, నవ్య బేకరీ, సత్యవతి, చిరంజీవి, ఈశ్వర్, రాజు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

చర్ల ఆగస్టు 4 :



చర్ల మండల పరిధిలో ఉన్న సీ కత్తి గూడెంలో ఆదివాసులతో గోండ్వానా సంక్షేమ పరిషత్తు నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి ప్రజానీకం అంత జయప్రదం చేయాలని సోమవారం పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించాలని. ఆదివాసి ఉద్యోగస్తులకు ఆప్షనల్ హాలిడే ప్రకటించాలని ఆది వాసి సంఘాల సమన్వయ కమిటీ జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలకు కృషి చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆదివాసి విద్యార్థి రాష్ట్ర కన్వీనర్ ఇర్ప ప్రకాష్ దొర, చర్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం వరప్రసాద్ ఇర్పఅరుణ్ కుమార్ ఇర్ప తులసమ్మ, కొమరం నాగేశ్వరరావు, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతపై మాజీ ఎంపీ నామ ఆరా

(తెలంగాణ పత్రిక ఆగస్టు 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలువురు బాలికలు సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరా తీశారు. విద్యార్థినులు ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి వైద్యం అందించాలన్నారు. గత పదిహేడవ లోక్ సభ సమయంలో తన నిధులు నుండి కేటాయించిన అంబులెన్సు స్థానిక కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లో నే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగిన



ప్రతిసారీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతూనే, సమస్యల మూలాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆశ్రమ పాఠశాలలు గిరిజన పిల్లలకు విద్య అందించే ముఖ్య కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యార్థుల ఆహార నాణ్యత, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు అధికారులను కోరారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని నామ పేర్కొన్నారు.

# మహిళా ఫుట్ బాల్ అకాడమీ స్థాపించి శివంగులను తయారు చేస్తున్న డాక్టరమ్మ

**– డాక్టర్ "విజిల్" –**

**–తెలంగాణలోనే ఏకైక మహిళా ఫుట్ బాల్ సెక్రటరీ**

**–మరోవైపు డాక్టర్ కవితా రెడ్డి ఫౌండేషన్' ద్వారా స్త్రీలు, బాలికలకు సేవలు**

విఘ్నేష్ - తెలంగాణ పత్రిక - నిజామాబాద్ బ్యూరో





ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న.. ఈ మాట చెప్పింది మదర్ థెరిస్సా.. ఈ మాటను అక్షరాలా తన బాటగా మార్చుకున్నారు నిజామాబాద్ డాక్టర్ కవితా రెడ్డి.. డాక్టర్ గా విధులు నిర్వర్తిస్తూనే ఫుట్ బాల్ అకాడమీని స్థాపించి గ్రామీణ అమ్మాయిలను నేషనల్ ఇంటర్నేషనల్ రేస్ కు రెడీ చేస్తున్నారు.. విజిల్ సినిమాలో ఫుట్ బాల్ మహిళా జట్టుకు కోచ్ గా మారి హీరో విజయ్ స్ఫూర్తి వంతంగా నిలుస్తారు.. అలాగే గ్రామీణ బాలికలకు చేయూతనందిస్తూ తెలంగాణలోనే మొదటి ఫుట్ బాల్ అకాడమీని స్థాపించి సెక్రటరీగా మారారు డాక్టరమ్మ.. స్పెషల్ స్టోరీ డాక్టర్ విజిల్..

**స్టేట్ టూ ఫుట్ బాల్..**

తెలంగాణలోనే నిజామాబాద్ ఇప్పుడు విమెన్ ఫుట్ బాల్ హబ్ గా మారిపోయింది.. డాక్టర్ కవితా రెడ్డి చేస్తున్న కృషి ప్రధాన కారణంగా చెప్పుకోవాలి.. ఒక డాక్టర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇంకా ఏదో చేయాలనే వెలితితో వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు.. గ్రామీణ బాలికల కోసం నిజామాబాద్ లో ఒక ఫుట్ బాల్ అకాడమీని స్థాపించారు.. తెలంగాణా అన్ని ప్రాంతాల నుంచి ఆసక్తి కలిగిన అమ్మాయిలను జాతీయ స్థాయి వరకూ సెలెక్ట్ అయ్యేలా ఆపై ఇంటర్నేషనల్ స్థాయికి తీసుకెళ్లే గోల్ పెట్టుకున్నారు.. గ్రామం పట్టణం నగరం అనే తేడా లేకుండా అంతటా ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉంటారు. గ్రామాల్లో సైతం ఫుట్ బాల్ శివంగులూ ఉంటారు.. కానీ చేయూత అనేదే కావాలి.. అంతటా అందరికీ అన్నీ రకాల చేయూత అందక వజ్రాల లాంటి క్రీడాకారులు మరుగున పడిపోతారు.. ఇదే విషయాన్ని గమనించారు డాక్టర్ శీలం కవితా రెడ్డి. నిజామాబాద్ లో గైనకాలజిస్ట్ గా పేరొందిన ఈ డాక్టరమ్మ తన సేవా కార్యక్రమాలతో కూడా అంతే గౌరవాన్ని పొందుతున్నారు.. డాక్టర్ గా స్థిరపడ్డాక 'డాక్టర్ కవితా రెడ్డి ఫౌండేషన్' స్థాపించి స్త్రీలు, బాలికల ఆరోగ్యం కోసం పని చేయాలని నిశ్చయించుకు న్నారు.. పేద మహిళల ఆరోగ్య సమస్యలను పట్టించుకోవడం అవసరం అనే భావనతో అనుకున్నది చేశారు.. ఫౌండేషన్ ద్వారా ఎంతో మందికి సేవలు చేస్తున్నారు..

**ఫుట్ బాల్ అకాడమీ స్థాపన**

నిజామాబాద్ నగరంలో ఒకసారి బాలికల ఫుట్ బాల్ టోర్నమెంట్ జరుగుతుంటే కవితా రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. అక్కడ పాల్గొన్న అమ్మాయిల క్రీడా నైపుణ్యం చూసి ఆశ్చర్యపోయారు.. ఎంతటి పేదరికంలో ఉన్నా సరైన పోషణ, డ్రస్, షూస్ లేకపోయినా వారు గ్రౌండ్ లో చిరుతల్లా పరిగెడుతూ ఆడారు. అలాంటి పిల్లలకు సరైన శిక్షణ ఇస్తే మరింతగా దూసుకుపోతారని గ్రహించారు డాక్టరమ్మ.. 2019లో డాక్టర్ కవితారెడ్డి ఫుట్ బాల్ అకాడెమీ స్థాపించాను. నిజామాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతం బాలికలకు హాస్టల్ ఏర్పాటు చేసి ఫుట్ బాల్ శిక్షణ ఇప్పిస్తున్నారు.. బాలికలు రోజూ వచ్చి ఉచిత శిక్షణ తీసుకుంటున్నారు.. బయటి ఊళ్ల అమ్మాయిలు హాస్టల్లో ఉంటూ శిక్షణ పొందుతున్నారు..

విషన్ 2027లో భారత జట్టుకు ఎంపికై అంతర్జాతీయ పోటీలకు వెళ్లేలా బాలికలు నిజామాబాద్ అకాడమీ లో శిక్షణ పొందుతున్నారు..

**ఏకైక మహిళా ఫుట్ బాల్ సెక్రటరీ**

డాక్టర్ కవితారెడ్డి తన అకాడమీని ఆలిండియా ఫుట్ బాల్ ఫెడరేషన్, తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ కు అనుబంధంగా రిజిస్టర్ చేశారు. తెలంగాణలో మొత్తం 8 ఫుట్ బాల్ క్లబ్బులు ఉండగా మహిళా కార్యదర్శి ఉన్న క్లబ్ మాత్రం నిజామాబాద్ టీమ్ ఒక్కటే కావడం విశేషం.. ప్రస్తుతం డాక్టర్ కవితారెడ్డి ఫుట్ బాల్ అకాడమీలోని బాలికలు కోచ్ గొట్టిపాటి నాగరాజు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నారు. గతంలో నాగరాజు శిక్షణలోనే గుగులోత్ సౌమ్య అంతర్జాతీయ క్రీడాకారిణిగా ఎదిగారు.. శిక్షణ పొందుతున్న బాలికల్లో వివిధ జిల్లా లకు చెందిన ఇంటర్, డిగ్రీ చదువుతున్న గ్రామీణ ప్రాంతాల వారున్నారు. వీరందరికీ కవితారెడ్డి తన సొంత ఖర్చుతోనే వసతి, ఆహారం, డ్రెస్సులు, వైద్య సౌకర్యం కల్పిస్తున్నారు. ఇతర ప్రాంతాల్లో టోర్నమెంట్లకు వెళ్లాల్సి వస్తే అవసరమైన సామగ్రి, ప్రయాణ ఖర్చులన్నీ డాక్టరమ్మే భరిస్తున్నారు. ఈ అకాడమీ నుంచి ఇప్పటివరకు పలువురు బాలికలు పశ్చిమబెంగాల్, కర్ణాటక, జార?ండ్ రాష్ట్రాల్లో నేషనల్స్ ఆడారు. మరికొందరు ఇతర రాష్ట్రాల క్లబ్ లకు ఆడారు. ఖేలో ఇండియా కార్యక్రమం కింద అండర్-13, అండర్ 15లో 14మంది ఆడారు..

**నిజామాబాద్ లో లీగ్ లు**

తెలంగాణ లోనే ఫస్ట్ టైం నిజామాబాద్ లోనే ఉమెన్ ఫుట్ బాల్ లీగ్ లు నిర్వహించే పరిస్థితి తీసుకొచ్చారు.. ఆయా జిల్లాల నుంచి ఆరు టీమ్ లు ఇందులో తలపడ్డాయి.. సీనియర్ న్యాయవాది రాజేందర్ రెడ్డి ఈ లీగ్ కు కన్వీనర్ గా వ్యవహరించారు.. మాజీ కార్పొరేటర్ సుధీర్ లీగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించారు.. రాజేందర్ రెడ్డి న్యాయవాదిగా కొనసాగుతూ కూడా ఫుట్ బాల్ కోసం సమయం కేటాయిస్తున్నారు.. స్కూల్స్ స్థాయి నుంచే పిల్లలకు క్రీడలలో మార్కులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని న్యాయవాది రాజేందర్ రెడ్డి సూచిస్తున్నారు.. %జుూఎౖ% చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఈ లీగ్ కు వచ్చి నిర్వాహకులను అభినందించారు.. తాను ఒక క్రీడా కారునిగా క్రీడల ప్రాముఖ్యత తెలుసని నిజామాబాద్ క్రీడాకారుల చిరునామా అని వ్యాఖ్యానించారు.. నిజామాబాద్ లో వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు..

**ఫౌండేషన్ ద్వారా కవిత రెడ్డి సేవలు**

డాక్టర్ కవితారెడ్డి తన హెల్త్ ఫౌండే షన్ ద్వారా 2017 నుంచి పేద గర్భిణులకు ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తూ వస్తున్నారు. నాలుగు వేల మందికి హెల్త్ కార్డులు ఇచ్చారు. ఈ కార్డ్ ఉన్నవారికి తన ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలూ కల్పిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10 తరగతుల విద్యార్థినులకు అనీమియా వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. సేవా కార్యక్రమాల విషయంలో తనను భర్త రవీందర్ రెడ్డి కుమారుడు డాక్టర్ పరీక్షిత్ సాయినాథ్ రెడ్డి లు అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుండటంతో డాక్టర్ కవితా రెడ్డి ఉత్సాహంగా అటు సేవా కార్యక్రమాల్లో ఇటు మహిళా ఫుట్ బాల్ సెక్రటరీగా దూసుకెళ్తున్నారు...

# టి ఆర్ నగర్ లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజయ్ భూమి పూజ

జగిత్యాల పట్టణం, ఆగస్టు 04, (తెలంగాణ పత్రిక):

పట్టణ 47, 48, వార్డులలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణం అభివృద్ధికి ముఖ్యమంత్రి 50 కోట్ల నిధులు మంజూరు చేయగా అభివృద్ధి కి అంచనాలు రూపొందిస్తున్నామన్నారు. టి ఆర్ నగర్ లో 60 లక్షల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాం రెండో విడతగా 60 లక్షలతో పనులు ప్రారంభించుకున్నామన్నారు. కొత్తగా వేసిన సిమెంట్ రోడ్లను పర్యవేక్షించారు. గతంలో టి ఆర్ నగర్ లో 116 మందికి జీవో 58 లో భాగంగా ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లను అర్హులు అందరికీ మంజూరు చేస్తామన్నారు. జగిత్యాల పట్టణ పచ్చదనం, పారిశుధ్యం అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం అన్నారు. తడి పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో



అన్ని పురపాలక సంఘాల లో అత్యధిక నిధులు జగిత్యాల కు చేయడం జరిగిందన్నారు. ప్రజల మద్దతుతోనే పట్టణం అభివృద్ధి సాధ్యం అవుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఏఓ శ్రీనివాస్, డి ఈ వరుణ్, ఏ ఈ శరన్, అనిల్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, అడువల



లక్ష్మణ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు చాంద్ పాషా, దేవేందర్ నాయక్, కుసరి అనిల్, బిద్దం లత జగన్, గుగ్గిళ్ళ హరీష్, రేణుకమొగిలి, మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్, వార్డునాయకులు పురుషోత్తం రావు, నాగయ్య,చేట్పల్లి సుధాకర్ , శరత్ రావు, లవంగ రాజేందర్, రాచర్ల విజయ్,శరత్ రావు, యం ఏ ఆరిఫ్, శ్రీరామ్ భిక్షపతి, విఘ్నేష్,మున్సిపల్ సిబ్బంది, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ సహకారంతో దోమకొండ మండలంలో నూతన రేషన్ కార్డులు 352

**–మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్**

కామారెడ్డి ఆగస్టు 4,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో 352 నూతన రేషన్ కార్డులు మరియు ఆడిట్ చేసిన కార్డులు 1841 మంజూరయ్యాని మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ తెలిపారు. 11 సంవత్సరాల తర్వాత అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చారు.మరియు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయి. దోమకొండ కు 170, లింగుపల్లి 29, అంచనూర్ కు43, చింతామణి పల్లి 5, ముత్యంపేట్ 6, సంగమేశ్వర్48, అంబర్పేట్ 39, సీతారాం పూర్ 12, ఇట్టి నూతన రేషన్ కార్డులు చేయించినందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో నూతన రేషన్ కార్డులు ఇచ్చినందుకు, సీఎం రేవంత్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్కకు , సలహాదారులు షబ్బీర్ అలీ కి మంత్రివర్గానికి జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, మాజీ విండో చైర్మన్ నర్సారెడ్డి డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సంగమేశ్వర్ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.